ఆంధ్రసచిత్రవార


పత్రిక

25 నయాపైసలు

19-1-62


మీరేం చేస్తున్నారు?





వెలుగునీడలు

ఫొటో: వై. సావిత్రి (హనుమకొండ)



తప్పక చూడండి!
VISWA SANTHI PICTURES MADRAS
విశ్వశాంతి పిక్చర్స్
స్త్రీజీవితం
నిర్మాత: U. విశ్వేశ్వరరావు B.Sc., దర్శకత్వం R.S. మణి
REVATHI
studio SARAGAM

ఉత్తరాలు

హమేషా తమాషా

ఆంధ్ర సచిత్ర వారపత్రిక—ఈమధ్యనుండీ గడుగ్గాయితనం నేర్చుకుంది. కార్టూను, కళ ఫరవాలేదనుకోండి. సోతే వికట కవిత్వంక్రింద వేస్తున్నారే ఆ పద్యాలు అలాంటి శీర్షిక పెట్టడం ఏం బాగులేదు.

ఒక జే. యూ (విజయవాడ)

* * *

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "హమేషా తమాషా' శీర్షికక్రింద ప్రచురించబడే రచనలు హాస్యరస ప్రధానములయి చాలా బాగున్నవి. కాని' "ఆంధ్ర" అని పేరుపెట్టి, "హమేషా తమాషా' అని శీర్షిక పెట్టారేమండీ?

ప్రాసకోసం ప్రాకులాడితే భాషాభేదం వుంది కదండీ?

కె. బి. మూర్తి (భద్రాచలంరోడ్డు)

* * *

చదువుల్రావు

'చదువుల్రావు' అను శీర్షికను విద్యార్థినులను వెంటాడమే విద్యార్థుల వృత్తి" అనే మూఢ నమ్మకమును బలపరచుట కొరకే మీ సచిత్ర వార పత్రికలో సీరియల్‌గా ప్రచురించుచున్నట్లున్నది. ఇటువంటి శీర్షికను మీ పత్రికలో ప్రచురించుట సమంజసమేనా? మీరు ప్రచురించే శీర్షికలు ఒక ప్రత్యేక జాతి లేక తెగను దూషించునట్లుండక, అందరు చదువుటకు వీలైనవిగా ఉండగలవని ఆశిస్తున్నాను.

వి. యం. రావు (హైద్రాబాదు)

* * *

మీ 5—1—62 ఆంధ్ర వార పత్రికలో "కథ కాని కథ" శీర్షికలో మొదటి బహుమతి పొందిన "ఎవరి భయము వారిది" అన్న కథలో బెంగుళూరు నుండి మదరాసుపోయే మెయిల్ సాయంకాలము 4 గంటలవేళ అచ్చటనుండి బయలుదేరునట్లు వ్రాసినారు. కాని చాలా కాలమునుండి ఈ మెయిల్ రాత్రి 8 గంటల తరువాతనే బెంగుళూరునుండి బయలుదేరుతున్నది.

యం. యస్. శివ (మద్రాసు)

* * *

స్వయంవరం

శ్రీమతి దేవికగారు వ్రాసిన "స్వయంవరం" వ్యాసమువల్ల నేటి సినిమా జీవులైన యువక లోకము నకు కనువిప్పు కాగలదని నమ్ముచున్నాను. నేటి యువకులు కొందరు వివాహ పవిత్రతను గుర్తించక విచిత్రభావాలను లేఖల రూపముగా చిత్రించి సంతోషిస్తున్నారు. ఇకనైనా అటువంటి ప్రణయ లేఖలు వ్రాసి తమ్ము తాము వంచించుకొనకుందురని ఆశిస్తున్నాను.

పూడి కనకరత్నం (తాడేపల్లిగూడెం)

* * *

దేవికగారు వ్రాసిన "స్వయంవరం" చాలా బాగుంది. ఎంతో గొప్పగా ఆకసంలో వూహా సౌధాలు నిర్మించుకొని తమ తమ అభిప్రాయాల్ని అంత చక్కగా ఉత్తరాల ద్వారా తెలుపుకున్నవారికి ఒక్కసారిగా ఊహాసౌధాలనుంచి క్రిందికి త్రోసేసిన దేవికగారిని అభినందించకుండా వుండలేను. ఇక ముందు ఇటువంటి పిచ్చి పిచ్చి ఉత్తరాలను వ్రాయకుండ ఈ శీర్షిక ద్వారా మంచి గుణపాఠం నేర్పారు.

వి. రాఘవకుమారి (హైద్రాబాద్)

* * *

దేవిక వ్రాసిన స్వయంవరం అంటే ఇంకా ఏమిటో అని చాలా కుతూహలపడ్డాముకాని అది వ్రాసిన ఆమె తార దేవిక అని తెలియగానే చాల నిరుత్సాహపడ్డాము. రెండు పత్రికలలో దాని గురించి ఎడ్వర్టయిజుచేస్తే ఏదో పనికివచ్చేది వేస్తారను కున్నాంకాని, ఇంత పనికిమాలిన చెత్త వేస్తారనుకోలేదు. బహుశ వ్రాసినవారు తార కాబట్టి వేసుకున్నారు అని అనుకోవలసి వచ్చింది.

ఇందులో అయినా ఏమీ పనికివచ్చే విషయంకాని, వినోదకరమైన విషయంకాని లేనేలేదు. ఆవిడ తనకు వచ్చే ఉత్తరాలనుపూర్తిగా గొప్పలు చెప్పుకునేందుకు ఉపయోగించుకుంది. లోపాలను తెలియపరచే ఉత్తరాలుమాత్రం ఇందులో వ్రాయలేదెందుచేతనో. వ్రాసిన ఉత్తరాలయినా చాలా అసహజంగా ఉన్నాయి. ఇంటిలోలోని వారితో వీరిని పోల్చుకొని అటువంటి (దేవికవంటి—లక్ష్మివంటి కోడలుకాదు) కోడలు కావాలనుకొనేవారు ఉంటారా అనిపిస్తుంది చూడగానే. శ్రీలంకనుండి వచ్చిన అబ్బాయిని రావణునితో పోల్చింది సరేకానికాని, ఒకటే చాల ఎబ్బెట్టుగాఉంది. అదే—తనను సీతాదేవివంటి ఆమెతో పోల్చుకోవటం. కేవలం తనగొప్పతనం ప్రకటించుకోవడం కోసమే వ్రాసినట్లుందికాని ఇందులో సారస్యమేమీ మాకు కనబడలేదు.

సరళ, కె. అరుణ, జ్యోతి (రాజమండ్రి)

* * *

నిజంగా ఇటువంటి ఉత్తరాలు వచ్చాయో లేదో గాని, దేవికగారు మాత్రం స్వయంవరాన్ని చాలా చక్కగా చాటించుకున్నారు. ఇదివరలో చాలామంది నటీ నటులకు యిటువంటి ఉత్తరాలు వచ్చినా, 'ఆత్మస్తుతి' చేసుకోవడ మెన్నడూలేదు. అటువంటిది "మా దొక చిత్రం...." అంటూ, "మా" తో మొదలెట్టారు దేవిక. ఆమె వ్రాసినట్లు "పెళ్ళి అనేది ఒక వ్యవస్థ" అయినా ప్రణయాన్ని పురస్కరించుకొని పెళ్ళిళ్ళు ఆధారపడి వుంటాయిగాని, దానిని పెద్దల "బాధ్యత" అనడంతో సరిపోలేదని భావిస్తే చాలు.

"శ్రీవాణి" (విజయనగరం)

* * *

రిక్షావాలా

("ఉత్తరాల శీర్షికలో ఎం. బి. రాముగారి) లేఖచదివి చాలా ఆశ్చర్య పోయాను. రిక్షావాళ్ళు, రైల్వే కూలీలు చాలా హీనమైన మనుష్యులనే వారి అభిప్రాయమును గమనించి చాలా విచారించాను కూడ. హీనమైన వర్గమనేది మనుష్యులలో ప్రత్యేకముగాలేదండీ! కష్టించి పని జేసినంత మాత్రాన ఆ వర్గం హీనమైనదనుకునే మనస్తత్వము మనలో మారిననాడే పురోగమిస్తున్న ప్రపంచముతో పాటుగ మనము కూడ పయనించగలము. ఆఫీసులో పనిజేసే గుమస్తా దేశానికెంత అవసరమో, రిక్షాలాగే కార్మికుడు కూడ అవసరమవుతాడు. తమ చెమటతో మనకు సౌకర్యమును కలుగజేయుటకు పాటుబడుతున్న ఒక వర్గము వారి జీవన విధానం అభిప్రాయాలు తెలుసుకోవలసిన విధి విద్యావంతులైన మన అందరికీ ఉన్నది. ఈ విమర్శలను లెక్కజేయక, ఇటువంటివే మరికొన్ని వ్యాసములను ప్రచురించెదరని ఆశిస్తున్నాను.

డి. ఆర్. మోహన్ (తెనాలి)

ముఖచిత్రం

29—12—61 తేదీ పత్రికలో రామలక్ష్మి శ్రీ ఆరుద్రగార్లు వ్యక్తం చేసిన "ముఖచిత్రంపై గుమ్మడా! హతోస్మి!" అన్న అభిప్రాయాన్ని చదివి ఆశ్చర్యపోయానని 5—1—62 తేదీ పత్రికలో మధుసూదనరావుగారు (బందరు) వ్రాశారు. రామలక్ష్మి, ఆరుద్రగార్లు "అకుస్థైన గుమ్మడికాయ నిలబడగలదా?" అనే అర్థాన్ని సూచిస్తూ సముచితంగా, తమాషాగా వ్రాశారని నా నమ్మకం. మరి అందులో ఆశ్చర్యపోవడానికేముందో? ఆ అభిప్రాయం అర్థంకాక మధుసూదనరావుగారు ఆశ్చర్యం వెలిబుచ్చివుంటారనుకుంటాను. ఎంతాశ్చర్యం!

పి. రాధాకృష్ణ (గుత్తి)

* * *

ఈవారం పత్రిక (5—1—62) పై అట్ట నన్ను చాలా ఆకర్షించింది.

ఎస్. నరసింహారావు (తిరుమల)

* * *

కథలు

చిత్రమైన కామెడీఅను కథ చాల బాగుంది. చదువుతున్నంతసేపు హృదయము వ్యాకుల పడింది. కథా నాయకుడు బి. వి. పసవగానే తండ్రి మరణించడం, ఉద్యోగం వచ్చిన మర్నాడు తల్లి పోవడం ప్రమోషన్ వచ్చినప్పుడు భార్యా వియోగం కలగటం చాలా చిత్రంగా జరిగినవి. దుఃఖము కలిగించింది.

పి. సీతాదేవి (అనంతపురం)

* * *

శ్రీ ముద్దంపెట్టి వ్రాసిన 'సహనాలి' చాల బాగున్నది. కథలకూ, జీవితాలకూ సంబంధ ముండదని ప్రతీతి. కాని ఈ కథ నా విషయములో అక్షరాలా నిజమయితీరినది. (ఒక్క ప్రేమ గొడవ తప్పితే)

"మరవుతే 'తప్పు' ఎవరిది?" యని తనలో తాను ప్రశ్నించుకున్న ప్రశ్ననే నాలో నేనూ ప్రశ్నించుకొన్నాను. జవాబు శూన్యము. విధి వ్రాతే అంతా. లేకపోతే ఇంజనీరింగ్ చదవవలసిన నేను గుమాస్తా పని చేయడమేమిటి?

పి. జె. ఆర్. చాబత్తుల (బర్మాకావా) ★

రచయితలకు విజ్ఞప్తి

రచయితలు తమ రచనలతోను, రేఖా చిత్రములతోను, తగినన్ని తపాలా బిళ్ళలు అంటించి, చిరునామా వ్రాసిన కవర్లు జత చేసి పంప గోరుతాము. అట్లా పంపితేనే నిరాకరించిన రచనలను మరి కొంత త్వరగా త్రిప్పి పంపటం సాధ్యమవుతుంది.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

కొత్తనటి నాగరత్నం

విషయానుక్రమణిక


శుక్రవారం : *19-1-62*
ప్లవ సం॥ పౌషమాస॥ శు॥ చతుర్దశి
సంపుటము : 54 సంచిక : 20
స్థాపితము:
1908
*
ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
విడిప్రతి : 25 న. పై
సంవత్సర చందా : 13-0-0 రు.
*
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★


లోకంపోకడ



"సమితి చప్పరించేసింది కాబట్టి పోర్చుగల్ ఇప్పుడేమి చేస్తుందంటావు?"
"ఏముంది. స్వతంత్రపార్టీలో తన ప్రతినిధులు ఎటూ ఉండనే ఉన్నారు కాబట్టి వాళ్ళ ద్వారానే కథ నడుస్తుంది."



కాంగ్రెసు గద్దె వెనుక ఉన్న అధికారులు
సిక్కులకు మతం, రాజకీయాలు భిన్నమైనవి కావు — తారాసింగు ప్రకటన
పెట్రోల్
పాలు
సిక్కుల ఆహారం
ఆ ఆట ఇక చాలు!!
స్వతంత్ర పార్టీ మేకరూపంలో ఉన్న తోడేలు అని జగ్జీవనరామ్ అన్నారు
మిగతా పార్టీల మాట ఏమిటో?
జనసంఘం
మతతత్వం
కాంగ్రెసు
నియంతృత్వం



శ్రీకృష్ణపురిలో కాంగ్రెసు మహాసభ వేదికపై శ్రీయుతులు లాల్‌బహాదూర్ శాస్త్రి, ఢేబర్, శ్రీమతి గాంధీలతో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య.

విచ్ఛిన్నతకు దారితీస్తున్న హిందీ భాషాప్రచారం: విస్తృత సామ్రాజ్యం ఉన్నా విద్యామంత్రి అసంతృప్తి

శ్రీ కృష్ణ

ఢిల్లీనగరం ఈసారి తీవ్రమైన శీతాకాలాన్ని చవిచూచింది. నిస్సారంగా గడచిపోయిన 1961 లో ముఖ్యంగా పేర్కొనదగినదిదే. దాదాపు వారం రోజుల పాటు రాజధాని మంచులో కప్పబడిపోయింది. వియన్మండలంలో కోటి దీపాలు నూతన సంవత్సరానికి స్వాగతగీతం ఆలపించాయి. దిక్కులను తేజోవంతం చేస్తూ, జనవరి 1 వ తేదీన ఉదయించిన సూర్యభగవానుడు వెచ్చని తన కిరణాలతో జనానికి ఆహ్లాదం కలిగించాడు.


ఉగాది శుభ సమయంలో ఇద్దరు ప్రముఖులు సందేశాలు అందజేశారు. జాతి సమైక్యతకోసం పాటుపడవలసిందని ప్రధానమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెండవ పక్క రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్.విదేశీభాషపట్ల మానసికమైన దాస్యానికి స్వస్తి చెప్పందే ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు కాదని వారు తెల్పారు. రాజకీయ కీచులాటలను విస్మరించి, జాతీయ భాష అయిన హిందీ ప్రచారానికి చేయూత నివ్వవలసిందని అర్థించారు. ఇప్పుడు గోవామీద-కూడా హిందీ, మద్యనిషేధం గాదీ అనే ఆయుధత్రయం ప్రయోగింపబడవచ్చునని అంతా అనుకుంటున్నారు.

బాబు రాజేంద్రప్రసాద్ వైఖరి ఆదినుంచీ ఒకే విధంగా ఉన్నది. భారతదేశంలో (అనగా ఇండియాలో) బ్రాహ్మణ మతాన్ని పునరుద్ధరించేందుకు వారు చేసిన కృషి అనల్పమైనది. హిందీ ప్రచారకులలో ఆయన అగ్రగణ్యుడు.

బాబూజీ ఎప్పుడూ తమ ప్రత్యేక ప్రపంచంలో ఉంటారు. హిందీ సామ్రాజ్యవాదులు, గోసంరక్షకులు వారి చుట్టూ చేరి ఉంటారు. లాబీలో నిరంతర తర్జన భర్జనల అనంతరం కొద్ది వోట్ల తేడాతో రాజ్యాంగసభ హిందీని జాతీయ భాషగా అంగీకరించినదని వారు ఎరుగుదురు. స్వాతంత్ర్యం వచ్చిన 14 సంవత్సరాల తరువాత ఈనాటికి కూడా రాజధానిలో పలుకుబడివుండి, త్రోసిరాజనటానికి సాధ్యం కాని ఒక వర్గంవారు హిందీని ఒక విదేశీ భాషగా గానే పరిగణిస్తున్నారు. పంజాబ్‌లో సిక్కులు సమైక్యంగా ఆ భాషను ప్రతిఘటిస్తున్నారు. హిందీని మాతృభాషగా అంగీకరించవలసిందని బెంగాలీలకు నచ్చచెప్పగలిగే శక్తి బాబూజీకిలేదు. రాష్ట్రపతి భవనంపై అంతస్థుమీదనుంచి పరికించి చూస్తూ హిందీభాష జాతి సమైక్యతకు దివ్యౌషధమని బాబూజీ విశ్వసిస్తున్నారు. దిన పత్రికలతో ఏ కాస్త పరిచయం ఉన్నవారైనా శ్రీ రాష్ట్రపతిజీతో ఏకాభిప్రాయానికి రాలేరు. హిందీభాషే ఈ దేశ సమగ్రతను నాశనం చేసింది. అయిందేదో అయింది. ఇంతకూ వీరు ఇప్పుడు ప్రజలమీద రుద్దదలచింది ఏ హిందీ? హిందీ వాదులకే ఈ ప్రశ్న అంతుబట్టదు. మన ఆకాశవాణి 'హిందీ'లో చేసే ప్రసారాలను అర్థం చేసుకోలేక చాలామంది పాకిస్తాన్ రేడియో వింటున్నారన్న సంగతి శ్రీ రాష్ట్రపతిజీకి తెలిసిఉండదు.

ఇక విదేశీ భాషపట్ల మానసిక దాస్యం సంగతి అంటారా శ్రీ రాష్ట్రపతిజీ విదేశీ రాజ్యాంగ సూత్రాలను, సంప్రదాయాలను అనుసరించి తయారైన రాజ్యాంగానికి లోబడి వ్యవహరిస్తున్నారు. ఈ రాజ్యాంగంమాట అటుఉంచి, అసలు ప్రాచీన ఆర్యులు జాతీయ జెండాకు ఎప్పుడు వందన మర్పించి జాతీయ గీతం గానం చేసింది శ్రీ రాష్ట్రపతిజీ తెల్పితే బాగుండును. జాతీయతావాదం ఎట్లా ప్రారంభమైంది? 'క్రియ, ప్రతిక్రియ సమంగాను, పరస్పర విరుద్ధంగాను ఉంటా'యని న్యూటన్ అనే విదేశీయుడు వెనుక ఎప్పుడో నిర్వచించాడు. హిందీని ప్రజలమీద రుద్దటానికి ఎంత తీవ్రంగా ప్రయత్నం జరిగితే, అంత తీవ్రంగా ప్రజలు దానిని ప్రతిఘటిస్తారు. ఇది ఏదో స్వల్ప తగాదా అనుకునే వీలు లేదు. ఒక సంస్కృతి మనుగడకోసం జరిగే పోరాటం ఇది. బెంగాలీలు, తమిళులు, ఆంధ్రులు, ముస్లింలు

62-వ పేజీ చూడండి



మామి

సముద్రంలా గంభీరంగా—

చెరుకు రసంలా తియ్యగా—

మృదుల మధురంగా రేడియోలో పాడుతున్నది గాయని.

'రీగా .... గమపాపా .... గమపమగారీ .... పదు గరి సాసా....'

రెక్కలు కట్టుకుని ఎగిరిపోతున్న నక్షత్రంలా అందుకుంది వయొలిన్.

"మామీ ! .... మామీ ! ఇది ఆనందభైరవి కదూ ...." అన్నాడు రాము పరుగెత్తుకుంటూ వచ్చి. తల వూపింది పట్టమ్మ. ఆమె ప్రక్కనే కూర్చున్నాడు రాము.

ఆనందభైరవిలో శ్యామశాస్త్రి కృతి, తర్వాత ముద్దుస్వామి దీక్షితుల 'నీలకంఠం భజేహం ....' మొదలయింది.

"మామీ ! మీ ఇంట్లో కుంపటిమీద ఏం ఉందో చెప్పనా—అవియల్ ! .... అవునా ?"

ఫక్కున నవ్వింది మామి.

"ఎందుకు నవ్వారూ?"

"నీ చెవి ముక్కూ కూడా చాల మేలు జాతి వోయ్ రామూ ! .... మంచి రసికుడి వవుతావులే—" అని మళ్లీ నవ్వింది ఆమె.

"మరి మీతోబాటు ఇన్ని కచ్చేరీలకు వస్తున్నానుగా .... కనీసం రాగాలయినా తెలియవద్దూ."

"మరి అవియలో ?" అని అడిగింది మామి. ఆమె రవల ముక్కుపుడక తళుక్కుమంది.

"అవియలంటే నాకు బోలెడు ఇష్టంగా — అందుకనీ — వెంటనే తెలిసిపోయింది" అన్నాడు రాము.

'దక్షతర మీశ్వరం .... కేదారగౌళ—ప్రియకరం .... నీసారీరీరీ' — చరణాన్ని అందుకుంది రేడియో గాయని.

"అయితే ఈపూట మా ఇంట్లోనే భోంచేయవోయ్ రామూ !"

వాడేమీ పలకలేదు.

"నేను మీ అమ్మతో చెబుతాలే."

"అదికాదు మామీ .... మా ఇంట్లోనేమో ఇవాళ—అమ్మ కొబ్బరి పచ్చడి చేసింది .... దానిని వదలి రావడం ఎలాగా అని ?"

"అవియలూ, కొబ్బరి పచ్చడీ అన్నీ కావాలంటే కుదరదోయ్ — జీవితంలో."

ఆమె ఆ వాక్యాన్ని మామూలుగానే పలికినా, దానికి అంతకన్న ఎక్కువ అర్థం ఉన్నట్లు అనిపించింది. కాని అదేవిటో తెలియలేదు. రాముకి .... మరి ఆ వయస్సులో తెల్లనివే కాక నల్లనివీ, పచ్చటివీ కూడా పాలేనని నమ్మే పువ్వులాటి వయసు...

"ఓ పని చేస్తాను మామీ!.....ఏం....మీరే మా అమ్మతో నే నిక్కడం భోంచేస్తానని చెప్పండి..... నేనేమో మా ఇంట్లోంచి కొంచెం కొబ్బరి పచ్చడి పట్టుకొస్తాను......"

"ఏవిట్రా పట్టుకొచ్చేదీ....." అంటూ వచ్చింది రాజమ్మ.

"ఏమీ లేదమ్మా....మామీ.....మామీ....." రాము తడబడుతుంటే పట్టమ్మ అందుకుంది........ "రాజమ్మగారూ! మీ అబ్బాయిని ఈ పూట నాతో భోజనం చెయ్యమన్నానండీ....."

"ఓహో!"

"అమ్మా అమ్మా! మామి అవియల్ చేసిందేవ్!"

"ఏడిశావ్—తిండిపోతు వెధవ....." అని రాజమ్మ నవ్వుతూ రాము చెవి మెలియబెట్టబోయేనరికి వాడు పరుగెత్తుకెళ్ళి మామి వెనక దాక్కున్నాడు.

అక్కడనుండే పలికాడు: "నేనేం తిండిపోతును కాను తెలుసా.....నాకు మొన్న బళ్ళో ఎన్ని బహుమతులు వచ్చాయని....."

"అంతేకాదండీ రాజమ్మగారూ! మీ అబ్బాయికి రాగజ్ఞానమూ, పాకజ్ఞానమూ కూడా వున్నాయి!!"

"ఆ.....! ఈ వెధవని మీరే మెచ్చుకోవాలి....." అంది రాజమ్మ.....రాము ఆమె దగ్గరకు వచ్చాడు.

"అమ్మా! అమ్మా!.....మరే మనింట్లో కొబ్బరి పచ్చడి చేశావే, అది మామికి ఇవ్వవూ?"

రాజమ్మ మామిని చూసింది. ఆమెను నవ్వింది.

"వెధవాయి.....తన క్కావాలని చెప్పడు చూశారా! అంది రాజమ్మ. తన అబ్బాయి ప్రతిభకు ఆమె పడిన ముచ్చట చూసిన మామి మొహంమీద మబ్బులు వర్షించి వెళ్ళాయి. అది ఒక్క క్షణం.

రాము కొబ్బరి పచ్చడీ తన కంచమూ తెచ్చుకున్నాడు. వాడూ మామి భోజనానికి కూరుచున్నారు.

"మరి.....మామయ్య రారా మామీ?"

"రారు!"

ఆమె స్వరం విని ఉలిక్కిపడి చూశాడు రాము. మామి ఒక్క నిముషంసేపు మొహాన్ని ఆ వైపు తిప్పుకుంది.....ఏమిటో?

ఇటు తిరిగిన మామి మొహం మామూలుగా వుంది. "మామయ్య కొత్త కారు కొనడానికి బెంగుళూరు వెళ్ళారోయ్....."

"మన ఊళ్ళో క్రొత్త కార్లు బోలెడున్నాయిగా" కేనికయినాసరే మద్రాసుకన్న మించిన నగరం లేదన్నది అప్పటి రాము జాగ్రఫీ.

"ఉంటాయనుకో.....అక్కడయితే తెలిసిన వాళ్ళున్నారు....అంచేత చవగ్గా వస్తుందని వెళ్ళారు..... న్నట్టు, అవియల్ ఇంకాస్త వేసుకోవేం—"

అటుపైన వాటాలో రాజమ్మ భర్త పిలిచినట్టాంది.

"ఏడేడీ—?"

"పట్టమ్మ ఇంట్లో భోంచేస్తున్నాడండి....."

"ఏవిటి విశేషం?"

"ఏమీలేదు ..... వాళ్ళాయన ఊళ్ళోలేడుకద ..... వీడుంటే కాస్త పూసుపోతుందని పిలిచినట్లుంది...."

"వాళ్ళాయన వూళ్ళో లేడూ!"

"బెంగుళూర్‌లో ఓ ప్రక్కన రేసులయిపోతుంటే ఆయన ఇక్కడెలా వుండగలడండీ....."

"మరే.....ఇంకాస్త పులుసు వడ్డించూ........ అయినా ఆ ముత్తుకృష్ణయ్యకు అదేం పిచ్చో.....! వెధవ డబ్బుని ఇక్కడ గిండీలో తగలేస్తే చాలదూ? పై ఊళ్ళు కూడా పోవాలా?"

"టాక్సీమీద డబ్బు అంత సులభంగా వచ్చినవాడుంటే అది ఖర్చవద్దుటండీ.."

"హుం......పిల్లాజెల్లా లేదుకదా.... వాలుగుడబ్బులొస్తున్నప్పుడు దాచుకోక పారేసుకుంటున్నారు..... మనకేమో వచ్చింది చాలక అప్పులు చేస్తున్నాం..... అదీ తమాషా" అన్నాడు సుందరయ్య.

పైకి తేలిన నీళ్ళకూ, అడుగున వుండిపోయిన ముజ్జిగకూ మధ్య వో విధమయిన స్థిర నిశ్చలత తెప్పిద్దామని ప్రయత్నించింది రాజమ్మ.....

.....పెద్ద వీధిలోని ఆ పెంకుటింటిముందు తరచుగా పెద్ద కారొక్కటి ఆగడంచూసి ఆ వీధిలో వాళ్ళేవరూ ముక్కుమీద వేలు వేసుకోరు......ఆ కారు.....లుంగీపంచమీద కోటు వేసుకునివెళ్ళే ముత్తు ముత్తుకృష్ణయ్యగారి టాక్సీ—అని అందరూ ఎరుగుదురు.

ఆ ఇంట్లోని అయిదు గదులలో మూడింటిని ముత్తుకృష్ణయ్య దంపతులు అద్దెకు తీసుకున్నారు. మిగతా రెండు గదులలోనూ రామూవాళ్ళుంటున్నారు.

తొమ్మిదేళ్ళక్రింద కట్టు బట్టలతో తంజావూరు వదిలాడు ముత్తుకృష్ణన్. మదరాసువచ్చి ఓ హొటల్‌లో పనికి కుదిరాడు. ఆ హొటల్‌కు రోజూ పళనిసెట్టియార్ అని పెద్ద నగల వ్యాపారి కారుతో వచ్చేవాడు. మడతలు మడతలుగా పొంగిన ఆయన ఘన శరీరంమీద చాలచోట్ల బంగారమూ కెంపులూ మెరిసిపోతుంటే ముత్తు మనసులో ఆశలు విచ్చలవిడిగా రేగిపోయేవి. ఎప్పుడు తను అలా కాగలడు?—ఎప్పుడు? ఎలా?.....ఆయనకు రెండు కార్లున్నాయట.....ఓ రేసు గుర్రమూ వుందిట— అని ఆయన కారు డ్రైవర్ చంద్రన్ చెప్పాడు....

చంద్రన్ పరిచయంతో గిండీలోకి అడుగు పెట్టాడు ముత్తు.....అదృష్టానికీ, అది కానిదానికీ అనేక దారులు. అందులో ఒకటి గుర్రప్పందాలు. అయిదేళ్ళ కాలంలో ముత్తు మూడు వేలు సేకరించాడు. మంత్రిగారి బంధువుకు మళ్ళే అతడిని వరించింది మహాలక్ష్మి. ఆ మూడువేల మొత్తం రెండింతలయింది. ముత్తుకృష్ణన్ ముత్తుకృష్ణయ్య అయ్యాడు. సంసారం పెట్టాడు.

ముత్తుకృష్ణయ్య ఓ పాతకారు కొన్నాడు. చంద్రన్‌ని డ్రైవర్‌గా నియమించాడు. టాక్సీ నడిపించాడు. అతడి జీవితం రేసు గుర్రంలా, టాక్సీ కారులా, దర్బార్ రాగంలా సాగిపోతూంది. పట్టమ్మ ఒంటినిండా బంగారం వెలిగింది.....ముత్తుకృష్ణయ్య దృష్టి ఇంకో కారుమీద పడింది.....

..........ఆ రోజు శివరాత్రి.

రాజమ్మ ఉపవాసంవుంది. వీధిలోనుండి వచ్చాడు రాము. దాహం వేసింది. తిన్నగా వంటింట్లోకి వెళ్ళాడు. బిందెలోనుండి గ్లాసులోకి నీళ్ళు వంచుకుని తాగాడు.

పూజలోనుండి లేచి ఇటు చూసింది రాజమ్మ. కాళికలా అయింది. "చండాలుడా! మడీ ఆచారం అంతా మంట కలిపేస్తావేం?" రామువీపు ఫెళ్ళుమంది. చప్పుడు విని పట్టమ్మ అటొచ్చింది.

వీపుని ఎడంచేత్తో రుద్దుకుంటూ అడిగాడు రాము: "మరి— నన్నిప్పుడు ముట్టుకున్నావుకదా— నువ్వు మైల కాలేదూ?"

ఇంకా రెండు పెట్టింది అమ్మ.

రాము కంట నీటిబొట్టు రాలేదు కాని మూడో మనిషి ఎదుట అమ్మ కొట్టినందుకు అవమానం ముంచుకొచ్చింది.

"ఇంకో రెండంటించండి రాజమ్మా!" అంది పట్టమ్మ నవ్వుతూ.

రాముకు కోపం వచ్చింది. పట్టమ్మను వెక్కిరించాడు.

".....వెవ్వెవ్వే.....మా అమ్మ నన్ను కొడితే మీకేం లాభం?..... మీకు పిల్లలుంటేగా ఆ బాధ తెలియడానికి—?"

రాజమ్మ నిశ్చేష్టురాలయింది.

పట్టమ్మ గిరుక్కున వెనక్కు తిరిగింది.

ఆమె కంట మెరిసిన ముత్యం—ఆమె ముక్కుపుడకను కడిగింది. ఆ రాత్రి ఆమె నిద్రపోలేదు.

ముత్తుకృష్ణయ్య సికిందరాబాదువెళ్ళి మూడు రోజులయింది.

"మీకు పిల్లలుంటేగా?"

ఆ వాక్యం మళ్ళీ మళ్ళీ ఆమెను పొడిచింది. ఆమె మనసుని మెలికలు తిప్పింది. ఆకాశంలోకి ఒక్కసారి, అధఃపాతాళంలోకి మరొక్కసారి విసిరింది.

"మీకు పిల్లలుంటేగా—?"

"రాము చిన్నవాడు......ఏదో ఆవేశంలో వయసుకు మించిన మాట అన్నాడు.....అయినా వాడన్న మాట ఎంత నిజం!.....ఆడదాని జీవితవనంలో అమృతాన్ని వర్షించేది మాతృత్వం.....సృష్టి పెట్టే పరీక్షల దివ్య ఫలమయినది మాతృత్వం......ఆ అనుభూతి ఎంత అపురూపం! తన అమ్మాయివయితే తా నలా కొట్టేదా.....కొట్టేదా.....ఏమో......ఆ తియ్యదనం, ఆ బాధ, ఆ జల్లు ఆ ఉరుము తనకు తెలియదా...... తెలుసు.....తనకు తెలుసు.....తనకే తెలుసు......కాని ఎవ్వరికీ తెలియదు......అలనాడు కర్ణునికన్న కుంతికయినా కడుపులోని చిచ్చు కక్కడానికి కురుక్షేత్ర సమయం వచ్చింది.....తన కది వస్తుందా......ఎప్పుడు......? ఈ హోదా, ఈ కారు, ఈ గౌరవం, ఈ నగలు ఎందుకొచ్చిన ఏడుపు......'

ఆమె బాధ అమావాస్యగా వెలిగింది. గోదావరిగా పొంగింది.

ఆమెతోపే ఖమిడిపోయింది—

58-వ పేజీ చూడండి

కథ కాని కథ

ఎంతమంది తన్నారో ?

(మొదటి బహుమతి)

నాకు ఐదేండ్ల తమ్ముడున్నాడు. వాడి పేరు రాము. వట్టి పోకిరి. మాటకుమాట జవాబివ్వడం, ఎదురు ప్రశ్నలు వేయడం అలవాటు. ఓనాడు వాడు మారాం చేస్తుంటే మా తాతగారు (చాలా వృద్ధులు లెండి) "ఒరే! రామూ, నోరు మూస్తావా, లేదా? తంతే పన్ను రాలుతుంది జాగ్రత్త!" అని అన్నారు. వాడా బెదరింపుకు గోల చేయడం మానక లొగా "నిన్నెంతమంది తన్నారో అన్ని పండ్లూడి నయ్యి" అన్నాడు.

వి. వి. యస్ ఆచార్య బి. కాం. (షాద్‌నగర్)

* * *

వినిపించకనే వచ్చాను

(రెండవ బహుమతి)

నేను ఒకసారి మా అమ్మమ్మగారిని తీసుకుని జె. జి. హెచ్. కి వెళ్ళాను. ఆవిడకు చెవిపోటుగా వుండుటచే చీటి తీసుకుని 'ఇయర్‌వార్డుకి' తీసుకెళ్ళాను. ఆ వార్డులో ముందర కాంపౌండరు చీటీలు తీసుకుని వరసగా ఉంచుతాడు. ఎవరు ముందరవస్తే వాళ్ళు తొందరగా వెళ్ళిపోవచ్చు. లోపల డాక్టరు చీటి చూసుకుని పేరు చెపితే నౌకరు ఇవతలకివచ్చి ఆ పేరుపెట్టి పిలుస్తాడు. అలాగే అందరినీ పిలుస్తూ "కొండయ్యా, కొండయ్యా" అని గట్టిగా రెండు సార్లు పిలిచాడు. ఎవరూ పలకలేదు. ఈలోగా ఎవరినో పిలిచారు. ఈసారి కొండయ్యాని మళ్ళీ పిలిచాడు. అప్పుడు నౌకరు ఒకొక్కళ్ళ దగ్గరికివచ్చి "నీ పేరేమిటి?" అని అడగటం మొదలు పెట్టాడు.

ఒకడి దగ్గరకెళ్ళి అడిగితే, "నా పేరే కొండయ్య" అన్నాడు.

నౌకరు కోపంవచ్చి, "ఇందాకటినుంచి అన్ని సార్లు గట్టిగా పిలిస్తే ఎందుకు పలకలేదు" అని గట్టిగా అడిగాడు.

దానికి కొండయ్య, "అయ్యా నాకు విని పించకనేకదా ఇక్కడికి వచ్చాను. లేకపోతే ఇక్కడకు రావలసిన కర్మ నాకేం పట్టిందికే" అన్నాడు. మేమంతా పకపకా నవ్వేశాము, నౌకరు చిన్నబుచ్చుకొని లోపలికి వెళ్ళిపోయాడు. ఇది జరిగి రెండేళ్ళు అయినా ఎవరైనా చెవినొప్పితో బాధపడుతుంటే గుర్తుకువస్తుంది.

వి. ఇందిరాదేవి (విశాఖపట్టణం)

* * *

మామిడికాయా-తలకాయా ?

(రెండవ బహుమతి)

ఒక దినము మా స్నేహితురాలిని సాగనంపడానికి ఆమెతో నేను కూడా బస్సుస్టాండుకు వెళ్ళాను. బస్సు ఇంకా రానందున చెట్టునీడలో నిల్చుని మాట్లాడుకుంటున్నాము. అక్కడ ఒకడు మామిడి పండ్లు అమ్ముతున్నాడు. మేము కూడా వెళ్ళి చూస్తున్నాము. ఇంతలో ఒక పెద్దమనిషి వచ్చి, "ఇవి ముజఫర్‌పూరు ఫజిలిమామిడి పండ్లా?" అని అడిగాడు. దానికి బదులుగా "అవును బాబు! రూపాయికి ౫ లెక్క తీసుకోండి" అని అన్నాడు. తరువాత ఇంకొక మనిషివచ్చి, "ఇవి పాట్నా లంగడా మామిడి పండ్లా?" అని అడిగాడు. "అవునుబాబూ రూపాయికి ౫ లెక్క తీసుకోండి" అని అన్నాడు. ఇంతలో ముందు అడిగిన పెద్ద మనిషికి కోపమువచ్చి "ఇవి కాకినాడ బంగినపల్లి మామిడి పండ్లా?" అన్నాడు. ఆ పండ్లవాడు నోరు తెరుచుకుని చూచాడు. "లేకపోతే ఏమిటయ్యా! ఫజిలీ మామిడి పండ్లా అంటే అవును అంటావు. లంగడా పండ్లా అంటె అవును అంటావు. ఇవి ఇంతకీ మామిడి కాయలా, నీతలకాయ' అంటూ కోపంగా వెళ్ళిపోయాడు. ఆ సంభాషణ విని మేము కూడ నవ్వుకుంటూ అప్పుడే వచ్చిన బస్సు వద్దకు వెళ్ళిపోయాము.

పి. మణి జగదేవ్ (జంషెడ్పూరు)

* * *

లక్ష 'వత్తు'ల నోము

(రెండవ బహుమతి)

నేను పి. యు. సి. చదువుతుండగా ఒక తెలుగు క్లాసులో జరిగిన సంఘటన యిది. ఆ రోజు మా తెలుగు లెక్చరరు పాఠం చెప్పుతూ లక్ష్మి అనే అమ్మాయిని ఏదో ప్రశ్న వేశారు. ఆ అమ్మాయి ఎప్పుడూ 'ఒత్తులు' తీసివేసి అక్షరములను తేల్చి పలుకుతూ ఉంటుంది. ఆరోజు కూడా ఆ అమ్మాయి యధాలాపంగా 'ఒత్తులు' తీసివేసి సమాధానము చెప్పింది. అప్పుడు లెక్చరరు "ఏమి లక్ష్మి! నువ్వు ఎప్పుడూ 'ఒత్తులు' పలకవే? వాటినన్నిటినీదాచి ఏం చేద్దామని?" అని'అడిగారు. ఇంతలో నాప్రక్కనే ఉన్న రత్నమణి అనే అమ్మాయి (బహు కొంటె పిల్లలెండి) "బహుశః లక్షవత్తుల నోము కోసమేమోనండి" అంది. దాంతో మేమంతా ఘొల్లున నవ్వాము. లెక్చరరు కూడా మాతో శృతి కలిపారు.

పి. కమల (హైదరాబాదు)

* * *

తీర్థమహిమ

(రెండవ బహుమతి)

1956 లో మేమంతా తీర్థయాత్రలు సేవిస్తూ ఉత్తరదేశంఅంతటా తిరిగి వస్తున్నాం. మా రైలు బండి మమ్మలను మా స్వస్థలానికి (తెనాలి) చేర్చింది. స్టేషన్‌లో బండి ఆగగానే హడావుడిగా సామానంతా తోటి సోదరులకు అందచేస్తుండగా, ఆగందరగోళంలో ఒక పెద్ద డబ్బా జారి ఒక ముసలమ్మ నెత్తిమీద పడ్డది. ఇహ చూడండి. చుట్టూవున్నవాళ్ళంతా కొట్టడానికి సిద్ధపడ్డారు. ఆ వృద్ధురాలు తిట్టడం ప్రారంభించింది. ఎటునుంచి, ఏ చేతులు నా వీపు మీద పడతాయోనని తెల్లబోయి చూస్తున్నాను. ఓక్షణముంటే అంత పని జరిగేదే! ఆ డబ్బాలోని నీరంతా క్రింద పలికిపోయిందేమో!

"ఓరి వెధవా! కాశీనుంచి తెచ్చిన గంగా జలమంతా నేలపాలు జేశావురా!" అంటూ నా మిత్రుడు విచారాన్ని తెలియజేశాడు

ఎప్పుడైతే గంగాజలమని విన్నారో ఆ పెట్టెలోని వాళ్ళంతా క్రింద జలికిపోయిన నీళ్ళ తలమీద చల్లుకున్నారు. ముసలమ్మకు దెబ్బ తగిలినా, "పొరపాటున తిట్టాను నాయనా, ఇది గంగా జలమా!" అంటూ కాశీకి వెళ్ళి వచ్చావు పుణ్యాత్ముడవని క్రిందజారుతున్న నీరంతా వంటినిండా పులుముకుంది బ్రతుకు జీవుడాని ఒక్క దణ్ణం పెట్టి బండి దిగి వచ్చాం. ఆ దెబ్బతో అందరకు పాప పరిహారం జరిగింది.

శివానంద్ (మద్రాసు)

★



శ్రీశైల జీర్ణోద్ధరణనిధికి ఆంధ్రపత్రిక ద్వారా సేకరించిన లక్షరూపాయలు సచిత్రవారపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ ఇటీవల జూబిలీహాలులో (హైదరాబాదు) ఏర్పాటైన సభలో ముఖ్యమంత్రికి చెక్కు ద్వారా అందజేశారు.

బలాబలాలపరీక్షకు పర్వతాల ఢీ: పాలసరఫరాపథకం సాధకబాధకాలు

కౌటిల్య

ఎన్నికల అనంతరం శాసన సభ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి తప్పకుండా పోటీ చేస్తానని లోక్ సభకు వచ్చే ప్రసక్తి లేనే లేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య స్పష్టం చేశారు. ఎన్నికలింకా ఆరంభమవలేదు. నామినేషన్ కూడా దాఖలు చేయలేదు. ముందే ఎందుకీ ప్రకటన అని కొందరూ ప్రశ్నించవచ్చు. కాని శాసనసభకు అభ్యర్థిగా లేకుండా, తాను ముఖ్యమంత్రిగా రానున్నట్లు పరోక్షంగా ప్రచారం చేయించేవారున్నప్పుడు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉంటూ, మళ్ళీ శాసనసభకు పోటీ చేస్తున్న వ్యక్తి తన వైఖరిగురించి ఖచ్చితమైన ప్రకటన చేయడంలో తప్పేమీలేదు. నిజానికి ఈ ప్రకటన ఏనాడో చేసి ఉండాల్సింది.

అయితే ఇన్నాళ్లూ శ్రీ సంజీవయ్య మౌనం వహించడానికి కారణం ఉంది. అవతల ఈ పదవి నాశిస్తున్నవారు కాంగ్రెస్ అధ్యక్షులు. శ్రీ సంజీవరెడ్డి పై అంతస్థుకు తగినంత పలుకుబడి, క్రింది స్థాయిన అంటే రాష్ట్ర కాంగ్రెస్‌లో బలమైన వర్గంగల వ్యక్తి. అటువంటప్పుడు, ఒక నిర్ణయానికి వచ్చే ముందు, తన బలాన్ని అంచనా వేసుకోడానికి, తనకు కుడి భుజాలు అనుకున్నవారి నిలకడ గురించి నమ్మకం కుదుర్చుకోడానికి శ్రీ సంజీవయ్యకు వ్యవధి అవసరం. అది గాక అధిష్ఠానవర్గం వైఖరి ఏమిటో కూడా తెలియాలి గదా.

అందుకే ఢిల్లీ కాంగ్రెస్‌కు పెద్దలైన నాయకులతో ముఖాముఖీ చర్చలు జరిపేవరకూ ఆగవలసి వచ్చింది. ఇప్పుడా మహాసభనుంచి తిరిగిరాగానే, శ్రీ సంజీవయ్యచేసిన ఈ ప్రకటనమునుబట్టి, శాసన సభా కాంగ్రెస్ నాయకత్వానికి పోటీ ఖాయమని స్పష్టమైంది. అయితే, శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా రావాలన్నదే అధిష్ఠానవర్గం అభిమతమని, ఆవిధంగా నిర్ణయం చేశారని, పత్రికలలో వచ్చే ఊహాగానాలు అంత నిజమనిపించవు. అధిష్ఠానవర్గంలో కొందరు శ్రీ సంజీవరెడ్డికి అనుకూలురై ఉండవచ్చు; అలాగే కొందరు సంజీవయ్యకు కూడా అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతమాత్రం చేత ఉభయులలో ఏ ఒక్కరిని అధిష్ఠానవర్గం బలపరుస్తోందనడానికి వీలులేదు. నిజానికి ఇది ఎన్నికల అనంతరం శాసనసభలో, ఉభయులకు ఉండే బలాబలాలనుబట్టి ప్రజాస్వామ్యసూత్రం ప్రకారం తేలవలసిన సమస్య. అటువంటప్పుడు అధిష్ఠానవర్గం, ఈ ఇరువురిలో ఎవరికన్న మెరుగ్గా ఉన్నారో వారినే ఎన్నుకోవాలని శాసన సభ పార్టీని ఆదేశించలేదు; అది నియంతృత్వమనిపించుకుంటుంది. అలా ఆదేశించే అధికారం లేనప్పుడు ఒకరిని ముఖ్యమంత్రిగా నిర్ణయించే అవకాశం ఉండదు. కాగా, పోటీకి సిద్ధమైతే ఈ ఉభయులకు, కేవలం పార్టీలో వారివారికుండే బలాలే ఆధారంగాని, పైవారి ప్రాపుండదు. ఇది గమనించే శ్రీ సంజీవయ్య పోటీచేయ నిశ్చయించుకున్నారు.

పోటీ తప్పనిసరియైతే ఫలితం ఎలా ఉండేదీ ఇప్పుడే ఊహించడం కష్టం. ఇప్పుడు ఉభయ వర్గాలవారు నిలబెట్టిన అభ్యర్థులలో ఎందరు గెలుస్తారో, ఎందరు ఓడతారో, గెలిచినవారిలో ఎందరు తమ నాయకులను అంటిపెట్టుకొని ఉంటారో తేలితేగాని ఫలితాన్ని చూచాయగా చెప్పలేం.

ఇంతకూ శ్రీ సంజీవరెడ్డి పోటీకి ఎన్నికలైన వెంటనే వస్తారా అన్నది స్పష్టంగా తేలలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడి పదవి మామూలుగా అయితే, క్రితం డిసెంబర్‌లో పూర్తి కావలసి ఉంది. కాని జనరల్ ఎన్నికల మూలంగా కాంగ్రెస్ ఎన్నికలను వాయిదా వేయడంవల్ల 1962 సెప్టెంబర్‌వరకూ శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షులుగా ఉండాలి. అలా ఉంటారో, లేక రివాజుకు భిన్నంగా మధ్యలోనే వదలి వస్తారో చూడాలి.

* * *

57-వ పేజీ చూడండి

ఈ వారం సినీ విహారం

మధుమూర్తి

మత్స్యకన్య బలాత్కారం

చంద్రభాను ఒక విచిత్రమైన వనంలోకి వచ్చాడు. అక్కడొక నది కూడా ఉంది. నది గట్టున నిలబడిన చంద్రభానుకి ఒక తమాషా కనిపించింది. నదిలో ఎవరో కనుపిస్తున్నట్టుంది. తన ప్రతిబింబమే అనుకున్నాడు అతడు. అవునో కాదో పరీక్షించటానికి అతను వెక్కిరించాడు. ప్రతిబింబం కూడా వెక్కిరించింది. చేతులాడించాడు, ఎన్నో చేష్టలు చేశాడు. అన్నిటినీ ఆ ప్రతిబింబం సరిగ్గా అతడు చేసినట్లే చేసింది. ఇది తన ప్రతిబింబం కానిదేదో అని అతడు నీళ్ళలో చెయ్యిపెట్టి పట్టుకుందామనుకున్నాడు. అంత చెయివేశాడు కాని తిరిగి అతడు భూలోకంలో లేడు. మత్స్యలోకంలోనికి లాక్కుపోబడ్డాడు. మత్స్యకన్య చేసిన తమాషా ఇది.

ఈ కనుకట్టు దృశ్యాన్ని కామెరామెన్ ఆది, మల్లి ఇరానీలు, దర్శకుడు వేదాంతం రాఘవయ్య చాలా తమాషాగా చిత్రీకరించారు. చంద్రభానుగా ఎన్. టి. రామారావు, మత్స్యకన్య యామినిగా కమలకుమారి చక్కగా నటించారు. ఈ సన్నివేశం అంజలి పిక్చర్స్ చిత్రం ''స్వర్ణ మంజరి''కి చెందినది. ఈ చిత్రానికి నిర్మాత, సంగీత దర్శకుడు ఆదినారాయణరావు. రచన మల్లాది రామకృష్ణశాస్త్రి. కళ శేఖర్ అండ్ వాలి. ఈ చిత్రంలో అంజలీదేవి, కన్నాంబ, నాగయ్య, రాజనాల, పద్మనాభం, మీనాకుమారి కూడా నటిస్తున్నారు. స్టూడియో వీనస్.

* * *

ఆరోజు సెట్‌మీద తారలందరూ కనుపించారు. నాగేశ్వరరావు, సావిత్రి, కాంతకుమారి, గిరిజ, వాసంతి, రాజనాల, చలం, చదలవాడ, సీతారామ్, ప్రభాకరరెడ్డి వీరంతా పద్మశ్రీ పిక్చర్స్ చిత్రం "సిరి సంపదలు"కు చెందిన సన్నివేశాల్లో పాల్గొంటున్నారు. అది కనకదుర్గా చికిత్సాలయం. అక్కడొక గదిలో మంచంమీద లత (వాసంతి), ఆమె ప్రక్కన పద్మ (సావిత్రి), ఆ వెనుక రమ (గిరిజ) ఉన్నారు. మంచం పక్కన కుర్చీలో మాసిన గడ్డంతో మధు (చలం) కూర్చున్నాడు.

"మా నాన్న ముహూర్తం నిర్ణయించడానికి సిద్ధమయాడు. నాకు దారి కనుపించలేదు. ప్రసాద్ సలహా చక్కగా పని చేసింది. దేవుడిలా కాపాడాడు". అని కథకోసం పిచ్చివానిగా నటిస్తున్న మధు అంటుండగానే దురదృష్టవశాత్తూ అతని తండ్రి భుజంగం బుసలు కొడుతూ అక్కడికే వచ్చాడు. "కాపాడలేదురా! రాపాడాడు" అంటూ.

"నమ్మించి ద్రోహం చేశాడు. నాయుడుమీద విరోధం నటించి నీకు పిచ్చెక్కించి ఈ పిల్లల్ని ఆసుపత్రిలో చేర్పించాడు. వాడికి బుద్ధిలేకపోతే ఆడపిల్లలు మీకైనా బుద్ధి ఉండొద్దూ!" అని భుజంగం అసలు సంగతి బైటపెట్టాలనుకున్నాడు.

"నాన్నా వీళ్ళకేమీ తెలియదు" అని మధు తన ప్రియురాల్ని, అక్క చెల్లెళ్ళనీ సమర్థించాడు.

"నంగనాచులు పాపం. ప్రసాద్‌తో చెప్పి చేయించింది వీళ్ళు. ముందు నీ పిచ్చి వదలగొట్టి తర్వాత వీళ్ళ పని చూస్తాను" అంటూ భుజంగం తన పుత్రుణ్ణి బరబరా లాక్కుని వెళ్ళిపోతూంటే కాస్త సూరేకాంతంపాలు ఎక్కువగా ఉన్న రమ "మా ఆస్తితో బాటు పాత చెప్పులు కూడా కుక్కలు కాజేశాయి" అని రెండు విధాలుగా భుజంగానికి చురకలు అంటించింది.

ఈ సందడి విని హడావుడిగా చికిత్సాలయం డాక్టరు (ప్రభాకరరెడ్డి), కాంపౌండర్ (సీతారామ్) అక్కడికి పరుగెత్తుకుంటూ వచ్చారు.

ఈ చిత్రానికి దర్శకుడు పి. పుల్లయ్య. కామెరామన్ మాధవ్ బుల్‌బులే. మాటలు పినిసెట్టి శ్రీరామమూర్తి. కళ కృష్ణారావు. సంగీతం వేణు, నిర్మాత వెంకటేశ్వర్లు.



'చిన్నమ్మ శపథం'లో బి. సరోజాదేవి.

తొలిచూపులో తగాదా

ఆ ఇంటికి యజమాని వినోదబాబు. కాని, ఆ ఇంట్లో పరంధామయ్య అద్దెకు ఉంటున్నాడు. వినోదబాబు కాపురం ఉండే ఇల్లు వేరే చోట ఉందన్నమాట. వినోదబాబుకి ఒక కొడుకు రవి, పరంధామయ్యకో కూతురు చిత్ర ఉన్నారు. చిత్ర చాలా విచిత్రమైన యువతి. ఆరోజు పరంధామయ్యగారి ఇంటద్దె వసూలుకి కొడుకు రవిని వినోదబాబు పంపించినట్లున్నాడు. రవి తన జోరు చూపడానికి వచ్చాడు. చిత్రను చూశాడు. వచ్చిన పనిని మరచి

62 వ పేజీ చూడండి



ఇటీవల గుంతకల్లు పురపాలక సంఘ టెన్నిస్ కోర్టును ప్రారంభోత్సవం చేస్తున్న శ్రీ రేలంగి, కుమారి గిరిజ,



స్వామి వివేకానంద జన్మదినోత్సవం ఈ 12 న జరిగింది.

పాశ్చాత్యులకు భారతీయ సంస్కృతిని చాటిచెప్పిన మహనీయుని స్మృతి చిహ్నాలు

విద్యాసంస్థలకు కేంద్రమైన ఉత్తర కలకత్తాలో కారన్‌వాలిస్ స్క్వేర్ సమీపాన సిములియా (సిమ్లా అని కూడా అంటారు) అనే వాడ ఉన్నది. అక్కడ గౌరమోహన్ ముఖర్జీ వీధిలో మూడవ నెంబరు భవనం గత వంద సంవత్సరాలుగా ప్రసిద్ధి పొందింది. 90 సంవత్సరాలకు పూర్వం, 1863 జనవరి 12 వ తేదీన స్వామి వివేకానందుడు ఆ భవనంలోనే జన్మించాడు. ఆయన తమ్ముడు, ప్రముఖ విప్లవ నాయకుడు డా. భూపేంద్రనాథ్ దత్తా దానిలో నివసిస్తూ, ఈ మధ్యనే మరణించారు.

డా. దత్తా ఆ భవనంలో ముందువైపున ఒక గదిలో ఉండేవారు. 80 సంవత్సరాలు జీవించిన ఈ మహా పండితుడు వివేకానందునికంటె 18 ఏళ్ళు చిన్నవాడు. జాతీయోద్యమంలో డా. దత్తా సేవకు ప్రశంసాపూర్వకంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇవ్వజూపిన పింఛన్‌ను ఆయన తిరస్కరించారు. విప్లవాత్మక చర్యల ద్వారా మాతృదేశంలో విదేశీ పాలన తుదముట్టించేందుకు తమ సర్వస్వం ధారపోసిన యోధుల చరిత్రను సంకలనం చేస్తూ చివరి రోజులు గడిపారు. ఐచ్ఛికంగా 15 సంవత్సరాలు విదేశాలలో తలదాచుకొని, శ్రీమతి కామా, శ్యామ్‌జీ కృష్ణశర్మ, చంపకరామన్‌పిళ్ళై, వి. డి. సావర్కర్ మొదలైన జాతీయవాదులతో కలిసి పని చేసిన మహనీయుడాయన. వివేకానందస్వామి జన్మవల్ల పవిత్రమైన ఆ గృహాన్ని సందర్శించడానికి నిత్యాదేశం నలుమూలలనుంచి వచ్చే అసంఖ్యాక శిష్య పరంపరకు డా. దత్తా అనారోగ్యంతో ఉండి కూడా వసతులు కల్పించేవారు.

రామకృష్ణమఠం నిర్వాహకులు ప్రపంచవ్యాప్తంగా సంస్థలు నెలకొల్పారుగాని, మఠం సంస్థాపకుడు జన్మించిన భవనం పట్ల శ్రద్ధ వహించకపోవటం విచారకరం. స్వామీజీ ఆ భవనంలోనే జన్మించారని తెలుసుకునేందుకు సింహద్వారంవద్ద ఉన్న పాలరాతి ఫలకం తప్ప మరే స్మారక చిహ్నాలు ఏవీ అక్కడలేవు.

అదృష్టవశాత్తు డా. దత్తా గ్రంథాలన్నీ వారి కుటుంబానికి, ఆ యింటికి సంబంధించిన పత్రములు మనకు లభిస్తున్నది.

ఆ భవనాన్ని వివేకానందస్వామి ముత్తాతగారు రామమోహన్‌దత్తా 19 వ శతాబ్దం ప్రారంభంలో కట్టారు. రామమోహన్‌దత్తాగారు న్యాయవాది. పర్షియన్, ఇంగ్లీషు న్యాయశాస్త్రాలలో నిష్ణాతుడు. దత్తా కుటుంబానికి అంతకుముందే ఆ పేటలో చాలా ఇళ్ళు ఉండేవి. అయినా రామమోహన్ దత్తాగారు ఈ భవనం నిర్మించుకున్నారు. "అది పురాతన పద్ధతిలో నిర్మించిన పెద్ద భవనం. నేపాల్ దేవదారుకలపతో తయారైన సింహద్వారం ఉన్నది. ఆ ద్వారానికి ఆవల సువిశాలమైన ఖాళీ స్థలంలో తూర్పున పూజామందిరం, పశ్చిమాన పశువుల కొట్టాలు ఉన్నాయి. భవనంలో స్త్రీలకోసం నిర్దేశించిన విభాగంలో ఒక కొలను ఉన్నది. ఈ భవనానికి ప్రక్కన బయలులో గుర్రపు కొట్లు ఉన్నాయి.

రామమోహనదత్తాగారు కాలధర్మం చెందేనాటికి భవన నిర్మాణం పూర్తికాలేదు. ఆయన మరణానంతరం వారసులు ఆస్తి పంచుకున్నారు. వివేకానందస్వామి తండ్రిగారైన విశ్వనాథదత్తాగారి వాటాకు ఆ భవనం వచ్చింది. నరేంద్రుడు ఆ భవనంలోనే జన్మించాడు. ఆ తరువాత కొంత కాలానికి వారా ఇల్లు విడిచి, వివేకానందుని మాతామహుని భవనంలో స్థిరపడిపోయారు. దానిని ఆయన తమ కుమార్తెకు సంక్రమింపచేశారు. ఆ ఇల్లు రామతనుబోస్ వీధిలో ఉన్నది.

దత్తా కుటుంబానికి చెందిన ఆవరణలో ఇప్పుడు మిగిలివున్నవల్లా వివేకానందుడు జన్మించిన భవనం, సింహద్వారం మాత్రమే. ఈ భవనంలో వివేకానందుడు ఏ గదిలో జన్మించింది ఇదమిత్థంగా తెలియదు.

19 వ శతాబ్దంలో దత్తావారి భవనం బెంగాల్‌లో సాంస్కృతిక పునరుజ్జీవనానికి కేంద్రంగా ఉండేది. విశ్వకవి రవీంద్రుని తాతగారు మహర్షి

66-వ పేజీ చూడండి

హరి వంశము

హారిత శివశర్మ

సాందీపనిపర్వం - 44

ఆ దినము రాజునకు పూర్తిగా దుర్దినమువలె నున్నది. ఆ రాత్రియు నట్టులుగనే గడచుచున్నది. మధ్యలో పౌండ్రకుని ఈ లీలలు. తనది ఏమి జీవిత మనుకొనినాడు మహారాజు. ఆయన తలఎత్తి కుమార్తె ముఖమును చూడలేకపోయినాడు. ప్రక్కకు తిరిగి పండుకొనినాడు. పౌండ్రకున కిది యేమియు పట్టము కాలేదు.

"మాతులా! గోవర్ధనోద్ధరణ మెట్లున్నది?

మహారాజునకు కోపమో, దుఃఖమో, జుగుప్సయో అసహ్యమో అన్నియు కలిసి తన్ను ఆవేశించినట్లు లున్నది. ఆ ఆవేశములో ఆయన తన మంచముమండి లేచినాడు. సుదక్షిణ ఆయనను పట్టుకొనబోయినది. ఆయన విదలించుకొనినాడు. పెద్ద పెద్ద అంగలతో పౌండ్రకుని దగ్గరకు నడిచిపోయినాడు. అతని కన్నులలో కన్నులుగా చూచినాడు. బయట వర్షము గాలులతో వికట సంగీతముగా సాగుచున్నది. మహారాజు హృదయములో బాధకువలె ఝంఝూ నీగుచున్నది. జీవి కష్టమునుపోలి సర్వ ప్రకృతియు శోకించుచున్నది. రాత్రి తెచ్చిన చీకటులు మేఘము లకు తోడైనవి. పౌండ్రకుని కాగడాలవారు ఎవరిని దారిని వారు పోయినారు. ఆ వానకు, ఆ గాలికి ఎవరు నిల్వగలరు? ప్రకృతియే నిల్వలేకపోవుచున్నది. మూలన పడుచున్నదివలె మూల్గుచున్నది. మహా ఘాత మొక్కడు ప్రకృతి నావేశించగా నది తన యొడలు తెలియని స్థితినిపొంది, తాను తాను కాక పోయి, విటతాటముగ నటుమటు చెందుచున్నది. ఆకాశమువనున్న శబ్దమేమైనదియో తెలియుట లేదు. ఒక్క ఉరుములేదు. ఒక్క మెరుపులేదు. ఆకాశమే జలజల వర్షధారలుగా పడుచున్నట్లు లున్నది. మహారాజు గూడ నా వర్షమువలె నైనాడు. ఆయనలో ఇప్పుడు దుఃఖముచే ద్రవించిపోవుట తప్ప మరియొక్కడు మిగలలేదు. ఆ దుఃఖము తెచ్చిన సర్వవేదమును తప్ప మరి యొక్కడు ఆయ నలో లేడు. దుఃఖము విచిత్రమైనది. అది క్రోధము వలనపుట్టి, కర్తనిప్పహియుడగుటవలన దుఃఖముగా మారుట యున్నది. మహారాజు దుఃఖమట్టిది. మరి ఆ క్రోధ మేల కల్గినది యనగా, తనకు తన కుమార్తె యందుగల మమకారమువలన ప్రేమవలన, వాత్స ల్యమువలన కల్గినది. మహారాజునకు ఇది ఇట్లు కల్గినదని తెలియదు. ప్రేమవలన క్రోధము, ఆ క్రోధమువలన దుఃఖము —ఈ విచిత్రమును రాజు తెలియలేకపోయెను. ఆయనకు తెలిసినది ఒక్కటే. అది పౌండ్రకుని ఔద్ధత్యము. పౌండ్రకుని ఉన్మా దము, అది ఉన్మాదముకాదో, ఈగిర్యుద్ధరణమేమి? అది కృతకగిరి. దానిని వర్ధనమనుట ఏమి దానిని తాను ఉద్ధరించితినని అతని ఈ చెప్పుట యేమి! మహారాజునకు మనస్సు ఆగలేదు. ఆయన సర్వేంద్రియములు అవశములైనవి. ఆయన పౌండ్ర కునితో ఇట్లనినాడు.

"ఎట్లులున్నదా! హిమవంతము తెచ్చి నా నెత్తిన పెట్టినట్లులున్నది! పౌండ్రకా! ఇది యేమి వేష మురా! ఇవి యేమి చేష్టలురా! పెంచి పెద్ద వానిని చేసినందులకు నాకు మంచి మరియాద చేయు చున్నావు? ఈ వేషములు వేయుట కటనుగా నీకు ఇన్ని చదువులను గరపించుచున్నది! నీవు నా ప్రాణ ములను తీయుచున్నావు! పౌండ్రకా! పౌండ్రకా! నీవు నాకు భాగినేయుడవు. నేను ఆ భగినిని ప్రాణాధిక ముగ ప్రేమించినాను. నీవు ఆమె సంగడవుపిలున మవు. నిన్ను గూడ ప్రాణధికముగ పెంచినాను. నా యీ కుమార్తెను నీ చేతులలో పెట్టి సుఖముగ కండ్లు మూయగలననుకొనినాను. పౌండ్రకా! నా ఆ సంతోషమునంతయు నీవు వ్యర్థము చేయుచున్నావు. నీపై నేను వుంచిన విశ్వాసమును వమ్ము చేయు చున్నావు......"

ఆయన ఇక మాటాడలేకపోయెను. ఒడలిలోని నెత్తురుల మొగమున కెగ్రబ్రాకినట్లు, మంది రములోని రత్న దీపముల కాంతిలో ఆయన ముఖ మున రక్తపు ముద్దయై ప్రకాశించెను. ఆయన హృదయములోని ఉద్వేగమును తట్టుకొనలేక, ముఖమున కెగతన్ని, ఆ ముఖమున్న దేశమును నాక్ర మించుకొన్నట్లుండెను. పౌండ్రకునకు అది యేమియు తెలియలేదు. అతనికి తన మాతులుని యీ ఉపాలంభనమే విచిత్రముగా నున్నది. అది అట్లులున్నదని అనిపించగా, అతని ముఖ కవళికలు శరీర విన్యాస పద్ధతులు అన్నియు మారిపోయినవి. సుదక్షిణ అటు తండ్రి ఆక్రోశమును గమనించినది. ఇటు కాబోవు తన భర్తలోని వివణమమును గుర్తించి నది. ఆమె తండ్రిని అవలంబించి పట్టుకొన్నది.

"నాన్నా! ఎందుకిట్లు లావేశము పొందుచున్నారు! బావ ఏదో చేయగా మీ రిట్లు అగుట న్యాయమా! ధర్మమా! ఇట్లుల నా వంక చూడుడు" అన్నది.

మహారాజామె దిక్కు ముఖమును త్రిప్పినాడు. ఆయన కన్ను కొలకులలో నీటి బిందువులు తర లించినవి. ఆయన "తల్లీ!" అనినాడు. ఆమె "తండ్రీ" అన్నది. ఒక్కరొక్కరిని కౌగలించుకొని నారు. మరల పౌండ్రకుడు మాటలాడువరకు వారి కొడళ్ళు తెలియలేదు. తెలిసినంతలో రాజునకా మంచ మదికమ్మినది.

"మాతులా! నేనేమి చేసినాను. నేనును వాసు దేవుడనని నీకు ప్రత్యక్షముగ చూపించినాను. యాదవుల వామదేవుడు వాసుదేవుడైనచో, నేనేల వాసుదేవుడను కారాదు. అతడు చేసిన పెన్ని ములు పూర్వములనికదా లోకమనుచున్నది. నేను అవి అట్టివి కావని, వాని నాచరించు వాసుదేవు డింకొకడు కల డని నిరూపించినాను. నిజమునకు అసలు వాసు దేవుడెవ్వడు. నేను అతని వాసుదేవుడనిపించుకోగల అర్హత గూడలేదు. నాకువున్నది. నేను నిన్ను నుపవకు మరియొక రూపమున రాజును. అతడుకాదు. 'ఇది మీకు నిరూపించి చూడగా, మీరు నన్నేమో అను చున్నారు. నన్ను నిందించుచున్నారు సుదక్షిణా! నీవు చెప్పు. నేను ఏమి తప్పు చేసితిని."

సుదక్షిణ తండ్రిని మంచముపై పండుకొనబెట్టినది. తాను ఆయనప్రక్కగా, ఆ మంచము మీదనే ఆసీనయైనది. ప్రకృతి ఊర్పులిసికొని, వదలిన నిశ్వాసమువలె గాలి వీచినది. ఇంత పట్టు వర్షావేగముచేత ధూతమగుటవలన కల్గిన శ్రమను జలరూపమున విసర్జించుచున్నదివలె జోరున నీరు కారినది. వాతాయనమును మూయవలయు నన్న జ్ఞానమే అక్కడ నంతవరకు ఎవ్వరికిని కల్గ లేదు. ఇప్పుడు ఆ వర్షపుగాలి లోనికి ప్రవేశించిన దని, అది మహారాజు నామయమును అధికముచేయ వలంతియని సుదక్షిణ కనిపించినది. ఆమె మంచము మీదనుండి లేచి, వాతాయనమును చేరి, దానిని మూసినది. మరల తండ్రిమంచమును దరిసినది. మంచముమీద కూర్చున్నది. తండ్రి స్థితి యేమో చెడిపోవుచున్నట్లు ఆమెకు అనిపించినది. మరి తనకు కాబోవుభర్త, ఈ మేనబావ ఇప్పు డది యేమియు పట్టించుకొనుటలేదు. తన సొద యేమియో తాను చెప్పికొనుచు పోవుచున్నాడు.


"మీరు అతనిని చూడలేదు. అతనిని నేను చూచితిని. అతడు నల్లగా నున్నాడు. నిజము చెప్పె దను. అందముగా నున్నాడు. నల్లనితనములో అంతటి అందమున్నదని నాకు, అతనిని చూడగా తెలిసినది. నిర్మేఘమైన ఆకాశ మెట్లులుండును, అతడును అట్లులున్నాడు. సుదక్షిణా! నీవు తమాలవృక్షములను కాంతిని ఎప్పుడైనా చూచినావా! అతని కాంతి యట్లు లున్నది. నేనుమాత్రము అట్లులెందుకు ఉండ రాదు. మాతులుడు నేను ఉన్మాది ననుకొనుచున్నాడు. నాకు నవ్వు వచ్చుచున్నది. నేనీ పనులన్నియు తెలిసి చేయుచుండగా, ఉన్మాది నెట్లగుదును? మరి నా కన్న అతనికి తెలిసిన దేమియున్నది? ఏమియును లేదు."

పౌండ్రకుడు విచిత్రముగా నవ్వినాడు. ఆ నవ్విన పద్ధతియు విచిత్రముగా నున్నది. సుద క్షిణ ఆశ్చర్యపడినది. మహారాజేమియో అనబోయి నాడు గాని, సుదక్షిణ ఆయనను వారించినది. రాత్రి సమయమున పద్మములు విచ్చునా! పౌండ్రకుడు నవ్వగా, అతని ముఖము పద్మము వికసించినట్లు లున్నది. అతని ముఖముకానిముఖము అందు అధ్యా రోపితముకాగా, అతనిదియు, అతనిది కానిదియునయిన ముఖము ఆమె కన్నులలో నవభాసించినది. పౌండ్ర కున కిది యేమియు తెలియదు. అతని ధోరణిలో నతడు మాటాడుచునే యుండెను.

"సుదక్షిణా! నేను ఈ శరీరము నాది యను కొనుటలేదు. మరి ఈ శరీరమే ఒక వేషము. నేను

57-వ పేజీ చూడండి

చదువుల్రావు



ఈవేళ మీకు కొన్ని ఇంపార్టెంట్ క్వెశ్చన్స్ చెప్తాను.
నోట్ చేసుకోండి... మొదటిది....
ఇది చాలా ఇంపార్టెంట్ క్వెశ్చన్.. నేను ఇదివరకు ఎగ్జామినేషన్స్‌కి వెళ్ళినప్పుడు కూడా ఈ క్వెశ్చనే నాకు వచ్చింది.
మార్చిలోనా, సెప్టెంబరులోనాండీ?
సత్యమూర్తి

ఆనందానికి గడప అడ్డు తగిలి గోపిని బోల్తా కొట్టించబోయింది. తమాయించుకుని ముందుకు తూలి, రెండు పెద్దడుగులు వేసి ఆగాడు. ఒళ్లెరుగని సంతోషం వస్తే కళ్లముందు ఏమున్నది కనపడదు. జ్ఞానేంద్రియాలన్నీ దానితో ఒకట్రై తమ తమ కర్తవ్యాలకు తాటుక పెడతాయి గామోలు! గోపి కంటినిండా చిత్రమైన వెలుగు. అతనికి ఎవరితో ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో అర్థం కావటంలేదు.

'అమ్మా ! .... అమ్మోయ్ !' అనరిచాడు.

గది గోడలు కూడా ఉలిక్కిపడి దగ్గరగా వచ్చి వంగతు లేమిటున్నాయ్.

వంటింట్లోంచి పార్వతివచ్చింది. ముఖంలో అక్కడక్కడ అప్పు ఇచ్చిన వాడిలా కదలకుండా కూర్చున్న పీటబొట్లు. జుత్తు గాలితో ఆడుకోటానికి వస్తానంటుంటే, జెడపిన్నులు వారు వొక్కికూర్చోమంటున్నాయ్. చేతిలో అట్లకాడ, ముంజేతిమీద మసిబొట్టు—గోపి అమ్మను చూసి తెల్లబోయాడు. ఈపాటికి అమ్మ దువ్వి జడేసుకుని చక్కగా తయారై 'నాన్నొస్తారు. నాన్నొస్తారు' అంటూ నిలబడాల్సింది. ఏమిటీ మార్పు ?

'అమ్మా ! అలా ఉన్నావేం ?' అనడిగాడు.

పార్వతి కంగారుపడింది. ఎలా ఉంది తను ? కుడివైపుకు కొద్దిగా కదిలేసరికి ఎదురుగా ఉన్న అద్దంలో ప్రతిబింబం పూర్తిగా కనపడింది. మరుక్షణం ఆమె ఫక్కుమంది.

'అదా ? .... వంటమనిషి నిలిచిపోయిందిగా మరి !—అందుచేత నాన్నగారు మరొకర్ని కుదిర్చే వరకు నేననే ఆపని చేయాల్సింది.'

'అయ్యయ్యో ! .... నిన్ను చూస్తే జాలి వేస్తోందమ్మా ! నీకు నేను సాయం చేయనామ్మా? పార్వతి మళ్లీ ఫక్కున నవ్వి, చుబుకానికి చేయి ఆనించి, ముద్దుల కొడుకుకేసి కోటి ప్రేమ నేత్రాలతో, ఆప్యాయంగా చూసింది. నున్నటి పాలబుగ్గలు, చెరిగిన క్రాపింగు, పొద్దున్ననగా దువ్వింది సాయంత్రందాకా కుదురుగా ఉంటుందా? కళ్లనిండా అమాయకత్వం. తెల్లటి పాంటుమీద అక్కడక్కడా మట్టి మరకలు. చొక్కా సంగతి సరేసరి— సన్యాసం పుచ్చుకున్నట్టుంది. మోయలేనన్ని పుస్తకాలు. గోపిని చూసేసరికి ఆమె గుండెలో వాత్సల్యం పొంగిపొరలింది. చటుక్కున బుగ్గలమీద ముద్దు పెట్టుకుంది.

'పాపం ! .... ప దే ళ్ళ నిండినపండుముసిలాడవు. జాలిపడుతున్నావు. బాగుంది—అది సరేకాని కొండంత గొంతుకతో ఎందుకు పిలిచావ్ ?'

'అమ్మా! అమాకే! నేనివాళ ఓ గొప్పపని చేశాను.'

'ఏమిట్రోయ్ అది ? .... కొంపదీసి మేష్టారడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పావా ఏమిటి ? అయితే ఇవాళ వర్షం కురుస్తుంది' అంటూ విరగబడి నవ్వసాగింది.

తన బుద్ధి మాంద్యాన్ని ఎత్తిచూపినందుకు రామం చిన్నబుచ్చుకుని బుంగమూతి పెట్టాడు.

'ఫో ! .... అమ్మా ! నేను బాగానే చదువుతున్నా. ఈమారు ఒక్క పరీక్షలో కూడా తప్పను చూడు.'

'సరే చూద్దాం. అవతల నాకు బోలెడు పనుంది. అసలు సంగతి చెప్పు.'

'ఓ గొప్ప పనిచేశానమ్మా ! బళ్లోంచి వస్తుంటే ఓ ముసిలావిడ, ఓ అమ్మాయి ముందు నడిచిపోతున్నారు. ఉన్నట్టుండి పాపం, ముసిలావిడ కింద పడిపోయింది. ఆ వీధిలో మనుష్యు లెవరూ లేరు. గబగబ వెళ్లాను. ఆ అమ్మాయి ఏడుస్తూ 'బామ్మా ! .... ఏమైంది ?' అనేడుస్తోంది. వాళ్లను చూసేసరికి నాక్కూడా ఏడుపు వచ్చిందమ్మా. ఆ అమ్మాయి నాకంటే పెద్దదే ననుకుంటా. చిరుగు పరికిణీ, చింపిరితల. పాపం, డబ్బులేనివాళ్ళు గామోలు. ఏమైందనడిగితే మరీ ఏడవసాగింది. గబగబ ఎదురుగా ఉన్న ఇంట్లోకి వెళ్లి గ్లాసుడు నీళ్ళు తీసుకొచ్చి మొహంమీద జల్లాను. నెమ్మదిగా లేచి కూర్చుంది .... మిఠాయి కొనుక్కోమని నువ్వు పొద్దున్న అణా యిచ్చావు. జ్ఞాపకం ఉందా? మిఠాయిలమ్మే మనిషి ఇవాళ రాలేదు. దాంతో ఒక సోడా కొని ముసిలావిడ కిచ్చాను. తాగి నన్నెంతో పొగడింది. ఆ అమ్మాయి, నేను చెరో చెయ్యి పట్టుకుని తీసికెళ్లి ఓ అరుగుమీద కూర్చో బెట్టాం. ఆవిడ నాగురించి అడిగితే అంతా చెప్పాను. నాదగ్గర రెండు చాకలేట్లు బాకీఉంటే ఆ అమ్మాయికొకటిచ్చాను. ఆలస్యమైతే నువ్వు కోప్పడతావని గబగబ ఇంటికి వచ్చేశాను.'

పార్వతి ఆశ్చర్యంతో వింది. అనురాగం హృదయాన్ని పూర్తిగా ఆక్రమించుకోగా గోపిని అమాంతం కావలించుకుంది.

'మంచిపని చేశావు. ఆపదలో ఉన్నవార్ని ఆదుకోటం మన ధర్మం. ఎవరూ బోధించకపోయినా నీ కిలాంటి పరోపకార బుద్ధి కలగటం నాకు గర్వంగా ఉంది.....కాఫీ తాగుదువుకాని రా .... '

'వస్తాను కాని, ఆ ముసలావిడ కింద పడితే మళ్లీ ఎవరు సాయపడతారు ? అదే నాకు బాధగా ఉందమ్మా !'

'ఎవరో నీలాంటి అబ్బాయి ఎదురుపడతాడు. అదంతా భగవంతుడి కర్తవ్యం. ఆ ముసలావిడతో నువ్వు కలకాలం ఉండగలవా మరి ?'

గోపి అర్థమైనట్టు తల వూపాడు.

కాఫీ తాగి, ముఖం కడుక్కుని, బట్టలు మార్చుకుని పదినిమిషాల్లో హాల్లోకి వచ్చాడు.

'వకీలు చలపతిగారిల్లు ఇదేనాండి ?'

గోపి ఉలిక్కిపడ్డాడు. పార్వతి కంగారుగా వెనక్కి తిరిగింది.

'అవును—ఏంకావాలి మీకు ? ఎవరు మీరు'—ముసిలావిడకేసి, అమ్మాయికేసి గోపి పరీక్షగా చూశాడు.

'అమ్మా ! .... వీళ్లేనే ! .... వీళ్ల గురించే ఇంతసేపూ చెబుతున్నా. అదుగో ఆ అమ్మాయి. ఇదుగో అవ్వ !' అంటూ గంతులేశాడు గోపి.

పార్వతి ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ముసలావిడ ఇంట్లోకి వచ్చేసింది.

ఆ అమ్మాయి చేతిలో ఉన్న పెట్టెను నేలమీదుంచి చతికిల పడింది.

'నీ కొడుకు చాలా బుద్ధిమంతుడమ్మా ! నన్ను రక్షించి ప్రాణదానం చేశాడు. నేను పోతే, ఈ మహాపట్నంలో, నడివీధిలో రుక్కు అడుక్కోవలసిందేగా !' అంది ప్రేమగా ఆ అమ్మాయి తల నిమురుతూ, ముసిలావిడ.

'ఓహో ! .... ఈ అమ్మాయి పేరు రుక్కన్నమాట!' అనుకున్నాడు గోపి.

పార్వతి విన్నా, వినకపోయినా ముసిలావిడ ప్రసంగం కొనసాగించింది.

'దానికి నేనే దిక్కు. ఈ డెబ్బైఏళ్లకు పైగా నేనేం చేయగలను ? దానికి పన్నెండు దాటాయి. పెంచి పెళ్లిచేసే స్తోమత నాదగ్గ రెక్కడుంది ? అదంతా తరువాత మాట్లాడుకుందాం. నాలి కెండిపోతోంది. కాసిని మంచినీళ్ళు తీసుకురామ్మా !'

'పావుగంట క్రితమే కదా బుడ్డెడు సోడా తాగింది..... అప్పుడే దాహమా ?' అని ఆశ్చర్యపోయాడు గోపి.

పార్వతి రెండు గ్లాసుల నిండా మజ్జిగ తీసుకొచ్చింది. ఆమె కిదంతా అయోమయంగా కారుమబ్బుల్లో వెలుగులా ఉంది.

'చలపతి ఎన్నింటికి వస్తాడమ్మా ?' అంది మజ్జిగ తాగుతూ.

'వచ్చేవేళైంది .... ఆయన్ని మీకు తెలుసా ? మీ రెవరో నా కర్థం కావటంలేదు. కాస్త చెబితే బాగుంటుంది.' అంది వినుక్కుంటూ పార్వతి. భర్త వచ్చేవేళకు వంటలక్క వేషంతో ఉండటం ఆమె కిష్టంలేదు. ఎవరో దారినపోయే ముసిల్ది ఆ ఇల్లంతా తన స్వంతమైనట్టు తిష్ఠవేసుక్కూచుంది.

'నే నెవర్నో తెలిస్తే నా వునికిని అసహ్యించుకుంటావ్. అందుకే ఒక్కసారిగా చెప్పలేను. నిజాన్ని నువ్వు సహించలేవు. నువ్వే కాదు. నీ స్థితిలో ఉన్న ఏ స్త్రీ సహించలేదు .... కనక చలపతి వచ్చాక మాట్లాడుకుందాం.'

పార్వతి ఆ యిద్దర్నీ పరీక్షగా చూసింది. ఆమె గుండెలు గబగబ కొట్టుకున్నాయి. సుగుణ ఫోటో ఆమె ఎప్పుడో చూసింది. ఆ పోలికలు రుక్కులో...

'గోపి ! నీకేంపని యిక్కడ ? పోయి ఆడుకో !' అని గద్దించింది. అతను కిక్కురు మనకుండా కదలిపోయాడు.

46 పేజీ చూడండి





వనితా వాణి

మహిళల అవస్థలు

"మధ్యతరగతి మహిళల అవస్థలు" గురించి బాగుగా తెలియజేశారు. ఒక్కొక్కసారి వీరి అవస్థలు తల్చుకుంటే నా గుండె "గుభేలు" మంటుంది.

అల్లచెర్వు అన్నపూర్ణారంగయ్య (గుంటకల్)

* * *

ఈమధ్యను చాలా యిబ్బందులు, అవస్థలు మధ్యతరగతివారు ఎదుర్కొనవలసి వస్తున్నది.

కె. సూర్యనారాయణమ్మ (మద్రాసు)

* * *

కుమారి రమ గారు మధ్యతరగతి మహిళల అవస్థలు గురించి వ్రాయాలని మొదలుపెట్టి కాలేజీలలో చదివే ఆడపిల్లల అవస్థలే తెలిపారు. చదువుకోనివారి అవస్థలు తెలుపలేదు. వాటిని గూర్చి కూడ రాస్తే వ్యాసం సమగ్రంగా ఉండేది.

ఎస్. శచి (మద్రాసు)

* * *

రమగారు వ్రాసినది సబబుగానే ఉంది. అందులో అసహజమూ, అబద్ధమూ లేదు. ఇది కేవలం వాళ్ల వూళ్లో మాత్రమే కాదు. దాదాపు అంతటా ఉన్నదే! నేనూ విద్యార్థినినే. నాకు కూడా అలాంటి సాధక బాధకాలు తెలుసు. కాని రమగారు ఇంకా చాలా విషయాలు వదిలేశారు. బహుశా భయపడ్డారేమో! సినిమాల్లోని కొన్ని వూతపదాల్ని ఆడపిల్లల (విద్యార్థినుల) మీద ప్రయోగించడం పరిపాటయింది యీనాటి విద్యార్థులకు. మనం ఎన్ని వ్యాసాలు వ్రాసినా ఏం లాభం? వాళ్ళు చదివి అర్థం చేసుకోవాలి గాని. ఏది ఎలా ఉన్నా విద్యార్థినుల అగచాట్లని బయట పెట్టిన కుమారి రమని అభినందిస్తున్నాను.

కుమారి. ఎ. లక్ష్మి (తిరుపతి)

* * *

సోదరి కుమారి రమగారి ప్రతి వాక్యముతో నే నేకీభవించుటకు వారి వంటి అనుభవమే కారణము. నీతిలేని రోమియోలు మన దేశమున ప్రబలుదురనే, అయిదేండ్ల ప్రహ్లాదుని "కన్నుదోయికి నన్యకాంత లడ్డంబైన మాతృభావము చేసి" మరలించినాడు మన పోతన—వ్యక్తికి సామాజిక సామాన్య స్వేచ్ఛ అయినను లేకున్న బ్రతుకుట యెట్లో! చదువు చదువుకొరకు బిడ్డలకు చెప్పించే తలితండ్రులు మిక్కిలి అరుదు. తర్వాత డబ్బు గొడవ.

వేరాల ఇందిరాకుమారి (గుంటూరు)

లౌడ్ స్పీకర్లు

కర్నూల్లో మేము ఉన్నప్పుడు మా ఇంటి వెనుక అదేదో మఠము ఉండేది. ఆ మఠములో వాళ్ల గురువు పుట్టినరోజు మూడు రోజులు చేసేవారు. అబ్బ! ఆ మూడు రోజులు విరామము లేకుండా రికార్డులు పెట్టేవారు. దానికి తోడు మైక్. ఆ మూడు రోజులు మాకు నిద్ర ఉండేదే కాదు.

ప్రియదర్శిని (హైదరాబాదు)

* * *

"లౌడ్‌స్పీకర్లు" అన్న వ్యాసం బాగా రాసేరు. ఈ రోజులలో యే శుభకార్యాలు జరిగినా, ఎవరూ మనకు చెప్పకపోయినా ఈ స్పీకర్ల ద్వారా మనము ఫలానాచోట ఏదో శుభకార్యము జరుగుతున్నదని తెలుసుకొనవచ్చును. ఒక్కొక్కమారు ఈ గొడవ భరించలేనంత బాధగా తయారవుతుంది. నేటి ఆధునాతన యుగంలో శాస్త్రీయ సంగీతం కన్నా సినిమా సంగీతమే ప్రజల్ని ఆకర్షిస్తున్నది. పట్టణవాస ప్రజలకే ఈ శాస్త్రీయ సంగీతం రుచించనప్పుడు పల్లెటూరి ప్రజల సంగతి వేరే చెప్పాలా!

ఇప్పుడు దేవుని సన్నిధానంలో భగవంతుడి నిమిత్తమై ఏ కార్యాలు జరిగినా కూడా సినిమా పాటలతో ఈ స్పీకర్లు మహా గొడవ చేస్తున్నాయి.

కుమారి దోసపాటి (బరంపురం)

* * *

పాటలు వినడం విసుగని వ్రాసినారు. మాకు ఎంతో సరదా. మాకు తెలిసినవాళ్ల యిళ్లల్లో శుభకార్యములు జరిగే స్పీకర్లు పెడతారా! పెట్టండి మాకు కొంతసేపు సరదాగా ఉంటుంది అంటాం.

సాధనాల సరోజిని,
జవ్వాది సత్యవతి (భువనేశ్వరం)

* * *

పి. అనసూయగారు "లౌడ్‌స్పీకర్లు" గురించి చక్కగా వ్రాశారు. ఒకరోజు అయితే సరదాగానే ఉంటుంది. అదే రెండురోజు లయితే బోరు కొడుతుంది. ఆ పాటమీద విలువ పోతుంది. దేనికైనా మితి ఉండాలికదా?

ఎస్. సుజాత (మద్రాసు)

* * *

వ్యాసం చదువుతుంటే మొన్న మావూరులో జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది. ప్రతివారిని లౌడ్‌స్పీకర్లు పెట్టుకోవద్దని కాదు. మొన్నటిదినం మా వీధిలో అమ్మాయిని స్కూలుకు పంపుటకని లౌడ్‌స్పీకర్లు పెట్టేరు. ఇంక ఎందుకు మాకు ఏపనిచెయ్యాలో తోచలేదు. ఆ ఒక్కరోజు వచ్చి నంతపని అయ్యింది.

ఎ. అమరావతీదేవి (పొన్నూరి)

* * *

ఎలక్షన్లు దగ్గర పడుతున్న ఈ రోజుల్లో పి. అనసూయగారు లౌడ్‌స్పీకర్లపై వ్రాసిన వ్యాసం చాలా సమయోచితంగా ఉంది. ఈ వ్యాసం చదువుతుంటే మా శ్రీవారు చెప్పే విషయం గుర్తు వస్తుంది. ఆయన సామర్లకోటలో ఎ. ఎస్. యం. అటు బెజవాడనుండి ఇటు వాల్తేరు వరకూ పని చేసే కంట్రోలు ఫోను, పిఠాపురం, కాకినాడ స్టేషన్స్‌కి వేరే ఫోన్లు. రోడ్లమధ్య ఉండేగేట్లకు రెండుఫోనులూ ఉంటాయట ఆయన ఆఫీసులో. వారి ఆఫీసు వెనకే ఒకరు ప్రతి లక్ష్మివారం రాత్రి 9 నుండి తెల్లవారేదాకా సాయిబాబా భజన చేస్తారట. భజనంటే మామూలు భజనకాదు. మైకులూ, పూర్తి వాద్య బృందంతో సహా సంకీర్తన సినిమా వరుసలు. ఇక ఫోనుల్లో అవతలివారు చెప్పేది తెలిక ఆ రాత్రి డ్యూటీలో ఉండే వారుపడే అవస్థ ఇంతా అంతాకాదట. దూరలోకంలో ఉండే దేవుళ్ళకు వినిపించాలనా ఈ మైకులు? ప్రతీ పూరికి ఇన్ని గంటల వరకూ ఇంత 'వాల్యూం'తో మాత్రమే స్పీకర్లు పెట్టాలని రూల్ పెడితే బాగుంటుంది.

మంకర సత్యవతి (కాకినాడ)

* * *

వరకట్నాలు

విశాఖగారు వ్రాసిన ఆడపిల్లలు—వరకట్నాలు అను వ్యాసములో నిజముగా కొన్ని సంసారములలో జరుగుచున్న విషయాలు విశదీకరించినారు. ఈ వ్యాసమును చదివిన కొంతమంది తండ్రులు మనస్సును మార్చుకుంటారని నా నిశ్చయము. ప్రభుత్వమువారు కూడ తగిన సహాయములు చేయగలరని నా నమ్మకము.

ఉదయగిరి నాగ సుగుణావతి (బందరు)

* * * *

మానవుడిలో ఎంత విజ్ఞానం పెరిగినా, ఎన్ని బిల్లులు వచ్చినా ఈ కట్నం బాధ మాత్రం తప్పడం లేదు. కట్నాలు ఇచ్చుకోలేక, పెండ్లికాని ఆడపిల్లలు గల తలిదండ్రులు తమవల్లగదా తల్లి దండ్రులకు ఇంత కష్టము అని ఆడపిల్లలు బాధపడుతున్న గృహాలు అనేకము. అమ్మాయిని చూడటానికిరండి అని పిలుస్తే, ముందు ఎంత కట్నమిస్తారో చెప్పండి అని అనేవారు కొందరు. మాకు కట్నం అక్కర్లేదండి. పిల్ల నచ్చితే చాలు అంటూ, వ్యవహారంలోకిదిగాక మాతాహతకు తగినంతైనా ఇవ్వకపోతే ఎల్లాగండి అనే వారు కొందరు. అమ్మాయికి కట్నం ఇవ్వలేక బాధపడ్డ తల్లి దండ్రులే తిరిగి తను కొడుకులకు ఎంత ఎక్కువ కట్నం రాబట్టాలా అని ఎదురు చూస్తుంటారు. కట్నం తీసుకోవడం నేరమని అందరికి తెలుసు. తెలిసి కూడా ఆ నేరమే పదే పదే చేస్తున్నారు. ఆడపిల్లగలవారు ఇవ్వమనరు. అబ్బాయి తల్లి దండ్రులు తీసుకోమనురు. రచయిత్రి అన్నట్లు ముందు

సంఘంలో మార్పు రావాలి. ఎవరికి వారు ఇష్టం ఇవ్వము, పుచ్చుకోములని నిర్ణయించుకుని అమలు జరిపితే అందులోగల సుఖము వారికే అర్థమవు తుంది. అప్పుడు ఏ బిల్లులు అక్కర్లేదు. ఏ చట్టము అక్కర్లేదు.

యస్. వసంతా నారాయణ (వేటపాలెం)

* * *

కుటుంబ నియంత్రణం

కుటుంబ నియంత్రణ గురించి రచయిత్రి చాలా బాగా వ్రాసినారు. వ్యాసం చదువుతుంటే ఒక కుటుంబం జ్ఞాపక మొచ్చింది. పాపం. ఆదాయం తక్కువ. పిల్లలు చూస్తే ఎక్కువ. ఇంక పరిస్థితి చూడండి ఎట్లా ఉంటుందో. ఆయనకు షష్ఠి పూర్తి అయినది కూడాను. ఇంకా పిల్లలు పుడుతూనే ఉన్నారు. అలాటివారిని చూచి నవ్వాలో ఏడవాలో కూడ తెలియదు. వీలు అయినంతవరకు శస్త్ర చికిత్స చేయించుకొంటే మన దేశమునకు చాలా మేలు చేసినవారవుతారు.

పి. పెద్దపాప (నారాయణపురం మెట్ట)

* * *

పే కా ట

కుమారి నాగిని గారు వ్రాసిన "పేకాట" వ్యాసం చాలా బాగుంది. పేకాట మూలంగా చాలా సంసారాలు నాశనమై పోతున్నాయి. ఇది చాలా దుర్వ్యసనము. ఆడినకొద్దీ ఇంకా ఆడాలనిపిస్తుంది. మా ఇంటిదగ్గర మాకు తెలుసున్న వాళ్ళొకళ్ళు ఉన్నారు. ఆయనకు చాలా ఆస్తి వుండేది. కాని ఆయన ఆస్తి అంతా పేకాటలో హరించిపోయింది. ఇప్పుడు వాళ్ళకు రోజు గడవడమే కష్టంగావుంది. వాళ్ళను అల్లా చూస్తుంటే ఎంతో బాధగా వుం టుంది. వాళ్ళు అలా తయారవడానికి పేకాటే కదా కారణం! కుమారి నాగినిగారికి పత్రిక ద్వారా అభివందనలర్పిస్తున్నాను.

కుమారి కె. అకాంత (పిఠాపురం)

* * *

"పేకాట దాని అనర్థాలుగురించి చక్కని వ్యాసం అందించిన కుమారి నాగినికి ధన్యవాదాలు. ఈమధ్యనే మా ఆయన మిత్రుడొకడు గవర్నమెంటు తబ్బు బాదావు రు. 1700 పేకాటలో పెట్టి ఉన్న కాస్త ఉద్యోగము పోగొట్టుకున్నాడు. అటువంటివారికి ఈ వ్యాసం కనువిప్పు కలిగిస్తుందని నాఆశ.

కె. రోజా (హైదరాబాద్)

* * *

పేకాట అన్న వ్యాసం బాగానే వ్రాశారుకాని ఆమె వ్రాయడం కేవలం వాళ్ళ ఫ్రెండ్సుని దృష్టిలో పెట్టుకుని వ్రాసినట్టుగావుంది. ఈవ్యాసం చదవ గానే నాకో సంగతి వ్రాయాలనిపిస్తున్నది. మాకు తెలిసినవారు ఒక రున్నారు. ఆయన సాధారణంగా పేకాటతోనే కాలంగడుపుతుండేవారు. ఆయన భార్య ఒక్కవాడుకూడ ఆయన్ను ఈ వ్యసనం మానమని చెప్పగా నేను వినలేదు. కారణమేమిటంటే ఆయనకు కూడా గెలుపేమో పేకాటలో. అయినా పేకాట ఒక లాటరీ వంటిది. అందులో గెలుస్తున్నామని సంతోషించేకన్నా ఈ వ్యసనము యెలా మానాలా అని ఆలోచించడము మంచిదనిపిస్తుంది. పేకాట, త్రాగుడు ఇటువంటి చెడు అలవాట్లు అవకనే పోవాలిగాని, అయిన తరువాత వీటిని వదిలించుకోవ డము చాల కష్టము. ఇటువంటి వ్యసనాలకి ఎన్ని మధ్యతరగతి కుటుంబాలు బలి అయిపోతున్నాయో!

కుమారి డోనపాటి (బరంపురం)

* * *

జూదంలో ధర్మరాజును మించిపోయినవాళ్ళు కొందరు అక్కడక్కడ ఉన్నారు. పేకాట త్రాగుడు అలవాటులేనన్నివాళ్ళు ఏ బాధ ఉండదు. అలవా టయ్యాక జీవితాంతం వదలవని అనుకొంటాను.

పి. సరోజ (పాల్గాడ)

* * *

పేర్లు-పిలవడాలు

బాల త్రిపుర సుందరిగారు వెలిబుచ్చిన అభి ప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈకాలంలో అనేకమంది తమవాళ్ళను అసలు పేర్లతో పిలువక యితర పేర్లతో పిలుస్తూవుంటారు. కొంతమంది భర్తలు తమ భార్యలను "ఇదిగో" "ఒసే" మొదలగు వికృతపు నామాలతో పిలుస్తారు. ఈ విధముగా పిల్చుటకు కారణము లేకపోలేదు. వివాహము జరిగిన మొదటి రోజులలో సిగ్గువలన భర్త భార్యను అసలు పేరుతో కాక "ఏమే","ఏమే" అని పిలుస్తాడు. తర్వాత ఇదే రకపు పిలుపు అలవాటై పోతుంది. ఈ అలవాటు తొలగించు కొనడం కొంచెం కష్టమయినా చాల మంచిది. భార్య కూడ పతిమీదవుండే భక్తి, ప్రేమకొద్దీ భర్తను ఫలానా పేరుతో పిలువండని చెప్పలేక, ఎలా పిల్చినా సరే సంతృప్తిపడి పూరుకుంటుంది. ఈ వ్యాసము "ఇదుగో", "ఏయ్" అనే పేర్లతో భార్యలను పిలిచే భర్తలకు బాగా విజ్ఞానము చేస్తుందని ఆశిస్తున్నాము.

ఎల్. అండాళ్ళు (బందరు)

* * *

మా శ్రీవారు కూడా నన్ను పేరుతో పిలవరు. ఒకరికొకరు చక్కగా అర్థం చేసుకొంటే పేరెట్టి పిలవకపోయినా బావుంటుంది. పేరులోన నేమి పెన్నిధి యున్నది. ఇది నా అభిప్రాయం మాత్రమే సుమండీ .....

జె. వి. లక్ష్మీకామేశ్వరి (డి. కొండ)

* * *

మావారు నన్ను పేరుపెట్టే పిలుస్తారు. కాని ఒకో సారి నన్ను ఏడిపించడానికి ఏమేవ్ యిలారా అని, పిలుస్తూ ఉంటారు. అప్పుడువాకు భలే కోపం వస్తుంది. నాకు కోపం తెప్పించాలనే అప్పుడప్పుడు అలా పిలుస్తూంటారు. అలా ఎప్పుడో వేళా కోళా నికి పిలుస్తే పరవాలేదు. ఇంక జీవితాంతమూ ఏ గోడనో పిలిచినట్లూ అవతలిమనిషికి పేరు లేనట్లూ పిలుస్తూ ఉంటే అసహ్యంగా ఉంటుంది. ఈ వ్యాసం చదివైనా పురుషులు యిలాంటి పిలుపులు మానా రేమో.

శ్రీమతి లక్ష్మీ రామకృష్ణ (నరసీపట్నము)

★

మీరేం చేస్తున్నారు?

'ప. ని. త.'

పూర్వం అంతా అంటూండేవారు. "ఆడపిల్లలకి పెద్ద చదువు లెందుకు? ఉద్యోగాలు చేయాలా, ఊళ్ళేలాలా" అని. ఇప్పుడూ అలా అనేవాళ్ళు అసలు లేరని చెప్పలేము. కాని ఎవరైనా సరే ఆమాట పైకి అనేముందు ఒక్కక్షణం ఆలోచించి తటపటాయించవలసి ఉంటుంది. ఏమంటే ఇప్పుడు చాలామంది ఆడపిల్లలు ఊళ్ళేలక పోయినా (ఆమాటకివస్తే ఊళ్ళు ఎవరు మాత్రం ఏలుతున్నారు, గనుక) ఉద్యోగాలు మాత్రం చేస్తూనే ఉన్నారు. ఉద్యోగం చేయవలసిన అవసరం ఉండి కొందరు చేస్తే, మరికొందరు కాలక్షేపానికి, ఇంకా కొందరు ఇంతచదువూ చదువుకుని ఊరికే ఇంట్లో కూచోట మేమిటని ఉద్యోగాల్లో చేరుతున్నారు. కారణ మేదయినా చాలామంది ఉద్యోగంచేయడమనేది తమ 'గౌరవానికి, ప్రతిష్ఠకి భంగంగా మాత్రం భావించడంలేదు. 'ఏం చదువుతున్నారు ?' అని ప్రశ్నించినంత తేలికగానూ, చదువు పూర్తయిన ఆడపిల్లనికూడా 'ఏంచేస్తున్నామ్మా' ' అని ప్రశ్నించడం మనం చూస్తూనే ఉన్నాం.

ఎవరైనా సరే, ఆడపిల్లలుకానీ మొగవాళ్ళు కానీ తాము చదువుకున్న చదువు సద్వినియోగం చేసుకోవాలనుకుంటారు కానీ, అదేదో బాధ్యతకింద చదివేసి, తాము చదివిన చదువుకు, కృతార్థతపొందిన పరీక్షలకు తగిన సర్టిఫికేట్లు కానీ, యూనివర్శిటీవారిచ్చిన పట్టాలనుకానీ పుచ్చుకుని పటంకట్టించుకుని తృప్తిపడి ఊరుకోలేరు. అవకాశం ఉన్నంతవరకు నేర్చుకున్న విద్యను కానీ, చదువుకున్న చదువునుకానీ యింకా అభివృద్ధిచేసుకోవా లనుకోవడం, మానవ నైజం. 'విద్యని అభివృద్ధిచేసుకోవడానికి ఉద్యోగమే చేయాలా ?' అనవచ్చు. కాకపోవచ్చు. కానీ, ఉన్న పదవకాశాలలో అది ఒకటి అని చెప్పవచ్చును. పరీక్షలు పాసయి ఉన్నవాళ్ళందరికీ సరిపడేటన్ని ఉద్యోగాలు మనప్రాంతాల్లో లేవుకూడా.

పూర్వం ఆడపిల్లలకి సుమారు పది పన్నెండేళ్ళు వచ్చేసరికి తల్లిదండ్రులు తీవ్రంగా ప్రయత్నాలు చేసేసి ఎలాగో పెళ్ళిళ్ళు చేసేస్తూ ఉండేవారని మనం వింటూవుంటాం. ఆరోజులు మారి ఆడపిల్లలనుకూడా మొగపిల్లలతో సమానంగా చదివించడం తమ బాధ్యతగా గుర్తిస్తున్నారు తల్లిదండ్రులు. ఈ రోజుల్లో ఎవరేనా పిల్లలను చదువు మానిపించివేశారా అంటే చాలావరకు ఆర్థికమైన లేక ఇతరమైన ఇబ్బందుల వలననే. కేవలం 'చదువెందుకు' అని తమ పిల్లలను బడికి పంపించని వారిని చాలా అరుదుగా చూస్తాం. అంటే తల్లిదండ్రులు చదువుయొక్క ఆవశ్యకతను గుర్తించడమే కాకుండా, అది మొగపిల్లలకి ఎంత అవసరమో ఆడపిల్లలకికూడా అంతే అవసరమని గ్రహిస్తున్నారన్నమాట. మన అమ్మమ్మలనాటి రోజులలో 'నాలుగవ తరగతి, ఐదవతరగతి చాలనుకునేవారుట.' మనకి వాళ్ళకీ మధ్యనున్న తరంలో—అంటే మన అమ్మలనాటికి కొన్ని స్కూల్‌ఫైనల్ దాకా చాలామంది వచ్చినట్లు మనం గమనిస్తున్నాం. పోతే ఈ తరంలో పట్టాలు పుచ్చుకున్న ఆడపిల్లలు చాలామంది కనిపిస్తున్నారు. ఇంత చదువూ చదివి ఊరికే కూచోవడ మేమిటని ఉద్యోగాలలోనూ ప్రవేశిస్తున్నారు. అంటే దీనినిబట్టి చదువు (కునే) కోవలసినవాళ్ళకి చదివించే (వించవలసిన) వాళ్ళకి కూడా విద్యమీద శ్రద్ధాసక్తులు ఎక్కువే అవుతున్నాయి కానీ తరగడం లేదన్న సంగతి మనకి విశదమవుతోంది.

హైదరాబాదు, మద్రాసులాంటి పెద్ద పట్టణాలలో అయితే చేయదలుచుకున్నవాళ్ళకి వాళ్ళవాళ్ళ చదువులకి తగిన ఉద్యోగాలు దొరకడం ఏమంత కష్టం కాదేమో. సరే పల్లెలలో అవకాశాలు ఉండనే ఉండవు. ఎటొచ్చీ పల్లెలూ, పట్టణాలూ కాని ఊళ్ళలో. ఉండేవాళ్ళకే వచ్చిన చిక్కంతాను. అలాంటి ఊళ్ళలో అంత తేలికగా ఉద్యోగాలు దొరకనూ దొరకవు; ఒకవేళ దొరికి, చేరినా ఆ చేరిన ఆడపిల్లలు ఎన్నో వ్యాఖ్యానాలకు గురికావలసి ఉంటుంది.

మొన్న నోరోజున మా స్నేహితురాలి చెల్లెల్ని ఓ పేరంటంలో ఓ యాభైమంది మధ్యలో పెట్టి అడుగుతూం దా యింటావిడ "ఏవమ్మా. మీ లెక్చరర్లు రాలేదేం ! అవున్లే. పెద్దక్కయ్య ఉద్యోగస్థురాలూ, చిన్నక్కయ్య కాలేజీనుంచొంటూను. వాళ్ళు యిలాటి పేరంటాలకి రారేమో. నువ్వింకా హైస్కూలు చదువులోనేగా వున్నావు మరి" అంటూ ఓ చదువు చదివేసింది. పాపం యీ అమ్మాయి ఏం మాట్లాడలేక ముఖం చిన్నబుచ్చుకుని ఊరుకుంది. ఇలాటి మాటలు ఎత్తిపొడుపులో లేక ఇలాటిమాటల సాయంతో తమ అసహాయాన్ని వెళ్ళగక్కుకుంటారో అర్థం కాదు. ఏమైనా 'చాలమంది స్త్రీలు పాటి స్త్రీ ఔన్నత్యాన్ని చూచి సహించలే' రన్న మాట నిజం, ఇలాటివాళ్ళ విషయంలో.

'స్త్రీలు ఉద్యోగాలుచేసి సాధించే దేముంది. సంపాదించినదానికి రెట్టింపు ఖర్చుపెట్టేస్తారు' అని కొందరు వ్యాఖ్యానిస్తారు. అలా ఖర్చుపెట్టే, వారూ, పెట్టించేవారూ ఉంటే ఉండవచ్చును. కాని, ఉద్యోగాలుచేసి తోటి అక్కచెల్లెళ్లను అన్నదమ్ములను చదివించి వృద్ధిలోనికి తీసుకు రావడానికి సహాయపడిన ఆడపిల్లలుకూడా ఎందరో ఉన్నారు. తమ తల్లిదండ్రులు చదివించినంతవరకు (చదివించగలిగినంతవరకు) చదువుకుని, ఆపైన తగిన ఉద్యోగంలో చేరి, పై చదువులకు కావలసిన ద్రవ్యం సమకూర్చుకుని చదువుకొని అభివృద్ధిలోకి వచ్చినవారుకూడా చాలామంది ఉన్నారు. అలాంటివాళ్ళని చూసి 'పాపం, స్వశక్తితో చదువుకుంది' అని సానుభూతి చూపించడముకంటె అభినందించడం చాలా సమంజసముగా ఉంటుంది.

'ఆ వాళ్ల తండ్రికి ఒంట్లో బాగాలేక ఉద్యోగం మానేశాడుకదూ. కూతురుచేత చేయిస్తున్నాడు. చెయ్యకేంచేస్తుంది మరి' ఇవి ఒక పెద్దమనిషి కొత్తగా ఉద్యోగంలో చేరిన ఓ అమ్మాయి విషయం మాట్లాడుతూ వెలిబుచ్చిన అభిప్రాయం. నిజంగానే ఒక ఆడపిల్ల ఆర్థికంగా

కొనసాగిస్తున్న తన లక్ష్మి—తనకు సహాయపడటంలో ఉన్న తప్పేమిటో అర్థంకాదు.

"ఏ కెంటిస్తున్నా రిప్పుడు ? పెంపుల్లో జీతా లిస్తారా ?" వాళ్ళమ్మాయికూడా దరఖాస్తు పెడితే ఆ ఉద్యోగం ఇంకో అమ్మాయికి అది పొరుగింట్లో అమ్మాయికి ఇచ్చేకారన్న దుగ్ధతో వేసే ప్రశ్న.

ఈ కాలంలో ఎక్కడేనా పదిమంది ఆడవాళ్ళు కలిసినచోట నలుగురూ మాట్లాడుతూన్నప్పుడు "ఏం చదువుతున్నారు" అన్న ప్రశ్న వేసిన వంత తర్చుగానూ "ఏం చేస్తున్నారూ" అని ప్రశ్నించడం మనం వింటూనే ఉంటాం.

మొన్న వోసారి నేను, మా స్నేహితురాలూ ఎక్కడికో వెళ్ళినప్పుడు నా స్నేహితురాలు లక్ష్మి తనతో ఎప్పుడో చిన్నప్పుడు చదువుకున్న రాధను చాలా కాలం తర్వాత చూడడం తటస్థించింది. లక్ష్మి ఇంకా అవునా, కాదా అన్న సందేహంలో ఉండగా ఆమె వచ్చి పల్కరించింది, చాలా ఆపేక్షగా. కాసేపు కుశలప్రశ్న లయ్యాక లక్ష్మి 'ఇప్పు డేంచేస్తున్నావు రాధా, నువ్వు' అని అడిగితే 'అదేమి టలా గడుగుతున్నావ్ ! చెయ్యడాని కేముందే ? సుష్టుగా భోజనం చేయడం. ఏవో మేగజీన్స్ చదువుతూ కూచోడం. సాయంత్రం కాగానే అలా కార్లో ఎక్కడికేనా తిరిగిరావడం. నేనేం పెద్ద ఉద్యోగాలు చేసి డబ్బు సంపాదించి మూటలు కట్టాలనే ఉద్దేశ్యంతో చదవలేదు. ఇప్పుడు చెయ్యడమూ లేదు. అయినా నా కా అవసరం మాత్రం ఏముంది గనుక. ఆఁ అన్నట్లు నువ్వేం చేస్తున్నావ్ ? ఉద్యోగం చేస్తున్నట్లు విన్నాను. ఏమాత్రం కూడబెట్టావ్' అందామె గుక్క తిప్పుకోకుండా. నేనూ, నా స్నేహితురాలూ ఇంకో రెండు మాటలు మాట్లాడి 'హమ్మయ్య' అనుకుని ఇవతల పడ్డాం, ఎలాగో. ఇంతకీ ఆమె గర్వపడుతున్నది ఎందుకనో అర్థంకాలేదు, నాకు. ఆమె గృహిణికాదు, విద్యార్థినీ కాదు. సరే ఉద్యోగస్థురా లసలే కాదు. ముప్ఫైయేళ్ళ పైబడి కల్యాణ ఘడియల కోసం తీరుబడిగా ఎదురుచూస్తున్న ఒక కుమారి. బాగా చదువుకున్నామే కూడా. ఆమె మాట్లాడిన తీరుకు కొంచెం బాధపడినా ఓర్పుగల నా స్నేహితురాలు 'తన మాటల తీరే అంత. చిన్నప్పటినుంచీ అంతే' అని సద్దుకుని ఊరుకుంది.

లీల భర్త చిన్న ఉద్యోగస్థుడు. లీల గ్రాడ్యుయేట్. వాళ్ళకి ఓ చిన్న అమ్మాయి కూడా ! ఏదో కొంత సాయంగా ఉండవచ్చని లీల కూడా ఉద్యోగంలో చేరింది. అది తెలిసి చదువుకుని ఉద్యోగం చేయాలనే అభిలాష ఉన్నా అవకాశంలేని ఓ అమ్మాయి వెలిబుచ్చిన అభిప్రాయం 'లీల భర్త ఒట్టి చవటలాగా ఉన్నాడే ! లేకపోతే లీలకి పెళ్ళయి ఓ పిల్లకూడా పుట్టాక ఇంకా ఉద్యోగమేమిటి, నా మొహం !' లీలకి ఉద్యోగానికి అర్హతనిచ్చే చదువూ, చేయగల ధైర్యం, శక్తి ఉండీ ఉద్యోగం చేయడానికి సిద్ధపడితే, సహృదయతతో అర్థం చేసుకుని ఆమె అభిప్రాయంతో ఏకీభవించిన ఆమె భర్త 'చవట' ఎందుకయ్యాడో !

ఆడవాళ్ళు ఉద్యోగాలు చేస్తున్నది ఏ ఆడపిల్లల కాలేజీలోనో, లేక ఎక్కువమంది ఆడవాళ్ళు అయిన చోటో అయితే విమర్శలు అన్నీ దూరం పోవు. అదే మొగవాళ్ళమధ్య పనిచేయవలసినదయితే ఆ అమ్మాయి యింకా చాలా రకాల విమర్శలకి గురికావలసి ఉంటుంది. ఉదాహరణకి ఒక కో—ఎడ్యుకేషన్ కాలేజీలో పనిచేస్తున్న అమ్మాయిని తీసుకుందాం. మన కో—ఎడ్యుకేషన్ కాలేజీలలో ఉన్న డిసిప్లిన్ మనం చూస్తూనే ఉన్నాం. కొంతమంది మేష్టరు ఓ పక్కనించి పాఠం చెప్తుంటే అది వినకుండా వెనక బెంచీల్లో కూచుని అల్లరి చేసే 'సమర్థత' కలిగివుంటారు. అలాటివాళ్ళు ఎదుట ఒక 'అమ్మాయి' పాఠం చెప్తుంటే మర్యాదగా వింటారా ? వాళ్ళ మనస్తత్వం 'హాఁ, ఈవిడ చెప్పేదీ, మనం నేర్చుకునేవాళ్ళమూనా' అన్నట్లుంటుంది. వాళ్ళు క్లాసు బయటికి వచ్చి, ఆమె వేసుకున్న చెప్పులదగ్గర్నుంచీ సిగవేసిన తీరుదాకా వ్యాఖ్యానిస్తూ కూచుంటారు. ఇలాటి రకాలు క్లాసుకి ఒకరిద్ద రుంటే చాలు. సరి, కొంతమంది విద్యార్థుల సంగతి ఇలా ఉంటే, తోటి స్త్రీలు కదానని మిగిలిన విద్యార్థినులతో స్నేహంగా ఉండడానికి ప్రయత్నిస్తుందా అమ్మాయి. వీళ్ళలో కూడా కొందరు 'సాటి స్త్రీ' అనయినా లెక్క చెయ్యనివా ళ్ళుంటారు, వాళ్ళని గురించి అందరి దగ్గరా మాట్లాడేటప్పుడు.

తోటి అధ్యాపక వర్గమయినా సరయినవా రయితే ఫరవాలేదు. అదికూడా లేకపోతే ఆమెకి ఆ కాలేజీ జీవితం నరకమే అవుతుంది.

ఎంత ముందుకు వస్తున్నామనుకున్నా మన సంఘంలో (అంటే, మనలో) రావలసిన మార్పు కాలేదేమో యింకా అనిపిస్తుంది. చదువు మానేసి ఇంట్లో కూచున్న అమ్మాయి, ఆ వాడకింతటికీ భారమే. ఆమె పెళ్ళివిషయం వా రందరికీ బెంగే. అలా కాకుండా ఆ అమ్మాయి యేదేనా ఉద్యోగంలో చేరితే "చూశారూ, ఛలానావాళ్ళు, వాళ్ళమ్మాయిని ఉద్యోగంలో చేర్చారట. వాళ్ళ ఇంటా వంటా ఎక్కరన్నా చేశారా. యిలాటి పన్ను" అని అమ్మలక్కలు విమర్శిస్తారు. ఇలాగ అనేకరకాలుగా విమర్శించేవా ళ్ళుంటారు. ఒక ఆడపిల్ల—అది పెళ్ళికాని పిల్లయితే మరీను—ఉద్యోగం చేయడానికి బయల్దేరితే.

ఇప్పుడిప్పుడే చదువుకున్న ఆడపిల్లలు ఉద్యోగాలలో ప్రవేశించడానికి ముందుకు వస్తున్న మన సంఘంలో వాళ్ళకూ ఆత్మాభిమానం, స్వగౌరవం అనేవి ఉంటాయని, ఉద్యోగాలలో చేరినంత మాత్రాన వారేమీ గౌరవహీనులు కారని పైగా గౌరవార్హులని గుర్తించడానికి యింకా కొంతకాలంకావలసి వుంటుంది. ... పడుతుంది. మనముకూడా ఆడపిల్లలు ఉద్యోగాలుచేయడంలో న్యూనత ఏమీలేదు సరికదా, అది వారి ఉన్నతికే తోడ్పడగలదని గుర్తించి, వారిని వేలుపెట్టి చూపించవలసిన అవసరం ఏమాత్రం లేదని గ్రహించేరోజు ఆట్టే దూరంలో లేదని ఆశించవచ్చును. ఇంతకుముందు ఆడపిల్లలు చదువుకోడానికి కాలేజీలకి వెడితే వేలెత్తి చూపిన సంఘానికి అది పాతబడిపోయి, మామూలు విషయమైపోయింది. అలాగే ఇంకా కొంతకాలంలో స్త్రీలు ఉద్యోగాలుచేయడం కూడా మామూలు విషయమే అయిపోతుందని అనుకోవచ్చును.



'వీడు వెనక కూర్చున్నది తెలియదు సార్.'

కవి సార్వభౌముడు

నోరి నరసింహ శాస్త్రి


జరిగిన కథ

సర్వజ్ఞ చక్రవర్తి బిరుదాంచితుడగు కొండ వీటి ప్రభువు పెదకోమటి వేమారెడ్డి శ్రీనాథభట్టును కవిసార్వభౌమ బిరుదు పట్టముతో అలంకరించి, సర్వవిద్యానిలయమైన శ్రీ విద్యానగరమునకు విద్యావిజయ ప్రస్థానము చేయవలసిందని అర్థిస్తాడు. కార్యసిద్ధికై దైవజ్ఞులుసూచించిన పౌష్టిక క్రియలు ఆచరించి శ్రీనాథుడు యాత్రకు సంసిద్ధుడవుతాడు. సింగన ప్రధానితోను, వామనభట్ట బాణునితోను ముచ్చటించి, డిండిముని శాస్త్ర పాటవము, లోపాలు తెలుసుకుంటాడు. వేమభూపాలుడు అయనకు ఉచితమైన వీడ్కోలు ఇచ్చి పంపుతాడు. విద్యానగరం చేరినతరువాత శ్రీనాథుడు ముమ్మకవి అతిథ్యం స్వీకరిస్తాడు. డిండిమభట్టును జయించేందుకే శ్రీనాథుడు వచ్చాడన్నవార్త వ్యాపిస్తుంది. డిండిమునకు ఆవిషయం శిష్యుల ద్వారా తెలిసి, శ్రీనాథుని బెదరగొట్టడానికి, లింగవసోమయాజి క్రతువు చూచేమిషతో యజ్ఞశాలకు వెడతాడు. శ్రీనాథునివెంట వచ్చినమల్లవీరుడుపర్వతమల్లుయొక్క శిష్యుడువిద్యానగరమల్లవీరుడైన విద్యామల్లు శిష్యునిచేతిలో ఓడిపోతాడు. శ్రీనాథుని కవిత్వం దోషభూయిష్ఠమైందని విద్యానగరంలో ప్రవాదు బయలేరుతుంది. శృంగేరీ విరూపాక్ష పీఠాధిపతుల ఆశ్రమంలో అరుణగిరినాథుని పత్నికి, శ్రీనాథుని పత్నికి సఖ్యము ఏర్పడినది. శ్రీనాథుడు మానసోల్లాస కావ్యాన్ని అభిప్రాయార్థం అరుణగిరినాథులకు పంపుతాడు. తాను గూఢచారుడను అనుమానమును పోగొట్టుకొనుటకు శ్రీనాథుడు కటకపాలుని సందర్శించి మెప్పుపొందుతాడు.

శ్రీనాథుడు తన మిత్రులు డిండిమభట్టుతో చేసిన ప్రసంగము శ్రద్ధగా నాలకించెను. వారి మాటలవలన డిండిమునకు ప్రాకృత భాషా వ్యాసంగము తక్కువ యనియు, పూర్వోత్తర మీమాంసలు గట్టి లేదనియు, న్యాయ శాస్త్రములో కూడ తాతంభట్టుకు తీసికట్టనియు గ్రహింపగలిగెను. మానసోల్లాసముపై నాతని యభిప్రాయము కోపము కలిగించుటకు మారుగా, నాతనికి విశేషముగా సమ్మోదమే కలిగించెను. ఆ రాత్రియు మరునాడును దీర్ఘముగా నాలోచించి, డిండిములకు అధిక్షేపణ పత్రిక సిద్ధముచేసి మిత్రులకు వినిపించెను. దాని సారాంశ మిట్లుండెను:

"శ్రీశ్రీశ్రీ కవిసార్వభౌమాది బిరుదాంచితులును డిండిమ నామాంకిత కాంస్య ఢక్కా గౌరవ లాంఛనులునగు అరుణగిరినాథ భట్టాచార్యులకు శ్రీనాథభట్టు పంపిన అధిక్షేపణ పత్రిక:

45వ పేజీ చూడండి




త్రేయుడు చలనచిత్రాలు అంటే ఒక కథ, కొలది పాత్రలు. ఒక్కొక్కపాత్రకు ఒక్కొక్క రూపం కనుక బహు రూపాలు ఒక చిత్రానికి సృష్టించబడాలి. కథయొక్క తీరునుబట్టి అది పౌరాణికమైనా, జానపదమైనా, సాంఘికమైనా పాత్రల స్వభావాలను బట్టి రూపాలు ఇలా ఉండాలని కథకుడు, దర్శకుడు ఊహిస్తారు. కళాదర్శకుడు వారి ఊహలకు ఒక రేఖాచిత్రం కల్పిస్తాడు. వీరు ముగ్గురు కల్పించిన రూపానికి జీవం అందిస్తాడు మేకప్‌మన్. ఆ బాధ్యత మేకప్‌మాన్‌దే. అదే అతని కళాశక్తి.

ఏ యుగంలో నటీనటులు ధరించిన మేకప్‌నకు ఈ కాలంలో నటవర్గం ధరించే మేకప్‌నకు ఆకాశమంతటి తేడా ఉంటుంది. కారణం కామెరా. కామెరా అంటే వెలుగునీడల తాండవం. కామెరా చూపునకు ఉండే తీక్ష్ణత, లైటింగ్, లెన్స్, లాఫిరింగ్ గుండా ప్రతిబింబాన్ని సృష్టించడం కనుక సినిమాలో మేకప్‌ని ఫోటోగ్రాఫ్ మేకప్ అంటారు.

మేకప్ వేయటానికి ఉపయోగించబడే సామగ్రి రకరకాల కుంచెలు, మేక్స్ ఫేక్టర్ కంపెనీ రంగు రంగు పౌడర్లు, క్రీములు, విగ్గులు. వీటితో పాత్రకు గల స్వభావాన్ని నటవర్గం ముఖారవిందంలో కనబరుస్తాడు మేకప్‌మన్.

ఒక వ్యక్తికి ఒక వయసులో ఒక రకమైన అందం ఉంటుంది. అతని అందం, వయసు రెండూ కళ్ళు, కనురెప్పలు, కనుబొమలు, చెంపలు పక్వంలోని బిగువులలో ప్రత్యేకమవుతాయి. నీటి స్నిటని మంచి స్వభావము ఉ పాత్రలకు ఒకవిధంగా దుష్టస్వభావాల పాత్రలకు మరొక విధంగాను రంగు పౌడర్లతో మారుస్తుండాలి.

దుష్ట స్వభావంగల ఒక పాత్ర రూపాన్ని ఒక అందమైన ముఖంమీద కనబరచాల్సినప్పుడు, రూపసి అయినవాని ముఖాన్ని కురూపిగా, వికృతాకారిగా చూపించాల్సివచ్చినప్పుడు మేకప్‌మాన్ ప్రతిభ బాగా కనబడుతుంది. ఒక అందమైన అమ్మాయి ముఖారవిందాన్ని కామెరా కన్ను ద్వారా మరింత సుందరంగా కనబడజేయడంలో కూడా మేకప్‌మాన్ ప్రజ్ఞ వ్యక్తమవుతూంటుంది. ఈ రెండు రకాల మేకప్‌కే పేర్లు కేరక్టర్ మేకప్, గ్లామర్ మేకప్.


మేకప్‌మాన్ భద్రయ్య ఫాగిన్ రూపాన్ని కె. వి. ఎస్. శర్మకు అందిస్తున్నాడు.

మన తెలుగు చిత్ర పరిశ్రమకు భీష్మాచార్యుల వంటి మేకప్‌మెన్ ఇద్దరు. ఒకరు మంగయ్యగారు. రెండు హరిబాబుగారు. ఇప్పుడు ఇద్దరిలో హరిబాబుగారు ఉన్నారు. మంగయ్యగారు పరమపదించారు. ఐతే నేడు పరిశ్రమలో ప్రసిద్ధులుగా ఈ శాఖలో పలావుణి అవుతున్నవారందరూ వీరిద్దరి శిష్యకోటిలోనివారే. మంగయ్యగారి శిష్యగణంలో ఒకరైన వి. భద్రయ్య ఈమధ్య విజయ గోపాల్ చిత్రం "ఆలివర్ ట్విస్ట్" కు కావలసిన ఫాగిన్ పాత్ర రూపకల్పనను శ్రీ కె. వి. ఎస్. శర్మకు అందించటంలో మంచి ప్రజ్ఞ చూపెట్టారు. ఏవిధంగా ఈ పాత్రరూపాన్ని ఆయన సృష్టించగలిగాడో వివరాలు తెల్పొనదలిచాము.

ఆలివర్ ట్విస్ట్ నవలలో ఫాగిన్ పాత్ర ఎంతటి దుష్టస్వభావం గలదో ఆ నవల చదివినవారందరికీ తెలుసు. దుర్మార్గాల పుట్ట ఫాగిన్, అందేక కురూపి. సాధారణంగా రాక్షస స్వభావంగల వ్యక్తుల మొహాలు తీరు తెలా ఉంటాయో కథకుడు ఊహించగలడు. వాటిని అక్షరాలలో మాటల్లో చేతలలో పాఠకుడి మనోనేత్రానికి అందిస్తూ ఆ రూపాన్ని ప్రతిబింబిస్తాడు. తత్ఫలంగా నరహరా అయిన ఫాగిన్ పాత్రను శ్రీ కె. వి. శర్మలో భద్రయ్య ఏవిధంగా చూపించగలిగాడు? ఈ వ్యాసంతోబాటు ప్రచురించిన ఫాగిన్ బొమ్మను పరిశీలించండి.

ముందుగా శర్మకు దొంగముక్కు (ఫాల్స్ నోస్) ప్లాస్టిక్‌తో తయారుచేసి అతికించి అసలు ముక్కుతో కలిపేశాడు. కనురెప్పల క్రింద ప్లాస్టిక్ సంచులనే వాటిని సృష్టించాడు. క్రొత్త కనుబొమ్మలు క్రీప్ హెయిర్‌తో దట్టంగా వేశాడు. ఒక విగ్గు తలకు అతికించాడు. కనురెప్పలపై వెంట్రుకలకు నల్లరంగు పూశాడు. పొడుగైన గెడ్డం అతికించాడు. ముఖంమీద ముడుతలు తెలుపుల క్రింద

48-వ పేజీ చూడండి

ఏడుకొండలు

రంగధామ్



జరిగిన కథ

రామవరం ఆంధ్ర - ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో ఒక గ్రామం. శ్యామలరావుగారు అక్కడదిగి, ఆ ఊరిలోనే వైద్యవృత్తి చేసుకుంటున్న రాధానాథమిశ్రాగారిని కలుసుకుని ఆయన సహాయంతో ఉద్యోగం సంపాదించుకుంటాడు. రామవరంలోని మిల్లు యజమాని సత్యనారాయణరావుగారు తన పిల్లలకు శ్యామలరావుగారు ట్యూషన్ చెప్పే ఏర్పాటు చేయిస్తాడు. నారాయణి మిశ్రాగారి పనిమనిషి. మిల్లు గుమాస్తాగారి పేరు ధర్మనూరిగారు.

సాయంకాలం మళ్ళీ డాక్టరింటికి వచ్చేశాడు శ్యామ్‌బాబు. డాక్టరు ఇంకా ఇంటికి రాలేదు. నారాయణి వంట చేస్తోంది. శ్యామ్‌బాబు తిరిగి రావడం చూసి, ఆమె అతనితో డాక్టరు ఇంకా రాలేదనీ, బహుశా రాత్రికి వస్తాడని చెప్పింది.

కొద్దిసేపయ్యాక డాక్టరు వచ్చాడు. ఆయన వెనకాల నలుగు రైదుగురు మనుషులు కూడా వచ్చారు. వారందరికీ మందులిచ్చి పంపించారు ఆయన.

"తొందరగానే వద్దామనుకున్నాను శ్యామ్‌బాబూ. కానీ ఏం చెయ్యటం? ఒక కేసు గురించి వెళ్తే, పది కేసులు తగిలాయి. ఈ మూర్ఖ ప్రజతో ఇదే అవస్థ. ప్రాణంమీదకు వచ్చేదాకా డాక్టరుకు చూపించరు. అప్పుడు డాక్టర్ని పిలుస్తారు. డాక్టరేం చేస్తాడు? పోయే ప్రాణాన్ని పట్టుకుంటాడా? అయినా మనకు చాతనైనది మనం చెయ్యక తప్పుతుందా. అబ్బబ్బబ్బ! ఏం మనుషులో, ఏం లోకమో! అన్నట్లు మీపని రేపు తప్పకుండాచేస్తాను" అన్నారు మిశ్రగారు.

"ఆహా! తమర్ని నమ్ముకుంటే అన్నీ చేస్తారు. బాబూ! తమ సంగతి అందరికీ తెలుసు. ఇవాళ అవుతుందనుకున్నది సంవత్సరం లోపల అయితే వట్టు!" అంది నారాయణి.


"ఛ! ఛ! సంవత్సరమెందుకూ, ఆర్నెల్లు చాలు. అహహా!" అని డాక్టరు తన మాటకు తానే నవ్వనారంభించాడు.

శ్యామ్‌బాబు తను సత్యన్నారాయణగారివద్దకు వెళ్ళిన సంగతి చెప్పాడు. మిశ్రగారు, శ్యామ్‌బాబు సమస్య తీరినందుకు చాలా సంతోషించారు. వేరే యిల్లు చూడకుండా సత్యన్నారాయణగారి యిల్లు ఖాళీ అయ్యేదాకా తన యింట్లోనే వుండమన్నారు.

రాత్రి భోజనం అయ్యాక డాక్టరుగారు, ఒకరిద్దరు రోగులు తాలూకా మనుష్యులొస్తే మాట్లాడుతూ కూర్చున్నారు. నారాయణి పనులన్నీ చేసుకొని వెళ్ళిపోయింది. శ్యామ్‌బాబు సిగరెట్టు కాలుస్తూ ఆలోచించసాగాడు.

ఆ చిన్నవూరులో రాత్రి అవగానే సద్దుమణిగిపోయింది. పంచాయితీ దీపాల గుడ్డి వెల్తురులో రోడ్లూ, ఇళ్ళూ అస్పష్టంగా కన్పిస్తున్నాయి. చుట్టూ ఎక్కడా ఏదీ శబ్దం వినిపించదు. జన సంచారం తక్కువ. పట్టణాలలోవుండే రొద ఇక్కడలేదు. సినిమాలు లేవు. విద్యుద్దీపాలు లేవు. జనం ఎవరిళ్ళల్లో వారు హాయిగా నిద్రపోతున్నారు.

40వ పేజీ చూడండి



జరిగిన కథ

హాంబర్గ్ నగర నివాసి ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్ ఒక పాత గ్రంథం సంపాదిస్తాడు. దానిలో దొరికిన ఒకత్వక్పత్రంలో రహస్య సందేశం ఏదో ఉంటుంది. కాని అది ఆయన తమ్ముడు కొడుకైన ఆక్సెల్ మాత్రం తెలుసుకుని భయవిహ్వలుడవుతాడు.

అయినా తన పెదనాన్న దాని విషయమై పడుతున్న బాధ చూడలేక, రహస్యం చెప్పేస్తాడు. 'ఆర్నె సాక్నుస్సెమ్ అనే ప్రాచీన ఐస్‌లాండిక్ శాస్త్రజ్ఞుడు, యాత్రికుడు భూగర్భంలోనికి వెళ్లినట్లు వ్రాసి ఉంటుంది. ఐస్‌లాండ్‌లో ఆరిపోయిన ఒక అగ్ని పర్వతం ముఖ ద్వారంలో నుంచి వెళ్లినట్లు ఉంటుంది.

ఆక్సెల్ ఇది నిజం కాదని వాదించినా వినిపించుకోనకుండా ప్రొ॥ లిడెన్‌బ్రోక్ డెన్మార్కు మీదుగా ఐస్‌లాండ్ ప్రయాణం కడతాడు. డెన్మార్కులో డాక్టర్ థామ్సన్ సహాయంతో ఐస్‌లాండుకు ఒక పడవ కుదుర్చుకుంటారు. అక్కడ ప్రొఫెసర్ ఫ్రిడరిక్సన్ ఇంట్లో దిగుతారు. స్నాఫెల్స్ పర్వతం వద్దకు దారి చూపేందుకు ఫ్రిడరిక్సన్ వారికొక గైడ్‌ను కుదురుస్తాడు. అతని పేరు హాన్స్. అతని సహాయంతో వారు స్నాఫెల్స్ పర్వతానికి బయలుదేరుతారు. దారిలో గర్టర్, ఆల్ఫటాన్స్, సార్స్, బూడిర, గ్రామాలలో బసచేస్తారు.

16

భోజనం త్వరగా ముగించి నిద్ర కుపక్రమించాము. మా 'పాన్పు' గట్టినేల. మాపైన కప్పు లేదు. అయిదువేల అడుగుల ఎత్తుపైన మా పరిస్థితి బాగా ఉందని చెప్పటానికి వీలులేదు. కాని, నాకు మంచి నిద్ర పట్టింది. ఇటీవల అంత ప్రశాంతమైన రాత్రి గడుపలేదు. కలతైనా కనలేదు.

మర్నాడు వేగంగా వీస్తున్న గాలిలో సగం గడ్డకట్టుకుపోయి లేచాము. బాగా ఎండ కాస్తున్నది. నా రాతిపాన్పు వదలి నా కళ్లముందు కనిపిస్తున్న దృశ్యం చూసి ఆనందించేందుకని కొంచెం పైకి ఎక్కి వెళ్లాను.

స్నాఫెల్స్ రెండు శిఖరాలలో ఒకదానిమీద మంచుని ఉన్నాము—దక్షిణం వైపుది. అక్కడనుంచి ఐస్‌లాండ్ చాలా భాగం కనిపించింది. ఎత్తు ప్రదేశాలపైనుంచి చూస్తే సముద్రం కిందకి నేల క్రుంగిపోయినట్టు కనిపిస్తుంది. ఒక పెద్ద భూగోళపటం

నా పాదాల క్రిందుగా పరచివున్నట్లున్నది. లోయలు, సరస్సులు, నదులు, అవి చిన్న చిన్నవిగా కనిపిస్తాయి. నా కుడివైపున మంచుతో కప్పబడిన శిఖరాలూ ఉన్నాయి. కొన్నిటిపైన పొగ మందంగా వ్యాపిస్తున్నది. కొండ శిఖరాలు అలలవలె, మంచు నురుగువలె ఉన్నాయి. భూమి ఎక్కడ అయిపోయి సముద్రం ఎక్కడ ప్రారంభమయినదో చెప్పటం కష్టమయిపోయింది.

ఉన్నత శిఖరాలపైనుంచి కనిపించే దృశ్యాల మాయలో మునిగిపోయాను. అప్పటికి నాకు తల తిరగటం ఆగిపోయింది. నా కళ్ళు సూర్య కిరణాల కాంతికి మిరిమిట్లు గొలిపోయాయి. నేనెక్కడ ఉన్నానో కూడా మరిచిపోయాను. 'నార్స్' (Norse) పురాణ గాథల ప్రపంచంలోనికి మారిపోయినట్లు అనిపించింది. నేను ఉన్న ఉన్నత ప్రదేశం నాలో మత్తు కలిగించింది. నేను దిగబోయే అగాధాల విషయం మరచిపోయాను. హాన్స్, ప్రొఫెసర్‌గారు శిఖరం మీదకి రావటంతో మళ్ళీ ఈ లోకంలోకి వచ్చాను.

మా పెదనాన్న పడమరగా తిరిగి సన్నటి పొగ మంచువద్ద, అలలపై తేలుతున్న భూభాగం చూపించాడు.

"గ్రీన్‌లాండ్" అన్నాడు.

"గ్రీన్‌లాండ్!" అని అరిచాను.

"అవును మారుమైళ్ళ దూరం వుంటుంది. మంచు గడ్డలు కరిగినప్పుడు కొన్ని ముక్కలు సముద్రం మీద తేలివస్తాయి. వాటిమీద ఐస్‌లాండుకు కొన్ని "తెల్ల ఎలుగుబంటులు' (పోలార్ బేర్‌లు) వస్తుంటాయి. దాని సంగతి అలా ఉండనీ. మనం స్నెఫెల్స్ మీద ఉన్నాం. మనం ఎక్కిన శిఖరం పేరేమిటో హాన్స్ నడుగుదాం."

వేటగాడి నడుగగా, "స్కార్టారిస్" అని చెప్పాడు.

మా పెదనాన్న విజయ గర్వంతో నా వంక చూశాడు. "క్రిందికి దిగిపోదాం!" అన్నాడు. "పర్వత ముఖద్వారంలోనికి!"

ఈ ద్వారం సుమారు ఒక మైలున్నర వెడల్పు ఉంటుంది. రెండువేల అడుగుల లోతుకల ఒక పాత్రను పోలి ఉంటుంది. నాకు భయం వేసింది కాని హాన్స్ నిర్లక్ష్యంగా లోపలకు దిగి వెళ్ళటంతో విధి లేక అనుసరించాను.

తేలికగా దిగటానికని హాన్స్ ద్వారం చుట్టూగా దిగి వెళ్ళాడు. మా కాళ్ళక్రింద రాళ్ళు, కొన్ని దొర్లి లోపలకు పడిపోయేవి. ఈ శబ్దాలు వింతగా ప్రతిధ్వనించేవి.

కొన్ని ప్రదేశాలు మంచుగడ్డతో కప్పబడి ఉండేవి. ఇటువంటి చోట్లలో హాన్స్ అతి జాగ్రత్తగా, పరీక్షించి మరీ ముందడుగు వేసేవాడు. కొన్ని సమయాలలో మేమందరం ఒకరి కొకరు త్రాడుకట్టుకుని దిగేవారం. ఈవిధంగా ఎవరైనా ఒకరు కాలుజారినా కొంత సంరక్షణ ఉండేది.

మధ్యాహ్నం పన్నెండు గంటలకు క్రిందకు చేరుకున్నాము. తలయెత్తి చూశాను. పైన ఆకాశంవలయాకారమైన ముఖద్వారంనుంచి స్పష్టంగా కనిపించింది. ముఖ ద్వారం నేలలో మూడు రంధ్రాలు ఉన్నాయి. వీటిలోనుంచే భూగర్భంలోని 'లావా' బయటకు వచ్చి ఉండాలి. ఒక్కొక్క రంధ్రం సుమారు నూరు అడుగుల వెడల్పు ఉన్నది. నా పెదనాన్న కోసం

తెరుచుకొనివున్న వీటిలోకి తొంగిచూసే ధైర్యం లేకపోయింది. ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌గారు మాత్రం వీటిని గబగబ పరీక్ష చేశారు. ఆయాసపడుతూ ఒకదాని వద్దనుండి మరొకదాని వద్దకు పరిగెత్తుకుని వెళ్ళేవారు. తనలో తను ఏదో గొణుగుకునేవారు. హాన్స్ మిగిలిన ఇద్దరూ ఆయనవంక చూస్తూ రాళ్ళ మీద కూర్చున్నారు. పిచ్చివాడనుకుని ఉంటారు.

మా పెదనాన్న ఒక కెవ్వున కేకవేశాడు. కాలుజారి ఒక రంధ్రంలో పడిపోయాడేమో అనుకున్నాను. కాని అలా జరగలేదు. ముఖ ద్వారం మధ్యగా ఉన్న ఒక పెద్ద రాయి ముందు నుంచుని సంభ్రమాశ్చర్యానందాలను ప్రకటించాడు.

"ఆక్సెల్! ఆక్సెల్!" అని అరిచాడు. "ఇటురా! ఇటురా!" నేను ఆయన వద్దకు పరుగు తీశాను. హాన్స్‌గాని, మిగిలిన ఐస్‌లాండర్లుగాని కదలలేదు.

"చూడు!" అన్నారు ప్రొఫెసర్‌గారు.

ఆ రాయిమీద సగం చెరిగిపోయిన రూనిక్ అక్షరాలు చూసి ఆశ్చర్యపడుతూ—మా పెదనాన్నలాగు సంతోషించలేకపోయినా—ఆ పేరు చదివాను.

ఓట్లు సంపాదించడానికి ఒక రాజకీయ నాయకుడు మంచి చిట్కా కనిపెట్టాడు. టాక్సీ డ్రైవర్లకు, హోటల్ సర్వర్లకు, ఒక్క కానీకూడా 'మామూళ్లు' ఇవ్వకుండా...'పార్టీకే మీ ఓట్లు వెయ్యండి' అని ప్రతిపక్షం పేరు చెప్పి చల్లగా జారుకునేవాడు.

కె. హరిదాస్ (మద్రాసు)

"ఆర్నిసాక్నుస్సెమ్మ్" అని అరిచాడు మా పెదనాన్న. "ఇంకా సందేహమేనా?"

సమాధానం లేకుండానే ఇంతకుముందు కూర్చున్న చోటికి తిరిగి వెళ్ళిపోయాను. ఈ సాక్ష్యం నన్ను ఆలోచింపచేసింది.

ఆలోచనలో మునిగిపోయాను. అలా ఎంతసేపు ఉండిపోయానో తెలియదుగాని, తలఎత్తి చూసేసరికి మాతో వచ్చిన ఇద్దరు ఐస్‌లాండర్లూ కనిపించలేదు. ఈ పాటికి స్నెఫెల్స్ పర్వతం పరియ మీదుగా దిగి వెళ్ళిపోయి ఉండి ఉంటారు.

హాన్స్ ప్రశాంతంగా ఒక రాతిబండ ప్రక్కన నిద్రపోతున్నాడు. మా పెదనాన్న వేటగాని గోతిలోపడి చిక్కుకున్న జంతువులాగ ఇటూ అటూ తిరుగుతున్నాడు. నాకు లేచిమందుకు వెందుకైనా ఓపికలేక మా 'గైడ్' పద్ధతి అనుసరించాను. కలతనిద్ర పట్టింది. ఏదో గర్జన, పర్వతాంతర్భాగంలో కదలిక వినిపించినట్లు భావించాను ఈ నిద్రలో.

మరుసటిదినం ఆకాశమంతా మబ్బు పట్టి ఉన్నది. మా పెదనాన్న కోపం చూసిన తర్వాతనే ఈ విషయం గమనించాను. నా హృదయంలో ఒక ఆశాకిరణం ప్రవేశించింది. ఎందుకో చెప్తాను.

మా కాళ్ళవద్ద ఉన్న మూడు రంధ్రాలలో ఒక దానిలోకే సాక్నుస్సెమ్ వెళ్ళాడు. 'క్రిప్టోగ్రామ్' లో ఈ ఐస్‌లాండిక్ పండితుడు చెప్పినట్లు, స్కార్టారిస్ నీడదేని అంచుమీద పడినదో ఆ రంధ్రమే సరియైనది.

సూర్యుడు కనిపించకపోతే నీడ పడదు. అంటే కావలసిన సూచన ఉండదు. అది జూన్ ఇరవై అయిదవ తేదీ. ఇంకా ఆరు రోజులదాకా మబ్బుగా ఉంటే మా యాత్ర మరొక సంవత్సరం ఆలస్యం అవుతుంది.

ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌గారికోపం వర్ణించే ప్రయత్నం చెయ్యను. ఆరోజు గడిచింది. నీడ పడలేదు. హాన్స్ తన చోటునుంచి కదలలేదు. దేనికోసం ఎదురు చూస్తున్నాడో అని లోపల అనుకుని ఉంటాడేమో! మా పెదనాన్న నాతో ఒక్కమాట పలుకలేదు. ఎప్పుడూ ఆకాశంవైపు చూస్తూ ఉండేవాడు.

ఇరవై ఆరవ తారీకు కూడా నీడ పడలేదు. మంచుతో కలిసిన వాన రోజంతా పడుతూనే ఉన్నది. హాన్స్ కొన్ని రాళ్ళతో ఒక 'గుడిసె' నిర్మించాడు. శిఖాగ్రంమీద నీరు కొన్ని వేల ప్రవాహాలుగా పారుతూ ఉంటే చూస్తూ కూర్చున్నాను. ఎప్పుడైనా ఒక రాయి క్రిందకు దొర్లిపోతూ, అప్పటికే అత్యధికంగా ఉన్న శబ్దాన్ని మరికొంత ఎక్కువ చేసేది. మా పెదనాన్న ఇక సహించలేకపోయాడు. ఆయనకన్నా ఎక్కువ విదావంకల మనిషి మిసుగుచెందేవాడు. 'హార్బర్' లోనికి వచ్చిన తర్వాత మునిగిన నావ పరిస్థితి ఎలా ఉంటుంది?

కాని భగవంతుడు అధికమైన దుఃఖంతోబాటు అధికమైన సంతోషం కూడా పంచి ఇస్తాడు. ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌గారు ఇంతకాలం నిరాశతో కాచుకున్నందుకు మంచి ఫలితమే దక్కింది.

మైరోజు ఆకాశం ఇంకా మబ్బుగానే ఉన్నది. కాని జూన్ 28 ఆదివారంనాడు చంద్రుని దశ మారటంతో వాతావరణం కూడా మారింది. పర్వత ముఖద్వారం సూర్యరశ్మితో నిండిపోయింది. ప్రతి రాయి, బండ, శిల ఈ వెలుగుని పంచుకుని వాటి నీడలు పడ్డాయి. స్కార్టారిస్ నీడ మెల్లదిగా తిరుగుతున్నది.

మా పెదనాన్న దాని వెంబడి తిరిగాడు.

సరిగ్గా మధ్యాహ్నం నీడ మధ్య రంధ్రం అంచుకు తాకింది.

"అదే!" అని అరిచాడు ప్రొఫెసర్‌గారు. "అదే! దానిలో "భూగోళ కేంద్రానికి!" అన్నాడు ఆ తర్వాత.

హాన్స్ వంక చూశాను.

"ఫోరిట్" అన్నాడు మా 'గైడ్' ప్రశాంతంగా.

"ముందుకి!" అని మా పెదనాన్న కూడా అన్నాడు.

39-వ పేజీ చూడండి



19-1-1962 శుక్రవారము మొదలు
25-1-1962 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

వృత్తి వ్యాపార రంగాలలో ఆరంభించిన పనులు చురుకుగా నెరవేరవు. ఎప్పటికప్పుడు మాట వస్తుందేమోననే ఆందోళన పట్టుకుంటుంది. ఈ సమయంలో మిమ్ములను సహాయం కోరేవారే గాని చెప్పిన మాటను అనుసరించేవా రుండరు. మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి. మీకు తెలియనిపనులయందు ప్రవేశించవలసిన అవసరం ఏర్పడుతుంది. సంఘంలో గౌరవం లభిస్తుంది. కుటుంబంలో మన స్సంతోషము, సుఖము లభిస్తవి. ధనాదాయమును గురించిన అసంతృప్తి తొలగిపోతుంది. అపవాదులు రాగల సూచనలు కనుపిస్తవి.కాని,దైవానుగ్రహంవల్ల వాతావరణం అనుకూలంగా మారుతుంది. దూరమందున్న మిత్రుల వద్ద నుంచి వచ్చే వార్తలు నిరుత్సాహాన్ని కలిగిస్తవి. 23, 24 తేదులలో సంఘంలో గౌరవము, అకస్మాద్ధనలాభము, అధికారుల ఆదరణ.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీ ఆలోచనలను అదే తీరులో కార్యరూపం లోకి తీసుకొని రాలేకపోతారు. ధన వ్యయం పెరుగుతుంది. కోర్టు కచేరీలలో శ్రమ అధికం. అయితే మీ పట్టుదల కూడా పెరుగుతుంది. మీ సహాయంతో పైకి వచ్చినవారే మిమ్ములను నిరాదరణగా మాట్లాడతారు. శ్రమపడి మీ వృత్తి ఉద్యోగాలలో మీ హోదాను నిలుపుకో గలుగుతారు. పిల్లల ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి. స్థిరాస్తులు కొనటం, వాహనాలు కొనటం మొదలయిన పనులకు అనుకూలమైన సమయం కాదు. ప్రయాణాలు చేయవలసివస్తుంది. పదిమందిలో మంచిపేరు, గౌరవము బాగుంటవి. తూర్పు ఉత్తర దిక్కుల నుంచి సంతోష వార్తలు తెలుస్తవి. వారం చివరలో పనులలో అశ్రద్ధ, అనవసరమైన ఆలోచనలు. సాధారణంగా మాటలలో ఎదటివారికి అపార్థం తోచకుండా ఉండేటట్లు చూచుకొనటం అవసరం.

గ్రహస్థితి
కర్కాటకంలో రాహువు, ధనుర్మకరాలలో అంగారకుడు, మకరంలో సూర్య బుధ గురు శుక్ర శని కేతువులు—

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

"తెల్లనివన్నీ పాలే నని" అనుకొనటంవల్ల అనవసరమైన భారం పైన పడే అవకాశా లున్నవి. క్రొత్త మనుష్యులతో స్నేహం చేస్తారు. వృత్తిలో డబ్బు పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఏర్పడుతుంది. మీరు అనుకున్నంత ఫలితం దక్కదు. కాని, మీ జాగ్రత్తవల్ల కలహాలు రాకుండా చూచుకొన గలుగుతారు. కుటుంబంలో విలువగల వస్తువులు కొంటారు. వారం రెండవ భాగంలో తలవని తలంపుగా దేహ బాధలు ఏర్పడగల అవకాశా లున్నవి. ఒకరు చెప్పే ఆలోచనకూ, మరొకరు చెప్పే ఆలోచనకు సంబంధం లేకపోవడంవల్ల మీ స్థితి ఆందోళనకరంగా తయారు అవుతుంది. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. విద్యాభివృద్ధి ప్రయత్నాలు అనుకూలిస్తవి. వినోద కార్యక్రమాలయందు శ్రద్ధ చూపలేక పోతారు. పండితుల పరిచయం లభిస్తుంది. 19, 20 తేదులలో కలహ ప్రసంగాలు, ఆదాయ భంగ సూచనలు.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

మీ బుద్ధి బలంతో నలుగురిలో మీ విలువను నిలబెట్టుకో గలుగుతారు. ఏదోవిధంగా మీ అవసరానికి డబ్బు లభిస్తుంది. ముందు ఒప్పుకున్న ప్రకారం మీ బాధ్యతలను నెరవేర్చుకో గలుగుతారు. కుటుంబంలో స్వల్ప విషయాలలో కలతలు బయలుదేరి చికాకు కలిగినా త్వరలో సమసిపో గలవు. ఉద్యోగ వృత్తులలో పొరపాట్లు రాకుండా చూచుకొనండి. కొన్ని సమయాలలో మీ స్నేహితులు కూడా మిమ్ములను అపార్థం చేసుకొంటారు. ప్రయాణ కార్యక్రమాలు మార్చుకొనవలసి వస్తుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తవి. కోర్టు కచేరీలలో జయం లభిస్తుంది. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా ధైర్యంతో మీ కార్యక్రమాలను సాగించగలుగుతారు. ఆదాయం పెద్దగా పెరగతగిన సమయం కాదు. విందులు, వినోదాలు మొదలయిన వాటిలో పాల్గొంటారు. 21, 22 లలో అనారోగ్యము, వృత్తిలో పోటీ, భయంకర వార్తలు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

"కష్టే ఫలీ" మీఆలోచనలూ, ప్రయత్నాలూ వృథాగా పోవు. అయితే కాలయాపన మాత్రం తప్పదు. స్నేహితులు మీ మాటయందు విశ్వాసాన్ని చూపుతారు. వృత్తిలో మీకు అన్నివిధాలా సహకరించగల వార్తలు తెలుస్తవి. ఒకటి రెండు సందర్భాలలో పేచీలు వచ్చేటట్లు కనుపించినా యథార్థంగా మిమ్ములను ఇబ్బంది పెట్టవు. మాటలలో ఒకరికి చిక్కకుండా మీ దర్పాన్ని కాపాడుకొంటారు. మీ కార్యక్రమాలు మాత్రమే కాకుండా తోటివారి బాధ్యతలను కూడా మీరే చూడవలసి రావచ్చు. కుటుంబంలోనివారి అనారోగ్యాలవల్ల తాత్కాలికంగా మనశ్శాంతి లోపించినా ఏ పనీ ఆగదు. డబ్బుకు కొంచెం కష్టపడవలసి వచ్చినా అప్పులు చేయతగిన సమయం కాదు. అధికారులతో సంప్రదింపులకు అనుకూలమయిన సమయం.

19, 20 తేదీలలో స్వల్ప లాభం. అశాంతిని కలిగించే వార్తలు, సంచారం.

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఎన్నో విషయాలు మీ వూహలోకి వస్తూ ఉంటవి. కాని సమయంలో మరచిపోతూ ఉంటారు. చేస్తున్నకొద్దీ పని పెరుగుతూ ఉంటుంది. ఎదటి వారికి సహనం లేకపోవటంవల్ల మీయందు తప్పులు వెతకటానికి ఆరంభిస్తారు. రాజకీయాలలో శ్రమ చేసినా ఉత్సాహము, సంతృప్తి లభిస్తవి. ధనాదాయ విషయాలలో పెద్ద మార్పులు వచ్చే అవకాశాలు లేవు. కాని ఏ సందర్భంలోను ఇబ్బంది తోచదు. వ్యాపార వృత్తులలో భారీగా చేయతగిన అవకాశాలు లభిస్తవి. నీచులవల్ల మధ్య మధ్య వచ్చే పేచీలను పెద్దగా పట్టించుకోకుండా సర్దుబాటు చేసుకొనవలసిన సమయం. పడమర దిక్కు నుంచి శుభవార్తలు, సహాయము లభిస్తవి. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా యుండండి. 23, 24 తేదులలో విశేషంగా ఆదాయము, ఖర్చులున్ను, శరీర శ్రమ అధికం.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ సమయంలో మిమ్ములను వినియోగించుకునేవారే గాని, మీకు వినియోగ పడేవారు కనిపించరు. విశ్రాంతి లేని పనులవల్ల అశక్తత, పనుల యందు అశ్రద్ధ పెరుగుతవి. ఆదాయం మధ్య మధ్య లోపిస్తూ ఉండటంవల్ల కుటుంబంలో తలపెట్టిన పనులు చురుకుగా సాగవు. ఎదటివారి మనస్సుకు బాధ కలుగకుండా ఉండటం నిమిత్తం శ్రమపడవలసివస్తుంది. తలవని తలంపుగా ప్రయాణాలు చేస్తారు. పేరు ప్రతిష్ఠలు బాగుంటవి. వారం ఆరంభంలో అనారోగ్యం చేసి నెమ్మదిస్తుంది. దుబారా ఖర్చులు చాలావరకు తగ్గుతవి. బంధువులవద్దనుంచి సంతోష వార్తలు తెలుస్తవి. సాధ్యమైనంతవరకు ప్రశాంతంగా ఉందామని కోరుకొంటారు. అందుకు అవకాశం లభించకపోవచ్చు. కార్యభారం పెరుగుతూ ఉంటుంది. 24, 25 లలో సంఘంలో గౌరవం, శ్రమకు తగిన ఫలితం.

* * *

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

వృత్తిలో స్థిమితము, గౌరవము లభిస్తవి. కోర్టు కచేరీలలో పలుకుబడితో పనులు సాధించుకొంటారు. కుటుంబ కార్యక్రమాలలో రహస్యము, నిదానము అవసరం. ఒకరి మాటను లెక్కచేయకుండా వ్యాపార కార్యక్రమాలలో భారీగా చేయగలుగుతారు. సమయంలో ఆదుకొనే మనుష్యులు లభిస్తారు. మధ్య మధ్య ఆందోళనకరమైన వార్తలు తెలుస్తవి. కాని, యథార్థంగా చిక్కు ఏమీ ఉండదు. అప్పులు ఇచ్చి పుచ్చుకునే సందర్భాలలో కలహాలు రాగల అవకాశా లున్నవి. ఏ సందర్భంలోనూ మధ్యవారి మాటలను నమ్మి కార్యభారం పైన పెట్టుకోవద్దు. స్థిరాస్తులవల్ల ఆదాయం లభిస్తుంది. సంబంధంలేని విషయాలలో అపవాదులు రాగల సమయం. 22, 23 తేదులలో గౌరవప్రాప్తి, మిత్రలాభం, దైవకార్యాలలో పాల్గొంటారు.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

మీరు అనుకొనేది ఒకటి, జరిగేది మరొకటి. సహనంతో ఉండటం అవసరం. అయినవారే మిమ్ములను బయట పెట్టటానికి చూస్తారు. వృత్తి వ్యాపారాలలో ఫలితం బాగానే ఉంటుంది. కాని తరచు అభిప్రాయ భేదాలు వస్తూ ఉంటవి. ఎవ్వరి విషయం లోనూ పట్టించుకొనదగిన సమయం కాదు. తరచు కోపం వస్తూ ఉంటుంది. ప్రయాణాలు అనుకూలిస్తవి. వృత్తిలో మిమ్ములను ఉత్సాహపరిచే వార్తలు వస్తవి. మీ ఆరోగ్యం ఇంతకుముందు కన్నా బాగుంటుంది. అధికారులవల్ల మాట రాకుండా చూచుకొనండి. మీ క్రింద పని చేయవలసినవారే మీకు ఎదురు తిరగటానికి చూస్తారు. ఎంత అవసరం వచ్చినా ఖర్చులు శక్తికి మించకుండా చూచుకొనండి. త్రిప్పటతో కూడిన కార్యక్రమాలు విశేషం. 19, 20 లలో కారణం తెలియని చింత, ఏపనీ చురుకుగా జరుగదు.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

ముందుగా ఏదీ యోచించలేకపోతారు. దైవానుగ్రహంవల్ల మీ మాట జయిస్తుంది. భాగస్తులవల్ల కలిగిన చిక్కులు తొలగిపోతవి. వృత్తిలో ఎక్కువగా పెట్టుబడి పెట్టవలసి వస్తుంది. మీరు వెనుకాడవలసిన అవసరం తొలగుతుంది. ఆరోగ్యం మాత్రం బాగుండకపోవచ్చు. మీ మీద వచ్చిన సందేహాలు తొలగిపోయి స్నేహితులు మీతో సహకరిస్తారు. తరచు ప్రయాణాలు చేయవలసి వస్తుంది. మీ యుక్తివల్ల భంగం కావటానికి సిద్ధంగా ఉన్న వ్యవహారాలను సులభంగా చక్కబరచ గలుగుతారు. పేరు ప్రతిష్ఠల నిమిత్తం ఎదురుచూడతగిన సమయం కాదు. వారాంతంలో మీ అజాగ్రత్తవల్ల స్వల్ప నష్టకష్టాలు రాగల అవకాశా లున్నవి. రకరకాల మనుష్యులతో జాగ్రత్తగా వ్యవహరించవలసిన సమయం. 23, 24 లలో ఖర్చులు, కార్యసిద్ధి, వికాసు—

* * *

—ఈ వారము ధరలు—

బంగారు ధర బాగా పెరిగి వారాంతములో కొద్దిగా తగ్గుతుంది. వెండి ధర తేజీలో నిలుస్తుంది. నూవుల ధర గతవారం కన్నా పెరుగుతుంది. రాగులు, కొర్రలు మొదలయిన సన్న ధాన్యాలకు కూడా తేజీ వస్తుంది. వేరుశనగపప్పు ధర ముందు మందీ కనిపించి వారం రెండవ భాగంలో బాగా పెరుగుతుంది. కందులు మినుములు మొదలైన పొట్టు ధాన్యాలకు పెద్దగా పెరిగే అవకాశాల్లు లేవు. చింతపండు ధర కొంచెం మందీరావచ్చు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

అన్ని రంగాలలోనూ జాగ్రత్తగా ఉండవలసిన సమయం. ఏ వస్తువు ఎందు నిమిత్తం సంపాదిస్తారో అందుకు ఉపయోగించదు. ప్రత్యక్షంగా తప్పు కనుపిస్తున్నా ఎవ్వరినీ ఏమీ అనలేని స్థితిలో పడతారు. మనశ్శాంతి లేకపోవటంచేత మీ ఉద్యోగ ధర్మాలను సకాలంలో నిర్వహించలేకపోతారు. చాటున మిమ్ములను గురించి చెడ్డ మాటలు వస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఎలా ఉన్నా స్థిర స్వభావంతో మీ ప్రయత్నాలను సాగించగలుగుతారు. "ముబ్బులోని నీటిని నమ్ముకుని చేతిలోని నీటిని పారబోసుకున్నట్లు" గా ప్రవర్తించవద్దు. దూరదృష్టితో యోచించవలసినసమయం. 20, 21 తేదులలో అనారోగ్యం. ధన సంబంధమైన కలహాలు, ఇష్టమిత్ర లాభం.


* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి.)

సుఖం మాత్రం లభిస్తుంది. వ్యవహారరంగంలో ప్రత్యేకత ఏమీ ఉండదు. వృత్తి వ్యాపారాలలో మామూలు నడకకు లోపం రాదు. ఖర్చులు మాత్రం అధికమని అనుకోవలసి వస్తుంది. బంధువుల వద్ద నుంచి చిక్కులతో కూడిన వార్తలు రావచ్చు. ఈ వారం మీ ఆలోచనలకు నిలకడ ఉండదు. సంఘ కార్యాలలో నిరుత్సాహం తోస్తుంది. కుటుంబంలో శుభ సంతోషాలు జరుగతగిన సమయం. క్రొత్తగా కాంట్రాక్టులు వ్రాసుకొనటం వంటి పనులలో ఆటంకాలు, చిక్కులు వస్తవి. ప్రయాణాలు నిలుపుకొనవలసి వస్తే అందుకు ఆందోళన పడవద్దు. విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, పూజ జరుపుకొనండి యోగక్షేమములు, మనశ్శాంతి లభిస్తవి. ❖


డాక్టర్ రాజు
బొమ్మల కథ
దేవిక 8
నే వచ్చి సహాయ పడనా?
నువ్వుంటే నా చదువేం సాగుతుంది
ఏమైనా సరే పరీక్షపాసవాలి రమా! పెద్ద స్పెషలిస్టవాల్సింది
నాకు తెలుసు అది మీ వంశంలో నేడుంది. మీ నాన్నగారూ పెద్ద డాక్టరు
మా నాన్నగారే కాదు మా తాతగారు కూడా అలాగే
వాళ్లడుగు జాడల్లో
మీరు కూడా పెద్ద సర్జనవుతారు. ఆస్పత్రిలో మిమ్మల్ని పొగడని వాళ్లు లేరు
మను పట్టా కలుసుకోకపోయినా మా ప్రేమ దినదినాభివృద్ధి చెందింది.
సైవారం మా ఇంటికి వెళ్తున్నాను రమా! నువ్వు కూడ వస్తావా?
తప్పకుండా! సెలవు తీసుకొని వస్తాను
బయల్దేరి వెళ్లేముందు అతడు నాకొక బహుమతి ఇచ్చాడు
అబ్బ! ఎంత బాగుంది
ఇది నీకు నా ప్రేమ కానుక రమా! నిన్ను మా తల్లిదండ్రులకు పరిచయం చేసి, మన పెళ్లి మాట అడుగుతాను.



సౌందర్యారాధన

ఐదుగురు కాలేజీ విద్యార్థులు నవీన రచయితలు ఒకే అమ్మాయిని ఏకగ్రీవముగా ప్రేమించారు. ఆమె కాలేజీనుంచి ఇంటికి వెళుతుండగా వెనకాల పడ్డారు పొగుడుతూ.

మొదటివాడు.—మీ ముఖము చంద్రబింబం!

రెండవవాడు.— మీ అందము 'ఒకతియని పాట!'

మూడవవాడు:-మీ పరికిణీ ఒక మరపురాని కావ్యం!

నాల్గవవాడు:-మీ ఓణి ఒక సీరియల్ కథ!

ఐదవవాడు:-మీ జాకెట్టు ఒక పొట్టికథ! మీ రిబ్బను ఒక హామేషా తమాషా!

గోపరాజు భరత్ అండ్ యజ్ఞన్న
(నరసాపురం)

* * *

మెట్రిక్ కాలమానము.

అఖిల అధ్వాన్న మూర్ఖ పండితగోష్ఠి దశమ వార్షికోత్సవ పదవనాటి సమావేశంలో పదవ తీర్మానము ననుసరించి, ప్రస్తుత-కాలమానాన్ని యీక్రింది విధంగా మార్చాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ క్రొత్త తీర్మానాన్ని ప్రభుత్వానికి సమర్పిస్తూ, దీన్ని ఆమోదించి. తక్షణం అమలుపర్చవలయునని కోరుచున్నారు.

10 సెకండ్లు=1 నిముషము.
10 నిముషాలు=1 గంట.
10 గంటలు=1 దినము.
10 దినాలు=1 నెల.
10 నెలలు=1 సంవత్సరము.

ఎగ్గోని శ్యామసుందర్, (గుత్తి)

* * *

ఇంగ్లీషు చదువు

టెనిసన్ను పద్యాలు తెలియనే తెలియవు
బైరన్ను కవనమ్ము బోధపడదు
వర్డ్స్వర్తు కవి నాదు ఊహాలోకె రాడు
బ్లేకు పోయం బొక్క పీకులాట
కీట్సు నోట్సు చూడ ఫిట్సు వచ్చినట్లగు
షెల్లీ పేర్ తల్వ నావల్లకాదు
ఇలియట్టు కవి నన్ను ఇడియట్టుగా చేసె
హెర్రిక్కు అనగనే వెర్రెత్తు నాకు
అనరే లేని ఈ ఆనర్సు స్టూడెంటు
అగచాట్లు ఇన్నని ఎన్నతరమె
ఈశుకైన వలదు ఇంగ్లీషు చదువులు
వినులార నీవు వినవె లేమ.

సుధ, బెళడోణ (బళ్ళారి)

ఋణదాత

అప్పిచ్చువాడు వైద్యుడ
టప్పారా వొచ్చి అప్పు పట్టుకుపోగా
ఇప్పట్లో నీకూ నాకూ
అప్పిచ్చే వాడులేడు, అయ్యోరామా!

అడివి శివసుబ్రహ్మణ్యం (ఏలూరు)

* * *


కుమతీ శతకం


వాకాసురు దయచేతను
వారూఢిగ సకలజనులు ఛీ, పో యనగా
ధారళమైన కోతలు
వోరూరగ చెవులబుట్ట నుడివెద కుమతీ.

అక్కరకు వచ్చు చుట్టము
డబ్బుకు వరమిచ్చు వేల్పు మోహరమున దా
నెక్కిన పర్విడు గుఱ్ఱము
గ్రక్కున విడువంగవలయు గదరా కుమతీ.

వి. ఆర్. నాథం, (బెంగళూరు)

★





నాకు పెండ్లికొడుకుగా నలుగురు మధ్య కూర్చోవాలంటే ఏమిటోగా ఉన్నది. ప్రతివాళ్ళు నన్ను ఆకారించి చెప్తి మాట్లాడుతున్నారు. వచ్చిన ముహూర్తానికా చూస్తూ కొరిక నాలికమీ దుండగానే తిరిగేస్తున్నారు. వారు చేసే పనులు, మాట్లాడే తీరు చూస్తుంటే నాకు ఒళ్ళే సిగ్గు వేస్తోంది.

మామయ్య మాత్రం అంటాడు. "ఒరేయ్! అల్లుడా! నీవు అదృష్టవంతుడివిరా! .... మా అమ్మాయిలాంటి అమ్మాయి నీకు ముల్లోకాలు గాలించినా, నక్షత్రాలు తలక్రిందులుగా తపస్సు చేసినా దొరుకుతుందా? అని.

నేను ఆయన మొహంలోకి చూస్తూ నవ్వి ఊరుకున్నాను. అసలు ఆమాట, "మా అబ్బాయి లాంటివారు మీ అమ్మాయికి దొరుకుతారా?" అని మా తరఫువాళ్ళు అనాల్సినమాట! కాని నాకు అయిన మామగారు మా అమ్మకు స్వయాన అన్నయ్య! ....

మాటల సందడిలో అమ్మ కేక స్పష్టంగా వినబడింది. "ఏమిటమ్మా!" అన్నట్లుగా అటు చూశాను.

"ఇటురా కన్నా!" అంది.

నేను లేచి లోపలి కెళుతున్న ఆమెను అనుసరించాను. హాలులోకి వెళ్ళేటప్పటికి అక్కడ హడావిడి చేస్తున్నారు ఆడవాళ్ళంతా. ఎవిమిటి కానీ దేమో ఎంత తీక్షణంగా లేదు.

అమ్మ సరాసరి పెండ్లి సామానులు పడేసిన 'స్టోర్' రూంలోకి వెళ్ళి నిలబడి వెనుదిరిగింది నాకోసమే అన్నట్లుగా.

నేను లోపల అడుగు పెడుతూండగానే పట్టుకున్న నా మొహంలోకి చూస్తూ, "శారద లేచి పోయిందటరా!" అంది.

"శారద లేచిపోయిందా? .... అన్నాను ఆత్రంగా. నా కేమిటో అయోమయంగా ఉన్నది. "శారదేమిటి ....లేచిపోవటమేమిటి?"

"శారదేనా? ...." అన్నాను రెట్టిస్తూ.


"అవునురా.... శారదే! .... అదే మీ ప్రసాదు

తేస్తూ, దాని ...
పోయిందట!"
నమ్మలేక జరిగిన ...

"నిజంగానా?
నా గొంతు ఉండి ...

"నిజంగా!"

తరువాత తను ...
ట్లుగా నన్ను వ ...



ుకొని రాత్రికి రాత్రే వెళ్ళి
ంది ఆమె ఏదో జరగరాని
వింతగా.
అన్నాను కొంతసేపు ఆగాకే
చేరుకొని.
ంది ఒత్తి పలుకుతూ.
యింకా చెప్పాల్సిందేమీ లేదన్న
ంగా విడిచి వెళ్ళిపోయింది.

శే నక్కడే దుమ్ము కొట్టుకున్న పెట్టెమీద అలాగే రెండు చేతులతో తలను పట్టుకొని కూలబడ్డాను.

నా మసకబారిన చూపుల్లో ఆమె లీలగా మెదులుతోంది. నా కలతబారిన హృదయంలో ఆమె మాటలు అస్పష్టంగా వినబడుతున్నాయి. కొన్ని సంతవత్సరాలు నా యీ కళ్లతో చూచిన శారదను నే నెలా మరువగలను ? .... అసలు అంత మంచి శారద ఆలాంటి (పాడు) పని చేసిందంటే నే నెలా నమ్మగలను .... కాని .... కాని కల్పితాలు చెప్పవల్సిన అవసరం అమ్మకేం ఉన్నది ?

సరిగ్గా మా వీధిలో ఒక్కసారి చూస్తే మరువ లేని గృహ మొకటి ఉన్నది—కుడివైపుకు ఎప్పుడూ వాలిపోయి కనబడుతుండే పంచ, సున్నపు మొఖాన్ని చూడని ఉప్పు చవుడు రాలే గోడలు, ఒకటి, రెండు పెంకులు లేచిపోయిన కప్పు .... పాత చాపలు, వెదురు కర్రలతో కట్టిన (కాంపౌండ్ వాల్) అనబడే దడి !

ఆ గృహ యజమాన్ని, చుట్టరికాలు మైలున్నర వడిపి, గొందులు, సందులు తిప్పి "మనకు బంధు వేరా .... నీకు మామయ్య అవుతాడు !" అంటుంది మా అమ్మ.

అసలు 'మామయ్య' గా నాకు పరిచయం కంటె 'ఓనమా'లు నేర్పిన ప్రథమ గురువుగానే నాకు బాగా తెలుసు. నేనంటే ఎంత ప్రేమగా చూచేవాడు. అప్పటికీ యిప్పటికీ ఆ ఎలిమెంటరీ స్కూల్లోనే 'మాష్టరు' గా పనిచేస్తున్నాడు.

ఆయన కూతురే శారద !

మామయ్య అనబడే ఆ రంగనాథరావుగారికి శారద జన్మించిన మరు సంవత్సరంలోనే భార్యా వియోగం సంభవించింది. తరువాత రెండో సంవత్సరం తిరక్కుండానే తల్లిలేని శారదకు కామాక్షి పిన్నై కూర్చుంది.

నేను తరచు వాళ్లింటికి వెళ్లుతుండేవాడిని. వాళ్ళూ మా ఇంటికి వస్తుండేవాళ్ళు. ముఖ్యంగా శారద రెండు మూడురోజుల కొకసారన్నా మా యింటికి వస్తుండేది.

శారద నాలుగు రోజులు కనబడకపోతే నాకు వెలితిగా వుండేది .... శారదా అలాగే 'ఫీలయ్యే' దని తరువాత తరువాత నాకు తెలిసి వచ్చింది.

శారద వాళ్లింటికి ఎదురుగ్గానే నా ప్రియ మిత్రుడు ప్రసాదు ఉన్నాడు. శరీరాలే వేరు గాని, ఆత్మలు ఒక్కటే అన్నంత కలసికట్టుగా ఉండే వాళ్ళం. అసలు బాగా ఆలోచిస్తే వాడు శారదా వాళ్లింటికి ఎదురుగా ఉండకపోయినట్లయితే శారదతో నాకు అంత చనువు ఏర్పడిఉండేది కాదేమో అనిపిస్తుంది.

కాని నాకు శారదకు నడుమనున్న బంధం విడదీయరాని బంధం అయింది.

ఎన్నాళ్లయిందో గుర్తుకు రావటంలేదు. పొద్దు పోయిం దనుకుంటాను. భోజనంచేసి చదువుకో బుద్ధి కాలేదు. అలా వెళ్లివద్దామని బయటకు వచ్చాను. వెన్నెల తెల్లగా ఉన్నది. చెరువుగట్టు మీదకు వెళదా మనుకున్నాను. అనుకోకుండా మనస్సు శారద మీదకు పోయింది. ఆమె విన్నే

యాదృచ్ఛికం

మా యింటికి వచ్చింది. కాని వెళ్ళి చూచి రావాలని పించింది. అటే బయల్దేరాను.

సంపు ప్రక్కగా నున్న తడికల దడి తలుపు నెట్టుకుని లోపలి కెళ్లాను. గుడ్డిదీపం వెలుగుతోంది మధ్య హాల్లో. అంతా లోపల వంట యింట్లో ఉన్నారేమోనని మెట్లెక్కి లోపల అడుగుపెట్టాను.

"అత్తయ్యా !" అన్నాను.

సమాధానం రాలేదు. కాని ఆ హాలులో మరో ప్రాణి ఏడుస్తున్నట్లుగా లీలగా శబ్ద మవుతోంది. ఆశ్చర్యంగా నలుమూలలా చూచాను. మూలగా చీకటిలో గోడవైపు తిరిగి నిలబడి ఒక స్త్రీ ఏడుస్తోంది .... ఆమె శారద !

ఆలాంటి దృశ్యాలు ఆ గృహంలో నేను చాలా

తొమ్మిదేళ్ళ వయస్సుగల అబ్బాయొకడు మొదటిసారిగా రైలు ప్రయాణం చేస్తున్నాడు. రైలు ఒక సొరంగం ప్రవేశించే సరికి అతడి ఒళ్లు పులకరించింది. కొద్ది సేపటికి రైలు సొరంగం లోంచి బయటకు వచ్చేసరికి అతడు సంతోషంతో ఉక్కిరి బిక్కిరిఅయి "చూడవే అమ్మా! అప్పుడే తెల్లవారింది" అని అరిచాడు.

డి. పానకాలరావు (మంగళగిరి)

చూశాము. అందువలన నేను అంతగా ఆశ్చర్య పోలేదు.

"ఏమిటి శారద ? .... ఎందు కేడుస్తున్నావ్ ? అత్తయ్యావాళ్లేరి ?" అన్నాను చాల నెమ్మదిగా.

ఆమె తలఎత్తి నావంక చూచింది. ఆ కనబడీ కనబడని చీకటిలో గూడా నాకెన్నో విషయాలు చెప్పాలనే ఉబలాటం ఆ కళ్లల్లో ఉన్నదని నాకని పించింది.

మౌనంగా నావంక చూస్తోంది.

నా 'ప్రశ్న' ను రెట్టించాను.

"లోపల భోంచేస్తున్నారు .... పిన్నీ, నాన్నా !" అంది తలవంచుకొని.

"ఎందు కేడుస్తున్నావు ?" అన్నాను తెల్పు కోవాలనే పెద్ద ఉత్సుకత లేకపోయినా ఆమెను ఓదార్చే ఉద్దేశ్యంతో. దీనికంటే ఆమె యిచ్చే సమాధానం నాకు తెలుసు.

"మామూలే !" అంది నిర్లిప్తంగా.

కొన్ని వందల భావా లున్నాయి ఆ మూడక్షరాల్లో ...... నిట్టూరుస్తూ వంటింటివైపు వెళ్లాను.

నన్ను చూస్తూనే అత్తయ్య నవ్వుతూ ఆహ్వానించింది.

నేను గడపమీద కూర్చున్నాను. "భోజనం చేశావా !" తియ్యగా అడిగింది.

ఆమెమీద నాకు 'నాకు' గా ద్వేషంలేదు. శారద చూపులతో చూస్తే అపరిమితంగా ఏర్పడుతుంది. కాని 'పరాయి' వాణ్ణయిన నాతో మాట్లాడినట్లుగాను, నన్ను చూచినట్లుగాను, శారదను ఆమె ఎందుకు చూడదో నాకు తెలియటంలేదు. దానికి కారణం అప్పుడూ అర్థంకాలేదు. ఇప్పుడూ అర్థం కాలేదు.

కాని ఆమె ఎదుట నిలబడి ఎప్పుడు, ' 'దీనికి కారణ మేమిటని నేను అడగలేదు .... అడిగే ధైర్యం నాలో లేదు. నేను బలహీనుణ్ణి .. మానసికంగా మరీ ! నాలో ఎన్నో ఊహలు కలుగుతుంటాయి పెద్దలు చేసే 'ఘోరా' లను ఎన్నో ఎదిరించా లనుకుంటాను. .... కాని వాళ్లే నా ఎదుట నిలబడి నప్పుడు మూగవా ణ్ణవుతాను.

మామయ్య భోజన మయింది. వాకిట్లోకి వెళ్లి బాదంచెట్టుక్రింద నులకమంచం వాల్చుకొని పడుకున్నాడు. అత్తయ్య వంటయిల్లు సర్ది హాల్లోకి వచ్చింది. తను వక్కపలుకు వేసుకుంటూ నాకూ పెట్టింది.

"శారదకు రోజు రోజుకు తలతిక్క ఎక్కువవుతున్నది శీనూ !" అన్నది.

"ఏ విషయంలో ?" అని రెట్టిద్దా మను కున్నాను. "ఎందుకు శారదంటే, ఆమెకు అంత ద్వేషమో ?" నిలదీసి అడుగుదా మనిపించింది.

కాని అడగలేకపోయాను. కనీసం జాలిగా మూలగా నక్కి వంచుకొని ఉన్న శారద మొఖంలో నైనా చూడలేకపోయాను.

కలతబారిన మనస్సుతో బయటకు నడిచాను.

వెన్నెల వెలుతురులో మునిసిపల్ దీపాలు ఉండీ లేనట్లుగానే ఉన్నాయి. చంద్రుడిమీద కసి తీర్చుకోవటానికి మబ్బులు ప్రయత్నించి పరాభవం చెందుతున్నాయి.

ప్రసాదు గదిలో లైటు వెలుగుతోంది. గేటు తోసుకొని లోపలికి వెళ్లాను. వాళ్లింట్లో నాకు మంచి చనువున్నది. దగ్గరిగా వేసిఉన్న వాడి గది తలుపులు నెట్టి లోపల కాలు పెట్టాను.

వాడు ఆ గదిలో ఒక ప్రక్కగా నున్న డ్రాయరు ముందు కుర్చీలో కూర్చుని తలను డ్రాయరు మీదకు జేర్చి, చేతులతో కప్పుకున్నాడు.

నిద్రపోతున్నాడేమోనని వెనుకగా వెళ్లి భుజం మీద చేయి వేశాను.

ఉలిక్కిపడి తలెత్తాడు.

వాడి మొఖం చూస్తూనే నేను విభ్రాంతుడ నయ్యాను.

అతడి కంటివెంట కారే నీరు చెంపలను సిక్తం చేస్తోంది.

వాడు వడివడిగా చేతులతో కళ్ళు తుడుచు కున్నాడు.

"ఏమిటిరా ?" అన్నాను నిమ్మగ్గా.

"నా ఖర్మ !" అన్నాడు ఏడుపు గొంతుకతోనే. తిరిగి తలను వాల్చుకుని రెండు చేతుల మధ్య ఇరికించుకున్నాడు.

చిరాకువేసి తల దించుకున్నాను. నా కాళ్ల దగ్గర వాడు వ్రాసిన కథతాలూకు వ్రాతప్రతి ముక్కలు ముక్కలై ఎగురుతోంది ....

"మీరంతా అనుభవశూన్యులురా !" అన్నాను కోపంగా.

వాడు మాట్లాడలేదు.

నేను పెద్ద పెద్ద అంగలతో, ఆలోచనలతో యింటిమొఖం పట్టాను.

నాకు పెద్దవాళ్లమీద ఒక్కసారిగా అపరిమితమైన ద్వేషం జనించింది.

మరునా డుదయం నేను పక్కమీద నుంచి లేవకముందే ప్రసాదు వచ్చి, దుప్పటిలో ముడుచుకు పోయిన నన్ను లేపి కూర్చోబెట్టాడు.

"వెళ్దాం పద !" అన్నాడు.

"ఎక్కడికి ?"

"తోటలోకి !"

నేను భుజాన తువ్వాలు వేసుకొని, వేపపుల్ల తీసుకొని మా యింటికి ఫర్లాంగు దూరంలో ఉన్న మామిడితోటలోకి వాడి ననుసరించాను.

దారిలో ఎవ్వరం మాట్లాడలేదు.

అక్కడికల్లా వెళ్లింతరువాత వాడే వెనుదిరిగి నా కళ్లలోకి చూస్తూ, "రాత్రి అసహ్యంగా ప్రవర్తించాను గదూ ?" అన్నాడు.

వాడి ప్రశ్నకు నాకు నవ్వు వచ్చింది. మరు క్షణంలోనే కోపమూ వచ్చింది. గట్టుమీద కూర్చుంటూ "నీ మొఖం!" అని నవ్వాను.

"శేషూ ! ఏ విషయాన్నైనా నీవు తీసుకున్నంత తేలిగ్గా నేను తీసుకోలేను. శరీరానికి తగిలిన దెబ్బ త్వరలో మానవచ్చు గాని, మనస్సుకు తగిలిన గాయం మాత్రం మానదు !"

"అంత మానని గాయం ఏమిటో చెబుదూ ?" అన్నాను.

"నీవు అంత ఎగతాళిగా తీసుకోబోకు .... నేను సీరియస్‌గాను, సిన్సియర్‌గాను చెబుతున్నాను!" అన్నాడు.

వాడికోసరమని నా మొఖం గంభీరంగా మార్చుకొని "చెప్పు" అన్నాను.

"నిన్న ఒక కథ ఒక పత్రిక నుండి తిరిగి వచ్చింది .... మా నాన్న దానిని చూసి అరుమూ 'కాసీ' సంపాదించే శక్తి లేదు .... అడ్డమైనవాటికి డబ్బు తగలేస్తున్నాడు అంటూ తిట్టిపోశాడు. ఆయననే మాటలు నేను వినలేకపోయాను శేషూ!.... నా ఎదుటనే ఆ కథను ముక్కలు ముక్కలుచేసి క్రింద పడేశాడు...... ఆ సమయంలో ఆ చేతులే నా ప్రచురింపబడిన కథల కొచ్చిన ప్రతిఫలాన్ని తీసుకున్నాయనే విషయాన్ని ఆయన మర్చిపోయాడు ..... నా ప్రతిభను మెచ్చుకున్న ఆయన నోరే క్షణంలో తిరిగిపోయింది !"

వాడి మ్లాన వదనాన్ని చూసి ఏదో అనబోయిన నా నోరు ఆగిపోయింది.

ఏదేదో గంటసేపు చెప్పాడు.

లేచి నిలబడుతూ "రచయిత ఎప్పుడూ ఇంత చిన్న సంఘటనలకు గూడా బేజారయిపోడోయ్ !" అన్నాను.

వాడు నా మాటకు సమాధానం చెప్పలేదు. సమాధానం చెబుతాడని నేను ఆశించలేదు.

తిరిగి నాలుగు రోజుల వరకు ప్రసాదు నాకు కనబడలేదు. ఆరోజు కాలేజీ కూడా లేదను కుంటాను. పొద్దుపోయిం తరువాత భోంచేసి వాళ్లింటివేపే బయల్దేరాను.

వాడింటి దగ్గరికి వెళ్లేటప్పటికల్లా వాకిట్లో ఒంటరిగా నిలబడివున్న శారద కనబడింది.

"భోంచేశావా !" పలకరించాను.

"ఆఁ ...." అన్నది.

"ప్రసాదు దగ్గరికి వెళ్లి వస్తాను ...." అన్నాను ప్రసాదు వాళ్లింటివైపుకు తిరుగుతూ.

లిస్బన్‌లో ఉన్న గూఢచారి ఒకడు బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్సు, రష్యా దేశాలకు రహస్య సమాచారం అందజేసేవాడు. ఒక రోజున అమెరికన్ అధికారి ఒకరు, అతణ్ణి కలుసుకొని, ఆ దేశాలు ఇచ్చే డబ్బుకు రెట్టింపు ఇస్తానని ఎరచూపి, తమకు ఆ రహస్య సమాచారం తెల్పుతూ ఉండమని చెప్పాడు.

"క్షమించండి! అమెరికా అంటే నాకు గౌరవం ఉన్నమాట నిజమే కాని, నా టైపిస్టు నాలుగు కాపీల కంటే ఎక్కువ తియ్యడు." అని అతడు వినయంగా సమాధానం చెప్పాడు.

ఆర్. సుదర్శనం (బొంబాయి)

"తరువాత వెళుదువుగానిలే .... రా ...." అంది.

మెదలకుండా ఆమెను అనుసరించాను.

ముందుగా త్వరత్వరగా వెళ్లిన ఆమె హాల్లో ఉన్న మంచాన్ని తీసుకొని వచ్చి ఆరుబయట వాల్చి "కూర్చో" అంది.

కూర్చుని "అత్తయ్యావాళ్లేరి ?" అని అడిగాను.

"గుళ్లో ఏదో పురాణం చెబుతున్నారట .... వెళ్లారు."

వెనుదిరిగి ఆ మెట్లమీద గడ్డానికి చేతిని పోటీగా పెట్టుకొని కూర్చుంది.

"మీ పిన్ని ఏమంటోంది ?" అన్నాను చిన్నగా నవ్వుతూ

"నీవు బ్రతికి ఏం సాధిద్దామని .... చావే మంటోంది !" చటుక్కున తల వంచుకుంది.

"ఏమిటి శారద .... ఎందుకు అత్తయ్యకు నీవంటే అంత కోపం ?"

నాకు శారదమీద 'యిందువలన' యిష్టమని చెప్పలేను. ఆమెమీద నాకు అమితంగా జాలి ఉన్నది. ఆమె జీవితం సుఖమయం అవటానికి నాకు తగినంత సహాయం చేద్దామనీ ఉన్నది.

అయినా అవి వాళ్ల గృహచ్ఛిద్రాలు. మనం కల్పించుకోవటంవలన మనమే తేలికయి పోతామేమో నని నా భయం !

సవతితల్లులంతా పిల్లలని యిలా చూస్తారో లేదో నాకు తెలియదు గాని, శారదను మాత్రం అత్తయ్య హీనంగానే చూస్తోంది.

"ఆమె నన్ను ప్రకృతివిరుద్ధంగా ఏమీ చూడటల్లేదు .... సవతితల్లి ఎలా చూడాలో అలాగే చూస్తోంది !"

"నాన్నకు తెలుసా .... ఆయనేమంటాడు ?"

"ఆయనకు చెప్పుకునేంత హీనస్థితిలోకి జారలేను !"

నిజంగా శారద అభిమానధనురాలే .... నేనూ కాదనలేను. కాని అప్పుడప్పుడు ఆమెలోని బాధను నాముందు ఎందుకు బహిర్గతం చేసుకుంటుం దో పది రోజుల క్రితం వరకు నాకు తెలియదు!

ఆరోజు అదే ఆమెను ప్రశ్నించాను గూడా .... ఆమె సమాధానం చెప్పకుండా మౌనంగా అలాగే కూర్చుండిపోయింది. నేను రెట్టించలేదు..... కొన్ని క్షణాలు అలా నిశ్శబ్దంగా కూర్చున్న తరువాత లేచి నిలబడ్డాను.

"వస్తా."

ఆమె మాట్లాడలేదు.

మెదలకుండా బయట కొచ్చేశాను.

ప్రసాదు కోసరం వెళితే వాడింట్లో లేడు. వెనుదిరిగి యింటికి వెళ్లిపోయాను.

మూడు రోజుల తరువాత ఒకరోజున నాకు బజారులో ప్రసాదు కనబడ్డాడు.

కనబడుతూనే హడావుడిగా, "నీకోసమే తిరుగుతున్నానురా !" అన్నాడు.

వాడి మొఖంలో కళ లేదు. మాసిన గుడ్డలు, రేగిన జుట్టు, మనిషి చికాకును తెలియబరుస్తున్నాయి. మెదలకుండా వాడు వెళుతున్నవైపే 'ఎక్కడికి' అనకుండా నడిచాను.

రెండు గుటకల్లో కాఫీ త్రాగించి ఊరి బయటకు లాక్కెళ్లాడు.

వాడు ఊరిబయట కల్లా వెళ్లిం తరువాత, "ఒరేయ్ ! ఎంత తక్కువ జీతమైనా సరే ..... ఒక ఉద్యోగం చూసిపెట్టు !" అన్నాడు.

"ఇప్పు డంత ఖర్మమే మొచ్చింది. ?"

"వచ్చింది కాబట్టే అడుగుతున్నాను ...."

"అదే ఏదో చెప్పి ఏడ్వమంటున్నాను !"

"టూకీగా చెప్పాలంటే— ఏ ఉద్యోగమూ సంపాదించకుండా తనకు నా మొఖం చూపించవద్దన్నాడు మా నాన్న. ఇప్పటివరకు పెట్టిన తిండంతా దండగ అని కుండ బ్రద్దలుకొట్టినట్టుగా మొఖానే చెప్పేశాడు !"

"అంటే మీ నాన్నమీద కోప మొచ్చేసి అడ్డమైన ఉద్యోగం ఏదైనా సరే చేస్తానంటావ్ ?"

"శకవారు మొదం చదివిన చదువుకు ఎంత పెద్ద ఉద్యోగ మొస్తుందంటావ్ ?"

"అరేయ్ ! వాదన అనవసరం .... మీనాన్న తిండికిలేక చస్తున్నాడా ? నీవు తెచ్చే సంపాదన లేకపోతే మా యిల్లు గడవదా ? .... చెప్పు ! ఆయ స్వయుగుణాను వద !", అన్నాను విసురుగా.

"నా చిట్టితండ్రి ! శేషూ .... నీవేనటరా నాన్నా ఆయన ఎదుటబడి అడిగేది ?" వాడు తెగ నవ్వుతున్నాడు. వాడి అంత గంభీర మొఖం క్షణంలో విశాలమై కళకళలాడుతోంది.

"ఏం ఎందుకు అడగలేను ?" అన్నాను దీనంగా.

వాడు నా భుజం తట్టి ఊరివైపు బయల్దే రాడు. "అబ్బాయి ! నీవన్నట్లు వాదనలు, తగువు లాటలు అనవసరం .... నా గౌరవం నేను మా యింట్లో నిలబెట్టుకోవాలంటే నాకింద ఖర్చు పెట్టినదాన్ని ఏదోవిధంగా వాళ్ళకు ముట్టచెప్పా లోయ్. అంతా బిజినెస్‌రా నాన్నా బిజినెస్ ! ఈ రోజుల్లో తండ్రి లేడు .... కొడుకు లేడు ...."

నేను మాట్లాడలేదు. నా శరీరం ఉడికిపోతుంది.

—అదే నా బలహీనత !

"నీ చెవిలో వేశాను .... మీ నాన్నకు మంచి 'ఇన్ఫ్లుయన్స్' ఉన్నది గాబట్టి ఏదైనా 'ఛాన్సు' కొస్తే పోగొట్టబోకు .... అంతే !'

అర్థంలేని ఆలోచనలతో వివశుణ్ణయి యింటికి చేరాను.

అయిదు రోజులు గడిచిపోయినయి.

ఆరోజు యింట్లో ఎవ్వరూ లేరు. నాన్న ఆఫీసులో ఇన్‌స్పెక్షన్‌ట. రాత్రింబగళ్ళు అక్కడే గడిపోతోంది. అక్కయ్య పో రంగా పోరంగా అమ్మ గూడా 'భక్త జయదేవ' సినిమా బాగుందంటే బయల్దేరింది.

నేను యింటికి కాపలా !

గదిలో తలుపులు దగ్గరేసుకొని పడక కుర్చీలో కూచుని ఏదో చదువుకుంటున్నాను. పది నిమి షాల కంటే ఎక్కువసేపు చదవలేకపోయాను. ప్రసాదునన్నా పిలుచుకువస్తే మాటలతోనైనా పొద్దుపుచ్చవచ్చనిపించింది. లేచి గుడ్డలు మార్చు కున్నాను. తల దువ్వుకొని బయటకు నడవబోయే టంతలో ఎవరో నెట్టినట్లుగా తలుపు తెరుచు కుంది.

ఎవరా అని ఆదుర్దాగా చూచాను.

శారద !

ఆశ్చర్యపోతూ "ఏం శారదా ? .... లోపలికి రా!' అన్నాను.

"అత్తయ్యవాళ్ళు లేరా ?" అంది తల వంచు కొని.

సినిమాకు వెళ్ళారు, అలా కుర్చీలో కూర్చో!" అన్నాను నేను వెనక్కు వెళ్ళి పడక కుర్చీలో కూర్చుంటూ.

శారద నా ఎదురుగ్గా కుర్చీలో కూర్చుంది.

గడియారం ఆరు గంటలు కొట్టింది. గదిలో మసకచీకటిగా ఉంటే లేచి వెళ్ళి లైటు వేశాను.

ఆమె ఆ లైటు వెలుతురుకు అలవాటుపడ నట్లుగా కళ్ళు రెపరెప లాడించింది.

ఆరోజు తలంటి పోసుకుందేమో జుట్టు

యాదృచ్ఛికం

చిందరవందరగా ఎగురుతోంది. ఎర్రటి శారద మొఖంలో కళ నృత్యం చేస్తోంది—ఆమె ఆ మాసిన ముతకచీరెలో గూడా అందంగా మెరుస్తోంది.

నాకు శారదను చూస్తుంటే అమితంగా జాలి వేస్తోంది. అంత అమాయకురాలిని హింసించటానికి అత్తయ్య మనస్సు ఏలా ఒప్పుకుంటున్నదో నాకు అవగతం కావటంలేదు.

"ఎందుకో నాకు జీవితంమీద రోజురోజుకు ఏహ్యం జనిస్తోంది ! .... మా పిన్ని ఉద్దేశ్యంలో లాగానే నే నెందుకు చనిపోగూడదో నాకు తెలియటం లేదు .... ఆ రోజూ దెగ్గరి కొస్తూండాలి !"

పరిసరాలన్నీ గంభీరపరిచే కంఠంతో ఆమె అన్నది.

నేను ఆమె మాటలకు విచలితుడ నయ్యాను. మరుక్షణంలోనే ఆమెకు నేనేమీ సహాయం చేయ

ఒక న్యా య వా ది తన క్లయింట్‌కు ఇలా టెలిగ్రామ్ ఇచ్చాడు: మీ అత్తగారు నిన్న రాత్రి చనిపోయింది. ఖననం చేయించ మంటరా; దహనం చేయించ మంటారా?

"ఎందుకైనా మంచిది రెండూ చేయించండి" అని క్లయింట్ రిటర్న్ టెలిగ్రామ్ ఇచ్చాడు.

పి. ఎస్. శారంగపాణి (మద్రాస్)

లేదని చెప్పి పొడుస్తున్నట్లుగా ఫీలయి లజ్జితుడ నయ్యాను. తల వాల్చుకొని వెళ్ళి కిటికీ ఊచలు పట్టుకొని బయటకు చూస్తూ నిలబడ్డాను.

ఊరంతా చీకటి ముసుగులో మరుగుపడి పోవ టానికి తాపత్రయ పడుతోంది.

"శారదా ! నాకు ఒక్కటి అనుమానంగా ఉన్నది .... నీవు ప్రతి చిన్న విషయాన్ని భయం కర రూపంలో చూచి భయపడుతున్నావేమోనని!"

"ఎన్నటికి కాదు ! ఎంతో భయంకర సంఘటన నైనా నేను తేలిగ్గా తీసుకుంటున్నాను కాబట్టే ఈరోజు వరకు నేను బ్రతికి ఉండగలిగాను .... లేకపోతే ఏనాడో మరణించేదాన్ని !" అన్నది. ఆ మాటలు చాలా దృఢంగా ఉన్నయి అనిపించింది నాకు ......

"జీవితంమీద అంత నిరాశ పనికిరాదు శారదా! తెలివితక్కువగా త్వరపడి అలాంటి పని ఎప్పుడూ చేయబోకు !" అన్నాను.

బాధగా వెనుదిరిగాను.

ఆమె లేచి నిలబడింది.

ఆ సమయంలో ఆమె కళ్ళు నీటితో నిండి ఉన్నయి.

నేను చిన్నగా అడుగులేస్తూ ఆమెకు సమీ పంగా నడిచాను.

నీటి పొరలు క్రమ్మిన ఆమె కనుపాపల్లో నా పాప అస్పష్టంగా మెదలుతోంది.

అనాలోచితంగా నా చేతి నెత్తి ఆమె చెంపలు మీదగా కారే నీటిని తుడుస్తూ "ఛా ! తప్పు కదూ ?" అన్నాను. "ఏదైనా కొద్ది రోజులు ఓపిక పట్టు శారద .... జీవితాంతం మీ పిన్ని దెగ్గరే వుండవుగదా ? .... నీకు చేయగలిగిన సహాయం ఏదైనా సరే మనస్పూర్తిగా చేస్తాను.... నా మాటలు నమ్ము !"

"ఆ ఒక్క ఆశతోనే నేను జీవించగలుగు తున్నాను!" అన్నది. అంటూనేచిన్నగా గడపదాటి బయటకు నడవసాగింది.

నేను ఆమె వెళుతున్నవైపే చూస్తూ స్థబ్దుగా నిలబడిపోయాను.

ఆ క్షణంలో నాకు ఆమె కోసరం నా జీవిత మైనా అర్పించా అనిపించింది ! నామీద ఆమెకున్న గౌరవానికి నాకు గర్వమూ వేసింది ....

బాధగావెనుదిరిగి వెళ్ళి కుర్చీలో కూలబడ్డాను.

పుస్తకం తెరవ బుద్ధికాలేదు. ప్రసాదును పిలు చుకువచ్చే ప్రసక్తే మర్చిపోయాను.

శారద అన్నివిధాలా తృప్తిపడి, ఆమె జీవితం ఆనందోత్సవాలతో వెల్లివిరిసేలా నే నెలా సహాయ పడగలను ?

ఒకరోజు సాయంత్రం ఒదు గంటల బండిలో చేతి సంచీతో మామయ్య దిగాడు. గడపలో కాలు పెడుతూనే "అల్లుడూ ! రాజ్యం నీ దెగ్గరికి బయ ల్దేరిందాకా నన్ను వదలిపెట్టలేదురా !" అన్నాడు.

నాకు నవ్వు వచ్చింది.

"నీ కింకా చిన్నపిల్లవాడి చేష లు పోలేదురా !" అన్నది మా అమ్మ వాళ్ళన్నయ్య గొంతు విని లోపలి నుండి వస్తూ.

నేను ధైర్యం తెచ్చుకొని "నన్ను తీసుకు రమ్మ న్నదా చెప్పు .... ఇప్పుడే బయల్దేరతాను !" అన్నాను.

అమ్మ పొట్ట చెక్కలయ్యేలా నవ్వసాగింది.

మామయ్య "ఘటికుడివే !" అంటూ నవ్వ సాగాడు.

నేను చిన్నగా బయటపడ్డాను నా కాబోయే భార్యామణి రాజ్యలక్ష్మిని నా కళ్ళల్లో కదిలించు కుంటూ.

మొట్టమొదటి సారిగా 'నీకు పెళ్ళాం పుట్టిందిరా' అన్న మా ట తో నా జీ వి తం లో రాజ్యలక్ష్మి ప్రవేశించింది. అప్పటికీ, యిప్పటికీ ఆ ఊహతోటే యిద్దరం పెరిగాం. ప్రతి సంవత్సరం సెలవల్లో రాజ్యం ఇక్కడికి రావటమో, నేను మామయ్యగా రింటికి వెళ్ళటమో పరిపాటయింది.

మేము ఇద్దరం ఒకళ్ల నొకళ్ళు పూర్తిగా అర్థం చేసుకున్నాం. మా భావాలు కలిసినయి. క్రితంసారి సెలవలలో వెళ్ళినప్పుడు గూడా, "ఈ ఒక్క సంవత్సరమే రాజీ నీవు నాకు దూరంగా ఉండవల్సింది !" అన్నాను ఆమె ఒంటరిగా నాకు దొరికినప్పుడు.

"ఆ మీ రనుకుంటున్న ఒక్క సంవత్సరమే నేను ఎన్ని యుగాలుగా గడపాలో ?" అన్నది తల వంచుకొని. ఆ ఒక్క సమాధానం చాలు నాకు నా రాజ్యలక్ష్మి హృదయం తెలుసుకునేందుకు.

మామయ్య వచ్చింది ఎందుకో ఆరోజు రాత్రి మా అమ్మ చెప్పేంతవరకు నాకు తెలియదు.

ఆమె మాటలు వింటూ నేను గాలిలో తేలి పోయాను.

ఈ నెలలోనే మా పెండ్లి లగ్నం నిశ్చయించి మా అమ్మ నాన్న 'ఆమోదముద్ర' కోసరం వచ్చాడు!

అమ్మా నాన్నా గూడా అభ్యంతరం చెప్పలేదు.

ప్రసాదు కనబడి నాలు గయిదు రోజులయింది. చూచివద్దామని వాళ్ళింటికి వెళ్ళాను. వా డప్పుడే ఎక్కడికో వెళ్ళాడట. ఇంట్లో లేడు.

రోడ్డుమీద కొచ్చాను. వరండాలో నిల్చొనివున్న అత్తయ్య పిల్చింది "రావయ్యా శేషూ !" అంటూ.

లోపలికి వెళ్ళాను.

శారద కోసరం నా కళ్ళు నలే నలే అన్ని వైపులా వెతికినయి.

ఆమె ఎక్కడా కనబడలేదు.

పావుగంట పిచ్చాపాటీ మాట్లాడి బయట వచ్చాను.

ఎందుకనో 'శారద ఎక్కడి కెళ్ళిందని' అత్తయ్యను అడగటానికి భయమేసింది."

నా బలహీనతకు నాకే ఒక్కొక్కసారి నవ్వు వస్తుంటుంది. మరుక్షణంలోనే నామీద నాకే అసహ్యమూ కలుగుతుంది.

ఆలోచనలతో సతమత మవుతూ యింట్లో కాలు పెట్టాను.

అప్పుడే రంగనాథం మామయ్య నవ్వుతూ బయటకు వస్తున్నాడు.

"ఏరోయ్ ! పెళ్ళికొడుకు ! కనబడటమే మానేశావ్ !

ఆయన నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

తరువాత మూడు రోజుల కనుకుంటాను. అప్పుడే కాలేజీ నుండి యింటికొచ్చి కాఫీ త్రాగుతున్నాను. శారద వాళ్ళ పక్కింటి నాను పరుగెత్తుకుంటూ వచ్చి "శారదక్కయ్య నిన్ను రమ్మంటోంది !" అంటూ తిరిగి నా సమాధానం వినిపించుకోకుండానే వచ్చినంత హడావుడిగానే వెళ్ళిపోయాడు. వాడి చేష్టకు నాకు నవ్వు వచ్చింది. స్నానంచేసి ఉతికిన గుడ్డలు కట్టుకుని శారద వాళ్ళింటివైపుకు బయల్దేరాను.

ఇల్లంతా నిశ్శబ్దంగా ఉన్నది. చిన్నగా అడుగులేస్తూ మెట్లెక్కి హాలులో అడుగు పెట్టాను. నాకు ఎవ్వరూ కనబడలేదు.

"అత్తయ్యా !" అని పిలిచాను.

"ఇటు లోపలికి రా !" అని పక్క గదిలోనుండి సమాధానం వచ్చింది. అది శారద గొంతు.

ఆ గదిలోకి అడుగు పెడుతూనే "మీ వన్నీ ఎక్కడికి ?" అన్నాను.

"ఉదయమే, నా ళ్లమ్మగా రింటికి విజయవాడ వెళ్ళింది."

"....న న్నెందుకు రమ్మన్నావట ?" అన్నానువిల్చునే.

అటు తిరిగివున్న ఆమె ఒక్కసారిగా యిటు తిరిగింది. ఆమె కళ్ళవెంట నీరు జలజలా రాలుతోంది.

"ఏమిటి శారద ? ... ఎందు కేడుస్తున్నావు ?" అన్నాను నేను నిశ్చేష్టుడనై.

ఆమె ఛటుక్కున నా పాదాలవెంత కూర్చుంది. నేను కలవరపడి తేరుకునే లోగానే "నన్ను దూరం చేసుకోవటానికి ఎప్పుడూ ప్రయత్నించనని మాట యివ్వు !" అన్నది.

ఆమె కన్నీరు నా పాదాలను తడుపుతోంది.

"అసలు సంగతేమిటో విపులంగా చెప్పు శారదా ? అన్నాను నేను విస్తుపోతూ. ఆమె మాటలు నాకేమీ అర్థంకాలేదు.

"అంతకంటే విపులంగా నే నెలా చెప్పగలిగేది... నా కోరిక, నా జీవితాశ తీరుస్తావని ఆశిస్తున్నాను. నీవు నిర్ణయించుకున్న విషయాన్ని తిరిగి హృదయపూర్వకంగా ఆలోచించు .... నామీద యిన్నాళ్ళ బట్టీ చూపిన ఆదరమంతా ఒక్కసారిగా ఎలా మర్చిపో గలిగావు .... నా జీవితాన్ని సుఖ శాంతులతో నింపుతానని మాట యిచ్చిన నీవే ఎందుకు అథఃపాతాళంలోకి తోసివేస్తావు ? నీ భాగస్వామినిగా నా గడచిన కష్టజీవితాన్నంతా మర్చిపోదా మనుకున్నాను. ".

నా నెత్తిన పిడుగుపడినట్లయింది ! శారద అనే ప్రతిమాట నన్ను నిలువునా దహించివేస్తోంది.

"శారదా !" పెద్దగా అరిచాను.

తిరిగి ఆమె మాట్లాడేందుకు అవకాశం చిక్కనీయకుండానే పెద్ద పెద్ద అంగలతో రోడ్డుమీదకు పరుగెత్తాను. గమ్యం లేకుండా రోడ్ల వెంట తిరిగాను.

ఎంతో ఆదరించి, అభిమానించి జాలి చూపినందుకా నాకీ ప్రతిఫలం .... నా ఏమీ తెలియని అమాయకురాలైన రాజ్యానికి నేను దూరం కావాలని శారద కోరుకుంటున్నదా ?

ఒక్కసారి శారదమీద నాకు అపరిమితమైన కోప మొచ్చింది. అంతులేని ద్వేషం కలిగింది.

మర్యాదస్థుడైన బందిపోటు దొంగ ఒక బ్యాంకులో చొరబడి పిస్టల్ చూపిస్తూ "మహాజనులారా మీలో ప్రాణాలతో బయటపడదలచిన వారెవరైనా ఉంటే ముందు చేతులెత్తండి" అని అక్కడున్న వారిని హెచ్చరించాడు.

కె. గోపాలరావు (మద్రాసు)

శారద ముఖం ఈ జీవితంలో చూడగూడదనే గాఢమైన నిర్ణయానికి నేను వచ్చాను ఆ క్షణంలో.

ఆ సంఘటన జరిగినప్పటినుండి నాకు శారద కనబడటంలేదు. ఆమె కనబడాలని నేను కోరుకోనూ లేదు.

ఈ పది రోజుల్లో శారదే నా మనస్సంతా కలచివేసింది. ఆమె మాటలు నాలోని ఉత్సాహాన్నంతా నాశనం చేసినయి.

ఆమెమీద హృదయంలో ఎంత జాలి ఉండేదో అంతకు యిబ్బడిగా యిప్పుడు కోపమున్నది.

అసలు ఇలా జరగటానికి ఎవరు బాధ్యులు అనేది నేను నిర్ణయించుకోలేక పోతున్నాను.

నేను బాధ్యుణ్ణా ?

నా ప్రవర్తన ద్వారా ఆమెలో అలాంటి భావాలు కల్గించానా ?

లేదు .... లేదు ....

ఏమో ? ....

ఎన్నడూ కాదు ! ఆమె నెన్నడూ నేను ఆ దృష్టితో చూడనేలేదు.

అభిమానించాను !

.... అభిమానించటమంటే .... ప్రేమించటమా అలాంటి ఆలోచనలు వచ్చినప్పుడల్లా నా తల తిరిగిపోతోంది.

ప్రతి విషయంలో అన్యమనస్కంగా, వింతగా ప్రవర్తించి, యింటిలో అందరి విమర్శలకు ఈ పదిరోజుల్లో గురయ్యాను.

రేపు రాజ్యం నా యెదుట నిలబడి నా 'విపరీతమైన నడత' కు కారణ మేమిటంటే నేనేం చెప్పగలను ?

నిన్ను గాకుండా శారద తనని వివాహం చేసుకోమన్నదని చెప్పనా ?

రెండు రోజుల క్రితం ఉదయంపూట ఇంకో గంటలో రాజ్యం వాళ్ళ వూరికి పెండ్లికి తరలి వెళతా మనగా, నా గదిలో దిండులో తలదూర్చి గోడవైపు చూస్తూ పడుకున్నాను.

ఎవరో వస్తున్నట్లు అలికిడయింది.

"అరేయ్ ! శేషు !" ప్రసాదు పెద్దగా అన్నాడు.

నేను వెనుదిరగలేదు .... "ఏమిటి ?" అన్నాను నిస్సత్తువతోనే.

"ఒక్కటే సమాధానం చెప్పు .... బ్రతుకమంటావా ? చావమంటావా ?

వాడి ప్రశ్నకు నాకు చిరాకు వేసింది.

కోపంగా, "ఇంతకంటే సుఖంగా బ్రతకటంచేత కాకపోతే చావు !" అన్నాను.

బలంగా కళ్ళు మూసుకున్నాను.

అడుగులు దూరమయినయి.

ప్రసాదు వెళ్ళిపోతున్నాడు.

లేచి, వెనుదిరిగి వాడిని పిలిచి ఏదో చెప్పాలనిపించింది. అనుకోవటమే తడవుగా లేచాను. వా డప్పటికే వెళ్ళిపోయాడు..... పెద్దగా పిలువబోతే నా గొంతు బిగుసుకుపోయింది !

అదే ప్రసాదును కూడా ఆఖరుసారిగా చూడటం!

ఏదో గలభాగా ఇంట్లో అంతా అరుస్తున్నారు. నా ఆలోచనలనుండి తేరుకొని లేచి దిగబడ్డాను. నా కళ్ళు ఎందుకో బరువుగా ఉన్నట్లనిపించింది. చెయ్యెత్తబోయాను. నీరు గుబుగుబా నా చొక్క

కనుపిస్తూ కాలింది. వెంటలు చేతితో మూసుకు కున్నాను.

భారంగా అడుగులు వేస్తూ బయటకు వచ్చాను.

చిన్న పిల్లలు గోల చేస్తుంటే పెద్దవాళ్ళు కేకలేస్తున్నారు.

వరండాలో కొన్ని పడక కుర్చీల్లో కూర్చున్నాను.

ఎవరో మాతన వ్యక్తులు వచ్చారు. నాన్న పరిచయం చేయటానికిగాను నా దగ్గరికి వాళ్ళను తీసుకువచ్చాడు. అచేతనంగానే నమస్కరించాను.

నాకు శారదమీద అమితంగా కోప మొచ్చింది.

ఆమె చేసిన పనివలన ఆమెలో నామీద ఎటు వంటి ప్రేమ ఉన్నది తెలిసిపోయింది !

ఛీ ! ఛీ !

—జీవితాలతో చెలగాటం.

ఒకరోజున శారద మీద ఎంతగా కాలిపడ్డానో అలాంటిదే నా కీ రోజున ప్రసాదుమీద కలుగు తోంది. చంచల హృదయురాలైన ఒక స్త్రీ వలలో చిక్కుకున్నందుకు !

నాకారోజు శారద నాన్నగాని, అత్తయ్యగాని కనబడలేదు. .... ఆటు ప్రసాదు ఇంట్లోనాళ్ళెవరూ రాలేదు.

ఇప్పుడు శారద ఎలాగూ నాకు కనబడదని నాకు తెలుసు. ప్రసాదు గూడా నా పెండ్లికి ఎందుకు రాలేదో యిప్పు డర్థమవుతోంది.

మూడు రోజులు మానసిక బాధతోనే గడిచి పోయినయి. ఆరోజు ఫస్టు బస్సులో మామయ్యగా రింటికి మూడు నిద్రలకు వెళ్ళాను రాజ్యంతో కలిసి. నాతోపాటు మా చిన్నక్కయ్య దాని ఆడ బిడ్డ వచ్చారు.

ఆ ఊరు నే నిదివరలో చాలాసార్లు వచ్చి ఉండటంవలన నాకు బాగా పరిచయమైన వాళ్ళు చాలామంది ఉన్నారు అక్కడ. మొన్న పెండ్లి రోజు హడావుడిలో అందరితో తిరిగ్గా మాట్లాడ లేకపోయాను. అందువలన తిరిగి అందర్నీ ఒక్క సారి ఆ మూడు రోజుల్లో కలుసుకున్నాను.

కాని ఇదివరకటి ఉత్సాహం ఇప్పుడు నాలో లేదు.

అంతగా నేను శారదను ద్వేషిస్తున్నా. ఆమెను నామండి ఎందుకు దూరంచేసుకోలేకపోతున్నానో నాకు అర్థంకావటంలేదు. ఎంత మర్చిపోదా మను కున్నా మర్చిపోలేక పోతున్నాను.

నాకు ఒక్కొక్క క్షణంలో ప్రసాదు మీద కూడా కోపం కలుగుతోంది .... ప్రాణస్నేహితుడ నైన నాకు గూడా తను ప్రేమ విషయం చెప్ప నందుకు.

అప్పుడప్పుడు నేను శారదను అర్థం చేసుకో లేకపోయానేమో అనిపిస్తుంది — అయినా ఆమె అర్థం చేసుకోవటానికి, చేసుకోవకపోవటానికి, ప్రేమించటానికి, ద్వేషించటానికి గూడా అందని అవధులు దాటి వెళ్ళిపోయింది .... ఎప్పుడూ ఊహించని ఒకట పేరు వని వేసె మరువలేని శక్తిగా నా మనస్సులో ముద్రవేసి కనుమరుగై పోయింది !

మన్నం కొట్టిన గోడల్లో నాకు తెల్లదనం కన బడటం లేదు. వెన్నెల్లో ధ్వాదకం కనుపిస్తున్న

యాదృచ్ఛికం

దేమో ననిపించింది. చుక్కల మాపులు మాడు ల్లాగా ఉంటే రెండు చేతుల్తో మొఖాన్ని మూడూసు కున్నాను.

బుజాన చేయి పడింది. ఉలిక్కి పడ్డాను.

రాజ్యం !

"ఒంటరిగా కూర్చున్నావేం బావా ? .... క్రింద అందరివి వదలి !"

"రాజ్యం !" అన్నాను. "ఎందుకనో మనస్సు కొద్ది రోజులుబట్టి బాగుండటంలేదు....."

"నీవెంత పిచ్చివాడవు బావా .... అంత మన్నిత హృదయం పనికిరాదు !" పదహారు సంవత్సరా లైనా నిండని రాజ్యం మహా జ్ఞానిలా పలికింది.

"నీకో కథ చెప్పనా ?" అన్నాను ఆమె బుజాల మీద చేతులు వేసి.

"..... శారద కథ గాకుండా ఏదైనా సరే విన టానికి సిద్ధమే !" అంది అక్కడే ఉన్న నేను కుర్చీలో కూర్చుంటూ.

నేను నిర్ఘాంతపోయాను !

"అయితే శారద సంగతంతా నీకు తెలుసా ?" అన్నాను వడివడిగా.

నాకు భయమేసింది. గుండె దడదడ లాడింది. ఆమె నోటినుండి వెలువడే మాటలు వింటానికి ఊపిరి బిగబట్టుకొని కూర్చున్నాను.

"తూ. చ. తప్పకుండా .... ఉన్నది ఉన్నట్టుగా... జరిగింది జరిగినట్టుగా !" పెదిమలచాటున చిరు నవ్వును కొరికేసి పలుకుతోంది.

"అయితే చెప్పు !" అన్నాను ఆమకోకుండా.

"ఏముంది బావా ! .... మొదట్లో చూపులు కలిసినయి .... తరువాత మాటలు .... ఆ తరువాత ఎదురెదురు లేగా కాగితాల ద్వారా మనస్సులు యిచ్చి పుచ్చుకున్నారు .... ఇద్దరి ఇళ్ళల్లో పెద్దవాళ్ళు వంచకానను ఒప్పటంతో చెప్పకుండా రైలెక్కారు!"

"ఈ కిదంతా ఎవరు చెప్పారు రాజ్యం ?" కోపి వెంబడే ఆమె కళ్ళల్లోకి మాస్తూ అడిగాను.

"—అమ్మలక్కలు !" నవ్వుతుంది. "నీ మిత్రుడు వాళ్ళ ప్రేమ సంగతి నీ కెప్పుడూ చెప్ప లేదా ? .... అతడు నీకు బాగా తెలుసటగా ? .... అత్తయ్య చెప్పిందిలే .... ఒక స్నేహితుడికే ద్రోహం చేసుకున్నందుకు అలా బాధపడితే ఏలా చెప్పు .... జరిగిన దేదో పొరబడిపోయిం తరువాత కొంచెం తెలుసుకుంటాడులే క్రమంగా నవా !"

ఆమె మాటల కెందుకనో నాకు తెలియ కుండానే హృదయం తేలిక పడింది. రాజ్యానికి శారద లేచిపోవటానికి ముందు నా పాత్రను గురించి కూడా చెప్పా లనిపించింది. చెప్పలేదు. చెప్పలేక పోయాను.

"క్రిందకు వెళ్దాం పద బావా .... పెందరాడే భోంచేద్దాం .... మళ్ళీ సినిమాకు గూడా వెళ్ళాలి!"

మూడు రోజులు గడిచిపోయినయి. ఆరోజున లో బాధ, మనస్సులో మధ్య అహ్లాదం.....అక్కడ రాజ్యాన్ని వదిలేసి, నేను మా తల్లితండ్రులతో మా ఇంటికి వచ్చేశాం.

నేను ఇంటిలో కాలుపెట్టిన కొద్ది సేపటి లోనే "నీ కేవో ఉత్తరాలు వచ్చినయిరా శేఖరా !" అంటూ అమ్మ రెండు ఉత్తరాలు తెచ్చి యిచ్చింది.

రెండూ తీసుకొని నా గదిలోకి వెళ్ళాను. అందులో ఒకటి ప్రసాదు వ్రాశాడని ఆ వ్రాతే చెబుతోంది. ప్రసాదును గురించి కాకపోయినా, శారదను గురించి ఏమి వ్రాశాడో తెలుసుకోవాలనే ఆతృతతో త్వర త్వరగా ఆ కవరు చించాను.

"శేఖరా !

తంతే గారెల బుట్టలో పడ్డట్టయిందిరా నా పని ! ఇంట్లోనుంచి పారిపోతేనేం నా కథలు యిచ్చి టికి చాలా ప్రచురించిన ఒక ప్రముఖ పత్రికలో నా కనుకోకుండా ఉద్యోగం లభించింది. పెళ్ళి అవ గానే లేదనకుండా యిచ్చారు.

నాకు సంతోషంలో ఏం వ్రాయాలో తెలి యటంలేదు. నీకు నాలుగయిదు రోజుల్లో అన్ని విషయాలు విపులంగా వ్రాస్తా—

—ప్రసాదు."

అది వాడు మద్రాసు నుండి వ్రాశాడు. శార దను గురించి ఒక్క వాక్యం గూడా వాడు ఎందుకు వ్రాయలేదో నాకు అవగతం కాలేదు. అలాంటి పని చేసి, చెప్పుకోవటానికి సిగ్గుపడుతున్నాడేమో ?

రెండో ఉత్తరంమీద అంతగా ఆసక్తి చూప లేకపోయాను. పెద్ద పరిచయంలేని వ్రాతలా కని పించింది. ఎవరో నా వివాహానికి ఆహ్వానించిన మిత్రుడు రాలేకపోయినందుకు క్షమాపణలతో ఉత్తరం వ్రాసిఉండవచ్చు.

నిర్లిప్తంగానే చించాను. చించినవాడిని చించి నట్టుగానే నిర్ఘాంతపోయాను.

ఆ ఉత్తరం వ్రాసింది శారద !

"నమస్కారములు.

జీవితంలో నన్ను ఎవ్వరూ అర్థం చేసుకోలేక పోయారు. నన్ను అర్థం చేసుకున్నా రనుకున్న మీరు గూడా ఎందు కలా క్షణంలో తిరిగిపోయారో నా కర్థం కావటంలేదు. నాదంతా అయోమయాని భ్రాంతి కలుగుతోంది. అయినా అయిపోయిన వన్ని.

నే నిక ఈ దుర్భర జీవితాన్ని గడపలేను. చివరి సారిగా మీరు మా యింటికి వచ్చినప్పుడు ఎన్నో చెప్పాలనుకున్నాను. నేను చెప్పేవేవీ వినకుండానే మీరు వెళ్ళిపోయారు. ఆ సమయంలో మా పిన్ని విజయవాడ వెళ్ళింది ఎందుకో మీకు తెలిస్తే కనీసం మీ మనస్సు మార్చుకునయినా, కొద్ది క్షణాలు నాముందు నిలబడి నా మాటలు వినేవా రేమో ? .... నన్ను వాళ్ళనైపు ఒక పంచు ముడు సరి కిచ్చి వివాహం చేసేందుకుగాను నిర్ణయించేం దుకు వెళ్ళింది.

ఏదైనా గతాన్ని తవ్వటం బాధను ప్రెంగలేక పోవటమే అవుతుంది. బంధాలన్నీ త్రెంచుకున్నాను. మీకీ ఉత్తరం చేరే సమయానికి యిక శారద జీవించిఉండదు !

నాకోసరం చివరిసారిగా ఒక్క కన్నీటిబొట్టు యినా రాల్చమని మిమ్మల్ని అడగటానికి సాహ సించలేకపోతున్నాను—

— శారద." ★

17

భూగర్భంలోనికి సాహసయాత్ర

27-వ పేజీ తరువాయి

మా యాత్ర నిజంగా ప్రారంభమయింది. అంతవరకూ మాకు కలిగిన కష్టం అలసట. ఇక పైన మరొక రకం కష్టాలు ఎదుర్కొనవలసి వస్తుంది.

నన్ను మింగబోయే అగాధంలోనికి నేను ఇంకా చూడలేద. ఆ పనిచేసే సమయం వచ్చింది. ఈ యాత్ర సాగించలేనని తిరిగి వెళ్ళిపోయి ఉండవచ్చు కాని, మా వేటగానిముందు అలా చేయబుద్ధి వేయ లేదు. మా సాహసయాత్ర విషయమై హాన్స్ ఏ విధమైన హడావుడీ పడటంలేదు. నిదానంగా, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నాడు. అతనికంటే తక్కువ ధైర్యం కలవాడిననిపించుకోవటానికి సిగ్గుపడ్డాను. మా పెదనాన్న ఒక్కడే ఉండిఉంటే ఎంతయినా వాదించేవాడినికాని మా గైడ్‌ముందు మాట్లాడ లేకపోయాను. నా అందమయిన 'ఫిర్లాండిస్' అమ్మాయిని మనసులో తలుచుకుని మధ్య రంధ్రం వద్దకు వెళ్లాను.

మూడు అడుగుల పరిమాణం కలది అని ఇంతకు ముందే చెప్పాను. అంటే చుట్టుకొలత మూడు వందల అడుగులుమించి ఉన్నదన్నమాట. ఒక రాతి బండమీదికి ఆనుకుని లోపలికి తొంగిచూశాను. నాతల మీది జుట్టులేచి నుంచున్నది. నాలో నేనే ఖాళీగా అయిపోయినట్లు భావించాను. తల తిరగటం ప్రారంభించింది. మత్తు పదార్థం త్రాగినట్లయింది. క్రింద పడిపోయేవాడినేకాని, నన్నెవరో పట్టుకున్నారు; హాన్స్. కోపెన్‌హాగన్‌లోని 'ఫార్ ఫ్రెల్‌సర్ కిర్క్' పైన నేను చేసిన అగాధావలోకనాభ్యాసం చాలలేదు!

రంధ్రంలోనికి ఒకసారి మాత్రమే చూసినా దాని 'నిర్మాణం' కొంతవరకు తెలుసుకున్నాను. నుయ్యి వలె నేరుగా క్రిందికి పోతున్నది. కాని మేము దిగటానికి కావలసిన ఆధారాలు కనిపించాయి. దిగుడు బావిలోని మెట్లువంటివి ఉన్నప్పటికీ మెట్లకి ఒక వైపునఉండే కటకటాలు లేవు! పైన ఒక త్రాడు కట్టి దానిని పట్టుకుని దిగినట్లయితే దాని పరిమితి వరకూ దిగిన తర్వాత పైన ఎలా విప్పగలం?

మా పెదనాన్న అతి సులభమయిన పద్ధతి నొక దానిని అవలంబించాడు. బొటనవేలంత లావు నాలుగు వందల అడుగుల పొడవుకల త్రాటిని చుట్ట లోనించి విడదీశాడు. సగం వరకూ రంధ్రంలోనికి దింపాడు. మిగిలిన సగం దింపేముందు పైకి పొడుచుకునిఉన్న ఒక రాతికి వ్రేలాడదీశాడు. మాలో ఒక్కొక్కరూ ఈ రెండు పాయలనూ పట్టుకుని లోపలకు రెండు వందల అడుగులు దిగవచ్చు. ఆ తర్వాత త్రాటిని మాతోబాటు లాగివేయటం తేలికైన పని. ఇలా కావలసినంతదూరం వెళ్ళవచ్చు.

"ఇప్పుడు మన సామాను సంగతి చూద్దాం." అన్నాడు మా పెదనాన్న ఈ పని పూర్తి కాగానే. దీనిని మూడు భాగాలుగా విభజించి ఒక్కొక్కరూ ఒక భాగం వీపుకు కట్టుకుందాం. నేను చెప్పేది తేలికగా పగిలిపోయే వాటి విషయమే!"

సాహసికుడయిన ఈ ప్రొఫెసర్‌గారు మమ్మల్ని ఈ జాబితాలో చేర్చినట్లు లేదు.

"పనిముట్లూ, ఆహార వస్తువులలో మూడో వంతూ హాన్స్ మోస్తాడు; ఆక్సెల్, నువ్వు ఆయుధాలు, మరొక మూడోవంతు ఆహార వస్తువులు; నేను సున్నితమైన యంత్ర సామగ్రితోబాటు మిగతావి మోసుకు వస్తాను" అన్నాడు.

"అయితే, మన బట్టలు, ఈ తాటి చుట్టలు, నిచ్చెనలు, వీటి సంగతేమిటి?" అన్నాను నేను.

"వాటంతటవే వెడ్తాయి."

"అదేమిటి?" అని ఆశ్చర్యంగా అడిగాను.

"చూస్తావుగా"

సాహసించటానికి వెనుదీసేవాడుకాదు మా పెదనాన్న. హాన్స్ ఆయన చెప్పినట్లు విరిగే అవకాశంలేని వస్తువుల నన్నిటినీ మూటగట్టి రంధ్రంలోనికి విసిరివేశాడు.

"నాకు 65 ఏళ్లు వచ్చాయి; నాలుగైదు లక్షల ఆస్తి సంపాదించాను; కాని ఇటీవలే ఎందుచేతనో ఒక అమ్మాయిని ప్రేమించకుండా ఉండలేకపోతున్నాను. నా వయస్సు 50 లోపు అని చెబితే ఆమె చేసుకుంటుందంటావా?" అని వృద్ధనటుడొకడు మిత్రుణ్ణి సలహా అడిగాడు.

"ఓహ్! దానికేం నీవయస్సు ఎనభై అని చెప్పెయ్ ఆమె తప్పకుండా చేసుకుంటుంది." అని మిత్రుడు ధైర్యం చెప్పాడు.

వి. తాతారావు (ఆముదాలవలస)

గాలి కదిలి కొంచెం శబ్దం వినపడింది. మా పెదనాన్న అగాధంలోనికి వంగి చూశాడు. ఆయన ముఖం మీద సంతృప్తి స్పష్టంగా కనిపించింది. మూట అదృశ్యమయ్యేవరకూ చూస్తూ ఉండిపోయాడు.

"బావుంది!" అన్నాడు. "ఇక మనం"

ఈ మాటలు విని వణుకు పుట్టని మనిషి ఎవరైనా ఉంటాడా అని అడుగుతాను!

మా పెదనాన్న యంత్ర సామగ్రి తన వీపుకి కట్టుకున్నాడు. హాన్స్ పనిముట్లు, నేను ఆయుధాలు తీసుకున్నాము. ఒక్కమాట లేకుండా మా పని ముగించుకున్నాము. అప్పుడప్పుడు అగాధంలోనికి పడిన రాళ్ల శబ్దంతప్ప ఇంకేమీ వినిపించలేదు.

నేను లోపలికి జారాను అనవచ్చు. ఒక చేతో త్రాళ్లను పట్టుకుని మరొక చేతో నా ఇనుప తొడుగు చేసిన కర్ర సహాయంతో క్రిందకు దిగాను. నా తలలో ఒకటే వూహ మెదిలింది. మా ఆధారం (త్రాడు) తెగవచ్చునని నాకు భయం వేసింది. ఈ సన్నత్రాడు ముగ్గురి బరువు తట్టుకోగలదా అనిపించింది. కాళ్లమీదనే బరువును ఆన్చి, దీనిని సాధ్యమయినంత తక్కువగా వాడాను.

హాన్స్ కాలిక్రింద రాయి ఒకటి వదులుగా ఆడింది. అతను నిర్లక్ష్యంగా "గిఫ్ అక్ట్" అన్నాడు.

"జాగ్రత్త ఆక్సెల్!" అన్నాడు మా పెదనాన్న.

అరగంటలో గోడనుంచి పొడుచుకు వచ్చిన ఒక రాతి 'గూటి' మీదకు చేరుకున్నాము.

హాన్స్ త్రాటిని క్రిందకు లాగివేశాడు. దానితో బాటు ఒక రాతి వాన కురిసింది.

క్రిందకు తొంగి చూశాను. 'గొయ్యి' నేల కంటికి కనిపించలేదు. నాకు భూగర్భశాస్త్రంమీద ఆసక్తి తగ్గిపోయింది. మా పరిసరాలను పరీక్షించ లేదు. మా పెదనాన్న మాత్రం ఏదో అంటూ ఉండేవాడు. వీలైనప్పుడు నోట్సు వ్రాసుకునేవాడు. ఒకచోట మేము ఆగినప్పుడు అన్నాడు.

"దూరం వెళ్ళినకొద్దీ నా నమ్మకం అధికమవుతోంది. డేవీ సిద్ధాంతాన్ని బలపరిచే శిలా స్వరూపాలు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ భూభాగం నీటితో కొన్ని లోహాలు కలవటంవల్ల ఏర్పడినదేనని స్పష్టంగా తెలుస్తున్నది. కేంద్రంలో వేడి ఉన్నదనే సిద్ధాంతం నేను ఖండిస్తున్నాను."

ఎప్పుడూ ఇదే నిర్ణయం. దీనిని గురించి వాదించే ఆసక్తి నాకు అసలు లేనేలేదని మీరు గ్రహించాలి. నా మౌనం అంగీకారంగా అర్థం చేసుకోవడం జరిగింది. ఇంకా క్రిందికి సాగిపోయాము.

మూడు గంటలు పూర్తి అయిన తర్వాత కూడా మేము తిరుగుతున్న 'గొయ్యి' నేల కనిపించలేదు. పైకిచూస్తే మాత్రం ద్వారం చిన్నదవటం చూశాను. చీకటి కొంచెం కొంచెంగా అధికమవుతున్నది.

ఇంకా ఇంకా దిగివెళ్ళాము. కొంతసేపటికి, దొర్లిపడిన రాళ్ళ శబ్దం మారినట్లు అనిపించింది. అగాధం యొక్క 'నేల'ను త్వరగా చేరుకుంటున్నామని ఊహించాను.

దిగుతున్నంతకాలం త్రాటి పొడవునుబట్టి మేము వచ్చిన దూరం అంచనా వేస్తూనే ఉన్నాను. పద్నాలుగు పర్యాయాలు త్రాడు ఉపయోగించాము. అంటే రెండువేల ఎనిమిది వందల అడుగులు దిగామన్నమాట.

"హాల్ట్!" అన్నాడు హాన్స్ హఠాత్తుగా.

ఇంకొంచెం ఉంటే మా పెదనాన్న నెత్తిమీద నా పాదం పడేదే. ఎలాగో ఆగిపోయాము. ఆయన "వచ్చేశాము" అన్నాడు.

"ఎక్కడికి?" అని అడిగాను ఆయన ప్రక్కకిదిగి.

"నేల తగిలింది"

"ఇంకా వెళ్ళడానికి వీలుంటుందా?"

"ఉంటుంది. మన కుడివైపున ద్వారం ఏదో కనిపిస్తోంది. రేపు చూద్దాం. ముందు భోజనంచేసి పడుకోవాలి."

పూర్తిగా చీకటిపడలేదు. ఒక సంచీతెరిచి మా భోజనం ముగించాము. ఆపైన వీలైనంతహాయిగా ఆ రాళ్లమధ్యనే పడుకుని నిద్రకు ఉపక్రమించాము.

వెల్లకిల్లా పడుకున్న నేను పైకి చూశాను. మూడు వేల అడుగులపైన రంధ్ర ద్వారంలో నుంచి ఉజ్జ్వలమైన చుక్క ఒకటి కనిపిస్తున్నది.

అదొక నక్షత్రం. కాని మిణుకుమిణుకుమనటంలేదు. 'ఉర్సామైనర్' (Ursa Minor) మండలిలోని 'బీటా' (Beta) నక్షత్రమని అంచనా వేశాను.

గాఢ సుషుప్తిలో మునిగిపోయాము. (సశేషం)

చుట్టూవున్న చీకటి, నిశ్శబ్దం శ్యామ్‌బాబు ఆలోచనల్ని హృదయాంతరాళాల్లోకి తీసుకు వెళ్లాయి. యోగులు ఏకాంతాన్నెందుకు కోరతారో అతని కర్థమైంది. తన గురించి ఆలోచించుకోవడానికి ఏకాంతమే కావాలి. వాతావరణం ఎంత ప్రశాంతంగావుంటే, మనస్సు అంత నిశ్చలమవుతుంది.

తనకోసం వచ్చిన రోగులు వెళ్ళిపోగానే, మిశ్రగారు వేణువు తీసి వాయించటం మొదలెట్టారు. ఆయన కొన్నాళ్ళ వేణువు నభ్యసించారు. కొన్ని రాగాలూ, కొన్ని పాటలూ వాయించగల రాయన. హిందోళ రాగాన్ని వేణువుమీద ఆలాపించడం ప్రారంభించారు. ఆ మధురమైన శబ్దం దూరంగా చీకటిలోకి ప్రయాణం చేస్తూ, అక్కడ వ్యాపించిన ప్రశాంతతను శ్రోతకు తీసుకొచ్చి అందిస్తున్నట్లుంది. మానవుడికి భగవంతునితో బాంధవ్యాన్ని కలిపి, మనస్సును ఏవో ఎరుగని లోకాల్లోకి తీసుకుపోతోంది. ఆ నాదస్పర్శవల్ల మానవుడిలోని అంతరాత్మ మేల్కొని, ఈ శరీరాన్ని వదిలిపెట్టి ఆకాశంలో ప్రయాణం ప్రారంభిస్తుంది. పాలవెల్లిలో పరుగెడుతుంది. చుట్టూ వ్యాపించిన అనంత విశ్వం, నక్షత్రాలూ వీటిని చూస్కుంటూ, దేన్నో వెదుక్కుంటూ త్వర త్వరగా వెళ్తుంటుంది. దూరం నుంచి, ఆ ప్రభువు ఆకారం కన్పిస్తూంటుంది. కాస్సేపు ఆయన చాలా దగ్గరున్నట్టుంటాడు. కాస్సేపు చాలా దూరంగా కన్పిస్తాడు. 'నీ దగ్గరకు నేను రాగలనాస్వామీ?'అని బాధపడుతుంది హృదయం. ఏవో ప్రేమలూ, మమతలూ, కాంక్షలూ ఇవన్నీ అడ్డంగా నిలుస్తాయి. వీటి నెలా దాటడం. 'నాకు ఎంత వద్దనుకున్నా నన్నవి వదిలిపెట్టడంలేదు. ఎలా స్వామీ?' అని నిస్సహాయంగా విలపిస్తుంది హృదయం. దూరంనుంచి, అచలంగా కన్పించే విగ్రహంలోంచి ఒక దివ్య మంగళ స్వరూపుడు కన్పిస్తాడు. ఆయన కొంటెగా నవ్వుతాడు. హృదయానికి తెలుస్తుంది. 'హోహో! ఇదంతా నువ్వాడే నాటకమేనా?'' అని ఆ వెన్నదొంగని కసిగా పట్టుకోవాలని హృదయం పరిగెడుతుంది. ఆయన అలా—అలా—కన్పిస్తూనే అదృశ్యమై పోతాడు. 'స్వామీ! స్వామీ' అంటూ పరిగెత్తుతూ విశ్వమంతా ఆయనకోసం వేదనతో వెతుకుతుంది హృదయం. ఆయన ఎప్పటికీ చిక్కకుండా అవస్థ పెడుతూనే వుంటాడు. హృదయం ఆయనకోసం వేదన ననుభవిస్తూనే వుంటుంది. ఆ వేదనలోనే హృదయానికి మాధుర్యం లభిస్తుంది. ఆ మాధుర్యంతో కూడిన వేదనే సంగీతం. గానం వింటున్నంతసేపూ, మాధుర్యంతో కూడిన వేదన మనిషిలో కలుగుతుంది.

శ్యామ్‌బాబు, ఆ మురళీనాదం వింటూ, ఏదో ఆనందానుభూతి పొందాడు.

శ్యామ్‌బాబు రెండు మూడు రోజుల్లో రామవరం వాతావరణానికి అలవాటుపడిపోయాడు. పగలు, పొద్దున్న సత్యనారాయణగారి మిల్లులో పని చెయ్యడం, మధ్యాహ్నం వారి పిల్లలకు చదువు చెప్పడంతో ఆయనకు నిర్ణీత కార్యక్రమ మేర్పడింది. మిశ్రగారి కబుర్లతోనూ, వారి వేణువాద్యంతోనూ రాత్రిపూట కాలక్షేపమవుతోంది. మొదట్లో, రాత్రిపూట పల్లెటూరులోవుండే నిశ్శబ్దం భరించటం

ఏడు కొండలు

25-వ పేజీ తరువాయి

కొంచెం కష్టమైనా, క్రమంగా శ్యాంబాబుకు అది అలవాటైపోయింది.

మిశ్రగారిది చాలా స్నేహస్వభావం. స్నేహితుల్ని ఎంతో ప్రేమిస్తాడు. శ్యామ్‌బాబు చాలా చదువుకున్న పెద్ద మనిషి అన్న గౌరవం కూడా వుంది. పగలు కేసులకోసం ఏదైనా చుట్టుపట్లవున్న పల్లెటూళ్ళు వెళ్ళినా, రాత్రవగానే వచ్చేస్తూంటారు.

శ్యామ్‌బాబు వచ్చిన వారం రోజుల తరువాత ఒకనాడు మిశ్రగారు రాత్రి ఎంతో గడిచినా రాలేదు. అంతవరకు శ్యామ్‌బాబు ఏదో చదువుకుంటూ కూర్చున్నాడు. నారాయణి వంటయిపోయి చాలా సేపయింది. తను ఇంక వుండడం అనవసరమనీ, శ్యామ్‌బాబుకు వడ్డించేసి వెళ్ళిపోదామనుకొంది.

''బాబూ, మీరు భోంచేస్తే, ఆయనకోసం

ఒక మిలిటరీ ఆఫీసరు దళాన్ని పిలిపించి పరీక్ష చేస్తున్నాడు. ''ప్రపంచ చరిత్రలో ముగ్గురు గొప్ప సైనికుల పేర్లు చెప్పు!'' అన్నాడు ఒక సైనికుణ్ణి.

అతను తడుముకోకుండా ''అలెగ్జాండర్, శ్రీ కృష్ణదేవరాయలు-క్షమించండి, మీ పేరు మర్చిపోయాను!'' అనేశాడు.

ఎస్. కోమల (పిఠాపురం)

అన్నం మూత పెట్టేసి నేను వెళ్ళిపోతాను'' అంది నారాయణి శ్యామ్‌బాబుతో.

''డాక్టరుగారు రారా?''

''ఏమో బాబూ! ఇంత ఆలస్యమైందంటే ఆయనకు ఇక్కడి విషయమే జ్ఞాపక ముండక పోవచ్చు. మీరు భోంచెయ్యండి.''

శ్యామ్‌బాబు కాస్సేపు ఆలోచించి, పని మనిషిని వుంచడం అనవసరం అనీ, బహుశా డాక్టరు అప్పట్లో రాడేమోననీ, భోజనానికి లేచాడు. నారాయణి వడ్డించింది.

భోంచేస్తూ, ''ఏదో సీరియస్ కేసయి వుంటుంది. కాస్త ఆలస్యం అవుతుందేమో'' అన్నాడు శ్యామ్‌బాబు.

''కేసులేంకాదులే బాబూ. దోసు మహత్యం అయివుంటుంది.''

''అంటే?'' అన్నాడు శ్యామ్‌బాబు అర్థంకాక.

''ఇంకేముంది బాబూ, సారా! ఈ మిశ్రగారికి అన్ని అలవాట్లూ వున్నాయి. నాలుగు రోజులు మీరున్నారని మానేశారు. కాని, నిన్నటినుంచి ఆయన అవస్థ చూస్తూంటే నాకు అనుమానంగానే వుంది'' అంది నారాయణి దిగులుగా. శ్యామ్‌బాబు ఆమె వైపు వింతగా చూశాడు.

''అయితే డాక్టరుగారు అప్పు డప్పుడు సారా తాగుతారా?''

''అప్పుడప్పుడేం? ఎవరూ అనేవాళ్ళు లేకపోతే ఎప్పుడూ తాగడానికి అడ్డేమీలేదు ఆయ్యకు. నా నోటికి జడిసి మునపటంత తీవ్రత తగ్గింది. అంతకుముందు ఈ తాగుమోతు డాక్టరు దగ్గర పని చెయ్యడం రోజూ గండంగా వుండేది.''

''అరె! పాపం. తక్కిన అన్ని విషయాల్లోనూ చాలా మంచివాడిలా కన్పిస్తాడే!''

''అదొక్కటే తప్ప తక్కినవన్నీ మంచి గుణాలే బాబూ! ఒకళ్ళ కష్టం చూడలేడు. ఎంతైనాసరే వెనకడుగు వెయ్యకుండా సాయం చేస్తాడు. నాకు చాలా జబ్బు చేసింది. నే నొక్కత్తినీ గుడిసెలో మూలుగుతూ పడున్నాను. రెండు రోజులు పని కెళ్ళలేదు. ఎవరో ఆయనకు చెప్పారు జ్వరంతో పడివున్నానని. అంతే, తిన్నగా గుడిసెలోకి వచ్చారు. నెల రోజులు మందిచ్చారు. నాకు సేవ చెయ్యడానికి రోజు కూలీ ఇచ్చి, ఆడమనిషి నేర్పాటు చేశారు. ఎంత డబ్బు ఖర్చయిందో, ఎంత శ్రమయిందో ఆయనకే తెలియాలి. నన్నెందుకు బతికించావు బాబూ! పాపిష్టి దాన్ని చావనియ్యలేకపోయావా? అని అడిగాను. నవ్వుతూ, 'నువ్వు చచ్చిపోతే నాకు పని మనిషెలా దొరుకుతుంది నారాయణీ!' అన్నారు. ఆలాటాయన నేమంటాం? ఆయన కాళ్లా వేళ్లాబడి బ్రతిమాలుకుంటూంటాను తాగొద్దని. రెండు మూడు రోజులు అతి కష్టంమీద వూరుకుంటారు. తరువాత ఏదో సందు చూసుకొని తాగి వచ్చేస్తారు. ఏమైనా అంటే 'ఏం చెయ్యను? నరాలన్నీ పీకేస్తాయి. నోరు ఆర్చుకుపోయినట్లవుతుంది. ఏదో పిచ్చెక్కినట్లు, తోచదు. గుండె వూరికే గుబగుబలాడిపోతుంది. ఒక్కగ్లాసు మాత్రమే తాగుదామని వెళ్తాను. అక్కడికెళ్లాక మరి ఆపుకోలేను' అంటారు'' అంది నారాయణి.

శ్యామ్‌బాబుకు నారాయణి డాక్టరు గురించి చెప్పిందంతా నిజమనిపించింది. తనెవరో బొత్తిగా అతనికి తెలియకపోయినా తన నాదరించి సాయం చేశాడు. వారం రోజులైంది. ఎవరినో ముఖ్య బంధువును చూసినట్లు చూస్తున్నాడు. ఈ వరసచూస్తే అందర్నీ అతడలాగే చూస్తాడేమో ననిపిస్తుంది.

నారాయణి పని ముగించుకొని వెళ్ళిపోయింది. శ్యామ్‌బాబు కాస్సేపు చదువుకుని, తలుపువేసేద్దామనుకొని, బయటకు వీధిలోకి ఒకసారి వెళ్ళాడు. ఆయనకు దూరాన చీకట్లో ఒక వ్యక్తి మెల్లిగా పాడుకుంటూ రావడం కన్పించింది. కొంచెం పరీక్షగా చూస్తే అతను తూలుతూ నడుస్తున్నట్లుంది. డాక్టరేమోనని అనుమానమేసింది శ్యామ్‌బాబుకు. దగ్గరికి వెళ్లాడు.

తనలో తను మెల్లిగా పాడుకుంటూ నడుస్తున్నాడు. ''చందమామా రావే, జాబిల్లి రావే, కొండెక్కి రావే, కోటి వేలు తేవే' అని పాడుతున్నాడు. మధ్య మధ్యలో ఆకాశంవేపు, రెండు చేతుల మధ్యా మొహాన్ని పెట్టకొని చూస్తున్నాడు. కాళ్ళు వంకర టింకరగాపెట్టి తూలూ, అడుగు లేస్తున్నాడు. 'చందమామా రావే, జాబిల్లిరావే' అంటూ, అక్కడొక దీప

స్తంభముంటే దాన్ని పట్టుకొని బతిమాలుతున్నాడు. మళ్ళీ ఆకాశాన్ని, పరీక్షగా చూసి, 'ఉహూ! ఆనాటి వాహోడు పెందరూడా, అలిగి రాలేదోయి పెందు రూడా'' అంటూ పాట నారంభించాడు. దీపస్తంభం దగ్గర కూర్చున్నాడు. మళ్ళీ ఆకాశంవేపు చూసి ''చందమామా రావే......'' అని పాడాడు.

దగ్గరకు వెళ్ళాక ఆ వ్యక్తి డాక్టరేనని తెలిసింది. 'గుప్పు'మని సారా కంపు కొడ్తోంది ఆతని వద్ద. శ్యామ్‌బాబు అతని చెయ్యి పట్టుకొన్నాడు. డాక్టర్ శ్యామ్‌బాబువైపు మిర్రి మిర్రి చూడనారంభించాడు.

''పదండి డాక్టరుగారూ ఇంటికి వెళ్దాం'' అన్నాడు శ్యామ్‌బాబు.

డాక్టరు ఏమీ మాట్లాడలేదు. శ్యామ్‌బాబు వెన కాలే ఇంటికి వచ్చాడు. మాట్లాడకుండా తనతోవస్తున్న డాక్టర్ని చూస్తుంటే శ్యామ్‌బాబుకు జాలేసింది. డాక్టరేమైనా అల్లరి చేస్తాడేమో అనుకున్నా డాయన మొదట. కానీ, అంత నిషాలోనూ శ్యామ్‌బాబువద్ద సిగ్గుపడి మారు మాటాడలేదు డాక్టరు.

ఇంటికి తీసుకొచ్చి పక్కమీద పడుకోబెట్టాడు డాక్టర్ని శ్యామ్‌బాబు. డాక్టరు ఏదో గొణుక్కుంటూ పడుకున్నాడు.

మర్నాడు శ్యామ్‌బాబు నిద్రనుంచి లేచేసరికి డాక్టరుగారు లేచి స్నానం చెయ్యడం అయిపోయింది. నారాయణి 'టీ' కలిపాననీ, తాగడానికి లెమ్మని శ్యామ్‌బాబును లేపింది.

శ్యామ్‌బాబు మొహం కడుక్కొని టీ త్రాగుతూంటే నారాయణి, ''బాబూ మీరు వేరే యిల్లొకటి చూడండి. మీకు అన్నీ నేనువచ్చి చేసిపెడతాను. మీలాటి వాళ్ళదగ్గర పని చేస్తే పరువూ, ప్రతిష్ఠ వుంటాయి'' అంది శ్యామ్‌బాబుతో. డాక్టరు కోపంగా చూశా డామెవైపు.

''ఏం? డాక్టరుగారు నిన్ను పనిమానిపించారా?'' అన్నాడు శ్యామ్‌బాబు టీ తాగుతూ.

''ఒకరు మాన్పిందేచేమిటి బాబూ! ఇలాటి తాగుబోతుల ఇంట్లో పనిచేస్తే వూళ్ళో నలుగురి చేతా మాటలనిపించుకోవడంతప్ప ఏం లాభముండదు'' అంది నారాయణి.

''నీ కిష్టం లేకపోతే పనిమానెయ్యి. నన్ననవసరంగా మాటలనకు'' అన్నాడు డాక్ట రామెను.

''మానేస్తాను బాబూ. ఆ సంగతే చెప్తున్నాను. పదండి బాబుగారూ, మీకోసం ఒక గది వేరే చూసాను'' అంది నారాయణి శ్యామ్‌బాబుతో. డాక్టరు ముఖం తెలతెలబోయింది.

శ్యామ్‌బాబు, నారాయణి చెప్పినట్లు చెయ్యడమే మంచిదనుకొన్నాడు. డాక్టరు శుద్ధతాగుబోతని రాత్రి సంఘటనతో తెలిసింది. తను వారం రోజుల్నుంచీ అతిథిగా అతనివద్ద వున్నాడు. తను ఇంకా వున్నట్లయితే డాక్టరు విషయాలలో జోక్యం కలుగజేసుకోవలసివస్తుంది. అటువంటప్పుడు ఇద్దరికీ అభిప్రాయ భేదాలు రావచ్చు. అంతవరకూ వెళ్ళకుండా తను తొందరగా తప్పుకుంటే మంచిది. నారాయణి తన దగ్గర పని చేస్తానంటోంది. వేరే కాపురం పెట్టడమే మంచిది. తను లేచి బట్టలు వేసుకొని, సంచీలో తన బట్టలు పెట్టుకున్నాడు.

''వెళ్తాను డాక్టరుగారూ! మీరు నాకు చాలా సహాయం చేశారు. మీరెంతో మంచివారు. భగవంతుణ్ణి మిమ్మల్ని సరియైన దారిలో నడిపించమని ప్రార్థిస్తున్నాను. అరె.....అరే...అదేమిటి?'' అని శ్యామ్‌బాబు అంటూంటే, మిశ్రగారు ఏడుస్తూ వచ్చి ఆయన కళ్ళు పట్టుకొని, ''శ్యాంబాబూ, నాబుద్ధి గడ్డితింది. నన్ను క్షమించండి. మీరెక్కడికీ వెళ్లద్దు. నామీద కోపం తెచ్చుకోకండి. నేను ఇంకెప్పుడూ తాగను. నామీద దయ చూపించండి'' అని కన్నీళ్లు కార్చసాగాడు. శ్యామ్‌బాబు ఆయన్ని లేవదీసి ''నాకేం కోపంలేదు డాక్టరుగారు! ఇప్పటికే మీకు చాలా ఋణపడ్డాను. మిమ్మల్నింకా శ్రమ పెట్టడం నా కిష్టంలేదు'' అన్నారు.

''లేదు బాబూ! శ్రమేమీలేదు. మీరుండడం నాకు చాలా ఆనందంగా వుంది. నన్ను క్షమించండి. మీరుంటే నేను తాగుడు మానేస్తా'' అన్నాడు డాక్టరు. శ్యామ్‌బాబు కొద్దిగా ఆలోచించి, నారాయణివైపు చూసి, ''సరే నారాయణీ! డాక్టరుగారు తాగుడు మానేస్తానంటున్నారుకదా! నాలుగు రోజులు చూద్దాం'' అన్నారు. డాక్టరు బాబు మొహం విప్పారింది.

''ఆయన మాటలు నిజమనుకుంటున్నారా బాబూ! రోజూ ఇంక తాగనని వట్టూ, సత్యాలూ పలకడం ఆయన కలవాటే. మళ్ళీ సాయంకాలమయ్యేసరికి సారా దుకాణానికి వెళ్ళడం మామూలే'' అంది నారాయణి శ్యామ్‌బాబును బయల్దేరమని సూచిస్తూ.

డాక్టరు మెల్లిగా, ''లేదు నారాయణీ . ఇక నుంచి తప్పక మానేస్తాను. నిన్న రామ్‌జీ బలవంతం చేశాడు. లేకపోతే తాగేవాణ్ణే కాదు'' అన్నాడు.

''ఆ రామ్‌జీ బాబు వుట్టి దగాకోరు. ఆయనకు తమర్నిచూస్తే కడుపులో భగభగ మండిపోతూంటూంది. నాలిక్కి మాత్రం తేనె పూసుకు మాట్లాడతాడు. ఏం? ఏమైనా డబ్బు కావాలన్నాడా?'' అని అడిగింది నారాయణి.

''అబ్బే! డబ్బడగలేదు. క్రిందటిసారి ఖచ్చితంగా చెప్పేసాగా, ఇక డబ్బు ప్రసక్తి ఎత్తవద్దని. ఎలాగో సర్దుబాటు చేసుకున్నాడట. చాలా హుషారుగా వున్నాడు'' అన్నాడు డాక్టరు.

''కడుపులో ఏదో కుట్ర వుండివుంటుంది'' అంది నారాయణి.

''రామ్‌జీ ఎవరు?'' అని అడిగాడు శ్యాంబాబు.

''ఈయన కొక విధంగాచుట్టం బాబూ! ఎప్పుడూ వచ్చి ఈయన్ని డబ్బిమ్మని పీక్కుతింటాడు. ఆయనకు వైద్యమేమీ రాదు. ఈయన సంపాదన చూసి, తెగ కంట్లో నిప్పులు పోసుకుంటాడు. ముఖ మెదట మంచిగా మాట్లాడుతాడు. వెనకాల ఈయన్ని గురించి చెడ్డగా అందరితో చెప్తాడు. ఈయన కలాంటివాళ్ళే మంచివాళ్లు'' అంది నారాయణి శ్యామ్‌బాబుతో.

''అబ్బెబ్బే. వాడి మాయలకు నేను లొంగుతానా?'' అన్నాడు డాక్టరు. అని శ్యామ్‌బాబు చేతులో సంచీ లాక్కుని మేకుకు తగిలించేసి, ''నారాయణీ ఇవాళ తొందరగా వంట కానియ్యి. ఆకలేస్తోంది. ఇదుగో ఇవాళ పాయసం చెయ్యాలి. ఫస్టుగా చెయ్యాలి'' అని అంటూంటే నారాయణి చేతులు తిప్పుతూ, ''ఆ! అన్నీ చేసినట్లే. ఇక్కడేముంది చెయ్యడానికి.? బియ్యం, పప్పులూ, ఉప్పులూ అన్నీ నిండుకున్నాయని నిన్ననే చెప్పాను. నిన్న దొరికిన డబ్బు కాస్తా తాగుడికీ, జూదానికి తగలేసారు'' అంది.


శ్యామ్‌బాబు తన జేబులోంచి పది రూపాయల నోటు తీసి నారాయణి కిచ్చి, ''దీనితో సామాను పట్రా'' అని అంటూంటే డాక్టరు ''వద్దు. వద్దు శ్యామ్‌బాబూ! నారాయణీ! కోమటి కొట్టుకు వెళ్ళి నాపేరు చెప్పి తీసుకురా'' అన్నాడు.

''అలా వీల్లేదు డాక్టరు బాబూ! ఇకనుంచి అయ్యే ఖర్చు చెరిసగం పెట్టుకుందాము. అలాగైతేనే నేనుంటాను'' అని శ్యామ్‌బాబు చెప్పిన మీదట డాక్టరు విధిలేక పూరుకొన్నాడు.

నారాయణి తొందర తొందరగా సామాన్లుతెచ్చి వంట ప్రారంభించింది. డాక్టరుగారికోసం వచ్చిన రోగులతో ఆయన మాట్లాడుతూ కూర్చున్నారు.

శ్యామ్‌బాబు అవాళ ప్రొద్దున్న మిల్లుకు వెళ్ళక్కరలేదు. ప్రక్క కొట్లోవున్న పత్రిక అప్పుడప్పుడు వెళ్ళి చూడ్డం ఆయనకు అలవాటు. అది ఒక పెద్ద కంపెనీ తాటాకు బ్రాంచి ఆఫీసు. అందులోనే గొడౌనూవుంది. ఆ కంపెనీ హెడ్డాఫీసు విశాఖపట్నంలోవుంది. ఇక్కడ సూర్యప్రకాశరావనే యువకుడు గుమాస్తాగా వుంటున్నాడు. ధాన్యం, నార, నూనె మొదలైనవి కొని పైవూళ్ళకి పంపడం, ఆ కంపెనీ చేసేపని. పై వూరినుంచి వచ్చే పంచదారా, ఎరువులూ, ఆపరాలూ మొదలైనవి హోల్‌సేల్‌గా అమ్ముతారు. అంతా ఆయువకుని చేతిమీదిగా నడుస్తూంటుంది. అతనికి వయస్సు ముప్పైలోపు వుంటుంది. ఎప్పుడు నవ్వుతూ సరదాగా వుంటాడు. అతని కుటుంబం కూడా ప్రక్కనున్న మరొక ఇంట్లో వుంది. ఆ కంపెనీకి రోజూ ఇంగ్లీషు దినపత్రిక వస్తూంటుంది. శ్యామ్‌బాబు పత్రిక తీసుకొని చదివి ఇచ్చేశాడు.

మధ్యాహ్నం భోజనమైన తరువాత శ్యామ్‌బాబు కాస్సేపు విశ్రమించి, సత్యన్నారాయణగారింటికి వెళ్ళిపోయాడు. అవాళ మిశ్రగారు ఎక్కడికీ కదల్లేదు. నారాయణి పనంతా పూర్తి చేసుకొని, వంటింటి గుమ్మం దగ్గర పడుకుంది. ఆమె పగలల్లా మిశ్రగారి



యింట్లో పనిచేసి రాత్రయ్యేటప్పటికి ఇంటికి వెళ్ళిపోతుంది. మిశ్రగారు ఏదో ఆలోచిస్తూ కూచున్నారు. కొంతసేపయింతరువాత నారాయణి లేచి కుంపటి అంటించింది. మిశ్రగారు వంటింటి గుమ్మం దగ్గర నిలబడ్డారు.

"నువ్వు నిజంగానే పని మానేసి వెళ్ళిపోదామనుకున్నావా నారాయణీ" అని అడిగారు మిశ్రగారు.

"లేదు బాబూ! వూరికే వరాచికానికన్నానులే. ప్రొద్దున్న లేచి నాకేమీ వస్నేదుకదూ? నీతో వేళాకోళాలాడుతూంటే పొద్దోతుందనీ అన్నాను" అంది సిగదీసుకుంటూ నారాయణి.

"అయినా నారాయణీ, ఎక్కడికి వెళ్ళిపోదామనుకున్నావు? పాత అత్తవారింటికా, కొత్త అత్తవారింటికా?" అన్నారు మిశ్రగారు.

"ఊహూ! ఇద్దరి దగ్గరికీ కాదు. మూడో ఆయన్ని వెతుక్కుంటూ వెళ్దామనుకున్నా" అంది వెటకారంగా.

"పోనీ, నన్ను చేసుకోరాదూ? నువ్వంత శ్రమపడక్కరలేదుగదా" అన్నారు మిశ్రగారు నవ్వుతూ.

"నిన్నా? నీలాంటి తాగుమోతును చేసుకునేకన్నా ఎందులోనైనా దూకి చస్తే మంచిది."

"అబ్బెబ్బె! అంత పనెందుకూ. ఇహనుంచి తాగుడు మానేస్తా, నువ్వు పెళ్ళికి సిద్ధంగా వుండు."

"ఇదుగో డాక్టరు బాబూ. మీ దేశంలో చక్కని పిల్లనొకదాన్ని చూసి చేసుకోండి. నాలాటి భ్రష్టురాల్ని ఎందుకు చేసుకోవాలనుకుంటారు!" అంది మెల్లిగా నారాయణి.

"అదికాదు నారాయణీ! నిన్ను తప్ప ఇంకొకర్ని నేను ప్రేమించలేను. నువ్వు లేకపోతే నాకేమిటో దిగులుగా వుంటుంది. నన్ను బాగు చెయ్యగల శక్తి కూడా నీకే వుంది. అందుకని నన్నెప్పుడు వదిలిపెట్టకుండా వుండాలి నువ్వు. అందుకు మనిద్దరం పెళ్ళి చేసుకోవడమే మార్గం. నువ్వు చేసుకోనంటే నాకు సారాయే శరణ్యం."

నారాయణి ఏమీ మాట్లాడకుండా కాస్సేపు ఆలోచించింది. దాని మనస్సులో మొదటిపెళ్ళి జ్ఞాపకమొచ్చింది. అన్నలిద్దరూ బలవంతంగా ఒక నలభై య్యేళ్ళవాడికిచ్చి వివాహం చేశారు. పెళ్ళికి తన వయస్సు పదేళ్ళు. తను అతన్ని చేసుకోనంది, పెళ్ళంటే అప్పటికి తెలియకపోయినా. అతన్నిచూస్తే తనకి భయ భయమేసేది. అతను డబ్బున్నవాడు. తన అన్నల చేతిలో చెరో వందా పెట్టాడు. తన పధ్నాలుగో ఏట కాపరానికెళ్ళింది. మొగుడంటే భయంగా వుండేది. తనకి వంటినిండా నగలు చేయించాడు. క్రమంగా ఆతనంటే భయం పోయింది. చివరికి తనేలా చెప్తే అలా వినేవాడు. కానీ తన మనసేనాడు అతనియందు లగ్నం కాలేదు. అంతలో ఆ వూరికి టూరింగ్ సినిమా వచ్చింది. దాని ఆపరేట రొకడు గిరజాల జుట్టుతో; తెల్లని బట్టలు కట్టుకొని, నవ్వుతూ తన నాకర్షించాడు. తను తరుచూ సినిమా కెళ్తూండేది. వ్యవహారం బాగా ముదిరింది. ఒకనాడతనితో కలిసి రామవరం వచ్చేసింది. అతనూ వుద్యోగం వదిలిపెట్టేశాడు. పాటలు పాడుతూ ఎప్పుడూ హుషారుగా కబుర్లు చెప్పేవాడు. చిన్న కొట్టు పెట్టాడు. కొన్నాళ్ళు బాగానే గడిచింది. అన్నలూ, తన భర్తా వచ్చి పిల్చారు. బెదిరించారు. బతిమాలారు. తను ఎదురించింది. వాళ్ళతో తనకు సంబంధం లేదంది. చివరికి తిట్టుకుంటూ పోయారు. మరి కొన్నాళ్ళయింతరువాత తను ప్రేమించిన యువకుడు ప్రక్కయింటి పెళ్ళికాని పిల్లని తీసుకొని పరారయ్యాడు. తన ఆశలన్నీ భగ్నమయ్యాయి. తను చాలా పౌరుషం గలది. తన రెక్కలమీద తను బ్రతకదల్చింది. కాని ఈ డాక్టరుబాబుకు చాలా ఋణపడివుంది. తన చరిత్రంతా అతనికి తెలుసు. అతనంటే తనకు కూడా చాలా అభిమానముంది. తన జాతిలో మారు మనువు చేసుకోవచ్చు. అయినా తను అయినవాళ్ళనందర్నీ విడిచిపెట్టి వచ్చింది.

నారాయణి చాలాసేపు మాట్లాడకపోవడం చూసి, "పోనీలే నారాయణీ! నీకు అంత కష్టం కలిగేట్టయితే ఇక అవూసెత్తను" అని డాక్టరు అక్కణ్ణుంచి వెళ్ళిపోబోతూంటే, "డాక్టరుబాబూ. మీ యిష్ట మొచ్చినట్లే కానీయండి" అంది. డాక్టరు సంతోషంగా "నిజంగానా? నారాయణీ! నన్ను చేసుకుంటావా?" అని అడిగాడు.

"ఒకసారి వారం పదిరోజుల్లో మా యింటి కెళ్ళి వస్తా బాబూ! కొన్ని వ్యవహారాలు తేల్చుకు వస్తా. తరువాత మీ రన్నది జరిపించండి."

డాక్టరు, "నీ యిష్టం! నీ యిష్టం! నువ్వెలా చెప్తే అలా వింటా. నువ్వప్పుకున్నావు. అదేచాలు" అన్నాడు. అని నారాయణి దగ్గరగావెళ్ళి భుజం మీద చెయ్యేసి, "నువ్వంటే నా కెంత యిష్టమో తెలుసా?" అంటూంటే నారాయణి దూరంగా జరిగి, "అవన్నీ పనికిరావు బాబూ. పెళ్ళయ్యేదాకా తమరు దూరంగా వుండాలి" అంది.

ఏడుకొండలు

"హైద్రాబాదు విజయవాడల మధ్య దూరం నూట డబ్బయి మైళ్ళు, బయట చెట్టుమీద పూలు నీలంగా ఉన్నాయి, మా యింటి ఎదురుగా టెలిగ్రాఫ్ స్తంభం పదిహేనడుగుల ఎత్తు. నా వయసెంత?" అని అడిగాడు ప్రొఫెసర్ గారు.

"నలభై సార్!"

"సరిగ్గా చెప్పావ్! ఎలా వివరించగలిగావు?"

"మా తమ్ముడికి సగం పిచ్చేనండీ. మొన్ననే ఇరవై ఏళ్ళు నిండాయి."

ఏ. కె. రెడ్డి (అనంతపురం)

"అలాగే నారాయణీ! నువ్వు వీలైనంత తొందరగా మీ వూరు వెళ్ళిరా" అని మిశ్రగారు ముందు గదిలోకి వచ్చేశారు. నారాయణి చాలా పెంకిఘటం. కాస్సేపు ఎంతో ప్రేమగా మాట్లాడుతుంది. మరుక్షణంలో నిప్పులు కురిపిస్తూ దెబ్బలాడుతుంది. ఆమెది చాలా నిష్కల్మష హృదయమని డాక్టరుకు తెలుసు. మొదట్లో ఆమె మామూలు స్త్రీ అనుకొని ఆమెను లొంగదీద్దామనుకున్నాడు. కాని, అప్పుడే ఆమె స్పష్టంగా చెప్పేసింది. అంతకుముందు తను ఒక తప్పటడుగు వేసిన మాట నిజమే. అంతమాత్రాన తనకూ మానమర్యాదలు అక్కర్లేకపోలేదు. తనేమీ బజారునపడి బ్రతకదల్చుకోలేదు. పౌరుషంగా చెమటోడ్చి బ్రతకదల్చింది. తన దగ్గర పిచ్చి వేషాలేమీ వెయ్యొద్దని చెప్పింది. అప్పటినుంచి డాక్టరు ఆమెను గౌరవంగా చూడసాగాడు. క్రమంగా ఇద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకున్నారు. డాక్టరుకి ఎన్ని దుర్వ్యసనాలున్నా, అతని హృదయం మంచిదని గ్రహించింది నారాయణి. తను మళ్ళీ జీవితంలో పురుషుడన్నవాడి ప్రసక్తి పెట్టుకోకుండా బ్రతుకుదామనుకుంది. కాని ఒకక్కప్పుడు మనస్సు చెదిరిపోతూంటూంది. బ్రతుకులో ఏదో వెల్తి, దిగులూ బాధిస్తుంది. హృదయలోంచి వుప్పొంగి వచ్చే దుఃఖం, ఎవరైనా జాలి చూపించే వాళ్ళంటే, వాళ్ళ గుండెల మీద వాలిపోయి తనివితీరా చెప్పుకుందా మనిపిస్తుంది. అప్పుడు డాక్టరు జ్ఞాపకమొచ్చేవాడు. స్త్రీ హృదయంలోవున్న ప్రేమను పైకి వ్యక్తం చేయకుండా వుండడం కష్టం. అది ఆమె గుండెల్లో గూడు కట్టుకుని వుందామని ఎంత ప్రయత్నించినా, ఎగిరివచ్చి ఎవరిమీదో వాలితీరుతుంది తనకు తెలియకుండానే. ప్రతి స్త్రీకీ సంతానంమీదా, భర్తమీదా ఆ ప్రేమను చూపించే అవకాశముంటుంది. ఒంటరిగావున్న నారాయణికి, గడ్డకట్టుకొని తన హృదయంలోవున్న ప్రేమంతా, డాక్టరుని చూసినప్పుడు కరిగి, నీరై, ఆ నీటితో అతన్ని అభిషేకం చేద్దామనిపించేది. ఆలోచించగా ఆలోచించగా అతనితో కలిసి బ్రతకటమే సరైన మార్గంలా కన్పించింది చివరి కామెకు.

అవాళ శ్యామ్‌బాబుకు మిశ్రాగారు చాలా హుషారుగా వున్నట్లు కన్పించారు. మిశ్రగారు తాగుడు మీద పెద్ద లెక్చరిచ్చారు. తనకీ పాడు అలవాటు వదిలించుకోవాలనుందని తెలియజేసారు. ఇకనుంచి సారాగ్లాసు ముట్టనన్నారు. తను మానెయ్యడమే కాకుండా అందరూ మానేసేట్టు చేస్తానన్నారు. అంటే తనకి వీలైనంతమందిచేత, మాన్పించాలని తన వుద్దేశమన్నారు. డాక్టరు ధోరణి చూస్తే, ఇకనుంచి తప్పకుండా మానేస్తాడేమోనన్న ఆశ శ్యామ్‌బాబుకూ, నారాయణికీ కూడా కలిగింది. చెడ్డ త్రోవలో పడిన ఒక వ్యక్తి మంచి మార్గంలోకి వస్తే, ఎంత హాయిగా వుంటుందీ అతని మంచిని కోరేవాళ్ళకి!

రెండు రోజులు గడిచిన తరువాత, ఒకనాడు ప్రొద్దున్న భోజనమైన తరువాత డాక్టరుగారు, మందుల సంచీ పట్టుకొని ప్రక్క వూళ్ళో కొన్ని కేసులు చూడడానికి వెళ్ళిపోయారు. శ్యామ్‌బాబు మధ్యాహ్నం టీ త్రాగి సత్యనారాయణగారి పిల్లలకు చదువు చెప్పడానికి వెళ్ళాడు. ఆయనవద్ద చదువు

గానేది విశ్వం అనే వర్ణవిచిదేశ్య యింగరిమా, వదిర అనే వదవారేళ్ళ అవుత్రాయి.

వదిరికి వదువంటే చాలా శ్రద్ధవుంది. విశ్వానికి అంత శ్రద్ధలేదు. శ్యామ్‌బాబుని చూస్తే ఇద్దరికీ చాలా భయభక్తులున్నాయి. విశ్వం మొదట్లో కొంచెం పెంకితనం, నిర్లక్ష్యం చూపించుతూ ఉండేవాడు. శ్యామ్‌బాబు కొంతంగా నచ్చచెప్పి అతన్ని సరిదిద్దాడు. శ్యామ్‌బాబు తెలివి అంతటి ప్యాటి విశ్వం గ్రహించాడు. విశ్వం అనేదో పెద్ద వాటిని వాడిలా కబోరా గురించి, శాస్త్ర గురించి, దేశముల గురించి, ఇంగ్లీషు సినిమాల గురించి ఇంగ్లీషువాళ్ళ వర్తకుల గురించి మాట్లాడేవాడు. శ్యామ్‌బాబు నాటుపల్లెటూరి విశ్వానికి తెలియని విషయాలెన్నో చెప్పి, విశ్వాన్ని ఆశ్చర్యపడేట్టు చేసేవాడు.

...

ఆనాడు మధ్యాహ్నం శ్యామ్‌బాబుకి భాస్కరు చెప్పి తన పని చూసుకొని తిరిగి వచ్చేంతలో రావ్‌జీ ఎదురు వచ్చాడు. రావ్‌జీ నట్టి పోగరుతోడు. అతనూ స్వస్థం చేస్తుంటారని, అతని దగ్గర కెవరూ రారు. అందరి దగ్గరా విపరీతంగా తప్పు గుంజాలనిచూస్తాడు. స్థిరంగా కోరడు అప్పుందరనికి. మిత్రదగ్గర అప్పు ఒకే కొంత తప్పు అప్పుగా తీసుకున్నాడు.

అంతకుముందే రెండు రోజులక్రితం మిత్రగార్ని రావ్‌జీ రెండుసందరు చూపించుకున్నాని అడిగాడు. మిత్రగారు తనవద్ద డబ్బుకి లేదన్నారు. అప్పటి నుంచి మిత్రగారిమీద ఎలాగైనా కక్ష తీర్చుకోవాలని రావ్‌జీ పంతిస్తున్నాడు.

ఆనాడు మిత్రగారు వస్తుంటారే, ఉన్నట్టుగా అతను ...

...

వెయ్యాలి చెప్పండి?" అన్నాడు భాస్కర్ బాబు. ఆ ప్రశ్న విని శ్యామ్‌బాబు నవ్వాడు.

"భాస్కర్! అది మాయా, సామాన్యంగా సాధ్యమని నేననుకోను. దానికి చాలా కష్టపడాలి. ఒక జీవిత మంతా కూడా దానికి చాలకపోవచ్చును" అన్నాడు శ్యామ్‌బాబు.

"అలాగదు శ్యామ్‌బాబూ. నాగుడికి అందాలు నక్షత్రాలు, ఆ స్త్రీలు గ్నాపేరు సారాకోసం తన భార్య కైనా పొర్ణమేస్తాడు. అదేవిధంగా నాగుడు మానవుడు దానికి ఎంత కష్టమైనా చెయ్యడానికి సిద్ధపడేవాడు వుండడా?"

"వుంటారనుకుంటాను."

"అది దానికి ఎలా సాధ్యమవుతుందో చెప్పండి?"

"దానికి జవాబు మన్ను చెప్పిన మాటల్లోనే వుంది. నాగుడున్నట్టు తాను పొందే ఆనందంకోసం, తన ప్రియురాలినైనా భార్యనైనా పోగొట్టుకోడానికి వాడు సిద్ధపడ్డాడు. అదేవిధంగా దానివల్ల గొప్ప ఆనందం లభించినట్టయితే, నాగుడు కూడా మానవుడు వదిలి పెట్టేయ్యగలడు. మానవుడికి నాగాంటివదల్లో ఆనందమే."

...

తెరవెనుక తారలు-2

24వ పేజీ తరువాయి

యటంతో వయస్సు, స్వభావం స్ఫురింపచేయ గలిగాడు. వీటికి హైలైట్స్ అని పారిభాషిక పద్ధతి మీసాన్ని ఒకరకంగా పేర్చి పై పెదవిమీద జాగ్రత్తగా అంటించాడు. ట్రూత్ ఎనామిల్‌తో దంతాలకు నల్లరంగు పూశాడు. ఆ రంగుతోనే చేతి గోళ్ళకూ నలుపు వేశాడు. ఈ మేకప్ కార్యక్రమానికి మూడు గంటల కాలం దొర్లిపోతుంది. మాసిపోయిన, చిరిగిపోయిన బట్టలు కట్టించటంతో నటుడి పరకాయప్రవేశం పూర్తవుతుంది.

ఇంక అసలు: అందంగా ఉన్న నటీనటుల్ని తెరపై కామెరా అన్ని కోణాలలోనూ మరింత అందంగా కనబరచగలగటం కూడా చాలా కష్టమైన పని అంటారు మేకప్‌మన్ భద్రయ్య. సాధారణంగా ఒకతార ముఖారవిందంలో ముఖ్యంగా ముచ్చటగొలిపే అంశాలను గ్రహించి వాటిని ప్రస్ఫుటం చేయటం, స్వల్పమైన లోపాలను తెలివితేటలుగా కప్పిపుచ్చి అదనపు తళుకులతో మౌల్డ్ చేయుటం మేకప్‌మాన్ బాధ్యత. ఈ రెండు విధుల్ని సక్రమంగా నెరవేర్చగలిగిననాడు మేకప్‌మాన్ విశిష్టత స్పష్టమవుతూంటుంది.

గ్లామర్ మేకప్ ఘనత ప్రదర్శించడానికి మేకప్‌మాన్, కామెరామాన్‌లు జంట కవులుగా పనిచేయాలి, అందుచేత ప్రతి మేకప్‌మన్‌కీ రకరకాల కామెరామన్‌ల ఫోటోగ్రఫీ పద్ధతు లెలాంటివో తెలిసి ఉండాలని, తద్వారా మేకప్‌మన్‌కి లైటింగ్ సెన్స్ బాగా అర్థం కావాలని భద్రయ్య అంటారు. ఒక్కొక్క కామెరామన్ ఎక్కువ విద్యుత్కాంతితో బొమ్మలను చిత్రీకరిస్తాడు. మరొక కామెరామన్ తక్కువ విద్యుత్కాంతితో ఫోటోగ్రాఫ్ చేస్తాడు. వీటినే "హై" కీ, "లో" కీ (High Key, Low Key.) అంటారు. ఈ కాంతుల శక్తికి అనుగుణంగా తారల ముఖారవిందాలపై మేకప్ పూతలువేయాలి.

"దేవాంతకుడు" చిత్రంలో ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, "అన్నా తమ్ముడు" చిత్రంలో జగ్గయ్య, జానకి, "కన్నకొడుకు", "పెండ్లిపిలుపు, పాపపరిహారం" చిత్రాలలో దేవిక, "శాంతినివాసం" చిత్రంలో కాంతారావు, "టాక్సీరాముడు" లో రాజనాల, "పెంకిపెళ్లాం" లో రాజసులోచన, "దొంగల్లో దొర" లో జి. వరలక్ష్మి, ఈ నటీనటుల్ని ఆయా పాత్రలలో మరింత గ్లామరస్‌గా చేయగలిగిన సంతృప్తి భద్రయ్యలో ఉంది. ఆ పాత్రల వెండితెర రూపాలు అతని మేకప్ ప్రతిభకు ప్రతిబింబాలు అని చెప్పవచ్చు.

భద్రయ్యది స్వగ్రామం తెనాలి తాలూకా. 1931 జనవరి 14 అతను పుట్టినరోజు. చిన్నప్పుడే సి. ఎస్. ఆర్. ఆంజనేయులు నాటకాలలో స్త్రీ పాత్రలు ధరిస్తుండేవారు. ఆంజనేయులుగారే భద్రయ్య జీవితాన్ని తీర్చిదిద్దిన వ్యక్తి. ఆయనే భద్రయ్యను 16 వ ఏట మద్రాసుకు తీసుకువచ్చి "బాలరాజు" చిత్రానికి మేకప్‌మన్ అయిన గోపాల్‌రావు వద్ద అసిస్టెంట్‌గా చేర్చారు. ఆ తరువాత సినీతార జి. వరలక్ష్మి భద్రయ్యను కన్నకొడుకులా ఆదరం చూపించింది. ప్రకాశ్ స్టూడియో ప్రారంభమైనప్పుడు ఆమెయే మంగయ్యగారి దగ్గర సహాయకుడిగా ప్రవేశ పెట్టింది. మేకప్ అంటే ఏమిటో, దాని మెళుకువ లేమిటో, దాని నెట్లా అభివృద్ధి చేసుకోవాలో భద్రయ్యకు మంగయ్యగారే బోధించారు. కొంత కాలం అయిన తరువాత మంగయ్యగారే స్వయంగా స్టూడియో అధిపతులను కోరి భద్రయ్యకు చీఫ్ మేకప్‌మన్ పదవి ఇప్పించారు. ప్రకాశ్ ప్రొడక్షన్స్‌వారు చిన్నపిల్లలతో "బాలానందం" చిత్రాలు తయారుచేసినప్పుడు భద్రయ్య ప్రజ్ఞ కనబడింది. లేతవయసుగల బాలనటుల ముఖారవిందాల్ని మహారాజుగా, మహారాణిగా, మహామంత్రిగా, సైన్యాధిపతిగా మార్చగలగటంలో భద్రయ్య హస్తలాఘవానికి ప్రశంస అందినవి.

రాయలసీమ క్షామనివారణ నిధి సేకరణకు ఎన్. టి. రామారావు, జి. వరలక్ష్మి, గుమ్మడి ప్రభృతులు ఆంధ్రదేశం సంచరిస్తూ నాటకాలు ప్రదర్శించినప్పుడు భద్రయ్య వారందరికీ మేకప్ వేశాడు.

మొట్టమొదటిసారిగా తెలుగు చిత్రాలలోని పాత్రల రూపకల్పనకు ప్లాస్టిక్ మేకప్‌ను ఉపయోగించిన ఘనత భద్రయ్యకు అందింది. 'పెంకిపెళ్లాం' చిత్రంలో రమణారెడ్డి ధరించిన దొంగ సన్యాసి వేషానికి ఆయనకు షిల్ఫ్‌నోస్ (దొంగ ముక్కు) తగిలించాడు. "సతీ అనసూయ" చిత్రంలో కె. వి. ఎస్. శర్మను కుష్ఠురోగిగా ఈ మేకప్ సాధనతోనే తయారుచేశాడు.

జి. వరలక్ష్మి, దేవిక, కృష్ణకుమారి, జానకి, రాజసులోచన, హేమలతలు, ఎన్. టి. రామారావు, రమణారెడ్డి, రేలంగి, జగ్గయ్య, కాంతారావు, గుమ్మడి, సి. ఎస్. ఆర్, నాగయ్యలు తాము నటించే తెలుగు చిత్రాల షూటింగ్‌నాడు భద్రయ్య మేకప్‌గదిలో రూపాలు దిద్దుకుని సెట్స్‌కు వెడుతూంటారు.

మేకప్‌లో ఒక ప్రత్యేకతను చూపించటంలో కృషిచేస్తూండటం, కొన్ని కొత్తరకాల మేకప్‌లను చేయ సాహసించటం అంటే భద్రయ్యకు చాలా సరదా, అదే జీవితలక్ష్యం కూడా. ★

—ముదుమూర్తి.

కవిసార్వభౌముడు

23-వ పేజీ తరువాయి

"మీరు మహా విద్వత్కవులని ప్రసిద్ధి విని, మేము మా శ్రీ విద్యానగర యాత్రలో విద్యా వినోదములందలి భగవద్భక్తి విశేషము చేతను మానసోల్లాసమను పేర సంస్కృతభాషలో రచించిన శ్రీ విరూపాక్షేశ్వరస్తుతి కావ్యమును, ఆగంతుకులము గనుక, మీరు పెద్దలను దృష్టితో అభిప్రాయార్థము, ఆ కావ్యమును మా మిత్రులగు నృసింహభట్టాచార్యుల ద్వారా పంపియుంటిమి. వారి ముఖమున అందులోని శ్లోకములు కొన్ని విని, మీరు అందులో ఎన్నో దోషము లున్నవని చెప్పగా, అవి చూపినచో దిద్దుకొందురని ఆ కావ్యప్రతిని వారు మీ యొద్దనే ఉంచి వచ్చిరి. మరల వారము రోజులకు, మొన్నటి రోజున, మీ యభిప్రాయమును గ్రహించుటకు నృసింహభట్టాచార్యులు తమతో అష్టాదశ భాషా కవీశ్వరులగు లక్కనసూరిని, సాంఖ్య న్యాయ వైశేషిక విద్వత్ప్రకాండులను తాతంభట్టును, ఉభయ మీమాంసాకోవిదులగు పేరి శాస్త్రులను, వేదవేదాంగ విదులగు సుబ్రహ్మణ్య శ్రోత్రులను తీసుకొని తమ దర్శనమునకు వచ్చిరి. వారందరి సమక్షమున మరల మేము రచించిన మానసోల్లాసమును మీకు వినిపించి అభిప్రాయ మర్థింపగా, మీరా కావ్యమును తప్పులతడక యనియు, బూతులబుంగ యనియు, దోష ప్రకరణ మంతటికి ఉదాహరణప్రాయమైనదనియు మీ నిశ్చితాభిప్రాయమని మాకు తెలుపుమని సెలవిచ్చితిరని తెలియవచ్చినది.

"మా మానసోల్లాసములో ఒక్క వ్యాకరణ దోషము కాని, రసభంగము కలిగించు ఒక్క అలంకారిక దోషముకాని మీరు విద్వత్సభాముఖమున నిరూపింప గలిగినచో, మా కావ్యమును అగ్ని కాహుతి చేసి మీకు పాదాక్రాంతులము కాగలము. అట్లు మీరు చేయనిచో, మీరు కవు లందరికంటె నధికుల మని ఆటోపముతో ప్రకటించుకొనుచు వీధుల వెంట మ్రోయించుకొని పోవు మీ డిండిమమును మా కర్పింపవలయును. ఇది నిర్ణయించుటకు శ్రీ విద్యానగరములో పండితపరిషత్తు చేయుటకు పంద్రెండు దినములలో కలసి రావలసినదని మిమ్ముల గోరుచున్నాము. అట్లు కలసి రానిచో మీ రోడినట్లు భావించెదము. శార్వరి, చైత్ర, ద్వాదశి—శ్రీనాథభట్టు."

దానిని పంపవచ్చునని పండితు లనుమతించిరి. శ్రీనాథుడు పోతన దుగ్గనలను పిలిచి "మీ రిద్దరు ఈ పత్రికను నేటి సాయంకాలము డిండిమభట్టుకు చేర్చవలెనోయి !" అని అప్పగింపగా వారు సంతోషముతో పొంగి గంతులు వేసిరి.

ఈపని ముగించుకొని శ్రీనాథుడు పర్వతమల్లును పిలిపించి "మల్లూ, నాకు కొన్నాళ్ళ తీరిక. మల్ల విద్యావినోదముతో గడపవలెనని యున్నది. నీ గరిడీకి వెళ్ళుదమా ?" అనెను. పర్వతమల్లు పొంగిపోయి పదేపదే దండములు పెట్టుచు నాతని తన గరిడీలోనికి తీసుకొనిపోయి శిష్యుల పరిశ్రమ ప్రదర్శించెను. శ్రీనాథుడు మెచ్చుకొని పర్వతమల్లును నలుగురు శిష్యులను మాత్రము ఏకాంతముగా నుంచుకొని యిట్లు సంభాషించెను.

"ఇతడేనా నీ పెద్ద శిష్యుడు గండమల్లు ?— విద్యామల్లు శిష్యునితో ఇతని మల్లయుద్ధ మెప్పుడు ?"

"చిత్తము. ఇక నాలుగు రోజులకు ప్రభూ !"

"ఇతని జ్వరము నయమైనదా ? ఇప్పు డెట్లున్నాడు ?"

"ఆ రాత్రికే నయమైనది. చిత్రమేమో కాని ఆ జ్వరము నయమైనప్పటినుండి ఇతడు ఎక్కువ శక్తి చూపుచున్నాడు."

"మల్లూ, సరేకాని, నీ చిన్న శిష్యుడు ఎందుకు ఓడినాడో తెలిసికొంటివా ?"

పర్వతమల్లు : "మొదటి పోరుకు ముందే విద్యామల్లు సంగతి నగరంలో విచారించితిని. అతని శిష్యు లెన్నడు ఓడిపోలేదట. మొదటనే చేతులు కలిపి భుజబంధము చేయుటలోనే ఎదిరి బాహువులు చచ్చుపడునట. దానికి దీర్ఘముగా ప్రతిక్రియ ఆలోచించి, ఎక్కువ బలము, చురుకుదనము గల నా శిష్యునికి గోదాలోనికి దిగగానే అవతలివానిని ఎత్తి పడవేయుట నేర్పినాను. వద్ద నిమ్మట ఎదిరివాడు ఫీటుకాక పెనగులాడి, క్రింద నుండియే మావాని బాహువులు కాళ్ళు నలిపి యోడించినాడు."

శ్రీ నా. "ఈమారు మరల గండమల్లుకు అదే జరుగకుండుటకు ఉపాయము లేమైన నేర్పితివా?"

ప. మ. "చిత్తము. తమవద్ద రహస్య మేమున్నది ! నేర్పినాను. ఎదిరి రెండు చేతులు బంధించుటకూడా నేర్పినాను."

ఆ మాటలు పర్వతమల్లు సగర్వముగా పలుకుట గమనించి, శ్రీనాథుడు తీక్ష్ణమగు పరిహాస దృష్టి పరపి, "ఇప్పు డిక గండమల్లు గెలువగల డనుకొనుచున్నావా ? విద్యామల్లు నీ యంత మాత్రము ఆలోచింపడా ? — నా కెందుకు చెప్ప లేదు ?" అనెను.

పర్వతమల్లు చిన్నవుచ్చుకొని కొంత తడ వాగి శ్రీనాథుని పాదములు పట్టుకొని క్షమింపుడనెను.

శ్రీనాథుడు ప్రసన్నుడై అతని రెండవ శిష్యుని రమ్మని ఎదుట నిలిపి యతని మోకాలు తన రెండు మోకాళ్ళ పట్టుతో ఒత్తి పట్టెను. దానికా మహామల్లుడు గీపెట్టుచు తూలిపడ బోవుచుండెను. శ్రీనాథుడు పట్టు వదలివేసి, యాతని బట్టుకొని తన బొడ్డులో పదిలపరచిన బరణలో నుండి అంజనౌషధము తీసి యచ్చట రాచి స్వస్థుని గావించెను. అదిచూచి మల్లు లందరు ఒక్క పెట్టున శ్రీనాథుని పాదములపై వ్రాలి మల్లా విద్యా రహస్యములు ఉపదేశింపుడని ప్రార్థించిరి.

శ్రీనాథుడు నవ్వుచు "నే నా పర్వతమల్లుకు, అతని శిష్యులకు మల్లవిద్యా రహస్యాలు నేర్పుట !— మహాభాగవతములోను, హరివంశములోను చాణూర ముష్టికులను పర్వతముల వంటి ఆంధ్రమల్లు లన పసిబాలురగు బలరామకృష్ణులు నిర్జించిన కథ వింటిరి గదా ! బలరామకృష్ణులు ఏ విద్యతో గెలిచిరో మీ గురువులు మీకు బోధించిరా ? — అది తెలియనివారు విద్యామల్లు శిష్యుని గెలువజాలరు" అనెను.

వారు తెల్లపోయి తెలుపక నిలుచుండగా, కొంత సేపు వారిని సంక్షోభపడనిచ్చి, రెండు సూత్రములు వివరించెను. మన దేహములో కొన్ని స్థానములను ఒత్తినచో వానికి సంబంధించిన అవయవములు చచ్చువారును. తెలిసినట్లు పిడికిలితో మోచేతి ముడతలోగాని, బాహుమూలములోగాని, మోకాళ్ళలోగాని, కాళ్ళ వెనుకకు వంచిగాని, కంఠ బంధములోగాని అది సాధింపవచ్చును. అట్టి ఆయువుపట్టులు మానవ శరీరములో ఏబది యొక్క యున్నవి. ఇట్టివాని విద్యుద్వేగముతో శ్రీనాథు డా స్థానములు తన దేహమున ప్రదర్శించెను.

ఆ మాటలు విని మల్లులందరు క్రుంగి పోయిరి. ఉన్న కొంది వ్యవధిలో నానా విశేషములు తెలిసికొనజాలరు. బహుకాలము అభ్యసించినగాని అది యలవడదు. గండమల్లు కంట తడిపెట్టుకొనెను. అది చూచి శ్రీనాథుడు 'నీ విది పూర్ణముగా నైన తెలిసికొనుటకు వ్యవధిలేదు' అనెను. దానితో గండమల్లు ఆశ అడుగంటెను. శ్రీనాథుడు మరికొంతసే పాగి, "మీ కిది ఎట్లో నేర్పినను ప్రయోజనము లేదు. విద్యామల్లు తన శిష్యులకు దాని ప్రతిక్రియ నేర్పియే యుండును" అనెను. ఆ మాటలు వినునప్పటికి మల్లు లందరు మరింత కలతనొంది దీనవదనులై నిలిచిరి. తుదకాతడు తక్కినవారిని అవలకు పంపివేసి గండమల్లును మాత్రము దగ్గర కూర్చుండబెట్టుకొని యాతని వీపు తట్టి "భయపడకు. మల్లయుద్ధమునాడు ఏకాంతముగా మధ్యాహ్నవేళ నా వద్దకు రమ్ము. నీ యాయువుపట్టులలో వజ్రలేపము మర్దించి నీ శరీరమును విద్యామల్లు శిష్యుని విద్యనుండి రక్ష చేసెదను. వజ్రలేపము గోదామట్టికి చెదరవచ్చును. నీ శరీరమునకు మల్లాచారము ప్రకారము ఎఱ్ఱమృత్తు తాకనీయకుము. జనను నీవు మల్లయుద్ధములో చేతనైనంతవరకు నీ ప్రతిపక్షి చేతులకు గాని, బంధముల మడతలకు గాని, నీ బాహువులు, కాళ్ళు అందీయవద్దు. మొదటి పూపులోనే ఎదిరిని క్రింద పడవేసి చిత్తు చేయుట నేర్చుకొనుము." అని యుపదేశించి తన ఏకాంత మందిరమున కరిగెను.

మల్లయుద్ధము నిర్ణీతమైన నాటి మధ్యాహ్న వేళకు సరిగా గండమల్లు శ్రీనాథుని దర్శించి, దండప్రణామ మొనర్చి నిలుచుండెను. ఆతని తన యేకాంత మందిరమునకు గొంపోయి స్వహస్తములతో వాని ఆయువుపట్టులను మరికొన్ని స్థానములను, శ్రీనాథు డప్పటికే సిద్ధముచేసి యుంచిన వజ్రలేపము పట్టించెను. అది యాతని చర్మపు వర్ణముతో కలసిపోవునట్లు చేసి వీపు తట్టి "నేను ఉపదేశించినవి గుర్తుంచుకో ! గెలిచిరా !" అని యాశీర్వదించెను. వాడు వినీతుడై నమస్కరించి సెలవు తీసుకొని పర్వతమల్లు కడకు జనెను.

ఆనాడు మల్లయుద్ధము మరల విద్యానగర మల్లులను అశేష నాగరకులను విశేషముగా వాకర్షించెను. కొండవీటిమల్లుడు అధిక బలాఢ్యుడని స్పష్టముగా నందరికి గనుపడుచుండెను. వ్యాయ

ముగా నతడే గెలువవలెనని వారికున్నది. జనము నెక్కువ యాశలేదు. విద్యామల్లు శిష్యులను గెలువగలవారీ లోకములో లేరు. ఈ భీమ బలాఢ్యుని నెట్లు నేడు గెలుచునో చూచెదముగాక యనుకొనుచునే, అంతరంగములలో కొండవీటిమల్లుడు జయింపవలెనని వాంఛించుచుండిరి.

మధ్యవర్తులు పందెపు సొమ్ము ప్రేక్షకులకు చూపి గోదాను మల్లురను పరీక్షించిరి. అంతయు తృప్తికరముగా నున్నది.

విద్యామల్లు ఉత్సాహముకాని, జంకు కాని ప్రదర్శింపక నిర్లిప్తుడై మధ్యవర్తుల కెదురుగా దూరమున గూర్చుండెను. పర్వతమల్లు కంపించుచున్న హృదయముతో నాతని సమీపముననే కూర్చుండెను.

పై పందెములు ప్రేక్షకలోకములో యథాప్రకారము విరివిగా సాగినవి. ముప్పాతిక మువ్వీసము విద్యామల్లు శిష్యుని పక్షముననే ఆ పందెము లొడ్డుచుండిరి.

మల్లు రిద్దరు రంగములో ప్రవేశించిరి. గోదాలోని ఎఱ్ఱని మృత్తికను లీలగా చేతులలో గ్రహించి హనుమంతునికిని గరుడునకును, గురువులకును మ్రొక్కిరి. ఇతర మల్లురవలె విద్యామల్లు శిష్యుడు ఉత్సాహార్థము గోదా మట్టి ఒంటికి పులుముకొనలేదు. గండమల్లు కూడ పులుము కొనలేదు. అది చూచి విద్యామల్లు ఉలికిపడి అపుడు కరచుకొనెను.

మల్లురు ఒకరి నొకరు తీవ్ర దృష్టితో చూచుకొనిరి. గరుడ దృష్టి, గృధ్రదృష్టి, శ్యేన దృష్టి, సింహ దృష్టి, శార్దూలదృష్టి, వృకదృష్టి—సృగాల దృష్టి కూడ సమానముగానే వా రొండొరులపై ప్రసరింపజేసిరి. తన శిష్యులకే కాని ఇతరులకు రాదనుకొన్న సృగాలదృష్టి గండమల్లు కూడ ప్రదర్శించుట చూచి విద్యామల్లు మరల స్వప్రయత్నముగా నులికిపడెను. పర్వతమల్లు సిగ్గుతో తల వంచుకొనెను.

ప్రేక్షకు లందరు ఎప్పుడు మల్లయుద్ధమునకు వేళ యగునా, ఎంతసేపు జరుగునా, ఎట్లు జరుగునా, ఏమగునా అని నిర్నిమేష నయనములతో వ్యగ్రమనస్కులై దడదడ లాడుచున్న హృదయములతో నిరీక్షించుచుండిరి.

మధ్యవర్తులు వేళ కానున్నదని, సిద్ధముగా నుండుడని మల్లుర నిద్దరను హెచ్చరించిరి. అంతటి

కవిసార్వభౌముడు

మహాజనమును చీమ చిటుకుమన్న వినిపించునంత నిశ్శబ్దముగా నుండిరి.

నిర్ణీత సమయము వచ్చినది. మల్లయుద్ధము ఆరంభింపుడని సూచించుచు మధ్యవర్తులు గంట వాయించిరి.

రెండు సింహముల వలెనే మల్లు రిద్దరు నొకరిపై నొకరు కుప్పించిరి.

కన్ను మూసి తెరచునంతలోపలనే విద్యామల్లు శిష్యుడు గోదాలో చిత్తయి పడియుండెను. గండమల్లు లీలగా మేకపిల్లను సింహము పడవేసి పట్టినట్లే మధ్యవర్తులకు చూపుచు విజయ దృక్కులతో నిలుచుండెను.

ప్రేక్షకులు తమ కన్నులు తామే నమ్మలేక పోయిరి. పర్వతమల్లే తాను కన్నులార చూచినది తానే నమ్మలేకపోయెను. పడిపోయిన మల్లుడే నమ్మలేక మరల కలియబడుటకు లేవబోవుచుండెను. మధ్యవర్తులు గోదాలో ప్రవేశించి యాతని వారించి గండమల్లు జయించెనని ప్రకటించిరి. పందెపు మొత్తములో మధ్యవర్తులు తమ భాగము గ్రహించి తక్కినది గండమల్లుకు ఇచ్చివేసిరి.

అప్పుడు జరిగిన కోలాహలము ఇంతింత కాదు. ప్రేక్షకులు సంతోషముతో గంగవెఱ్ఱు లెత్తినట్లు కేకలు వేయసాగిరి. మల్లశాలలలోని మల్లురందరు ఆనందము పట్టలేక గంతులు వేయుచు జయజయ నినాదములు చేయుచు గెలిచిన మల్లుని కాలు నేలపై పెట్టనీయక భుజములపై నెక్కించుకొని త్రోపులాడుచు నూరేగింపుకు బయలుదేరిరి.

అప్పుడు విద్యామల్లును తనతో పోరికి పర్వతమల్లు సవాలు వేయునని యందరు తలచిరి. చిత్రముగా నాత డట్లు చేయలేదు. శ్రీనాథుని యనుజ్ఞ రాలేదు.

సాధారణముగా జయించిన మల్లుడు సమయమునందు గురువు సమీపవర్తియై యున్నచో గెలిచిన మొత్తము గురువున కర్పించుట పరిపాటి. గండమల్లు అట్లు చేయలేదు. గండమల్లు తన యూరేగింపును ముందు కొండవీటి వసతికి పోనిమ్మనెను. అక్కడ నాతడు భుజములపైనుండి దిగి, లోనికి పోయి శ్రీనాథునికి నమస్కరించి తాను గెలిచిన మొత్తము నాతని పాదములకు సమర్పించెను. శ్రీనాథుని యనుజ్ఞ తీసికొని యాత డుత్సవముతో కదలిపోయెను.

ఆ రాత్రి పండితగోష్ఠిలో నృసింహభట్టు ఎకసక్కెముగా "శ్రీనాథభట్టూ, డిండిమభట్టుతో తలపట్లకు మల్లయుద్ధమునకు గూడ సిద్ధపడుచున్నావా ఏమి?" అనెను.

"కాదు. అప్రతిముడవైన నీవుండగా అతని నీకే అప్పగింప దలచితిని. నోరు తిరుగని నీ వ్యాకరణ శాస్త్రపు తక్కు తజ్జలతో సిద్ధపడుము."

శ్రీనాథుడు డిండిమునకు పంపిన పత్రము లోని గడువులోపనే విదియనాడు పరశురామ జయంతియు, వైశాఖ శుద్ధ పంచమినాడు శ్రీ విద్యాశంకర జయంతియు, మరి రెండు రోజులకు సప్తమినాడు శ్రీ విద్యారణ్య జయంతియు వచ్చెను. ఆ మహాపర్వములలో శ్రీ విద్యానగరములో, ముఖ్యముగా శ్రీ శృంగేరి విరూపాక్ష పీఠాధిపతులగు శ్రీ శంకరానంద భారతీస్వాముల యాశ్రమమున పూజా మహోత్సవములు వైదిక వైభవముతో జరుగుచుండెను. ఆ పర్వములు శాంతముగా గడచి పోవలెననియే, శ్రీనాథుడు డిండిముల కంత వ్యవధి యొసంగెను. ఆ మూడు పర్వదినములందును శ్రీదేవితోగూడి శ్రీనాథుడే కాక కొండవీటి విడిదిలోని విద్వాంసులును, వారి స్త్రీ జనమును శ్రీ గురువుల యాశ్రమమునకు వెళ్లి పూజా మహోత్సవములలో పాల్గొని జగద్గురువుల కటాక్ష వీక్షణములకు పాత్రులైరి.

ఆ పర్వదినములలో గాక తక్కిన రోజు లన్నియు నాగరక వినోదములతో వారు కాలక్షేప మొనర్చిరి. మల్లయుద్ధములు, ఖడ్గయుద్ధములు, మేష యుద్ధములు, కదంబ యుద్ధములు, కోడిపందెములు, గారడీలు తిలకించిరి. శ్రీ విద్యానగర గాయకులచే గానసభలు, నట్టువకత్తెలచే నాట్య ప్రదర్శనములు చేయించి వినోదించిరి. తోలుబొమ్మలాటలు ఆటగుఱ్ఱముల యాటలు, ఈత పందెములు, పరుగు పందెములు జరిపించిరి. వా రందరు పనిపాటలు లేని ధనిక నాగరికుల వలెనే అన్నిటిని దర్శించి యానందించుచుండిరి. (సశేషం)

చలపతి రావటంతో భయంకర నిశ్శబ్దం అలుముకుంది.

'మీరా ? ....' అని ఆశ్చర్యంతో ఆగిపోయాడు.

'ఏం నాయనా ! చలపతి ! కులాసాగా ఉన్నావా ? నువ్వు మాకు దూరంగా ఉన్నా నీ యోగక్షేమాలు కనుక్కుంటూనే ఉన్నాం. మేం నీకు జ్ఞాపకం ఉన్నామా ?'

'ఎందుకుండాలి ? నీ కూతురు ఆఖరుసారిగా అన్న మాటలు జ్ఞాపకం తెచ్చుకో. అంతటి ఆత్మాభిమానం ఉన్నవారు ఇప్పుడెందు కిక్కడకు రావాలి ?'

కోపంతో అతని కళ్లు రెండూ ఎఱ్ఱబడ్డాయి.

పార్వతి ఏదో అనబోయి వణకుతున్న అతని పెదిమల్ని చూసి ఆగిపోయింది.

ముసలావిడ విరక్తిగా నవ్వింది.

రాగద్వేషాలు

16-వ పేజీ తరువాయి

'అభిమానం భూషణం లాంటిది. కాని అందుకోసం తప్పు చేయనివారి జీవితాలను నాశనం చేసేందు కెవరికీ హక్కులేదు. అభిమానంతోనే ఇంతకాలం పూరుకున్నా. కాని సుగుణ చనిపోవటంతో....'

చలపతి ఉలిక్కిపడ్డాడు.

సుగుణ పోయిందా ?'

'అవును .... నాలుగు నెలలు కావస్తోంది. అమె ఉంటే నన్ను కదలనిస్తుందా ? దాని పంతం నీకు తెలిసిందే ! తప్పు చేయనప్పుడు తనెందుకు శిక్షించబడా లంటుంది. నేను ముసలిదాన్ని. రేపో మాపో కన్ను మూస్తాను. ఈ చిన్నపిల్ల అనాథై పోతుంది'

'అందుకని ? ....' అని ఉరిమిచూసి చలపతి మాట్లాడకుండా మేడమీదికి పోయాడు.

నిశ్చలంగా ఉన్న నీటిలో రాతిని విసిరారు. చక్కటి చిత్రపటాల్ని మసిబొగ్గుతో మలినం చేశారు. మనశ్శాంతిని మాయం చేశారు. చలపతి కోర్టుదుస్తులు కూడా విప్పకుండా అటూ యిటూ పచార్లు చేయసాగాడు. కిందిపెదవి కొరుక్కుంటూ కర్తవ్యం కోసం ఆలోచించాడు. మరపురాని మధురానుభవాలు, వాటి వెనుక విషజ్వాలలు—

సుగుణ సిగ్గుతో నవ్వింది. ఆకర్షించింది. దీపం వెలిగించి, పువ్వులు చల్లి అనురాగ గీతం ఆలాపించి

అడవిని నందనవనంగా మార్చింది. కాలానికి విలువంటూ లేకపోయింది. రుక్కు పుట్టింది. జీవితాన్ని ఇంద్రధనస్సుగా మార్చింది. కాని—

ఇదంతా రుక్కు తన మొదటి పుట్టినరోజు జరుపుకునేవరకే.

భార్యాభర్తలు ఒకర్నొకరు అనుమానంతో చూసుకున్నారు. రెండు మార్గాలు ఒకటిగా కలుసుకుని కొంతదూరం సాగి మళ్ళీ విడిపోయాయి. కారణాలు మన కనవసరం.

'మీ కిష్టంలేనప్పుడు నన్నెందుకు చేసుకున్నారు? .... ఇన్నాళ్ళూ కల్పించిన కథలు చెప్పి ఎందుకు నమ్మించారు. ?' అనడిగింది సుగుణ, మననంటూ విరగాక అతకటం అసాధ్యం. ఆమె ప్రశ్నలకు చలపతి జవాబు చెప్పలేదు. అందువలన ప్రయోజనం ఉండదు. సమస్య పరిష్కారం కాదు.

నువ్వు మీ పుట్టింటికి వెళ్ళిపో ! .... మనం కలిసి జీవించలేం' అన్నాడు చలపతి. సుగుణ రుక్కును తీసుకుని వెళ్ళిపోయింది.

సుగుణకు తల్లి తప్పించి ఆదుకునే వా రెవరూ లేరని అతనికి బాగా తెలుసు. ఆస్తిపరులు కారు. ఎకరం భూమి జీవనాధారం. ముందు వెనుకలు చూసుకోక దైవసాక్షిగా ఘటించిన బంధాన్ని తెంపుకుపోదని, తిరిగి వస్తుందని అతను దృఢ విశ్వాసంతో ఎదురుచూస్తూ కూర్చున్నాడు. ఏడాది గడిచాక స్వయంగావెళ్ళిరమ్మని పిలిచాడు.

'క్షమించండి .... మన బంధం ఏనాడో తెగిపోయింది. మనం అపరిచయస్తులం' అంది ఎముకల గూడులా ఉన్న సుగుణ. రుక్కు అతని కంట పడనేలేదు.

అతని ఆవేశం పార్వతి మెళ్ళో పుస్తె కట్టడంతో అంతమైంది.

గోపి ఇంటినిండా వెలుగు నింపాడు. మొదట్లో సుగుణ కనిపించి మనసును కలచివేసినా కాలక్రమేణ ఆమెను స్మృతిపథం నుండి తొలగించి వేశాడు.

పన్నెండేళ్ల తరువాత ఆ రుక్కు మళ్ళీ ఎదురైంది.

రుక్కు రక్తం పంచుకుని జన్మించింది. ఆ యింటో గోపితోబాటు ఆమెక్కూడా సమానాధికారం ఉంది.

చలపతి చరచర మేడదిగి వచ్చాడు.

'రుక్కును ఈ యింట్లో ఉంచుకోటం ఎలా సాధ్యం ?' అనడిగాడు.

ముసిలావిడ 'అదేవిటి నాయనా ! .... అదీ నీ కన్న కూతురుకదా ?' అనడిగింది దీనంగా.

'పన్నెండేళ్ల క్రితం ఇప్పుడు కాదు. అయినా నా హృదయం మీ రనుకున్నంత కఠినమైంది కాదు. మీ రన్నట్టు ఒకరి అభిమాన రక్షణ కోసం మరొకర్ని ఏడిపించటం సరికాదు. రుక్కు ఈ యింటో ఉండకూడదు. ఆమె గోపికి అక్కగా ఉండటం పార్వతి సహించదు. దాని జీవితం మరో పంథాన, నడచిపోవలసిందే ! .... ఏదైనా అనాధాశ్రమంలో చేర్పిస్తాను. ఆ బాధ్యత నాకు వదిలేయండి. తెలివితేటలుంటే చదువుకుని పైకి వస్తుంది.'

ముసిలావిడకు దుఃఖం ఆగిందికాదు. కన్నీరు ఉండి బీటలువారిన చెంపల మీదుగా ప్రవహించింది.

'అయ్యో చలపతి ! కన్నతండ్రి ఉండగానే నా రుక్కు 'అనాధ' ఎలా అవుతుందయ్యా ? ఆమాట నువ్వెలా అనగలుగుతున్నావ్ ?'

రుక్కు దిక్కులు భయంగా చూడసాగింది. చలపతి అయోమయంగా చూశాడు.

'పోనీ—ఒక్క కోరిక. దాన్ని అనాధను చేయకు— ఇక్కడే ఉండనివ్వు. మీ యింట్లో పనిపిల్లగా ఉంచుకో. దానికి కన్ని పనులూ చేతనవును. వంట కూడా చక్కగా, రుచిగా చేస్తుంది. నువ్వే ఆశ్చర్యపోతావు.'

చలపతి ఆశ్చర్యపోతూ నిలబడ్డాడు. విదలించి వేయటానికి అంతరాత్మ అంగీకరించటంలేదు. మథనపడి ఏ ఒడ్డూ చేరుకొనలేక పోతున్నాడు.

డబ్భై ఏళ్లవరకూ ఎదురుగాలికి తట్టుకుని, కూతురు పంతం నెగ్గించింది. సుగుణ పోవటంతో ఏర్పడిన వెలితి కదల్చివేసింది.

'సరే ! .... అందుకు నా కభ్యంతరం లేదు. కాని ఒక్క మాట మాత్రం మన వరాలికి బాగా చెప్పి బోధించండి. దానికి తండ్రిని నేనే. గోపి తమ్ముడు. కాని, ఈ నిజం మనవరకే. గోపి చెవిలో పడకూడదు. ఏ క్షణం ఈ నిజం బయటపడుతుందో, ఆ క్షణం రుక్కు మీ దగ్గరకే వచ్చేస్తుంది. ఆమె కున్న స్థానం 'పనిపిల్ల' వరకే. అంతకుమించి లేదు.

చలపతి ఆత్మను, ప్రేమను అణచివేసి ఎదురుగా నిలబడ్డపార్వతి రూపాన్ని మనసులో ముద్రించుకుని అనేశాడు.

'సరే నాయనా ! .... రుక్కు తెలివైంది. నేను దాని కన్నీ చెబుతాను.'

'రాత్రి ఎనిమిది గంటలకు కాకినాడకు బండి ఉంది. మీరు వెళ్లవచ్చు.' అంది పార్వతి.

ఆవేదన కంఠాన్ని నొక్కివేసింది. భోజనం చేయమని, విశ్రాంతి తీసుకుని ఆపూట ఉండిపొమ్మని ఆమె నెవరూ అడగలేదు.

చలపతి మేడమీదకు పోయాడు.

ఒక ప్రముఖ పత్రిక మొదటి పేజీలో ఇలా ఒకవార్త పడింది. "బొంబాయిలో......భవనం అగ్ని ప్రమాదం పాలైందని అన్ని పత్రికలకంటె ముందుగా ప్రకటించింది. మేమే. ఆ వార్త పూర్తిగా నిరాధారమైనదని అందరికంటే ముందు తెల్పుతున్న ఖ్యాతి కూడా మాకే దక్కుతుంది."

ఎం. వరహాలరావు (విజయనగరం)

పార్వతి వెంట వెళ్ళింది.

వ్యాయంతో పోరాటం ఎంతోకాలం ఎవరూ సాగించలేరు. అది తుపాకీగుండు లాంటిది. దూరంగా ఉండి గురి తప్పేట్టు చూడటమో ఎదురుగా వస్తున్నప్పుడు చాకచక్యంతో ఆత్మరక్షణ చేసుకోటమో తప్పించి మార్గాంతరం లేదు. చలపతి అందుకే వెళ్ళిపోయాడు. ఎంతైనా మానవ హృదయాలు ఇట్టే కరగక తప్పవు. అంతా నిశ్శబ్దం ముసలావిడ, మనవరాలు తప్పించి ఆ గదిలో ఎవరూ లేరు.

'రుక్కు ! ... మరి నే వెడతానమ్మా ! జాగ్రత్తగా బుద్ధిగా ఉండు. మీ నాన్నకు ఏదో ఒకనాడు మనసు కరుగుతుంది. తన తప్పు తెలుసుకుని నిన్ను ఆదరిస్తాడు.

నీ జీవితం మూడు పువ్వులు, ఆరు కాయలై చిరంజీవిగా ఉంటావు .... ఆ వైభవాన్ని చూసి ఆనందించేందుకు నేను మాత్రం బతికి ఉండను.'

రుక్కు వెక్కి వెక్కి ఏడ్చింది.

'బామ్మా ! .... అలా అనకు. నువ్వు తప్పకుండా ఉంటావు. వీళ్లంతా నన్ను తిడతారు. కొడతారు. నేనూ నీవెంట వస్తాను. నీతోనే ఉంటాను. ఈ గొప్పతనం నాకు వద్దు.'

ముసలావిడ జుత్తు నిమిరింది. కూర్చోబెట్టి సంగతులు వివరించింది. ప్రపంచం ఎలాంటిదో చిత్రించి చూపించింది. అర్థం కాకపోయినా, రుక్కు అంగీకార సూచకంగా తల నిలువునా ఆడించింది.

'ఏడవటం తెలివితక్కువపని. నీ కంతగా విరక్తి పుడితే బండెక్కి నాదగ్గరకు వచ్చేయి. అంతటి అవసరం రాదు. మర్చిపోయి మాత్రం చలపతిని నాన్నని, గోపిని తమ్ముడని మాత్రం పిలవకు. ఇది బాగా జ్ఞాపకం ఉంచుకో.'

రుక్కు భయంతో 'సరే' నంది.

బామ్మ సంచి తీసుకుని బయలుదేరింది. మనసులో చీకటి—పుట్టినప్పట్నుంచి విడిచివుండని రుక్కుమీది మమకారం, రానున్న భయంకరమైన ఒంటరితనం. పర్వతంలా విరుచుకుపడుతున్న ముసిలితనం—అన్నీ కలిసి ఆమెను కృంగదీశాయి. ఆమె నెవరూ సాగనంపలేదు. అడుగుమీద అడుగు వేసుకుంటూ బరువుగా, బొమ్మలా కదలిపోతున్న బామ్మను, కనుచూపుమేర దూరం దాటేదాకా చూస్తూ నిలబడింది రుక్కు.

కళ్ళు తుడుచుకుని ఇంటోకి వచ్చింది. ఆఇంట్లో ఆమె స్థానం బాగా అర్థం చేసుకుంది. అందరికీ అనుగుణంగా నడచుకుంటూ, బానిసలా బతకాలి. గోపి తనకు తమ్ముడైనా 'అబ్బాయిగారు'—చలపతి నాన్నైనా 'అయ్యగారు'—రుక్కు వెర్రిగా నవ్వుకుంది.

చలపతి బట్టలువేసుకుని ఎక్కడికో తొందర తొందరగా వెళ్ళిపోయాడు. పార్వతి, మర్నాటి నుండి రుక్కు చేయవలసిన పనులు వివరించింది.

'పొద్దున్నే అయిదింటికైనా లేవాలి. ముందు స్నానం చేసి కాఫీ పెట్టాలి. కూరలు తరిగి వంట పని మొదలెట్టాలి. గోపి తొమ్మిదింటికి స్కూలుకు వెడతాడు. ఈలోగా వాడి బట్టలు, పుస్తకాలు,

అన్నీ సిద్ధంగా ఉండాలి .... అప్పటికప్పుడే కోపం వచ్చి పోయినట్లు ఆయనకి ?'

ఇంకా చిన్న—చిన్న—పదమూడేళ్ల రుక్కుకు—జీవితంలో ఓడిపోయిన రుక్కుకు—మరింత ఓడిపోటానికి బండెడు బండరాళ్ళు.

'నువ్వు ఈ యింట్లో పనిపిల్లవన్న సంగతి ఎప్పుడూ జ్ఞాపకం ఉంచుకో' అని ముగించింది పార్వతి. రుక్కుకు ఎందుకో గోపిని చూడా లనిపించింది.

అతని జాడే లేదు.

ఆ రాత్రి రుక్కు సగం నిద్రలోంచి మేలుకున్నప్పుడు పన్నెండున్నర.

'రెండో ఆట సినిమా వద్దంటే వినడు. మీరు కూడా వాడి పక్షం చేరి సర్వనాశనం చేస్తున్నారు. ఎందుకూ కొరగాకుండా పోతాడు' అంటోంది పార్వతి.

'అమ్మా ! .... ఆ అమ్మాయి నేలమీద పడుకుని నిద్రపోతోంది పాపం ! .... ఆ ముసిలావిడ ఏమైంది? దాన్ని చూస్తే నాకు జాలేస్తోంది' అన్నాడు గోపి.

'ఏడిశావ్ ! .... పనిమనిషిమీద దయా దాక్షిణ్యాలు పనికిరావు. ఆ ముసిలిముండో ఇదివరకు అంటే నువ్వు పుట్టక పూర్వం మనింట్లో పని చేసేది. తిండికిలేక దాని మనవరాల్ని పనిలో పెట్టింది.'

రుక్కు ఆ మాటలు విని చలించలేదు.

* * *

"మహోదయ మాయెనహా ! ఆహా!
శుభోదయ మాయెనహా !
దినదిన కెంజాయల కొన లలముగ
మనలుచు పాకె తొలసంజ .... "

నిశ్శబ్దంలోంచి తియ్యటి పాట ! తెరచిన కిటికీలోంచి చల్లటి గాలి గిలిగింతలు పెట్టింది.

దూరంగా 'తెలవారింద' ని కోడి కూసింది.

గోపి చటుక్కున మేలుకున్నాడు.

గదినిండా నీలిరంగు దీపం వెలుగును పచార్లకు పంపింది. దోమతెరలోంచి బయటపడి గడియారం కేసి చూశాడు. అయిదైంది.

కిటికీలోంచి చూశాడు. విన్నటి 'పనిపిల్ల ముగ్గులు పెడుతోంది. వెన్నెట్లో అందంగా, ఆశలతల్లా అల్లుకుపోయే ముగ్గులు. తడితడిగా ఉన్న జుత్తు చూసి స్నానం చేసిందని తెలుసుకున్నాడు. అతనికి ఆశ్చర్యం వేసింది. తెల్లవారుజామున చలిలో హాయిగా పడుకుని నిద్రపోటంలో ఉన్న ఆనందం అమృతం దొరికినా ఉండదు. అలాంటప్పుడు, ఈ అమ్మాయి పిచ్చిదా ఏమిటి ? ఏదో పాడుకుంటూ, ప్రపంచమంతా తనదే నన్నట్టు సంబరపడుతోంది. ? .... ఆమెను చూస్తే మరింత జాలివేసింది. ఆవులింతలతో మళ్లీ వచ్చి పడుకున్నాడు. పక్కగదిలోంచి పార్వతి పెడుతున్న గుర్రు చెవుల్ని దొలిచివేసింది.

ఏడు గంటలకు రుక్కు గోపిని లేపబోయింది.

'అబ్బాయిగారూ ! లేవండి !' అని పదిసార్లు పిలిచాక గోపి కళ్ళు నులుముకుంటూ లేచి కూర్చున్నాడు.

'పొద్దెక్కిందండి. మీరు పాఠాలు చదువుకోవాలి,

రాగద్వేషాలు

బళ్లోకి వెళ్లాలి. సూర్యుడుదయించి చురుక్కున పొడిచినా అదేం నిద్రండి ?' అంది రుక్కు.

ఆమె ధైర్యానికి, వ్యాఖ్యానానికి ఆశ్చర్య పోయాడు. మరుక్షణం సిగ్గుపడి, ఆమెను వెంటనే కోపంతో పళ్ళు పటపట కొరికాడు.

'అతని నిద్ర సంగతి నీ కెందుకు ! .... అతన్తో మాట్లాడే హక్కు నీకు లేదని ఎన్నిసార్లు చెప్పటం? రేపో మాపో తన్ని తరిమేస్తాను చూడు' అని గద్దించింది పార్వతి. రుక్కు తల వంచుకుని వెళ్లిపోయింది.

'ఈ అమ్మాయి ధోరణి చూస్తే పనిపిల్లలా లేదు' అనుకున్నాడు గోపి.

ఏడున్నర దాకా కాఫీ తాగి, ఎనిమిదిన్నర దాకా హిందీ పాటలు విని తొమ్మిదింటికి అన్నం తిని రిక్షాలో స్కూలుకు పోయాడు. పుస్తకాల సంచి

"మా వారు ఎక్కడికి వెళ్లారో తెలియక పదిహేను రోజులు కంగారు పడిపోయా నంటేనమ్మా." అన్నది ఒక ఇల్లాలు స్నేహితురాలితో.

స్నేహితురాలు: ఇంతకూ కనిపించాడా?

ఆమె: ఒక రోజున ఇంటికి వెళ్లి చూద్దునుకదా అక్కడే ఉన్నారు!!

టి. రామారావు, (విజయవాడ)

చూడలేదు. తలితండ్రులు లెవరూ అతన్ని మందలించలేదు. రుక్కు అతని జీవిత విధానం చూసి ముక్కుమీద వేలేసుకుంది.

ఆనాటి సాయంత్రం కూడా చలపతి అతన్ని సినిమాకు తీసుకుపోయాడు.

ఇక్కడ ఆ భార్యా భర్తల్ని గురించి కొంత చెప్పవలసుంది. చలపతి మొదటి భార్యను, రుక్కును రుక్కును అప్పుడప్పుడు హాస్యంగా మనసులో తలుచుకుంటాడని, వారికోసం పశ్చాత్తాప పడతాడని పార్వతి వూహించింది. క్రమక్రమంగా మనస్తత్వంలో మార్పులు వచ్చి అతను గోపిని అసహ్యించుకుంటాడేమోనన్న అసందర్భమైన భయం కూడా పట్టుకుంది. అందుకని, గోపి కొండమీది కోతిని తెమ్మన్నా చలపతి తెచ్చేవరకూ ఆమె సాధించేది. మాటిపాటి మాట లనేది. మొదట్లో గోపి భవిష్యత్తుమంచి స్థిరంగా రూపొందాలని చలపతి ఆమెను ఎదిరిస్తూ మందలిస్తూ వచ్చాడు. కాని రోజులు గడచినకొద్దీ అతనికి విసుగెత్తింది.

కావడి ఉంటేనే కదా నిప్పు పుట్టేది. మనశ్శాంతి కోసం ఆమె అన్నదానికల్లా 'సరే' నని తలూపాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గోపి చదువు సంధ్యలు మూసేశాడు. తప్పనిసరిగా స్కూలుకు వెళ్లి ఆ అయిదు గంటలూ ఎలాగో ఒకలాగ కాలక్షేపం చేసేవాడు. తల్చుకున్నప్పుడు సినిమా. క్రమబద్ధమైన జీవితం అతని కలవడ లేదు.

ఏదో పూజ ఉండటం వలన ఆ మర్నాడు తొమ్మిదింటికి వంట కాలేదు. బిస్కట్లు తిని పాలు తాగి బడికి పోయాడు. పార్వతి ఆజ్ఞ ప్రకారం రుక్కు కారియర్లో అన్నం తీసుకుని బయలుదేరింది. స్కూలు అక్కడకు అరమైలు దూరంలో ఉంది. ఎండలో నడచి వెళ్లేసరికి కాళ్ళు కాలిపోయాయి.

'నీకోసం ఎంతసేపని కాసుక్కూచోటం ? తాబేలులా నడుస్తూ వస్తున్నావు. ఆకలితో మాడి పోయి చస్తుంటే' అనరిచాడు గోపి.

అన్నం తినటం పూర్తయ్యాక కారియర్ సర్దింది.

ఇంటికి వెళ్లాలన్న సంగతి మర్చిపోయి అక్కడే నిలబడిపోయింది. కొందరు విద్యార్థులు ఆనందంతో ఆడుకుంటున్నారు. కొందరు పుస్తకాలు ఎదురుగా తెరచి ఉంచుకుని, తీవ్రంగా వాదించుకుంటున్నారు. అక్కడక్కడా చెట్లకింద ఋషి పుంగవుల్లా కొందరు మాత్రం తపస్సు చేస్తున్నారు. అమాయకత్వం, ఆశాభావం, ఈ రెండూ అక్కడి విద్యార్థుల ముఖాల్లో భవిష్యత్తు వ్రాశాయి. రుక్కు కళ్లల్లో నీళ్ళు తిరిగాయి.

తన వయసులో ఉన్న అమ్మాయి లెందరో కదలిపోతున్నారు. రంగు రంగుల పరికిణీలు, తళుక్కుమనే సిల్కు జాకెట్లు, పొడుగాటి జెడల చివర కొత్త రిబ్బన్లు, తనూ వారిలో ఒకర్తై సముద్రంలో నీటిబొట్టులా కదలిపోతున్నట్టు వూహించుకుని వర్తమానాన్ని మరచింది. వారికి కష్టసుఖాలు తెలియవు. మంచి చెడ్డలు తెలియదు. కన్న తండ్రి యింట్లో పనిమనిషిగా ఉండనక్కర్లేదు. మమకారాన్ని చంపివేసి తమ్ముణ్ణి 'అబ్బాయిగారూ !' అని పిలవ నక్కర్లేదు.

కాని తను వాటన్నిటికీ దూరం.

'ఏమిటలా పిచ్చిగా నిలబడి చూస్తావ్ ? .... ఇంటికి పో ! ఆలస్యమైతే అమ్మ వీపు చీరేస్తుంది' అన్నాడు గోపి. పాకెట్‌లోంచి గోలీకాయలు బయటికి వచ్చి గాలి పీల్చుకున్నాయి.

రుక్కు కారియర్ తీసుకుని పదడుగులు ముందుకు నడచి వెనక్కి తిరిగి చూసింది. గోపి అక్కడ లేడు. దూరంగా చెట్ల నీడకింద ఆట మొదలెట్టాడు. తను వెళ్లింది, లేనిది అతనికి తెలియదు. తిన్నగా వెళ్లి నో క్లాసు దగ్గర నిలబడింది. ఆ వాతావరణాన్ని వదలిపోయేందుకు మనసొప్పటంలేదు.

ఇద్దరు విద్యార్థులు నో లెక్క తెగక తికమక పడుతున్నారు. ఒకతను ఆ లెక్కను రెండు మూడు సార్లు గట్టిగా చదివి అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాడు. ఇద్దరూ సమస్యా సాధన కోసం మార్గాలు వెతికి విసుగెత్తి పుస్తకాలు మూశారు.

'ఆ లెక్క నేను చేస్తాను. పుస్తకం, పెన్సిలు ఇవ్వండి' అంది చటుక్కున.

ఆ అబ్బాయి లిద్దరూ తెల్ల మొహాలు వేసి చూస్తుండగా రుక్కు నాలుగు స్టెప్పుల్లో ఆన్సరు కనుక్కుంది. గోపి అలా పోతూ రుక్కును చూసి ఆగాడు.

'ఇంకా ఇంటికి వెళ్లలేదూ ? ....'

రుక్కు భయం భయంగా చూసింది. పార్వతికి తెలిస్తే వూరుకోదు.

'ఎవర్రా ఇది గోపీ ! .... చాలా తెలివైన అమ్మాయి సుమా ! నిన్నట్నుంచి ఈ లెక్క తెగక చస్తున్నాం. ఈ అమ్మాయి ఒక్క నిముషంలో చేసిపారేసింది. మీ అక్కయ్యా ఏమిటి కొంపతీసి ?' అనడిగాడు మొదటి విద్యార్థి.

గోపి ముఖం కోపంతో జేవురించింది.

'చీ ! .... చీ ! .... ఇది నాకు అక్కయ్యేమిటి ? మా ఇంట్లో పనిపిల్ల. మీ కసలు బుద్ధిలేదు. దాన్ని చూస్తే అక్కయ్యలా ఉందా ఏం ?' అని కసిరాడు గోపి.

రుక్కు అక్కడ ఆగకుండా కదలిపోయింది. సాయంత్రం స్కూలు నుండి రాగానే జరిగినదంతా అమ్మతో చెబుతాడని, తనకు దండన తప్పదని భయపడింది కాని అలాంటిదేమీ జరుగలేదు.

రాత్రి ఎనిమిది గంటలు.

పార్వతి హాల్లో రేడియో వింటోంది. చలపతి 'లా' పుస్తకాలు రెఫర్ చేస్తున్నాడు.

వంటింట్లో రుక్కు కూరకాయలు తరుగుతోంది. గోపి నెమ్మదిగా వచ్చి ఆమె కెదురుగా నిలబడ్డాడు.

'అది సరేకాని రుక్కూ ! ఆ లెక్క ఎలా చేయగలిగావ్ ? స్కూల్లో చదువుకున్నావా ? ఆ ఇద్దరబ్బాయిలు మంచి తెలివైనవారు. వారికిక్కూడా అర్థంకాని లెక్క నువ్వు చేశావంటే నువ్వు చాలా చాలా తెలివైనదాని వంటాను ....'

అతన్ని వేధిస్తున్న సమస్య అది.

'అదేం బ్రహ్మవిద్య కాదండబ్బాయిగారూ ! ... నేను రెండోతరగతిదాకా చదువుకున్నా. ఆ తరువాత మా అమ్మ నాకు రోజూ చదువు చెప్పేది. ఆమెకు పెద్ద పెద్ద లెక్కలు కూడా చేయటం వచ్చు. ఇంగ్లీషు బాగా మాట్లాడుతుంది. కాని, ఏం లాభం ! చనిపోయిందండి. నా చదువు ఆగిపోయింది. బామ్మ ముసిల్ది. ఏం చేయగలదు పాపం ?'

గోపి బాధపడ్డాడు. ఆ అమ్మాయి ముఖం చూస్తుంటే తల్లిలేని లోటు బాగా కలబడింది. పనిపిల్లకు, యజమాని కొడుక్కి మధ్య ఉన్న అంతరం మర్చిపోయాడు.

'పోనీ—మీనాన్న ఉండాలికదా ! అమ్మకే చదువు బాగా వచ్చినప్పుడు, నాన్నకు ఇంకా బాగా రావాలి. అతను చెప్పలేకపోయాడా ?'

'అదా ! .... మరి .... మరి .... మా నాన్నకు తీరికుండదు. అస్తమానం ఏదో పని ఉండే ఉంటుంది. అందుకని పిలుపడదు.'

గోపి ఆలోచిస్తూ నిలబడ్డాడు. ఆమె మాటలు నమ్మటం కష్టమన్నట్టు తల అడ్డంగా వూపుతూ 'అది నేను ఒప్పుకోను. మీ నాన్న ఎక్కడున్నాడో చెప్పు. మా నాన్నతో చెప్పిస్తాను' అన్నాడు.

'ఆయన .... ఆయన ....' అంటూ ఆగిపోయింది రుక్కు. చలపతి ఆమె ముందు నిలబడి వికటంగా నవ్వాడు. గోపి ప్రశ్నకు ఏం జవాబు చెప్పాలో ఆమెకు తెలిసింది కాదు.

పదేళ్ల గోపి ఆమె కళ్లవంక, ముఖభంగిమల వంక చూసి చూసి చివరికి ఓ నిర్ణయాని వచ్చాడు.

'నువ్వు చెప్పక్కర్లేదు. నా కర్థమైంది. మీ నాన్నకూడా, అమ్మలాగే చచ్చిపోయాడు. అందుకే నువ్వు దిక్కులేని దానివైపోయావు. నాన్న ఉంటే నాకుమల్లే హాయిగా, దర్జాగా ఉండేదానివి. పాపం ! అతను పోవటంలో ఇలా ఐపోయావు.'

రుక్కు గట్టిగా ఏడవా లనుకుంది. సంభాషణను మరోవంక తిప్పింది.

'అబ్బాయిగారూ ! .... ఈ రెండు రోజులుగా చూస్తున్నా. మీరు ఏడు, ఏడున్నర దాకా నిద్ర పోతున్నారు. పెందలాడే లేస్తే ఎంత బాగుంటుందో తెలుసా ? ఆరోగ్యం కూడా .... అలా మొద్దులా నిద్రపోకూడదు.'

మానవుడి మనస్తత్వం వయసును బట్టి మారినా, కొన్ని గుణాలు మాత్రం పుట్టినప్పట్నుంచి స్థిరంగా ఉంటాయి. మాటల్తో అవమానిస్తే చిన్న పిల్లాడు కూడా బాధపడతాడు. అయితే ఆ బాధ చాలా తక్కువకాలం నిలిచి ఉంటుంది.

'ఆ పక్కింటబ్బాయి ఎంత బాగా చదువుకుంటున్నాడో చూడు !—వందకు వంద తెచ్చుకుంటున్నాడు. నువ్వూ పుట్టావు మాకు అన్నీ సున్నలే !' అని తండ్రి ఎగిరిపడితే కొడుకు భయపడటంతోబాటు సిగ్గుపడతాడు కూడా—కష్టపడి చదివేందుకు ప్రయత్నిస్తాడు.

'ఆ పక్కింటబ్బాయికి ఎంత త్వరగా ఉద్యోగం దొరికిందో చూడు ! .... రెండు వందలు సంపాదిస్తున్నాడు. ఆరు నెలలుగా తిరుగుతున్నావు. దరఖాస్తులకు పోస్టు ఖర్చు దండగ' అని తండ్రి ఇరవయ్యేళ్ల కొడుకును మందలిస్తే అదే రియాక్షన్ అతనిలో కూడా కలుగుతుంది.

గోపికి కోపం వచ్చింది. నిన్న వచ్చిన పనిపిల్ల—అందులోనూ వయసులో చిన్నది. తన నిద్ర మీద 'కామెంట్' విసురుతోంది. ఆమె కెంత ధైర్యం ఉండాలి ?

'నోరు మూసుకో ! .... నాగురించి నీ కెందుకు? అమ్మతో ఒక్కమాట న్నానంటే, వీధిలో అడుక్కుతింటావు. జాగ్రత్త !' అని గదమాయించి బయటి కొచ్చాడు.

రుక్కు నవ్వుకుంది. అతనిలో పరివర్తన వస్తుందని ఆమెకు తెలుసు.

*　　　*　　　*

"పాడవే కోయిలా !
పంచస్వర మైత్రి
పాడవే కోయిలా !
బయట వచ్చని ప్రమాకు
పాటాలకించేని ...."

గోపి మేలుకున్నాడు. మళ్లీ అదే మధురస్వరం. నిశ్శబ్దం వళ్లు విరుచుకుని లేచి కూర్చుని, నిద్రా భంగ మైనందుకు కళ్లెఱ్రచేసింది. కిటికీలోంచి చూస్తే రథం వేస్తున్న రుక్కు కనబడింది. ఆమె పాటలో లయ, తాళం సరిగ్గా ఉన్నాయి. వరస కూడా చాలా బాగుంది.

గడియారం అయిదు కొట్టింది.

ఈ అమ్మాయికి పాట లెలా వచ్చాయి ? తను ఎప్పుడూ వినలేదు కూడా. అతని నిద్ర చెదరిపోయింది. కాసేపు పాట వింటూ అక్కడే నిలబడి తిరిగి మంచంమీద పడుకున్నాడు. ఆమెక్కూడా ఇంచుమించు తన వయసే. తనకున్న అభిరుచులు, ఆశలు, కోరికలు ఆమెకూ ఉంటాయి. చదువుకోవా లనుంటుంది. మంచి మంచి దుస్తులు ధరించి సుఖంగా తిరగాలనుంటుంది. చిరుగు పరికిణీ, అతుకులబొంత జాకెట్టు ఆమెకూ నచ్చదు.

'కాని ఆమె ఏం చేయగలదు ? .... ఆమెకు తలిదండ్రులు లేరు పాపం !' అని సమాధానపడ్డాడు.

నిన్నటివరకూ అసహ్యించుకున్న రుక్కుమీద ఒక్కసారిగా జాలి, అభిమానం పుట్టుకొచ్చాయి.

అతనికి తెలియకపోయినా ఇద్దరూ ఒకే తండ్రి బిడ్డలు !


నెమ్మదిగా అరుగుమీద కొచ్చాడు.

'నీ పాట చాలా బాగుంది' అన్నాడు.

రుక్కు ఉలిక్కిపడింది.

'అబ్బాయిగారూ ! ఇంత పెందలాడే ఎందుకు లేచారు ? అమ్మగారికి తెలిస్తే కోప్పడతారు. నాతో మాట్లాడకండి.'

గోపి నవ్వాడు. నిజానికి అతన్ని చూసి అమ్మే భయపడాలి !



'నువ్వు నాలాంటిదానివే కదా! .... ఎందు కింత పొద్దున్న లేచి పనిచేస్తున్నావ్ ?'

'నా కది చిన్నప్పట్నుంచి అలవాటు. ఇలా చీకట్లో చలిగాలిలో నిలబడటం ఎంత హాయిగా ఉంటుందో తెలుసాండి ? సందడి ఉండదు. నిశ్శబ్దంగా ఉంటుంది. మనుష్యులు అక్కడక్కడ ఉన్నా గుంపులుగా కనపడరు. అలాంటప్పుడు చదువు కుంటే పాఠాలన్నీ ఇట్టే అర్థమవుతాయి. ఒక్కసారి చదివితే చాలు—కలకాలం జ్ఞాపకం ఉంటాయి.

గోపి శ్రద్ధగా విన్నాడు. రుక్కు మాటలు నూటికి నూరు వంతులు సరసనిపించాయి. మనసుకు, శరీరానికి ఆ ఉషఃకాలపు శీత పవనాలు ఎంతో అహ్లాదాన్ని, మైమరపును కలిగించాయి. అలా పడిచిపోవా లనిపించిం దతనికి.

'నీ మాటలు నిజం సుమా! .... రేపట్నుంచి నేనూ అయిదింటికి లేస్తాను. అదలా ఉంచి ఈ పాటలన్నీ నీకెలా వచ్చు ?'

రుక్కు నవ్వింది.

'మా యింటి పక్కన ఒకాయన ఉండేవారు. ఆయనకు పాతికేళ్ళుంటాయి. ఆయన పాటలు రాస్తారు. పెద్ద పెద్ద కవులు రాసిన పాటలన్నీ చదువుతారు. వాటికి వరస, మెట్లు కట్టి బాగా పాడతారు. నన్ను అప్పుడప్పుడు పిలిచి పాటలు నేర్పుతాడు. ఇవన్నీ ఆయన దగ్గర నేర్చుకున్నవే. అమ్మ మనసు బాగా లేనపుడు నన్ను ఏదైనా పాడ మంటుంది. ఆ పాటల్లో ఉండే అర్థం నాకు పూర్తిగా తెలియకపోయినా పాడుతున్నంతసేపు ఎంతో ఆనందంగా, అదోలా ఉంటుంది.'

'అవన్నీ నేనూ నేర్చుకుంటాను' అనుకుంటూ లోపల కొచ్చాడు.

ఆ ఉదయం స్కూలుకు పోయేముందు—

'అమ్మా! నాకు తొమ్మిదింటికి ఆకలవటం లేదు. అన్నం సయించటంలేదు' అన్నాడు గోపి.

పార్వతి ఆశ్చర్యపోతూ 'పోనీ—పొద్దున్న బిస్కట్లు తినటం మానేసి వట్టి కాఫీయే తాగు' అంది.

గోపి అడ్డంగా తలూపుతూ 'అదేం కుదరదు. నాకు స్కూలుకు కారియర్ పంపమ్మా! అన్నాడు నిశ్చయంగా.

పార్వతి సమ్మతించింది. ఆనాటికి అన్నం తిని వెళ్లమని, మర్నాటి నుండి ఈ కొత్త పద్ధతి మొదలుపెటదా మంది.

ఆ మర్నాటినుండి రుక్కుకు ఈ పనికూడా వప్ప చెప్పబడింది.

రుక్కు క్రమక్రమంగా తన ఉనికి వలన కలిగే ప్రభావాన్ని అతనిమీద చూపసాగింది. స్కూల్లో ఆమె అందరికీ పరిచయమైంది. తెగని లెక్కలు సాధించటం, డ్రాయింగు పుస్తకంలో చక్కగా బొమ్మలు వేయటం, కొత్త కొత్త పాటలు వినిపించటం. స్కూల్లో ఉన్న ఆ రెండు గంటలూ ఆమెకు స్వర్గంలో విహరిస్తున్న ట్టుండేది. కొందరు అబ్బాయిలు ఆమెకు పిప్పరమెంట్లు, చాకలేట్లు పంచిపెట్టారు. గోపి లోలోన అసూయపడ్డా అది మంచికే దారితీసింది. అలారం గడియారాన్ని అయిదింటికే గంట వాయించమని ఉత్తరువు జారీచేశాడు, సోమరితనాన్ని దూరంగా

రాగద్వేషాలు

నెట్టివేసి చదువుకో నారంభించాడు. అతను వద్దన్నా, పార్వతి తెలియకుండా బొమ్మలు వేసేది. కొన్ని పాఠాలు చదివి వివరించేది.

అలా నెల రోజులు గడిచాయి.

ఓనాడు మధ్యాన్నం అన్నం తిని గోపి తిన్నగా చెట్టుకింద కూర్చున్నాడు. మూడో గంట కొట్టినా క్లాసుకు వెళ్లలేదు. రుక్కు ఆశ్చర్యపోయింది.

'అబ్బాయిగారూ!—ఏమైంది. క్లాసుకు వెళ్లలేదేం ?' అనడిగింది.

అరచేయి చూపించాడు. ఎర్రటి రక్తపు జీరలు

ఒక పెద్దమనిషి డాక్టరు దగ్గరికి వెళ్లి 'ఈ కలలతో చికాకెత్తి పోతోందంటే నమ్మండి! ఏదో నిర్జన ప్రదేశంలో ఉన్నట్టూ నా చుట్టూ అందమైన అమ్మాయిలు తిరుగుతున్నట్టూ ఒకటే కలలు వస్తున్నాయి. వీటి పీడ ఎలా వదులుతుందో చెప్పండి! అని మొర పెట్టుకున్నాడు.

డాక్టర్:-అదేమిటి? అంత చక్కని కలలు వస్తుంటే దిగులు పడతారు దేనికి!

రోగి:-ఏమి చేప్పమంటారు! నేనూ వాళ్ళలో ఒకరుగా కనిపిస్తున్నందుకే ఈ దిగులు అంటాను!

ఎం. విశ్వేశ్వరరావు (రాజమండ్రి)

కనిపించాయి. అతని ముఖంనిండా చిత్రమైన భావాలు కనపడ్డాయి.

'అర్థమైందా లేదా ? .... హోంవర్కు చేయలేదని ఇంగ్లీషు మాష్టారు కొట్టారు. కుర్రాళ్లను కొడితే జైలుకు పంపిస్తారని తెలియదు గామోలు! నాన్నగారు రాగానే చెప్పి సంగతేమిటో కనుక్కోమనాలి.'

రుక్కు అర్థం చేసుకుంది. పార్వతి కొడుకు కోసం ఏమైనా చేస్తుంది. ఏ ఉపాధ్యాయుడూ విద్యార్థిమీద చేయి చేసుకోకూడదు. చట్టం, న్యాయం గోపివైపే ఉంటుంది.

'అబ్బాయిగారూ! మీరు మీ కర్తవ్యం నెరవేర్చ వందువల్లనే కదా మేష్టారు దండించారు, మీరు ఏ తప్పూ చేయనప్పుడు ఆయన శిక్షిస్తే అయ్యగారితో చెప్పటం న్యాయం. మీకంటె వయసులో విజ్ఞానంలో ఉన్నత స్థితిలో ఉండి, మీకు మార్గదర్శకులుగా ఉన్న గురువుమీద పగ తీర్చుకోవా లనుకోటం పొరపాటు కదా! మీరే బాగా ఆలోచించండి. ఆయన మీ మంచికోసమేగా కొట్టింది! కనక బుద్ధిగా క్లాసుకు వెళ్లండి. రేపట్నుంచి హోంవర్కు సరిగ్గా పూర్తిగా చేయండి. చదువితే తప్పకుండా మీకు ఫస్టు మార్కులు వస్తాయి' అంది రుక్కు.

గోపి ఆమెకేసే రెండు నిమిషాలు తీక్షణంగా చూశాడు. తరువాత పుస్తకాల సంచీ తీసుకుని నెమ్మదిగా నడుస్తూ తన క్లాసుకు పోయాడు. రుక్కు నిట్టూర్చి ఇంటికి బయలుదేరింది.

ఆనాటినుండి గోపి చిత్రంగా మారిపోయాడు. ఎవరితోనూ అనవసరంగా మాట్లాడడు. ప్రతి దానికీ పంతంపట్టి నెగ్గించుకోడు. తీరిక దొరికి నప్పుడల్లా దీక్షగా పుస్తకాలు చదివేవాడు. పార్వతి అతనిలో అలల పరంపరలా వస్తున్న మార్పుల్ని చూసి ఆశ్చర్యపోయినా, వెనక ఉండి కదలించే శక్తి గురించి ఆలోచించలేదు. ఆ నిజాన్ని కనుక్కుంది ఒక్క చలపతి మాత్రమే.

ఓనా డుదయం రుక్కు కనిపించలేదు.

వంటింట్లో అమ్మ సతమత మవుతోంది. పక్క గదిలోంచి మూలుగు విని గోపి ఆశ్చర్యపోయాడు.

'అమ్మా! .... రుక్కు ఏమైంది ?' అనడిగాడు.

'దానికి మాయదారి జ్వరం వచ్చిందట. పోయి పడుకుంది. ఇంటి పనంతా నా తలమీద—పని మనిషి ఉండి ఏం లాభం ?' అని విసుక్కుంది పార్వతి.

'అయ్యో! .... దానికి జ్వరం వచ్చిందా పాపం! అదే గామోలు మూలుగుతోంది' అంటూ పరుగెత్తాడు. పార్వతి మొదట్లో విస్తుపోయి తరువాత కోపంతో పళ్ళు పటపట కొరికింది. ఓమారు తను వంట చేయటం చూసి 'అయ్యయ్యో! .... నిన్ను చూస్తే జాలివేస్తోందమ్మా! నీకు నేను సాయం చేయనామ్మా ?' అనడిగిన కొడుకు ఈమారు తన ఉనికినే మరచి పనిపిల్లకోసం పరుగెడుతున్నాడు. ఆమె ఎలా సహించగలదు ?

గదిలో నేలమీద పడుకొని రుక్కు మూలుగుతోంది. వళ్లంతా గజగజ వణకుతోంది. ఒకడుగు దూరంలో నిలబడేసరికి వేడిగాలి అతన్ని చుట్టేసింది. కళ్ళు మూసుకుని బాధతో ముఖంమీది వర్ఛాన్ని ముకుళింప చేస్తోంది.

'రుక్కూ! .... జ్వరం ఎప్పుడు వచ్చింది ? కాఫీ తాగావా !' అనడిగాడు.

పనిపిల్ల కళ్ళు తెరచి చూసి చిన్నగా నవ్వింది.

'నిన్న రాత్రి వచ్చిందండి అబ్బాయిగారూ!.... ఇంకా తాగలేదండి' అంటూ మళ్లీ కళ్ళు మూసుకుంది. ఆమెను మాట్లాడించకూడదని మళ్లీ వంట గదిలోకి వచ్చాడు. అమ్మ ఏదో వణుక్కుంటూనే ఉంది. ఆమెకీ పని అలవాటు లేదు మరి.

'అమ్మా! రుక్కుకు కాఫీ ఇవ్వలేదట. తీసుకు వెళ్లనా ?'

పార్వతి కస్సురబోసింది.

'ఏం ! నీతో ఫిర్యాదు చేసిందా ? .... గ్లాసుతో ఉంది తీసికెళ్ళు.'

గోపి కాఫీ తీసుకుని వెళ్లబోతూ 'అమ్మా ! .... రుక్కు నేలమీద పడుకుంది పాపం ! మంచంమీద పడుకోమందామా ?' అనడిగాడు.

పార్వతికి వళ్ళు తెలిసింది కాదు.

గబగబ పక్క గదిలోకి వెళ్లింది.

'ఏమే రుక్కుముండా ! నీకు పడుకోటానికి పూలపాన్పు కావాలటే ? .... గోపిచేత రాయబారం పంపుతున్నావ్ ! ఇంకా ఏం కావాలి ? బత్తాయి రసం, మంచి మందులు, కాశ్మీర్ కంబళం, వింజామరంతో విసిరేందుకు ఇద్దరు నౌకర్లు. అవునా ?. జాగ్రత్త ! ఈసారి వాడితో ఏమన్నా అన్నావంటే ఇంట్లోంచి గెంటేస్తాను. ఆ ముసల్ది నువ్వు కుక్కిన పేనులా ఉంటావని హామీ యివ్వబట్టి ఉండనిచ్చాను. ఉండేకొలది నెత్తి నెక్కుతున్నావు.'

గోపి ఈ పిడుగుల చప్పుడు విని భయంతో చేతవున్న కాఫీ గ్లాసు నేల విడిచాడు.

కాఫీ నేలమీద నదిలా పాకిపోయింది. రుక్కు అంతా వింటూ చూస్తూ చలనరహితంగా అలాగే పడుకుంది. అమ్మ రౌద్రాకారం చూసి కొడుకు జడుసుకుని నోరు మూసుకున్నాడు.

చివరకు తెగించి—

'అమ్మా ! .... వోమారు రుక్కు బామ్మకు రోడ్డుమీద సాయం చేస్తే, నువ్వే కదా 'మంచిపని చేశావు. ఆపదలో ఉన్నవార్ని ఆదుకోటం మన ధర్మం ! ఎవరూ బోధించకపోయినా నీ కిలాంటి పరోపకార బుద్ధి కలగటం నాకు గర్వకారణంగా ఉందన్నావు' అనడిగాడు.

'నోరుముయ్ !' అని గద్దించింది పార్వతి.

అంతకుమించి ఆమె అనగలిగిం దేముంది ?

* * *

ఆరు నెలలు గడిచాయి.

రుక్కు జీవితం 'పనిపిల్లగా' ఆ యింటో స్థిర పడింది. చలపతి, పార్వతి, గోపి ఈ ముగ్గురి మన స్తత్వాల కనుగుణంగా ఆమె నడచుకుంది. గోపి మాత్రం ఆమెతో చనువుగా ఉంటున్నాడు. నాన్న కోర్టుకు, అమ్మ గుళ్లోకి వెళ్లినప్పుడు ఇద్దరూ ఏవేవో మాట్లాడుకుంటూ కూర్చునేవారు. రుక్కు తియ్యగా పాడేది. ఆమె దగ్గర్నుండి రెండు మూడు పాటలు తనూ నేర్చుకున్నాడు.

ఇక పార్వతి.

అదను దొరికినప్పుడల్లా కసిరికొడుతూ, మాటి మాటి మాటల్లో ఎత్తి పాడుస్తూ మాటికి నూరు వంతులు పవిత్తల్లనిపించుకుంది. ఆ చిన్ని గుండెలో వీలైనన్ని సూదులు గుచ్చి, చిన్నాభిన్నం చేసి జీవితంమీద విసుగెత్తించజేసి తరిమివేయాలని కంకణం కట్టుకున్నట్లు కనపడింది. ఒక్కరోజు రుక్కు నిద్రలేవటం ఆలస్యమైనా, పనిలో ఏదైనా చిన్న పొరపాటు జరిగినా ఆమెకు గండం తప్పదు. దండన ఖాయం. అగ్నిజ్వాలల్లో పూర్తిగా మాడ్చివేయక, సెగలు పొగలు కమ్ముకుని ఉక్కిరి బిక్కిరయ్యేట్లు చేసేది. ఏదో ఒకనాడు ఆమె చలపతి కూతురన్న విషయం బయటపడక మానదు. విసిగి వేసారి రుక్కే ఈ సంగతి బహి రంగం చేయవచ్చు. అప్పుడు లోకం విమర్శించి ఆమెకు పెళ్ళిచేయమంటుంది. ఆ ఘడియ రాక మునుపే తరిమికొట్టాలనుకుంది.

ఇక చలపతి—

అతను ఆత్మను మరచిపోయాడు. రుక్కును చూస్తే గుండె తరుక్కుపోయేది. ఆయింటో ఆమెకు, గోపికి సమానాధికారాలున్నా 'బానిస' కన్న నిష్ఠురంగా బతుకుతున్న కూతుర్ని చూచి కన్నీరు కార్చటం తప్పించి అతనేమీ చేయలేక పోయాడు. అధికారం చలాయించటానికి ప్రయత్నిస్తే సాఫీగా నడచిపోతున్న సంసారంలో తుఫాను రేగుతుంది. దానికి అంతమంటూ ఉండదు.

'సుగుణ నిన్ను తిరస్కరించింది. మనిషన్న వాడు పొరపాటు చేస్తాడు. అంతమాత్రంచేత ఆమె నీమీద పగ తీర్చుకోవాలనుకోటం మహాపరాధం. అం దుకే కూతురు అనుభవిస్తోంది. అనుభవించనీయి. అని 'అహం' ప్రబోధించింది.

'అది తప్పు. తల్లి చేసిన తప్పుకు కూతుర్ని దండించమని ఏ న్యాయంలో ఉంది ?' అని అంత రాత్మ గర్జించింది.

ఈ రెండు శక్తుల మధ్య యిరుక్కుని చల పతి ఏం చేయలేక వూరుకున్నాడు. పార్వతిని మందలించలేదు. రుక్కుమీ దుండే ప్రేమను బయ టికి ప్రదర్శించలేదు.

ఓనాడు రాత్రి—

'కోయిల కోయిలా
కూయబోకే
గుండెలూ బద్దలూ
చేయబోకే !'

రుక్కు నెమ్మదిగా పాడుకుంటోంది.

గోపి పరుగు పరుగున వచ్చి 'ఏయ్ ! పనిపిల్లా' అని పిలిచాడు.

అతని చేతిలో పెద్ద పాకెట్ ఉంది. రుక్కు వెనక్కి తిరిగిచూసేసరికి గతుక్కుమన్నాడు.

'ఏడుస్తున్నావా రుక్కు ?' అనడిగాడు.

'ఏడుస్తున్నావా ? అబ్బే ! లేదే ! కంటో ఏదో నలుసు పడింది గామోలు !' అంది నవ్వ టానికి ప్రయత్నిస్తూ.

'చట్ ! .... నాతో ఎవ్వరూ అబద్ధ మాడ లేరు. తెలిసిందా ? నువ్వు నిజంగా ఏడుస్తున్నావు? ఎందుకో ముందు చెప్పు' అని గద్దించి అడిగాడు గోపి. అవును మరి. అక్కయ్య దుఃఖం అమంగు తమ్ముడు తెలుసుకోవద్దూ ?

'బామ్మ జ్ఞాపకాని కొచ్చింది.'

'ఆ ముసిల్దాని కోసం ఏడుస్తున్నావా ?'

'మీకు తెలియదం డబ్బాయిగారూ ! బామ్మ నన్ను కంటికి రెప్పలా కాపాడింది. జ్ఞాపకం రాకుండా ఉండాలని ఎంతో ప్రయత్నిస్తున్నాను. కాని లాభంలేదు. అబ్బాయిగారూ ! ఓసారి బామ్మను చూడాలనుందండి .... కాని అమ్మగారు ఒప్పుకోరు. అడిగి లాభంలేదు.' అని కళ్ళు తుడుచుకుంది. గోపి చేతిలో ఉన్న వస్తువు ఆమె కంటపడింది.

'ఆ పాకెట్ ఏమిటండి ?' అనడిగింది.

'నీతో చెబుదామనే వచ్చాను. ఎల్లుండి నా పుట్టినరోజు. నాన్న కొనుక్కొచ్చిన బహుమతి' అంటూ పాకెట్ విప్పి చూపించాడు. అందులో నో పంట్లాం, చొక్కా, టై ఉన్నాయి.

'ఇది వెల్వెట్ పంట్లాం—ఇది టెరిలిన్ చొక్కా—ఇదిడెకోరాన్ టై' అని వివరించాడు.

చాలా బాగున్నాయండి. వచ్చేవారం ఇదేరోజు నా పుట్టిన రోజు' అంది ఆలోచిస్తూ.

'అది నీకెలా తెలుసు ?'

'బామ్మ ఎన్నోసార్లంది. వచ్చే బుధవారంనాటికి నాకు పదమూడేళ్లు నిండుతాయి.'

పార్వతి హాల్లోంచి అతన్ని పిలుస్తోంది కాని అతను వినిపించుకోలేదు.

'మీ బామ్మ ఏం బహుమతి పంపుతుంది ?'

రుక్కు నవ్వుతూ 'బామ్మ బీదరాలు. దాని దగ్గర చిల్లిగవ్వ కూడా లేదు. ఆమె నా కివ్వగలి గింది దీవెనలు మాత్రమే. అవి వజ్రాల కంటె విలువైనవి.'

పార్వతి వచ్చేసింది.

'ఇవన్నీ దాని కెందుకు చూపిస్తావ్ ? ... అసలే దానివి దిష్టికళ్ళు' అని కసిరింది. రుక్కు తన పనిలో మునిగింది.

బుధవారం గోపి పుట్టినరోజు గొప్పగా జరి గింది. పొద్దున్నే పురోహితుడు వచ్చి మంత్రాలు చదివి హోమం చేశాడు. సాయంత్రం చలపతి మిత్రులు, చుట్టు పక్కలవారు విందుకు వచ్చారు. గోపి చక్కగా ముస్తాబై పాశ్చాత్యుల ఆచార్య ప్రకారం 'కేక్' కోశాడు. అందరూ చప్పట్లు చరిచారు. అందరూ సరదాగా సంతోషంగా ఉన్నారు.

గోపి ముందు బోలెడు బహుమతులు.

అతను రుక్కు కోసం గదంతా వెతికాడు. ఎక్కడా కనిపించలేదు. అమ్మ నడిగితే 'నోరు మూసుకో' అంది. ఆమెతో వాదన మొదలెడితే నలు గురూ విని వివరా లడుగుతారని వూరుకున్నాడు.

మరో పావు గంటకు ఆమె గుమ్మం దగ్గర కనపడింది.

అదే చిరుగు పరికిణీ, చుక్కల కుట్టు జాకెట్టు, చింపిరి తల, కళ్లల్లో కొంత ఆనందం, కొంత దైన్యం.

'వచ్చే బుధవారం గోపి కూర్చున్న సోఫాలో నేనూ కూర్చోవలసింది' అనుకుంది.

పార్వతి రూపం పెరిగి పెద్దదై ఆమెను బెదరగొట్టింది.

'ఛీ ! .... ఇక్కడుండలేను. బామ్మ నన్నెందు కిక్కడ తీసుకువచ్చింది. మరో యింట్లో పని మనిషిగా ఉన్నా కాస్త మనశ్శాంతి ఉంటుంది. తన కున్న స్థానం అర్థమయ్యాక ఇదంతా చూస్తూ సహిస్తూ ఎలా ఉండటం ?'

ఆమె చిన్ని గుండె ఘోరుమంది.

పార్వతి రుక్కును గమనించింది.

'ఏమే ! .... ఇప్పు డెందు కిక్కడ తగలడ్డావ్ ? అందరూ వెళ్లాక గది వూడ్చి శుభ్రం చేయ టానికి పిలుస్తాను. ఫో !' అదిలించింది. చలపతి ఎటో చూస్తున్నాడు.

ఆ మర్నాటి నుంచి రుక్కు పరధ్యానంగా ఉన్నా, ఆ నిజాన్ని గమనించింది ఒక్క గోపి మాత్రమే. ఇదివరకటికి మల్లే ఆమె ఎక్కువగా మాట్లాడేది కాదు. పాటలు పాడటం అసలు మానివేసింది.

రాగద్వేషాలు

బుధవారం వచ్చేసింది.

రుక్కు యథాప్రకారం పొద్దున్నే స్నానంచేసి పెట్టెలో ఉన్న పరికిణీ కట్టుకుని, జాకెట్టు తొడుక్కుంది. చిరుగులున్నా, ఉన్నవాటిల్లో నయం. దేవుడికి నమస్కరించింది. బొమ్మను తల్చుకుంది. అంతటితో ఆమె జన్మదిన మహోత్సవం పూర్తయింది.

ఆ సాయంత్రం ఇంట్లో ఎవరూ లేరు.

రుక్కు మాత్రం అన్నం వారుస్తోంది.

గోపి ఓ పాకెట్ తీసుకొచ్చాడు.

'నిన్ను చూస్తే నాకు జాలివేస్తుంది. పాపం! 'నీపుట్టినరోజునాడు నీకు పెండ్లైనా లేదు.'

రుక్కు అన్నం మూతపెట్టి వచ్చింది.

'ఇదుగో ! .... నీకు నా బహుమానం !' అంటూ పాకెట్ అందిచ్చాడు.

రుక్కు అనుమానంతో అందుకుని విప్పి చూసింది. తళతళ మెరిసే సిల్కు పరికిణీ, జాకెట్టు. అయిదు నిమిషాలవరకూ మౌనంగా ఉండి పోయింది.

'ఎంతక్కొన్నారండబ్బాయిగారూ !'

'పదిహేను రూపాయలు !' అన్నాడు సంబరంతో. అతని మనసంతా గర్వంతో నిండి పోయింది. కాళ్ళు భూమ్మీద లేవు. ఆకాశంలో తేలి పోతున్న అనుభూతి.

'మీ కింత డబ్బెక్కడిదండి ?'

గోపికి కోపం వచ్చింది. ఈ అమ్మాయికీ చొప్పదంట ప్రశ్నలన్నీ ఎందుకు ? ఏదో దొరికింది కదాని సంతోషపడక.

'నాన్నిచ్చారు.'

'నాకు కొనిమ్మనా ?'

'అబ్బబ్బ ! .... అందంతా నీకెందుకు ? నాన్న కోటుజేబులోంచి తీశాను. ఆ సంగతి నాన్నకు తెలియదు. తెలిస్తే మాత్రం ఏం కొంప మునిగి పోతుంది ? ఎక్కడో పారేసుకున్నా ననుకుంటారు. అంతేకాని నన్నెవరూ అనుమానించరు.'

'అబ్బాయిగారూ ! .... ఇవి మీరే తీసుకోండి. నా కక్కర్లేదు. అమ్మగారికి తెలిస్తే ఏమవుతుంది ? అన్నీ అడిగి తెలుసుకుంటారు. మిమ్మల్నే దండిస్తారు.'

'మీ బొమ్మ కొనిచ్చిందని చెప్పేయ్.'

'దొంగతనం చేయకూడదండి .... మీరు చేసిన పని తప్పు. దుకాణంలో యివి తిరిగిచ్చేసి డబ్బు తెండి. నాన్నగారు వచ్చేలోగా పాకెట్లో గప్చిప్‌గా ఉంచేద్దాం.'

గోపికి ఆమెను నమిలి మింగేయా లనిపించింది.

'నా కెందుకీ అవస్థ ? నువ్వే ఎలాగో ఏడు.' అని పోబోయాడు.

'అలా కాదండి .... అమ్మగారి కిచ్చేసి క్షమాపణ వేడుకోండి.'

అది కూడా నువ్వే చెయ్యి. ఛీ ! చెత్త పురుగు!' అని రుసరుసమని పోయాడు. అతని ఆశయం మంచిదే. కాని పర్యవసానం ఊహించలేదు. తన బహుమానాన్ని రుక్కు తిరస్కరిస్తుందని అత

ఎప్పుడూ ఊహించలేదు. పనిపిల్ల కనక, దక్కిందే భాగ్యమని సంబరపడుతుం దనుకున్నాడు.

* * *

గోపి వూహించినట్టే జరిగింది.

పార్వతి ఇంటికి రాగానే రుక్కు జరిగినదంతా వివరించింది. ఆమెకు నాలుగు మొట్టికాయలు దొరికినా బాధపడలేదు.

తలిదండ్రులు గోపిని సంజాయిషీ అడిగారు.

'నా తప్పేమీ లేదమ్మా! అదే నన్ను కొనుక్కు రమ్మని చంపుకుతింది. పనిపిల్లకదాని జాలిపడ్డాను.' అన్నాడు ఏడుస్తూ.

కాని చీవాట్లు, దెబ్బలు తప్పలేదు.

'వాణ్ణింక అదుపులో ఉంచాలి. చిన్నపిల్లాడు దాని గారాబంగా చూస్తే నెత్తి నెక్కుతాడు' అవరిచాడు చలపతి.

'పూర్తిగా వాణ్ణని లాభంలేదు. ఆ ముండను వెళ్లగొట్టాలి. అదే నా కొడుకు నిలా చేయిస్తోంది.' పార్వతి రుక్కును చూపులతో కాల్చివేసింది.

ఆ రాత్రి గోపి నిద్రపోలేదు. అతన్ని అవమానం, సిగ్గు, కోపం అన్నీ ఆవరించాయి. ఈ నాలుగు నెలలుగా రుక్కుమీద ఏర్పడిన ఆప్యాయత, అనురాగం అంతరించాయి. ఆమెకోసం అతను తీసుకున్న శ్రద్ధాసక్తులన్నీ ఒక్కటొక్కటే జ్ఞాపకానికి వచ్చాయి. రుక్కును చదివించాలని అమ్మతో ఎన్నోసార్లు వాదులాడాడు. ఆమె చుట్టూ గోడ కట్టి కాపలా కాశాడు. .... ఒక్కసారైనా అతన్ని తలిదండ్రులు దండించలేదు. ఆమె మూలంగా దెబ్బలు తినవలసి వచ్చింది. పనిపిల్ల తన్ను ధిక్కరించి ఎదిరించటం అతను సహించలేకపోయాడు. రుక్కుమీద పగ తీర్చుకోవాలన్న కోరిక ఎక్కువైంది.

'దొంగతనం చేయకూడదట!' అనుకున్నాడు.

ఆ దొంగతనం రుక్కు ఎందుకు చేయకూడదు. పనిపిల్ల కనక ఆమె 'దొంగ' వని అందరూ ఒప్పుకుంటారు.

మంచంమీద నుండి లేచి గడియారం వంక చూశాడు. పన్నెండైంది. అమ్మ గట్టిగా గుర్రు పెడుతోంది. రుక్కు వంటింట్లో ఓమూల పడుకుని అలసిన వంటిని నిద్రలో ఐక్యం చేసింది. అంతటా నిశ్శబ్దం. ఆ క్షణంలో అతనేం చేసినా ఎవరికీ తెలియదు. రుక్కు అన్నమాటలన్నీ అతని చుట్టూ నిలబడి పిశాచాల్లా గంతులేశాయి.

మనిషన్న తరువాత—

చిన్నవాడైనా, పెద్దవాడైనా—

అనుభూతు లొక్కటే.

నెమ్మదిగా అడుగులు వేస్తూ నడిచాడు. మధ్య మధ్య ఆగి తన్నెవరైనా గమనిస్తున్నారేమో నని చూశాడు. అందరూ ప్రగాఢ సుషుప్తిలో మునిగి ఉన్నారు. చప్పుడు చేయక మేడమెట్లెక్కాడు. అక్కడే రుక్కు పెట్టె ఉంది. అందులోనే ఆమె 'ఖజానా' మూలుగుతోంది. తన వేలి ఉంగరాన్ని పెట్టెలో పడేశాడు. వంటింట్లో అలికిడైంది. అతని గుండెనరాలు గబగబ కొట్టుకున్నాయి. అడుగుల చప్పుడు చెవులకు మరింత దగ్గరగా వస్తోంది. త్వరత్వరగా మెట్లు దిగసాగాడు.

'అమ్మోయ్! ....' అని పెద్ద కేక.

నిమిషంలో దీపాలు వెలిగాయి. పార్వతి, చలపతి, రుక్కు పరుగెత్తుకుంటూ వచ్చారు.

గోపి మెట్లకింద స్మృహలేకుండా పడివున్నాడు. పార్వతి గుండెలు బాదుకుంది. చలపతి డాక్టరు కోసం పరుగెత్తాడు.

* * *

చేతికి కట్టుకట్టి మంచంమీద పడుకో బెట్టారు. డాక్టరు ఎముక విరిగిం దన్నాడు. రుక్కు మనసు కూడా విరిగింది. ఆ రాత్రంతా గోపి వళ్లు తెలియకుండా పడిఉన్నాడు. అర్ధరాత్రి నిద్రలేచి మేడమీద కెందుకు వెళ్లాడో ఎవరికీ తెలిసింది కాదు. ఊహించేందుక్కూడా కారణాలు దొరకలేదు. పార్వతి మాత్రం 'అంతకూ కారణం ఆ పాడుముండే! దానితోబాటు ఇంట్లో శని ప్రవేశించింది. అది పోతే కాని పీడ విరగడవదు. చివరకు నా కొడుకు ప్రాణాలకే ఆపద వచ్చింది.' అని వాపోయింది. చలపతి దిగాలుపడి కూర్చున్నాడు. రుక్కు ఎవరికీ కనపడకుండా వంటింట్లో బెదురుతూ ఉండిపోయింది.

ఆ మర్నాడు 'బోన్ సెట్టర్' దగ్గరకు తీసుకు వెళ్లారు. ఎముకనుసరి చేసి 'బాండేజ్' కట్టి పది రోజులు కదలకుండా ఉండాలన్నాడు. ప్రతి క్షణం భయంతో పెద్దదవుతూ 'ఇదిగో పగిలిపోతా' నని బెదరిస్తోంది.

పార్వతి మంచం దగ్గర కూర్చుని 'మేడమీది కెందుకు వెళ్లావురా నాయనా? ....' అని పదే పదే అడిగింది. అతను సమాధానం చెప్పక వూరుకున్నాడు.

ఆ సాయంత్రం టపాలో వచ్చిన ఉత్తరం ఆ యింట్లో కొంత చైతన్యాన్ని కలిగించింది. అది రుక్కు బామ్మ చలపతికి రాయించింది.


'నాకీమధ్య వంట్లో బాగుండటంలేదు. మాటిమాటికి జ్వరం వస్తోంది. నాకు రోజులు నిండాయనుకుంటా. భయంగా ఉంది. ఒక్కసారి నా రుక్కును చూడాలనుంది. ఓమాటు తీసుకు రాగలరా? మీ కెంతైనా రుణపడి ఉంటాను.'


ఆ ఉత్తరం ముందుగా పార్వతే చదివింది. ఆమె ముఖం వికసించింది. చిరకాలంగా విడివడని ఓ సమస్యకు పరిష్కారం దొరికినట్టయింది. ముందు రుక్కుకు ఆ ఉత్తరం చూపించి 'వెడతావా? ....' అనడిగింది. రుక్కు సరేనని తలూపింది. ఈ పెద్ద భవంతిలో తిట్ల మధ్య, నాగరికుల మధ్య కారాగారవాసం కంటె బామ్మ తియ్యటి ప్రేమలో తలదాచుకోవటం మేలనిపించింది. చలపతి ఉత్తరం చూశాడు.

'ఈ క్షణం దాన్ని తీసుకుపొండి' అంది పార్వతి.

అతను సమాధానం చెప్పలేదు.

ఆ సాయంత్రం గోపి ఉంగరం పోయిన సంగతి కనుక్కుంది పార్వతి. గుచ్చి గుచ్చి అడిగినా గోపి మాట్లాడలేదు. ఆమెకు రుక్కుమీద తప్పించి మరెవరిమీదా అనుమాన ముండేందుకవకాశం లేదు. గోపి నిజాన్ని దాచివుంచేందు కదే కారణం. నేరుగా వెళ్లి పెట్టె తెరచి చూసింది. చలపతి అక్కడే ఉన్నాడు. ఉంగరం దొరికింది.





రాగద్వేషాలు

రుక్కును చిత్తం వచ్చినట్టు హింసించింది. తక్షణం ఇంట్లోంచి పొమ్మంది.

'అమ్మా ! .... నేనే పెట్టెలో వడేశాను' అని గోపి అడ్డుపడినా ఆమె వినిపించుకోలేదు.

రుక్కు తన నిస్సహాయ స్థితి తెలుసుకుని మౌనంగా, దెబ్బల్ని సహిస్తూ లోలోన ఏడ్చింది.

'ఇంక చాలు—అది చస్తే నిన్నూ, నన్నూ ఖైదులో ఉంచుతారు' అని వారించాడు చలపతి.

'రేపు తెల్లవారేలోగా దీన్ని తీసుకుని పొండి' అనరిచింది పార్వతి.

ఆ రాత్రి ఆకలితో పడుకుంది రుక్కు. వళ్ళంతా నొప్పులు. బోలెడు గాయాలు. మనసునిండా చీకటి. ఆమె జీవితం, భవిష్యత్తు అన్నీ చీకట్లో కలిసికోపోయాయి. ఇక పార్వతి ఆ యింట్లో ఉండ నివ్వదని ఆమె తెలుసుకుంది. తనకు 'దొంగ' బిరుదు కూడా దొరికింది. నిశ్శబ్దంగా ఏడ్చింది. అలా నిమిషాలు గంటలు దొర్లిపోయాయి. రుక్కు ఓ నిర్ణయానికి వచ్చింది. అలికిడి కాకుండా తన పెట్టె తీసుకుని వీధిలోకి వచ్చేసింది. గోపి పడు కున్న గది కేసి చూసింది. కన్నీరు ఆగిందికాదు.

'ఒకనాడు మీ నాన్న నిన్ను ఆదరిస్తాడు' అన్న బామ్మ మాటలు మళ్ళీ జ్ఞప్తి కొచ్చాయి. త్వర త్వరగా రైలుస్టేషనువైపు నడచిపోయింది.

* * *

మర్నా డుదయం పార్వతి నాలుగ్గంటలకే మేలుకొంది.

'ఐదింటికి పదమూటికి పోయే బండి ఉంది. మీ అమ్మాయితో త్వరగా వెళ్ళండి.' అని చలపతికి హితబోధ చేసింది.

చలపతి ఆమెకేసి ప్రశాంతంగా రెండు నిమిషాలు చూశాడు.

'పార్వతి ! .... మనిషన్న తరువాత పొరపాట్లు చేయక తప్పదు.. ఒకరు చేసిన తప్పుకు మరొకర్ని దండించటం న్యాయంకాదు. రుక్కు నాకు చేసిన అపకారం ఏమిటి ? అది మనిద్దర్నీ ఎదిరిస్తూ తిరిగిన గోపిని కూడా పూర్తిగా మార్చివేసింది. ఆమెమీద నే నెందుకు కక్ష సాధించాలి ? ... ఈనాటి నుండి రుక్కు నా కూతురు. గోపిలాగే హాయిగా, ఈ యింటి పెద్ద కూతురుగా పెరుగు తుంది. రుక్కూ ! .... రుక్కూ !....' అంటూ ఆవే శంతో అరుచుకుంటూ వంటింటికి పరు గెత్తాడు. పార్వతి ఏడుస్తూ అతని వెనకాలే వెళ్ళింది.

అక్కడ రుక్కు లేదు.

ఎక్కడా లేదు. వెతికాడు. లాభంలేదు. రైలు బండిలో ఉందని వాళ్ళకేం తెలుసు ? ఓ చిన్న రాయికింద రుక్కు రాసివుంచిన ఉత్తరం కన పడింది. చలపతి చదువుకున్నాడు.

'అబ్బాయిగారూ—నేను దొంగని కాదు. ఉంగరం నేను తియలేదు. నిజం భగవంతుడికే ఎరుక. నా మూలంగా మీరు దెబ్బలు తిన్నారు. అందుకు నేను చాలా బాధపడుతున్నా. మీరు అమ్మ గారు చెప్పినట్టు నడచుకోవాలి. తలిదండ్రులు ప్రత్యక్ష దైవస్వరూపులు. వార్ని ఎదిరించకూడదు. నా పుట్టినరోజు పండక్కి కొత్త బట్టలు కొనిమ్మని నేను అడగనప్పుడు అమ్మగారితో ఎందుకు అబద్ధం చెప్పారు.? .... ఎప్పుడూ నిజమే పలకాలి. మీరు చక్కగా చదువుకోండి. పొద్దున్నే అయిదింటికి లేస్తే పాఠాలు బాగా వస్తాయి. నాదగ్గర నేర్చుకున్న పాటలు మర్చిపోకండి. అప్పుడప్పుడు పాడుతూ ఉండండి. నేను లేనుకదాని సినిమాలు ఎక్కువ చూడకండి. మా బామ్మకి వంట్లో బాగాలేదు. అందుచేత చూట్టానికి పోతున్నా. అమ్మగారికి, అయ్యగారికి నమస్కారాలు.'

రుక్కు ముత్యాల్లా రాసింది.

చలపతి చిన్న పిల్లాడిలా గట్టిగా ఏడ్చాడు.

అతను చొక్కా తొడుక్కొని, పర్సు తీసుకుని బయలుదేరుతూంటే పార్వతి ఏడుస్తూ కూర్చుంది.

* * *

రుక్కు బండి దిగి నడక సాగించింది. బామ్మను చూడాలని ఆమె మనసు గంతులేస్తోంది. సంకెళ్ళు తెగి స్వేచ్ఛ దొరికినా బానిసలా ఆమె చరచర నడిచింది.

మనసు గాలితోబాటు హాయిగా విట్టూర్చింది.

'ఎందుకు వచ్చావ్ ?' అనడుగుతుందేమో బామ్మ!

'అవాడు నువ్వే చెప్పావుకదూ బామ్మా ! .... వాళ్ళ యింట్లో ఉండటం కష్టమనిపిస్తే తిరిగి వచ్చేయమని' అంటుంది తను.


అలా వూహించుకుంటూ నడుస్తూంటే ఎదురుగా నో చిన్న గుంపు శవాన్ని మోసుకుంటూ భజనలో వస్తున్నారు. రుక్కు ఆగి చూడాలనుకుంది కాని, అందుకు వ్యవధి లేదు. వెంటనే బామ్మను చూడాలి. ఆమె వళ్ళో పడుకుంటే, జోకొడుతుంటే ఆకాశంలో విహరిస్తున్నట్టుగా ఉంటుంది. ఇకముందు తను పనిపిల్ల కాదు. బామ్మ మనవరాలు. అంతేకాదు. బామ్మకు జ్వరంగా ఉందని కూడా రాసింది. ఎలా ఉందో ఏమో ! త్వర త్వరగా అడుగులు వేసింది.

కాని—


పిచ్చి రుక్కు ! .... ఆ శవాన్ని చూసిఉంటే ముందుకు అడుగు వేసేదికాదు. అది బామ్మ అంతిమ యాత్రని ఆమెకేం తెలుసు ? .... అంతేకాదు. వెనకాల బండిలో తన్ను తీసికెళ్ళటానికి చలపతి వస్తున్నాడని మాత్రం ఏం తెలుసు ?

అలా ఉత్సాహంగా పాడుకుంటూ నడచిపోతోంది.

★



ఆంధ్రకు ఏజెంట్లు: అక్మా ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ-1.
—NVKR



వివేకానందుని స్మృతి చిహ్నాలు

13-వ పేజీ తరువాయి

దేవేంద్రనాద్ టాగూర్ ఆ భవనాన్ని పలు తడవలు దర్శించారు. క్రైస్తవ మత ప్రచారకుల ప్రభావానికి లొంగిపోకుండా విద్యార్థులను కాపాడేందుకు ఆయన బ్రహ్మ సమాజ పాఠశాలను నొకటి అక్కడ నెలకొల్పారు. దత్తా కుటుంబంవారు ఈవిధంగా బ్రహ్మ సమాజ మత ప్రచారానికి తోడ్పడటం సనాతనలకు ఇష్టంలేక, వారిని వెలివేసేందుకు ప్రయత్నించారు. ఆనాడు బెంగాల్‌లోనేకాక, యావత్ భారతమంతటా ప్రసిద్ధిగాంచిన మైకేల్ మధుసూధన దత్తా, తోరుదత్తా, అరుదత్తా మొదలైన కవులు, పరిపాలనాదక్షుడుగా ఖ్యాతి గడించిన రమేష్ చంద్రదత్తా, దివ్యజ్ఞాన విద్వాంసుడు హీరేంద్రనాథ్ దత్తా మొదలైన ప్రముఖులు కూడా ఆ భవనంలో ఆతిధ్యం స్వీకరించేవారు.


వివేకానంద, రామకృష్ణ పరమహంసల దివ్యస్మృతులకు నిలయములైన భవనాలు ఆ పరిసరాలలో ఇంకా అనేకం ఉన్నాయి. అక్కడే మిత్రావారి భవనంలో వివేకానందుడు మొదటిసారిగా దక్షిణేశ్వర మునినిదర్శించారు. నరేంద్రుడు ఆ సమయంలో భక్తి గీతాలు గానం చేస్తున్నాడు. ఆయన భక్త్యావేశం పరమహంసను ముగ్ధుణ్ణి చేసింది.

పితామహుల ఇల్లు విడిచి వెళ్ళిన తరువాత వివేకానందుడు చాలాకాలంవరకు ఆ సమీపంలోని రామతను వీధిలో మాతా మహుల భవనంలోనే ఉండేవాడు. పరమహంస ఈ భవనానికి చాలా తడవలు వచ్చారు. బ్రహ్మ సమాజ ప్రముఖుడు కేశవచంద్రసేన్ ఒకసారి ఆ భవనం దర్శించాడు. అఘోరనాధుడు కొంతకాలం అక్కడ ఉన్నాడు. వివేకానందుని మాతృదేవి అక్కడే ఉండేవారు.

ఈ భవనాలలో ఎక్కడా స్వామీజీ స్మారక చిహ్నాలు లేవు. చరిత్రాత్మకమైన ఈ పరిసరాలు నానాఖచాటా ఉన్నాయి.

వచ్చేఏడు స్వామీజీ శత జయంత్యుత్సవాలు జరుగుతాయి. రాష్ట్రపతి అధ్యక్షతను ఉత్సవ నిర్వహణ సంఘం ఏర్పాటైంది. ప్రధాని శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారు. ఈ సందర్భంలో స్వామీజీ పూర్వీకుల భవనం ఆవరణలో ఆయన స్మారక చిహ్నం నెలకొల్పేందుకు ఒక పథకం తయారైంది. ఆ భవనాన్ని సంపాదించి, జాతీయ నిర్మాణంగా భద్రపరచాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం యోచిస్తోంది. ★

కె. ఆర్. ఎన్. స్వామి



వివేకానందస్వామి జన్మించిన భవనం.

వానికి ఈ వేషమును వేసినాను. అది దోషమా! నీవును, నీ తండ్రియు, నేనును అందరమును వేషధారులమే. అట్లు వేషధారులము కాదనుకొనుట జ్ఞానమా? మాతులుడు 'నా జ్ఞానమునుగూర్చి ప్రశ్న చేసినారు. 'నేను ఉన్మాది నన్నారు. కావచ్చును. కాని నాకు తెలియకుండ నేను ఉన్మాదినగుట యెట్లు? నన్ను నేను తెలిసికొనుస్థితిలో నుండగా, అది ఉన్మాదమెట్లగుచున్నది. మాతులునకు శరీరమేగాక, మనస్సుగూడా ఆమయజుష్టమగుచున్నది. నేను భిషక్కులను పిలిపింతును. వాచాలా."

వాచాలు డింతదనుకను లోపలకు రాలేదు. గుమ్మములో తలుపు ఓరగా చేసుకొని నిలబడినాడు. ఇప్పుడు లోపలికి వచ్చినాడు.

"ఏమి! వాసుదేవ!

"అట్టులనుము. మామ నన్ను ఇంతదనుకను శౌంద్రక! శౌంద్రక! అనిమాత్రమే సంబోధించినారు.

"అవును! వాసుదేవ!"

అంతటి విచిత్ర అనుభవస్థితిలోగూడా సుదక్షిణకు నవ్వువచ్చినది. ఆమె వాచాలుని సంబోధించినది:

"వాచాల!"

"ఏమి! భర్తృదారిక!"

"వాచాల! నన్ను గూడ క్రొత్త రకముగ సంబోధించుచున్నావు"

"వాసుదేవుని యాజ్ఞ"

సుదక్షిణ అంతటి కష్టములోనను గల్లున నవ్వినది. మహారాజు ఆశ్చర్యములైన కన్నులతో ఆమెను తిలకించినాడు. సుదక్షిణ మరల వాచాలుని సంబోధించినది.

హరివంశం

14వ పేజీ తరువాయి

"వాచాల!"

"ఇక్కడనే వున్నాను. భర్తృదారిక!"

"వాసుదేవునితో ఇట్లు చెప్పుము. మహారాజు ఇప్పుడు భిషక్కులను వాంఛించుటలేదు. భర్తృదారికయే ఆయనకు సేవచేయును. వాసుదేవులను తమ మందిరములకు పోయి సేదతీరవలసినదని నా విన్నపముగా చెప్పుము."

"అట్లులనే! భర్తృదారిక"

"వాసుదేవ! భర్తృదారిక ఇట్లు విన్నవించుకొనుచున్నారు: తమరు తమ మందిరములకుపోయి సేదతీరుడు."

"వాచాల! సుదక్షిణతో నిట్లు చెప్పుము: మేము మహారాజు నారోగ్యమును గురించి ఆందోళనము చెందుచున్నాము. మేమును ఇచ్చటనేయుండి, మాతులునకు సేవచేసికొందుము"

"వాచాల! వారిపరముగ గూడ మేమే సేవ చేయగలమని చెప్పుము. మేము వారికి కాబోవు అర్ధాంగి ములము."

"వాచాల! సుదక్షిణ విన్నపము మాకు నచ్చినది· కాని మేమే స్వయముగా మహారాజునకు సేవ చేయవలయును. మేము అట్లులే చేయుదుమని చెప్పుడు.

"వాచాల! ప్రభువులు అలసియున్నారు. కొంచెముసేపు విశ్రాంతి తీసికొని, పదపడి రావచ్చును. మా ప్రార్థనమును వారు మన్నింపవలయును."

వాచాలు డెవ్వరికిని ఏమియు చెప్పలేక, అటునిటు తలను, తలతోడి కన్నులును త్రిప్పుచు నిలబడిపోయెను. మహారాజుగూడా కన్నులప్పగించి కుమార్తెను, కుమార్తెతోడి విచిత్రముగ మాటాడుచున్న భాగినేయుని మామను మారకుండెను. శౌంద్రకుడు ఏమి అనునో అని ఆయనయు మనసా వేచియుండెను.

"సుదక్షిణ! మేము మీ అజ్ఞను పాలించగలము. మహారాజున కేమియైన వేయుచో, మాకు కబురందవలయును. మేము మేలుకనియే యుండెదము. వాచాలుడు మా ప్రతినిధిగా ఇచ్చటనే యుండును. మా యీ విన్నపము మీరు మన్నింపవలయును."

"వాసుదేవ! అట్టులే మన్నించితిమి!"

"సుదక్షిణే! నీవు నన్ను గ్రహించితివి. నన్ను అర్థముచేసికొంటివి. నేను అందరకు పిచ్చివాడను. నీకు వాసుదేవుడను. నా మనసుకు నీవు శాంతివి."

సుదక్షిణకన్నులలో ఆనందతోయములతో, దుఃఖ బాష్పములతో తరళితకములైనవి. అంతటి రాత్రివేళలోనను, మణిదీపములయొక్క కాంతికిరణములు, ఉదయసూర్యుని కిరణములు అల్లుకొనిన నీలిగూడుపై నిలచిన మంచుబిందువులలో ఇంద్రధనస్సులను సృష్టించినట్లు, ఆమెకన్నులలోనను హరి ధనువులను సృష్టి చేసెను. ఆ కన్నులతోడి యామెకు శౌంద్రకుడు బహువర్ణ కిర్మీరుడైనట్లు కనిపించెను. అతడు మందిరమునుంచి కదిలిపోవుదనుక, సుదక్షిణ అట్టి కన్నులతో నతనిని అట్టులే చూచుచుండెను. ఆతడు కదిలిపోగా నామె ఉత్తరీయపు చెంగుతో కన్నులను తుడుచుకొనెను.

మహారాజునకుగాని, వాచాలునకుగాని ఆమె ఆస్థితి అర్థముకాలేదు. (సశేషం)

ఆంధ్రప్రదేశ్ కోస్తాజిల్లాయైన కృష్ణాజిల్లాలో పాలు అధికంగా ఉత్పత్తి అవుతున్నాయని, ఆ మిగులు పాలను శాస్త్రీయమైన పద్ధతులలో శుద్ధిచేసి విజయవాడ, గుంటూరు, హైదరాబాదు నగరాలకు సరఫరా చేసేందుకు 3 కోట్ల ఖర్చుతో ఒక సమగ్రమైన పథకాన్ని అమలు జరిపే పని ప్రారంభమైంది. ఈ పెట్టుబడి ఖర్చు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు, ఐక్యరాజ్యసమితి శిశు సంక్షేమ సంస్థ, ప్రపంచ ఆహార సంస్థ భరిస్తాయి. ప్రథమ దశలో హైదరాబాదుకు 25,000 శేర్లు, విజయవాడ—గుంటూరులకు 25,000 శేర్లు రోజూ సప్లయి చేస్తారు. చుట్టు ప్రక్కల గ్రామాలలో పాల ఉత్పత్తి సహకార సంఘాలను ఏర్పాటుచేసి, వాటి ద్వారా పాలను సేకరించి, విజయవాడ, వీరంకి లాకు, హనుమాన్ జంక్షన్, గుడ్లవల్లేరు మొదలైన చోట్ల శీతల కేంద్రాలలో పాలను చల్లబరచి, విజయవాడ పాల ఫ్యాక్టరీలో పాశ్చరైజ్ చేసి సప్లయి చేస్తారు.

సక్రమంగా అమలు చేయగలిగితే ఇది 'చాలా మంచి పథకం. మూడవ ప్రణాళికలో లక్ష జనాభా గల ప్రతిపట్టణానికి ఇలాంటి పథకం అమలు జరిగితే బాగుండునని ఆశించినట్లుగా విశాఖ, కాకినాడ లాంటి పట్టణాలకు కూడా దీని ప్రయోజనం లభించేటట్లు చేయవచ్చు. పాలు ఉత్పత్తిచేసే

మనమూ మనరాష్ట్రం

11-వ పేజీ తరువాయి

రైతులకు, శ్రమపడకుండా సరసమైన ధరల లభించడంతోపాటు బస్తీ ప్రజలకు కల్తీలేని పరిశుద్ధమైన పాలు లభిస్తాయి.

అయితే కేవలం అంకెలమీద, అంచనాలమీద ఆధారపడిందవడంచేత ఎంతమటుకు సక్రమంగా సాగిపోతుంది చెప్పలేం. గ్రామాలలో ఇప్పుడు పాలు ఉత్పత్తి చేస్తున్నవారు, స్వచ్ఛమైన పాలు కాకుండా పాలు, నీళ్ళ కలిపి రెట్టింపు లాభం పొందుతున్నారు. వారు ఉత్పత్తి చేస్తున్న పాలన్నీ మిగిలి పాడైపోతున్నాయనుకోడం కూడా భ్రమే. కాగా ఎంత సరసమైన ధరే అయినా, కల్తీలేని పాలు అమ్మి కాస్త లాభంతో తృప్తిపడతారా అన్నది అనుమానాస్పదం. ఉదాహరణకు మద్రాసు సమీపంలో మాధవరం పాడి కాలనీ ఒకటి ఉంది. ఆ కాలనీలో పశువులకు వైద్య సదుపాయం, కొష్టాలు, కొంత మేత వగైరా ఉచితంగా ఇస్తున్నా అనుకున్నంతమంది ఆ స్కీములో చేరలేదు. మద్రాసునగర మంతటికీ పాలు సప్లయి చేయగలమనుకొన్న ప్రభుత్వం పదోవంతు జనానికి కూడా సప్లయి చేయలేకపోతోంది. అక్కడ అమ్మే ధరకన్నా, బజారుధర ఎక్కువగా ఉండటం ముఖ్య కారణం. అదేవిధంగా ఈ సమగ్ర పథకంక్రింద ఏర్పాటుచేసే సహకార సంఘాలలో ఐచ్ఛికంగా ఎంతమంది చేరతారన్నది ప్రశ్న. పాల ఫ్యాక్టరీవారు తప్పితే, ఇంక పాలు కొనేవాళ్ళెవరూ లేరన్న భయం లేదు. కనుక గ్రామాలలో పాలు ఉత్పత్తి చేసేవారందరూ విధిగా సహకార సంఘాలలో చేరాలనీ, ఆ సహకార సంఘాల ద్వారా విజయవాడ పాల ఫ్యాక్టరీకి అమ్మడంతప్ప ప్రైవేటుగా పాలవ్యాపారం చేయరాదని నిషేధం పెట్టకపోతే ఈ పథకం అనుకున్నంతగా జయప్రదం కాదేమో. అయితే అలాంటి విధినిషేధాలుపెట్టి, వ్యాపార స్వేచ్ఛ నరికట్టడం ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే రాజ్యాంగ విరుద్ధమైన చర్య అవుతుంది. పైగా అటువంటి నిర్బంధాలవల్ల, ప్రస్తుతం ఈ వ్యాపారం సాగించే దళారీ వర్తకులకు దెబ్బతగిలి నిరుద్యోగులై పోతారు. గీత పారిశ్రామికులవలె వారికి పునరావాసం కల్పించి, మరో ఉపాధి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై పడుతుంది.

ఆరంభంలో ఇలాంటి ఇబ్బందులకు అవకాశం ఉన్నా ఉత్తరోత్తరా ఇటు రైతులకు, అటు బస్తీ ప్రజలకు చాలా ప్రయోజనకారి కాబట్టి ఈ పథకం జయప్రద మవడానికి అందరూ యథాశక్తి తోడ్పడ్డం ఉత్తమం.

★

మామి

9-వ పేజీ తరువాయి

మరునటిరోజు తెల్లవారుజామున ముత్తుకృష్ణయ్య వచ్చాడు.

"ఇంకా రెండు రేసులున్నాయి.....అయినా వచ్చేశాను" అన్నాడతడు. ఓసారి అతడివైపు చూసి వూరుకుంది పట్టమ్మ.

"మొదటి రెండు రోజులలోనూ ఏడువందలొచ్చాయి."

డబ్బు పోయినప్పుడు చెప్పడం అతడి అలవాటు కాదు.

"చంద్రన్ వచ్చాడా?" అని అడిగాడు.

"నిన్న పొద్దున వచ్చాడు."

"ఏమిటి.....కారు బాగా పోతూందిటనా?"

"వందా పది తెచ్చిచ్చాడు. మీ రెప్పుడొస్తారో అడిగాడు......" ఏదో వెలితిగా తోచింది ముత్తుకృష్ణయ్యకు. ఆమె బాధ ఏదయినాసరే, సంగీతంలో కరిగిపోగలదని అతడికి తెలుసు.

"సరేలే......సాయంకాలం 'సెమ్మంగుడి' కచ్చేరి వుంది......వెళ్దామా?"

"నేను రాను."

"పోనీ కారు పంపిస్తాను.....నువ్వెళ్ళిరా......"

ఆమె పలకలేదు........

ఆ సాయంకాలం రాజమ్మ చెప్పింది భర్తతో.....

"అబ్బాయి పట్టమ్మతో కచ్చేరికి వెళ్ళాడు..."

"కారులోనా?"

"ఆ......"

"కారులూ......కచ్చేరిలూ!! ఈ వెధవాయివి జోరుగా వుంది—"

"అవును......మరి....ఏమండీ....మరీ..."

"ఏమిటే?" అని గట్టిగా అడిగాడు సుందరయ్య.

"పొద్దుట బియ్యం చెప్పామా . . ."

"ఇప్పటికి లేవా?"

"చాలా కొద్దిగా వుంటే, గోధుమ రొట్టెలు చేశాను—"

"కాస్త బియ్యం ఆ మామిని అడిగి పుచ్చుకోలేకపోయావా?"

"పొద్దున్నుండీ ఆయన ఇంటోనే వున్నాడు . ."

"ఓ . . ." అని కాళ్ళు కడుక్కోవడానికి వెళ్ళాడు సుందరయ్య. రాజమ్మ లాంతరు వెలిగించింది. అయినా అవాటాలో ఇక్కడా అక్కడా చీకటి ఏలుతూనే వుంది ప్రక్కవాటాలో అరవైవాట్ల బల్బు—అమెరికాలా వెలిగిపోతుంది.

రెండేళ్ళు గడిచాయి.

రాము ఎస్. ఎస్. ఎల్. సి పరీక్ష రాశాడు.... కాలేజి—అని వాడిఆశ, కాదు ఉద్యోగం—అని వాడి నాన్న అన్నారు. ముత్తుకృష్ణయ్య రెండో కారు కొనలేదు. పట్టుమామి కచ్చేరీలకు వెళుతూనే వుంది ....

—ఓ రోజు సాయంకాలం.

నాలుగ్గంటలకు జ్వరంతో వణికిపోతున్న ముత్తుకృష్ణయ్యని తీసుకొచ్చారు ఇద్దరు .... రాము పరుగెత్తుకెళ్ళి డాక్టర్ సాయ్‌ని పిలుచు కొచ్చాడు.

ఆయనేదో ఇంజెక్షనిచ్చి, మాత్రలు రాసిచ్చాడు. పొద్దున వస్తానని వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి రాము నిద్రపోయాడు. పట్టు మామి పోలేదు.

పొద్దున ఎనిమిదింటికి కళ్ళు తెరవబోయాడు ముత్తు కృష్ణయ్య. మంచం ప్రక్కన నిల్చుంది పట్టమ్మ.

మెల్లగా కళ్ళుతెరచాడు ముత్తుకృష్ణయ్య. ఆమె గుండె రెపరెప లాడింది.

అతడేదో చెప్ప బోయాడు.

ఆమె వంగింది.

హఠాత్తుగా అతడి కళ్ళనుండి వేడి నీరు పెల్లుబికింది.

నిర్విణ్ణురాలయింది పట్టమ్మ. వంటింటోకి పరుగెత్తుకెళ్ళి కాఫీ తెచ్చింది.

"ఇది తాగండి .... కాస్త బలం వస్తుంది .... అనక మాట్లాడ వచ్చు ...." అని అతడి పెదవులకు అందించింది.

అతడు కళ్ళు మూసుకున్నాడు. అతడి చెంపల మీద తడిని చీరె కొంగుతో తుడిచింది పట్టమ్మ. అతడి తలను దువ్వింది .... "మీకేమీ భయం లేదు. ఇంకో నాలుగు రోజుల్లో ఝామ్మని బెంగుళూరుకు వెళ్తారు ...." అని బలహీనంగా నవ్వింది. బెంగుళూరు—ముత్తుకృష్ణయ్య జీవితానికి అర్థం ఆశయం.

ఆయన తల అడ్డంగా ఊపాడు. కళ్ళతో తన దేహం వైపు చూపాడు .... అర్థం కాలే దామెకు... అతడి మీద కప్పియున్న దుప్పటిని తొలగించింది. మంచం మీద వున్న అతడి ఎడమ చేతిని తనచేతిలోకి తీసుకుంది. అతడి చెయ్యి వేడిగా కాలిపోతూ వుంది. మళ్ళీ మంచం మీద వుంచింది .... ఆ చెయ్యి నిర్జీవంగా దొర్లింది ....

వంకర పోయిన ముత్తుకృష్ణయ్య పెదవుల మధ్య నుండి 'ఓ' అన్న వికృతమయిన అరుపు వచ్చింది.

ఆమెకు తెలిసింది .... అతడికి పక్షవాతంవచ్చింది!

ఆ వంకర నోరు, ఆ చచ్చిపోయిన ఎడమచెయ్యి ఆ కదల్చలేని కాలు చూడడానికి భయం వేసింది రాముకు. మామి ఇంటి రేడియో పలకడం మానేసింది.... రెండు రోజులలో పట్టుమామి కొత్త వ్యక్తి అయిపోయింది. మునుపటిలా సరదాగా మాట్లాడ్డం లేదు.

వారం రోజు మామి ఇంటికి చాలామంది బంధువులు వచ్చారు. చంద్రన్ రోజు వస్తున్నాడు. రోజుకు మూడు సార్లు డాక్టర్ వచ్చి పోతున్నాడు.

అయిదవ రోజు రాత్రి.

దీపం వెలుగుతూంది. ముత్తుకృష్ణయ అలిసిపోయి మూలుగుతూ నిద్రపోతున్నాడు. బంధువులు ఒకరిద్దరు వరండాలో గురక పెడుతున్నారు.

దీపం దగ్గర కూర్చుని ఉత్తరం రాయసాగింది పట్టమ్మ.

'చిరంజీవి కమలకు—అమ్మ ఆశీస్సులు.

నువ్వు క్షేమంగా వున్నా వనుకుంటాను.

హాస్టల్ లో నీ—'

ఇంతలో కెవ్వుమన్న రాముకేక వినిపించింది పక్కవాటానుండి.

—నిద్రలో కెవ్వుమని అరిచాడు రాము.రాజమ్మ ఉలిక్కిపడి లేచి వచ్చి వాడిని లేపింది.

"ఏదో పీడకల వచ్చిందమ్మా—"

అమ్మ మంచి నీళ్ళిచ్చి రాముతలను నిమిరింది.

"అమ్మా నీప్రక్కన పడుకుంటానే!"

రెండు చేతులలోకి తన అబ్బాయిని తీసుకుంది రాజమ్మ. గడియారం పదకొండు కొట్టింది.

—"అమ్మా, నీప్రక్కన పడుకుంటానే ...." అన్నాడు రాము. రాజమ్మది ఎంతటి భాగ్యం. నిట్టూర్చింది పట్టమ్మ. ముత్తుకృష్ణయ్య వైపు చూచింది. అతడి నోటి మూలనుండి చొంగ కారుతూంది. లేచివెళ్ళి తుడిచింది. మళ్ళీ కూచుంది దీపం దగ్గర .... ఆమె కళ్ళల్లో నీళ్ళు నిండాయి ......

—మరునటిరోజు

ఒక డాక్టరు తనవద్దకు వచ్చిన రోగితో శస్త్రచికిత్స చేయించుకోమని సలహా చెబుతూ "డబ్బు విషయమై దిగులుపడబోకండి. ముందు ఒక వెయ్యి ఇవ్వండి. తరువాత నెలకు రెండువందలు చొప్పున మూడేళ్ళపాటు ఇస్తే సరిపోతుంది." అని ఉపాయం చెప్పాడు.

రోగి: ఇది ఏదో కారు కొను క్కునే పద్ధతిలా ఉన్న దే.

డాక్టరు: నిజమే! నేను కొనుక్కో దలచుకున్న ది కారే.

ఊ. సర్వేశ్వరరావు (హైదరాబాదు.)

పొద్దున రాము భోజనం ముగించి ప్రక్క వీధిలోని రీడింగ్ రూమ్‌కి బయలు దేరాడు.

గుమ్మంలో ఒక రిక్షా ఆగింది.

అందులో ఓ నలభై ఏళ్ళ స్త్రీ వుంది. వంగిచూచి రాముని అడిగింది ఆమె .... "ఏం.. నాయనా! ముత్తుకృష్ణయ్య గారి ఇల్లు ఇదేనా?"

మృదువయిన స్వరం, పాలిపోయిన మొహం, చెమటకు తడిసి చెదరిన కుంకుమ, తీక్షణంగా దయతో వున్నచూపు—ఆమెను చూడగానే నమస్కారం పెట్టాలనిపించింది రాముకి—ఎందుకో!

"అవునండీ ఇదే ..." అన్నాడు రాము. ఆవిడ పెట్టెను దింపి ముత్తుకృష్ణయ్య వాటా దాకా మోసుకెళ్ళాడు. ఆవిడ ఇటూ అటూ చూస్తూ ఏమిటోగా మొహం పెట్టి నడిచింది.

"మామి, మామీ! మీ ఇంటికి ఎవరో వచ్చారు. . ."

పట్టమ్మ పరుగెత్తు కొచ్చింది...హఠాత్తుగా నిలిచి పోయింది ఆ వచ్చినావిడ కూడా ప్రతిమలా నిల్చుండి పోయింది,

వాళ్ళిద్దరూ కూడా ఒక్క నిముషం సేపు ఒకరి నొకరు చూసుకున్నారు .... పట్టుమామి మొహం నుండి ఏవో కిరణాలు ఒక్కొక్కటే రాలి పడిపోతున్నట్లు అన్పించింది రాముకి.

క్రొత్త ఆవిడ దృష్టి పట్టుమామిని దాటి గదిలోకి ప్రసరించింది.

రాముకి అయోమయంగా వుంది.

ఆఖరికి పట్టుమామి పలికింది: ఇప్పుడే వచ్చారా?

"కాను—"

పట్టుమామి ప్రక్కకు జరిగింది .... ఆవిడ చరచర నడిచి వెళ్ళింది.

మళ్ళీ వీధిలోకి వెళ్ళబోయిన రాము ఒక్క నిముషం ఆగాడు. పక్కవాటాలో నుండి ఘోరమైన ఏడుపు విన్పించింది .... ఆ కొత్తావిడ కాబోలు .... వెనక్కు తిరుగుదా మనుకున్నాడు రాము .... కాని ముందుకు నడిచాడు.

ఆ రాత్రి —

రాము భోజనం అయింది. ఏదో పత్రిక తిరగవేస్తున్నాడు. వాళ్ళనాన్న భోంచేస్తున్నాడు.

" . . అన్నట్టు . . ఇందాక పట్టమ్మ, పెట్టె పడకాతో రిక్షాలో కనిపించిందే .... ఆయనకిలా వుండగా ఆవిడ ఏ ఊరు వెళ్తుంది!" అని అడిగాడు సుందరయ్య.

"అవునండీ .... పట్టమ్మ—ఈయన భార్య కాదుట !! —"

"ఆ." అన్న రామునెత్తిన పిడివేల పర్వతాలు పడ్డట్లయింది.

"ఏమిటే?!! " అనబోయిన సుందరయ్య గొంతుకుఅడ్డంగా వెలక్కాయ పడ్డది ముద్ద పడింది.

"నమ్మలేకుండా వున్నారు కదూ—నాకూ—ఆవిడ —అదే పొద్దున వచ్చిందే ఆవిడ ఈయన న్యాయాన పెళ్ళి చేసుకున్న భార్యట—ఆవిడ చెబుతుంటే అలాగే అనిపించిందండీ...."

"మరి ఇన్ని సంవత్సరాల నుండీ ఈవిడ ఎందుకు రాలేదటా?"

"ఈమెను వదిలేసి పట్టమ్మని—అప్పుడామె వితంతువట— తీసుకుని వచ్చేశాట్ట ముత్తుకృష్ణయ్య మొన్న ఎవరో బంధువుల ద్వారా ఈయనికిలా పక్షవాతం వచ్చిందని తెలిసిందట .... ఉండబట్ట లేక బయలుదేరి వచ్చింది .... ఎంతయినా భర్త కదండీ .... "

అమ్మగొంతులోని ఆర్ద్రత రాముని కొత్త లోకాల్లోకి విసిరింది.

"ఈమె పేరు సీతట! .... అదేమిటో ఆపేరున్న వాళ్ళందరికీ కష్టా లెక్కువండీ .... "

"హాం .... !" అన్నాడు సుందరయ్య.

రాములేచి వీధిలోకి వెళ్ళాడు.

—పట్టమ్మ పదహారేళ్ళ కూతురు మాయవరం హాస్టల్‌లో వుందనీ, ఆవిషయం ముత్తుకృష్ణయ్యకు ఈ నాటికీ తెలియదనీ, రాజమ్మ చెప్పిన గాథ రాము వినలేదు....

—మూడు రోజుల తర్వాత సుందరయ్యను వెళ్ళారు బదిలీ చేశారు ....

మద్రాసు విడిచి వచ్చే రోజున సీతమ్మ రాముకి చక్కిలాలు ఇచ్చింది . . . "ఆరోజు .... బండి దిగగానే నాపెట్టెను తీసుకొచ్చి పెట్టావు నాయనా మంచి వాడివి — "

తలవంచు కున్నాడు రాము.

"గుర్తుంచుకో నాయనా .. " అందిసీతమ్మ కళ్ళల్లో తడితో.

"వస్తాను .. మా—మీ...!" అన్నాడు రాము.

సీతమ్మను రాము అలా పిలవడం అదే మొదటి సారి —

* * *

నాలుగేళ్ళ తర్వాత —

బెంగుళూర్ ఫాక్టరీలో రాముకి మూడేళ్ళ సర్వీస్ పూర్తి అయింది—

చిన్నప్పటి బడి మిత్రుడు సీను పెళ్ళి నిమిత్తం పది రోజులు సెలవు పెట్టి మద్రాసు వెళ్ళాడురాము.

ట్రిప్లికేన్ సింగరాచారి వీధిలో ముహూర్తం అయిపోయింది. సాయంకాలం మెరీనా బీచి వైపు వెళ్దామని బయలు దేరాడు రాము చిన తంబి వీధిలో నడుస్తున్నాడు.

హఠాత్తుగా ఆగిపోయాడు!

కుడివైపు వో పెంకుటింటి అరుగు మీద ఒకాయన కూర్చుని వున్నాడు—చేతిలో ఏదో దిన పత్రికలా వుంది దీక్షగా చూస్తున్నాడు . . . పల్చగా వున్న తెల్లటి క్రాపు—పొడుగాటి నల్లటి విగ్రహం—తంకర నోరు— .... రాము మనసులో పాత తలుపులు తెరచుకున్నాయి—

అవును .... ఆయనే!

దగ్గరకు వెళ్ళాడు—

"ఏమండీ .... నేను గుర్తున్నానా?" అని అడిగాడు.

ఆయన కళ్ళ మీదుగా కుడిచేతిని పెట్టుకుని పరీక్షగా చూశాడు. గడ్డం గోక్కున్నాడు — నేను .... మీతోబాటు కాపురం వుండిన రాజమ్మ గారి అబ్బాయి నండీ!"

"ఓ! ముబ్బా .... నీపేరు రాము కదూ ?"

"అవును"

"కూచోవోయ్ .... ఇలా కూచో .... " అని ఆయన కాస్త జరిగాడు. రాము అరుగు మీద కూర్చున్నాడు.

"ఊ! .... మీరు ప్రస్తుతం ఏ ఊళ్ళో ఉంటు న్నారూ ? .... అమ్మ నాన్న బావున్నారా ? ను వ్వెక్కడయిన ఉద్యోగం చేస్తున్నావా?"

రాము సంగ్రహంగా అన్నీ చెప్పాడు .... ఇంటి లోపలివైపు చూశాడు.

"మామి కదూ .... ఇంకో పదినిముషాల్లో వచ్చేస్తుంది." అన్నాడు ముత్తుకృష్ణయ్య.

"—గుడికి వెళ్ళిందా?" అని అడిగాడు రాము. ముత్తుకృష్ణయ్య "ఊ"! అన్నట్లని పించింది.

—కాసేపు తర్వాత సీతమ్మ వచ్చింది .... అరనిముషం పరకాయించి చూచింది .... "ఏం రామూ! ఎప్పుడొచ్చావ్ నాయనా .... లోపలికిరా" ఆమెవెంట నడిచాడు రాము.

నడిగాళ్ళం తీసింది సీతమ్మ. చిరికొంగులో నుండి

హామి

రెండు నోట్లులను తీసి క్రింద ఉంచింది. రాము దృష్టి వాటిమీద వుండడం గమనించి .... " ఇది ఉప్పు నాయనా.... ఇవేమో నాకు బార్లీగింజలు అంది.

"ఏం .... మీ ఆరోగ్యం బాగులేదా?"

ఆమె నవ్వింది.

రాము మళ్ళీ అడిగాడు:"" ఏం మందు తీసు కుంటున్నారూ?"

"ఆస్పత్రి ఇక్కడికి చాలదూరం నాయనా .... రోజల్లా అలసిన తర్వాత అంతంత దూరాలు నడవలేను .... యాభైయ్యో ఏడు వస్తుందికదా ఇలాటివన్నీ ఇహ మామూలే .... "

రాము కనుబొమలు ముడుచుకున్నాయి." మీ టాక్సీలో వెళ్ళి రావచ్చుకద మామీ?!"

ఆమె మళ్ళీ నవ్వింది.

"టాక్సీయా? .... మీరు ఊరొదిలిన నెల రోజులకే దాన్ని అమ్మేశామోయ్ .... అడబ్బు డాక్టరుకు అప్పులకూ సరిపోయింది—"

"టాక్సీని అమ్మేశారా? .. మరిప్పుడు ...... ఇప్పుడు" ఆమె మెడలోని పసుపు దారాన్ని, ఆమె ముక్కు పుడకగా నిలిచిన పూచికపుల్లను, ఆమె చేతిమీది రబ్బరు గాజుల్ని అప్పుడు గాని చూడలేదు రాము.

"మీ మామయ్య చెయ్యీ కాలూ అలాగే వుండి పోయాయి .... ఏక్సరనో గోడనో ఊ తగాఅడుగులు వేస్తారు—అంతే .. "

కళ్ళుమూసుకున్నాడు రాము. అగది చీకటిగా, ఇరుకుగా వున్నట్లనిపించింది.

" .... అంచేత నేనో ఏడాదినుండీ జడ్జి సోమే శ్వరరావు గారింటో వంటకు కుదిరాను. రెపూట భోజనంపెట్టి నెలకు పాతిక రూపాయి లిస్తున్నారు.

రాము గుండె చీలినట్లయింది .... సీతమ్మ ఆ చిరునవ్వు మొహంతోనే ఇంకా చెప్పుకు పోతూంది ..

" .... ఏదో అలాఅలా దానితోనే సర్దుకు పోతున్నాము. ఆయనకు ఒక్కోసారి ఏదో అదృష్టం

"త్రాగుబోతుల శరణాలయా నికి మీ రేమైనా సహాయం చేస్తా రేమో నని వచ్చా" అంటూ నసి గాడు తలుపు తట్టిన పెద్దమనిషి, ఇల్లుగలావిడ ఎదురుగా ప్రత్యక్ష మవుతే.

ఆవిడ: ఓహో! దానికేం. రాత్రి 10 గంటల తరువాత రండి. ఆయనగారిని తీసుకు వెడుదురు గాని.

ఆర్. రామమోహన్ (పులిచింతల)

కొట్టి ఆ రేసుల్లో పడి, ఇరవయ్యో వస్తుంటాయి.... పోతే .... రూపాయీ, రెండూ పోతుంటాయి...."

"ఇంకా రేసులా?"

"పిచ్చివాడా! ఆయనకు అలవాటు ఈ నాటి దటోయ్ .... అది ఎన్నటికీ పోదు ...."

వెనకటి రోజుల్లో ఒక హోటల్ పనిమనిషిని టాక్సీ యజమానిగా చేసింది ఆరేసులేగా—అంది రాము మెదడు.

"అయినా ఆగ్రహాలూ ఆగేలువులు పిటములూ తప్ప ఆయనకు మాత్రం జీవితంలో ఎదురు చూడ్డానికి ఏముంది చెప్పు!" అంది సీతమ్మ.

"మామీ!! మీరూ..మీరు—" రాముకి మాటలు రాలేదు .... అతడి మొహం వేడిగా బరువుగా అయింది ....

"ఇందులో నా ప్రత్యేకతేముంది నాయనా .... కష్టాలలోవున్న మనిషి ప్రక్కన వుండడం మన ధర్మం .. ఆమనిషి భర్త అయినప్పుడు—అది భార్యకు విధి మాత్రమేకాదు, సంతోషంగా స్వీకరించవలసిన వరంలాంటిది కూడా—"

"మరి సుఖాలో?"

"సుఖాలను ఎవరయినా పంచుకోవచ్చు గదు టోయ్?" అని గూట్లోనుండి చిన్నడబ్బాతీ సింది సీతమ్మ.చిన్నకాగితంమీద గుప్పెడుఅటుకులుపోసింది.

"ఇవి తిను, నాయనా!"

—కళ్ళల్లోకి వచ్చిన నీటిని విశ్వప్రయత్నంతో ఆపుకున్నాడు రాము ....

—అరగంట తర్వాత—

మెరీనా మెత్తటి ఇసుకలో వెనక్కుచేతులానించి కూర్చుని వున్నాడు రాము.

అతడి పాదాలకు పదడుగుల దూరంలోనీలిసముద్రం ఆడుతుంటుంది.... కెరటాలు నవ్వినప్పుడల్లా తెల్లటి పళ్ళవరుసలా మెరుస్తూంది పొంగుతున్న నురుగు.

అవల, కంటికి అనని అవతలి తీరాన, నీరూ నింగీ చేతులు కలిపిన సరిహద్దున—ఎర్రటిముద్దగా ఉదయించాడు చంద్రుడు.

సాగరుడి ఉపరితలం పులకరించి వెండిగా వెలిగింది.

రాము కళ్ళు మూసుకున్నాడు.

ఓ పెద్ద అల వచ్చి అతడి మోకాలిని తాకింది. ఉలిక్కి పడి లేచాడు రాము.

ఆకాశం. మీద మబ్బులు చేరుతున్నాయి.

రాము ఇటూ అటూ చూచాడు.

జనం చాలా తక్కువయ్యారు. బీచి అంతాకలిసి పొగుచేస్తే పట్టుమని పాతికమంది వుండరేమో ....

రాము నవ్వుకున్నాడు.

అదే .... వెలుతురు వేళయితే సాగరుడి పంతో షాన్ని పంచుకోడానికి ఎంత మంది వస్తారనీ ....!

చీకటయేసరికి ఇళ్ళులేనివాళ్ళూ, ఇంకా అలాటి వాళ్ళూ—వీరికొద్ది తప్ప ఎవ్వరూ వుండరు ఈ ఇసుకల్లో.


"సుఖాలను ఎవరయినా పంచుకోవచ్చు కదు టోయ్—" అంది సీతమామి.

హఠాత్తుగా ఓ మెరుపు మెరిసింది.

ఎక్కడయినా తలదాచుకుందామని పరుగెత్తాడు రాము.

టపటప మంటూ జోరుగా మొదలయింది వర్షం— ★

గళ్లనుడికట్టు - 87



అడ్డం

1. ఈ పండుగ !
3. పశ్చాద్భాగము.
5. మూషికం.
7. మోకాలు ఎటునుంచి చూసినా సరే.
9. సఖ్యా ! తలపు చివర మార్చండి !
10. అల పాలివంశంలోనే ఉన్నాడా ?
11. వ్యగ్ర మొదట మార్చినా అదేమాట.
12. కేళిగుచ్ఛ.
14. పాంటిలో పుస్తకం అనిపించినా పిడుగు, అది శబ్దరత్నాకరము.
16. పొలను పాడిగేస్తే గమనము !
18. కమలంలో చిక్కి ఉంది !
20. స్త్రీ.
21. మన్మథుడు.
22. బాలా !
23. ముందు కలగాపులగమై పోయింది !
25. ఆగు! ముక్కుమీద పిడికిలితో దెబ్బ !
29. వేగమైన గమనము.
30. ప్రయత్నమే !

నిలువు

1. బజారు.
2. తిండి—, అంటారు.
3. కృష్ణుడు.
4. ప్రాచి.
5. పూర్వభాగం, వెనుకకూడా ?
6. కనిక !
7. మాలిన్యము, ముగ్గురికీ తగ్గించాలి !
8. క్రిందనుంచి మొదలు. వీరయువాడ వద్ద పేరు పేరు గుర్తుంచుకోవాలి !
13. వాలుగు రోలు కొంది ! కష్టపడటం మాని కూర్చోండి !
14. తాటకల్లు, కలగాపులగమైపోయింది.
16. పోతన పేరు చివర మాస్తే, పదేండ్ల ఏనుగు, వస్త్రము, ఇంటిచోటు.
17. తెరచాప, పడమూనుతో వెతకండి !
18. కొలను.
19. కఠినము.
24. ఒక సుగంధ ద్రవ్యము.
26. యముడిలో మాట !
27. శిశువు.
28. మీరు కాదు. మరెవరు ?

86-వ గళ్లనుడికట్టుకు జవాబు

1 వ	దు	2 సు		3 ద్వా		4 శ్రా		5 చె	తి	6 క
త్రి		7 తా	టి	ప	డ	గ	వా	డు		త్రి
				ర		మ				
8 ప్ర		9 స	ర	యు		10 న	డ	11 వ		12 శా
13 స	వ్వ	డి		గం		14 ము		15 ద	ము	పా
ర		కు						రు		ద
16 ము	పా	డ		17 ప్ర		18 పా		19 బో	డి	క
లు		20 కి	వ	ల		21 లె	ము	తు		ము
				క		క				
22 బూ		23 మ	క	ర	కుం	డ	ల	24 ము		25 రా
26 చి	వ	ర		ము		తి		27 సి	వం	గి

వనితలకు మనవి

వనితావాణికి పంపే ఉత్తరాలు క్లుప్తంగా ఉండాలి. వీలైనంతవరకూ పత్రికలో సగం 'కాలం' మించకుండా ఉంటే బాగుంటుంది. వ్రాసినవారి పేరు వగైరా తెలుగులో వ్రాయాలి. ఇంగ్లీషులో ఉండకూడదు.

న్యూఢిల్లీ లేఖ

7-వ పేజీ తరువాయి

హిందీ భాషను తమపై రుద్దే ప్రయత్నాన్ని ప్రతిఘటించితీరుతారు.

చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి రాకముందు విద్యార్థులందరు విధిగా ఆంగ్ల భాషను అధ్యయనం చేసేవారు. దేశంలో ఆ భాష విరివిగా ప్రచారంలోకివచ్చి, పలు విధాల ఉపయోగపడుతుండటమే అందుకు కారణం. మాధ్యమిక పాఠశాలలలోను, ఉన్నత విద్యా సంస్థలలోను ఇంగ్లీషుభాష నిర్బంధ పాఠ్య విషయంగా ఉండేది.

కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రాధాన్యం సహజంగానే రష్యన్ భాషకు లభించింది. రాజకీయ కారణాలను పురస్కరించుకొని మాత్రమే విద్యార్థులు విదేశీ భాషలు కూడా నేర్చుకోవాలివలసి వచ్చింది. ఈ కారణంగా ఆ దేశంలో ఆంగ్ల భాషా ప్రాముఖ్యం కొంతవరకు దెబ్బతిన్నది. అంతేకాక, రష్యన్ భాష మినహా మిగతా విదేశీ భాషల ప్రాచుర్యం సన్నగిలి, వాటి అధ్యయనం నిరుపయోగమైంది.

ఈ పరిస్థితులలో చైనా విద్యార్థులు సోవియెట్ యూనియన్‌నుంచి తెల్పిన లోపాయకారీ సమాచారాన్ని పురస్కరించుకొని చైనాలో మళ్ళీ ఇంగ్లీషు భాషకు వెనుకటి స్థానం ఇచ్చారు. రష్యా ఎప్పటికప్పుడు పాశ్చాత్య దేశాలనుంచి విజ్ఞాన శాస్త్ర గ్రంథాలు, సాంకేతిక పరికరాలు దిగుమతి చేసుకుంటుంది. ఇవన్నీ ఇంగ్లీషులో ఉంటాయి. చైనా కమ్యూనిస్టు పాలకులు ఈ సంగతి తెలుసుకున్న తర్వాత ఉన్నత విద్యా సంస్థలలోను, సాంకేతిక శిక్షణ కేంద్రాలలోను ఇంగ్లీషు బోధనకు మళ్ళీ వసతులు కల్పించారు.

ఆంగ్ల భాషాధ్యయనంవల్ల అటు జపాన్ లోను, ఇటు రష్యాలోను కూడా విద్యార్థులు అసక్తి చూపటం 'ఆంధ్రపత్రిక' ప్రతినిధి స్వయంగా చూచాడు. బాబు రాజేంద్రప్రసాద్ హితోపదేశాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశీలిస్తే ఈ దేశాలు బుద్ధిపూర్వకంగా భావదాస్యాన్ని అలవరచుకొంటున్నాయని అనుకోవలసి వస్తుంది.

హిందీభాషయందు బాబూజీకి ఇంత అభిమానం ఉండగా వారి మనుమలు చదువుకునే పాఠశాలలో ఆ భాషే బోధించరు! కాని వారు సెంట్రల్ స్కూలు ప్రజాస్వామ్యవాదికను (ఇది కూడా విదేశీ భాషల పట్ల దాస్యాన్నే సూచిస్తున్నది సుమండీ!) బాబూజీ తమ మనుమల పెంపకం విషయంలో జోక్యం కల్పించుకోరు.

లోక్‌సభలో విద్యామంత్రిని కూడా సరిగ్గా ఇదే ప్రశ్న వేధించింది — నాన్‌బేసిక్ పాఠశాలలకు తమ పిల్లల్ని పంపేందుకు మంత్రులను ఎందుకు అనుమతిస్తున్నారూ అని. రాజ్యాంగాన్ని అనుసరించి ప్రతివారికి సంపూర్ణ స్వేచ్ఛ ఉన్నదని ఈ ప్రశ్నకు వారు సమాధానం చెప్పారు. నగరంలో ఉన్న పాఠశాలలలో తమకు నచ్చిన పాఠశాలను ఎన్నుకునే సదుపాయం మంత్రులకు ఉన్నదని చెప్పకుండా వారూ దాటేశారు. గ్రామీణులకు ఇలాంటి సదుపాయం మేమీ లేదు కదా!

విద్యామంత్రికి తమ సంబంధం సామ్రాజ్యంతో సంతృప్తి కలుగలేదు. విద్యను సమిష్టి విషయాల జాబితాలో చేర్చి, ఈ సామ్రాజ్యాన్ని ఇంకా విస్తృతం చేసుకోవాలని వారి కోరిక.

1921 లో విద్యను రాష్ట్రాలకు బదిలీ చేశారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, ఓవర్‌సీస్ వ్యవహారాలు నిర్వహించేందుకు 1945 వరకు కేంద్రప్రభుత్వంలో ఒకే ఒక శాఖ ఉండేది. ఇప్పుడు ఆహార వ్యవసాయశాఖ, సమాజాభివృద్ధి శాఖ, ఆరోగ్యశాఖ, విద్యాశాఖ అని నాలుగు శాఖలు వెలిశాయి. వీటికి నలుగురు మంత్రులు ఉన్నారు. ఆహార, వ్యవసాయ, సమాజాభివృద్ధి శాఖల కోసం ఒక ఐదు అంతస్థుల భవనం ప్రత్యేకించారు. విద్య, సాంస్కృతిక వ్యవహారాలు, ఆరోగ్యశాఖలు ఉత్తరంనైపు భవనంలో దాదాపు సగం వరకు ఆక్రమించాయి. ఓవర్‌సీస్ వ్యవహారాల శాఖ కామన్వెల్త్ సంబంధాల శాఖగా అవతరించి, విదేశీ వ్యవహారాల శాఖలో భాగంగా పనిచేస్తున్నది.

ఉద్యోగుల సంఖ్యను ఈవిధంగా పెంచినందువల్ల అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయి. ప్రణాళిక ప్రధాన లక్ష్యమైన నిరుద్యోగ సమస్య కొంతవరకు పరిష్కారం అవుతోంది. ఇది మొదటి ప్రయోజనం. విదేశీ అధినేతలు వచ్చినప్పుడల్లా వారికి స్వాగతం చెప్పడానికి మందను పోగుచేసుకోవలసిన ప్రయాస తప్పుతోంది. ఇది రెండవ ప్రయోజనం. ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి విజయానికి ఢోకా లేకుండా కట్టుదిట్టం చేసినట్టు అయింది. ఇది మూడవ ప్రయోజనం. ప్రభుత్వోద్యోగులలో దాదాపు అందరూ పరిస్థితులు ఇలాగే ఉండాలని కోరుతారు. దాని అర్థం కాంగ్రెసు పార్టీకే వోట్లు వేస్తారన్నమాట. ★

సినీవిహారం

12-వ పేజీ తరువాయి

పోలేక "మీ నాన్న.....మీ నాన్న......" ఎక్కడున్నట్లు ఆమెను ప్రశ్నించాడు.

"ఇంట్లో లేరు. ఇంట్లో లేరు. ఎన్నిసార్లు చెప్పాలి?" అని తీవ్రంగా జవాబిచ్చింది చిత్ర.

"ఏం? అద్దె ఇవ్వాల్సివస్తుందని దాక్కున్నారా!" అని తెలివిగా ప్రశ్నించాడు రవి.

"ఆఁ చటుక్కున కనిపెట్టేశారే! మా నాన్న సంగతేదో మహా తెలిసినట్టు మాట్లాడుతున్నారు. ఆయనట్లా దాక్కునే రకంకాదు" అని చిత్ర చక్కగా జవాబిచ్చింది.

ఇది జనవరి 2 వ తేదీన విజయా వాహినీ స్టూడియోలో కళాప్రపూర్ణవారు తమ తొలి చిత్రం "ఇరుగు పొరుగు"నకు జరిపిన షూటింగ్ ప్రారంభోత్సవంనాడు చిత్రీకరించబడిన సన్నివేశం. మొదటి షాట్ తీసేవేళ కామెరాను కె. వి. రెడ్డి స్విచ్చాన్ చేయగా క్లాప్‌ను శివాజీ గణేశన్ కొట్టాడు.

ఈ సన్నివేశంలో రవిగా ఎన్. టి. రామారావు, చిత్రగా కృష్ణకుమారి చక్కగా నటించారు. దర్శకుడు ఐ. ఎన్. మూర్తి. మాటలు కొండేపూడి లక్ష్మినారాయణ, కామెరా అది ఇరాని, కళ: వాలి, నిర్మాత సి. విజయసారథి. ★

యువ ప్రపంచం

సహవిద్య

సహవిద్యా విధానం అమలు జరుగుతూన్న ఈ కాలంలో యువతీ యువకుల పాత్ర సముచితంగా లేదనిపిస్తున్నది.

కళాశాలలో ప్రవేశించగానే, హైస్కూల్లో అప్పటిదాకా నియమ నిబంధనల్లో కాలక్షేపంచేసిన విద్యార్థులు ఒద్దిగా స్వాతంత్ర్యభావాలు (విచ్చలవిడిగా తిరగటం అనటం మంచిదేమో!) పెంపొందించుకొంటారు. ఇది వాంఛనీయమే కాని దానికీ ఒక హద్దుండాలికదా. కాలేజీలో సీటు తెచ్చుకోటం ఆడపిల్లల వెనకాల తిరగటానికి 'లైసెన్సు'గా భావిస్తున్నారు కొందరు. ఈ లైసెన్సుతో తాము ఎలా ప్రవర్తించినా ఎవరూ అడగరనే భావం కొందరు విద్యార్థులలో బాగా పాతుకుపోయింది. కళాశాల విద్యార్థినిని ఎవరు కనిపించినా తీక్షణ దృక్కులు సారించటం, వెకిలినవ్వు నవ్వటం ఇంకా కాకపోతే పేర్లెట్టి పిలవటం, ఇత్యాది వానర చేష్టలన్నీ చేస్తూంటారు.

పైన చెప్పినవాళ్లు సరే. రెండో తెగకు చెందిన మహానీయులున్నారు. ఏ అమ్మాయితో నన్నా పరిచయం సంపాదించి తద్వారా తుచ్ఛ ప్రయోజనాలను సాధించే మహదాశయంతో, వాళ్ల నోట్సు అడిగో లేకపోతే నాలుగురోజులు 'జెంటిల్ మెన్'గా ప్రవర్తించి ఐదోరోజున 'మీతో పరిచయం చేసుకోవాలని ఉందండీ' అని అడిగేస్తారు. విద్యార్థులకు ఆడవాళ్ళతో స్నేహం ఓ అలంకారంలా ఉంటుంది. వీళ్లలో కొందరసలు చదువు మానేసేసి ఆడపిల్లల వెనకాల, రోమియోల్లా తిరుగుతుంటారు.

యువతుల్లోకూడా కొందరు చిరునవ్వులు చిందిస్తూ అందర్నీ ఆకర్షించేటట్లు తయారయి తమపని తాము చూసుకోకుండా, క్లాసులో పాఠం వినకుండా ఆ రామారావుకి ఓ చిరునవ్వు ఈ చివర కృష్ణమూర్తికి ఓ ప్రసన్నవదనం పారేస్తూ అందర్నీ ఆకట్టుకున్నట్టు ఫీలవుతూ ఉంటారు.

కర్ణించాలక ఇటువంటి అభిప్రాయాలు లేకుండా ఎవరన్నా యువతీ యువకులు స్నేహంగాఉంటే మిగతా విద్యార్థిలోకం, విద్యార్థినీలోకం తమ తమ ప్రతినిధులని గేలిచేయక మానరు. మన సహవిద్య ఇటువంటి పరిణామాలకి దారితీయటానికి కారణం మనమే. ఈ విషయంలో మన ఆంధ్రప్రాంతాల కళాశాలలే కొంచెం వెనుకబడి ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, బెంగాల్ వంటి రాష్ట్రాలు కొంతమటుకు ముందడుగు వేస్తున్నాయి.

కనుక కళాశాలలలో సహవిద్య పాశ్చాత్య దేశాల్లోవలె అభివృద్ధి పొందాలంటే మన యువతీ యువకులుకూడా విశాలదృక్పథం, స్నేహభావం, ఇటువంటి ఉదాత్తమైన ఆశయాలు మనస్సులో ఉంచుకొని (ఇలాంటివి పైకి డబ్బా కొట్టుకోనటంకంటే మనసా ఉంచుకొనటమే శ్రేయస్కరం!) ప్రవర్తిస్తే, నేడు నాయకులంతా వల్లిస్తున్న నినాదం 'భావ సమైక్యత' ముందు మనలో మనకి ఏర్పడుతుంది.

ఇవటూరి రమలత,
(విజయనగరం)

* * *

నేటి యువతీ యువకులు సహకారం అనటమే కాని అమలు జరపటం కనపడటం లేదు. ఇందుకు నిదర్శనాలు కొల్లలుగా కనబడుతున్నాయి. అందమైన అమ్మాయి కంటబడితే ప్రేమలేఖలు వ్రాస్తారు. అనాకారిగా కనబడితే ఏవేవో పేర్లుపెట్టి పిలుస్తుంటారు. ఎవరైనా ఒక విద్యార్థి, విద్యార్థినితో మాట్లాడుతుంటే చాలు వాళ్ళ పేర్లు గోడల మీద ముద్రలవుతూంటవి. విద్యార్థులేకాదు, తోటి విద్యార్థినులుగూడ చెవులు కొరుక్కుంటారు. అలాంటప్పుడు సహకారం ఎలా ఉంటుంది?

—పి. భారతీదేవి,
(ఆసిఫాబాద్.)

* * *

వర్ణాంతర వివాహాలు

'వర్ణాంతర వివాహాలు ఎంతవరకూ సమంజసం' అన్న విషయం ఈ రోజుల్లో ముఖ్యమైన చర్చనీయాంశంగా ఉంది.

"ప్రేమించిన ప్రియురాలు కోసం కని పెంచి పెద్దచేసిన తలిదండ్రుల ఆశలు మన ఆశయాలపేరిట నిరాశచేసి వారి జీవిత శేషాన్ని అంతులేని ఆవేదనకు గురిచేసి వారిని దూరం చేసుకుంటామా"—అంటూ కొత్తూరునుంచి రావుబాబుగారు వర్ణాంతర వివాహాలని విమర్శిస్తూ ప్రశ్నించారు.

ఒక అబలను నమ్మించకపూర్వమే, కని, పెంచి, పెద్దచేసిన తల్లిదండ్రుల ఆశలను దృష్టిలో ఉంచుకొని మనకు వీలున్న పరిధిలోనే నడుచుకోవడం శ్రేయస్కరము. ప్రేమించి పెళ్ళి చేసుకోవటంకన్నా, పెళ్ళి చేసుకొని ప్రేమించటం నేర్చుకోగలిగిన వాడు ఏ చిక్కు ఉండదు. సంస్కరణల దృష్ట్యా వర్ణాంతరవివాహాలు ఎంతవరకూ అవసరమన్నది విడిగా విచారించవలసిన విషయం. కాని సంస్కరణాభిలాషులయిన యువకులు కేవలం వర్ణాంతరవివాహాలద్వారా సాధించగల సత్ఫలితాలు ఏమీ కనబడవు. ఆశయాలంటూ వర్ణాంతర వివాహాలు చేసుకొని తమపై ఆశలు పెంచుకొన్న తల్లిదండ్రులను ఖిన్నులను చేసినపుడు మాత్రం వీరి ఆశయాలు సాధించినదేమిటని ఆలోచన కలుగక మానదు.

కనుక పెద్దలమాట మీద గౌరవం ఉంచదలచుకున్నపుడు వారి ఆశయాలకూ, అభిరుచులకూ అనుగుణంగా ఉంటూ, వివాహ విషయంలో వారితో సంప్రదించకుండా ముందరే ఏ నిర్ణయాలూ, వాగ్దానాలూ, చేసుకోకుండా ఉండటమే ఒక విజ్ఞమైన పరిష్కారమార్గం కాగలదు.

పెద్దలతో మనకేమిటి, వారివన్నీ చాదస్తాలు, ఏదైనా జరిగితే జీవితాంతం అనుభవించాల్సింది మనముగాని వారు కాదుగదా అనుకునేవారు సర్వస్వతంత్రులు. అటువంటివారు ఒక అబలను ప్రేమించనూవచ్చు; ఆ అబలకు తనపై నమ్మకం కలిగించనూ వచ్చు. పెంచి పెద్దచేసిన తలిదండ్రుల కోసం (తమ) ఆశయాలకు ఆనకట్టలు కడుతున్నామనీ, పరదాలకు పరదాలు వేస్తున్నామనీ విచారించవలసిన అవసరంలేదు. జీవితాంతం కష్టసుఖాల్లో పాలు పంచుకొనటానికి సంసిద్ధురాలై, తన వారికి విరోధియై, తనదీ అన్న దానికి దూరమై (తన వాడు అనుకొన్న ప్రియుడికిమాత్రం దగ్గరఅవుతూ) ప్రియుణ్ణే నమ్ముకున్న అమాయక అబలకు దూరం కావలసిన అవశ్యకతా ఏర్పడదు.

ఏది ఏమైనా, యిటువంటి విషయాలు ఆయావ్యక్తుల మనస్తత్వాలపై ఆధారపడి ఉంటాయి. జీవితంలో ఏ నిర్ణయమైనా చేసుకోనేటప్పుడు దూరం ఆలోచించుకోవటం అత్యవసరం.

కె. సూర్యనారాయణమూర్తి,
(హైదరాబాదు)

పొట్టి కథలు

టోకరాసురుడు

పెద్ద మనుష్యులు ఇద్దరు రైళ్ళలో ప్రయాణము చేస్తున్నారు. అందులో ఒకరు ధూమపానము మొదలెట్టాడు. రెండవ పెద్దమనిషి ముఖం కందగడ్డ చేసుకొని "పొగత్రాగడము మానక పోతే అరెస్టు చేయిస్తాను. నేనెవరో తెలుసా. రైల్వేల మంత్రిని" అనిచెప్పి తనపేరు, హోదా అచ్చువేసివున్న కార్డు ఒకటి ఇచ్చాడు.

రెండవ పెద్దమనిషి ఆ కార్డును మొదలకుండా జేబులో పెట్టుకొని, పొగత్రాగడము మానలేదు. తరువాత స్టేషన్ రాగానే ఎవరితోనూ వెళ్లివస్తాననికూడా అనకుండా దిగిపోయాడు.

మొదటి పెద్దమనిషి రైలు పెట్టె తలుపుదగ్గరకు పరుగెత్తి గార్డును పిలిపించి "ఇప్పుడు దిగిన పెద్దమనిషి పేరేమిటో కనుక్కోమని ఆయన పొగ త్రాగకూడని చోట పొగ త్రాగాడనీ, అసలు ఆయన మొదటి తరగతి టిక్కెట్టు కొన్నాడో లేదో విచారించమనీ" అన్నాడు. దిగి వెడుతున్న పెద్దమనిషి వద్దకు గార్డు వెళ్లి మీ పేరేమిటని అడిగాడు.

ఆ పెద్దమనిషి మాట్లాడకుండా అంతకుముందు జేబులో వుంచిన కార్డును తీసియిచ్చాడు.

రైలు కదిలే సమయానికి గార్డు తిరిగివచ్చి ఎదుర్గాగా వున్న మొదటి పెద్దమనిషితో "ఈ కేసులో మేము ఏమీ చేయలేంసార్, ఆయన సాక్షాత్తు రైల్వేల మంత్రి" అని చెప్పిపోయాడు. రైల్లో వున్న పెద్దమనిషి విస్తుపోయాడు.

జె. బి. ఎస్—

* * *

పిల్లులను గూర్చి వెలువడిన ఒక పుస్తకానికి మంచిగిరాకీ తగిలి ఆ దుకాణంలో ఉన్న ప్రతులన్నీ అయిపోయాయి. దుకాణదారుడు మరో 100 పుస్తకాలు పంపమని ప్రచురణ సంస్థకు వ్రాశాడు.

ప్రచురణ సంస్థ యజమాని ఆ ఉత్తరం చూచుకొని మరో వంద పిల్లులు పంపాము. ఇంతకూ మీ ఖాతాదారులు ఎలుకలా మనుష్యులా?" అని ఆశ్చర్యం ప్రకటిస్తూ టెలిగ్రామ్ ఇచ్చాడు.

ఎస్ రామారావు (గుంటూరు)

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

